మార్గదర్శకులు
రూ॥ 120/-
పేజీలు: 130




నవచేతన పబ్లిషింగ్ హౌస్
ప్రతులకు:
నవచేతన పబ్లిషింగ్ హౌస్
గిరిప్రసాద్ భవన్, బండ్లగూడ(నాగోల్),
హైదరాబాద్-68, ఫోన్: 29884454/53
Email ID: navachethanaph@gmail.com
నవచేతన బుక్ హౌస్
అబిడ్స్, బండ్లగూడ,
హిమాయత్‌నగర్ (హైదరాబాద్)
హన్మకొండ.



www.prajapaksham.in

# ప్రజాపక్షం

ప్రతి అక్షరం ప్రజల కోసం

PRAJAPAKSHAM ★★


## శాసనమండలి కార్యదర్శిగా డాక్టర్ వి.నర్సింహాచార్యులు

తెలంగాణ శాసనసభ కార్యదర్శి డాక్టర్ వి. నర్సింహాచార్యులను శాసనమండలి కార్యదర్శిగా రాష్ట్ర ప్రభుత్వం నియమించింది. ఆయన స్థానంలో తెలంగాణ స్టేట్ వక్ఫ్‌బోర్డ్ ట్రిబ్యునల్ చైర్మన్ ఆర్. తిరుపతిని శాసనసభ కార్యదర్శిగా నియమించింది.


సంపుటి 09, సంచిక: 25 | ఆదివారం | 21-12-2025 | మహబూబ్‌నగర్ | Published from: Mahabubnagar, Hyderabad, Khammam, Karimnagar | పేజీలు: 12+8 | వెల రూ. 5.00







## ఎర్రజెండాలన్నీ ఒకే గుర్తుపై పోటీచేసినప్పుడే

# కమ్యూనిస్టులు ప్రత్యామ్నాయం

- కమ్యూనిస్టుల పోరాట, ఉద్యమ చరిత్రను చెరిపేస్తున్న బిజెపి
- ఆర్థిక, రాజకీయ అరాచకాలకు పాల్పడుతున్న మోదీ సర్కార్‌ను గద్దెదించాలి
- వామపక్షాలు, ప్రజాస్వామ్య శక్తులన్నీ ఏకమవ్వాలి
- వందేళ్ల సిపిఐ త్యాగాల, విజయాల స్ఫూర్తి సభలో పార్టీ జాతీయ కార్యదర్శి పల్లా వెంకట్‌రెడ్డి ఉద్ఘాటన

ప్రజాపక్షం/హైదరాబాద్

మతోన్మాదాన్ని రెచ్చగొడుతూ, ఆర్థిక, రాజకీయ అరాచకాలకు పాల్పడుతున్న కేంద్రంలోని బిజెపిని గద్దె దించేందుకు వామపక్షాలు, ప్రజాస్వామ్య, లౌకిక శక్తులన్నీ ఏకమై పోరాటం చేయాలని సిపిఐ జాతీయ కార్యదర్శి పల్లా వెంకటరెడ్డి అన్నారు. బిజెపి ప్రభుత్వం కొనసాగితే భవిష్యత్తులో కార్మిక, రైతు, యువజన, వ్యతిరేక చర్యలు మరింత ఉధృతమవుతాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఐక్య ఉద్యమాలు అవసరమైనప్పటికీ ఎర్ర జెండాలన్నీ ఏకమై ఒకే గుర్తుపై ఎన్నికల్లో పోటీ చేసినప్పుడే, ప్రజలు కమ్యూనిస్టులను ఒక ప్రత్యామ్నాయంగా చూస్తారన్నారు. సిపిఐ వందేళ్ల ఉత్సవాల సందర్భంగా హైదరాబాద్, నారాయణగూడలోని మార్వెల్ ఫంక్షన్‌హాల్‌లో సిపిఐ హైదరాబాద్ కౌన్సిల్ ఆధ్వర్యంలో శనివారం "వందేళ్ల సిపిఐ త్యాగాల, విజయాల స్ఫూర్తి సభ" జరిగింది. అంతకుముందు సభా ప్రాంగణంలో ఏర్పాటు చేసిన సిపిఐ జెండాను పల్లా వెంకట రెడ్డి ఆవిష్కరించి అమరుల స్థూపం వద్ద నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా తరువాయి 12లో

## ఇతర మతాలను కించపరిస్తే

# శిక్షకు చట్టం తెస్తాం

**క్రిస్టియన్, ముస్లిం స్మశానవాటికల సమస్యను పరిష్కరిస్తాం**
**క్రిస్మస్ వేడుకల్లో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రకటన**

ప్రజాపక్షం/హైదరాబాద్



ఇతర మతాలను కించపరిస్తే శిక్షించే విధంగా శాసనసభలో ప్రత్యేక చట్టం తెస్తాం అని సిఎం ఎ.రేవంత్‌రెడ్డి అన్నారు. ఎల్‌బిస్టేడియంలో శనివారం రాష్ట్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో క్రిస్మస్ వేడుకలను నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి, మంత్రులు మహ్మద్ అజారుద్దీన్, పొన్నం ప్రభాకర్, వాకిటి శ్రీహరి, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ప్రభుత్వ సలహాదారులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, వివిధ కార్పొరేషన్ చైర్మన్లు, ఉన్నతాధికారులు, క్రిస్టియన్ మత పెద్దలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిఎం రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ క్రిస్టియన్, ముస్లిం స్మశాన వాటికల సమస్యను పరిష్కరిస్తామని చెప్పారు. ఎవరి మతాన్ని వారు ఆచరిస్తూనే ఇతర మతాలను గౌరవించాలని, మత ప్రాతిపదికన దాడులు చేయాలని చూసినవారిని, ఇతర మతాలను కించపరిస్తే శిక్షించే విధంగా శాసన సభలో చట్టం తీసుకువస్తామని, అలాంటి ఘటనలను ప్రభుత్వం అణచివేసిందని చెప్పారు. మానవ సేవయే మాధవ సేవగా భావించి, ప్రేమను పంచాలి, శాంతిని పెంచాలి అని ఏసుక్రీస్తు చాటారని సిఎం అన్నారు. ద్వేషించే వారిని సైతం ప్రేమించాలని మానవాళికి ఏసుక్రీస్తు సందేశం ఇచ్చారన్నారు. డిసెంబర్ నెల క్రీస్తు ఆరాధకులకు మాత్రమే కాకుండా తెలంగాణ ప్రజలకు, కాంగ్రెస్ పార్టీకి కూడా ఒక మిరాకిల్ మంత్ అని అన్నారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన నెల కూడా డిసెంబర్ నెలనే అని సిఎం గుర్తు చేశారు. ప్రభువు తరువాయి 2లో



అజ్మీర్ షరీఫ్ దర్గాకు చాదర్ సమర్పించిన సిఎం రేవంత్‌రెడ్డి

02



- ఎంజినరేగాపై మోదీ సర్కార్ బుల్డోజ్
- కోట్లాది మంది రైతులు, కార్మికులు, భూమిలేని వారి ప్రయోజనాలను దెబ్బతీసింది
- యుపిఎ ప్రభుత్వం హయాంలో మహాత్మాగాంధీ జాతీయ ఉపాధిహామీ పథకం ఒక విప్లవాత్మకమైన చర్య
- వీడియో సందేశంలో సోనియాగాంధీ ఉద్ఘాటన

## కొత్త 'నల్ల'చట్టంపై

# పోరాడుతాం

**న్యూఢిల్లీ :** మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకాన్ని కేంద్రంలోని మోదీ సర్కార్ బుల్డోజ్ చేస్తుందని కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ అధ్యక్షురాలు సోనియా గాంధీ మండిపడ్డారు. పథకాన్ని రద్దు చేయడానికి ఉద్దేశించిన ఈ 'నల్ల చట్టాన్ని' దేశవ్యాప్తంగా ఉన్న లక్షలాది పార్టీ కార్యకర్తలు ధిక్కరిస్తారని ఆమె ఉద్ఘాటించారు. శనివారం ఆమె ఒక వీడియో సందేశమిచ్చారు. నరేగాను బలహీనపరచడం ద్వారా మోడీ ప్రభుత్వం దేశవ్యాప్తంగా ఉన్న కోట్లాది మంది రైతులు, కార్మికులు, భూమిలేని వారి ప్రయోజనాలను దెబ్బతీసిందని ఆమె అన్నారు. గత 11 సంవత్సరాలుగా కేంద్రం గ్రామీణ పేదల ప్రయోజనాలను విస్మరించిందని ఆమె ఆరోపించారు. గ్రామీణ ప్రజలను ఉద్దేశించి సోనియా గాంధీ మాట్లాడుతూ 20 సంవత్సరాల క్రితం మన్మోహన్ సింగ్ ప్రధానమంత్రిగా ఉన్నప్పుడు, పార్లమెంటులో ఏకాభిప్రాయంతో ఎంజినరేగా ఆమోదం పొందిన రోజు తనకు స్పష్టంగా గుర్తుందన్నారు. ఇది విప్లవాత్మకమైన చర్య అని అన్నారు. అణగారిన, దోపిడీకి గురైన, అత్యంత నిరుపేదలకు తరువాయి 2లో



## మహాత్మాగాంధీ పేరును ప్రజల హృదయాల్లోంచి చెరపలేరు

- నరేగా పథకానికి తూట్లు పొడుస్తూ గాంధీ పేరును తొలగించడం అప్రజాస్వామికం
- గాడ్సేను పూజిస్తున్నందువల్లే ఈ చర్య
- మోదీ సర్కార్, బిజెపిపై కాంగ్రెస్ ఆగ్రహం
- 'విబి – జీ రామ్ జీ' పథకానికి వ్యతిరేకంగా గాంధీ విగ్రహం వద్ద కాంగ్రెస్ నిరసన ప్రదర్శన

సోనియా గాంధీ కుటుంబంపై కక్ష్య పూరితంగా కేసులు పెడుతున్నారు. గాంధీ, నెహ్రూ లెగసీని మరిపించే ప్రయత్నం చేస్తున్నారు. లౌకికవాద దేశంలో మోదీ, అమిత్ షా పప్పులు ఉడకవు, కులాలు మతం పేరుతో రాజకీయం చేసే వారికి గుణపాఠం తప్పదు.
– పిసిసి చీఫ్ మహేశ్‌కుమార్



## ఏ సమయంలోనైనా

# ఉపాధి హామీ రద్దు

- పథకాన్ని నిలిపివేసే అన్ని అంశాలు అందులో ఉన్నాయ్
- బిల్లులో మొత్తం 125 రోజుల పాటు పనికి ఎలాంటి హామీ ఇవ్వలేదు
- మహాత్మా గాంధీ పేరును తొలగించడం ఒక్కటే సమస్య కాదు
- 'మురసోలి' సంపాదకీయంలో డిఎంకె విమర్శలు

**చెన్నై :** కొత్తగా తీసుకువచ్చిన 'విబి– జి రామ్ జి' బిల్లుపై బిజెపి నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వంపై తమిళనాడులో అధికార డిఎంకె తీవ్ర విమర్శలు గుప్పించింది. కేవలం మహాత్మా గాంధీ పేరును తొలగించడమే సమస్య కాదని పేర్కొంది. కొత్త బిల్లులో మొత్తం 125 రోజుల పాటు పనికి ఎలాంటి హామీ ఇవ్వలేదని, ఏ సమయంలోనైనా ఈ పథకాన్ని నిలిపివేయడానికి వీలు కల్పించే అన్ని అంశాలు ఇందులో తరువాయి 2లో

## 'గాంధీ'ల పేరెత్తితే

# వారి గుండెల్లో రైళ్లు

ప్రజాపక్షం/హైదరాబాద్

గాంధీ కుటుంబాన్ని ధైర్యంగా ఎదుర్కొనే ధైర్యం ప్రధాని మోదీ, కేంద్ర హోమ్ మంత్రి అమిత్‌షాకు లేదని, గాంధీ కుటుంబం పేరు పలికితే మోదీ, అమిత్ షా, బిజెపి నేతల గుండెల్లో రైళ్లు పరిగెడతాయని పలువురు కాంగ్రెస్ నేతలు, రాష్ట్ర మంత్రులు అన్నారు. మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకం పేరు నుంచి మహాత్మా గాంధీ పేరును తొలగిచడంతో పాటు ఈ పథకాన్ని నిర్వీర్యం చేసేందుకు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం తీసుకు వచ్చిన 'విబి – జీ రామ్ జీ' పథకాన్ని నిరసిస్తూ ఎఐసిసి పిలుపు మేరకు టిపిసిసి ఆధ్వర్యంలో సికింద్రాబాద్‌లోని మహాత్మా గాంధీ రోడ్‌లోని గాంధీ విగ్రహం వద్ద జరిగిన నిరసన ప్రదర్శన జరిగింది. కార్యక్రమంలో పాల్గొన్న మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, వాకిటి శ్రీహరి, జి.వివేక్ వెంకటస్వామి, జూపల్లి కృష్ణారావు, పొన్నం ప్రభాకర్, మహ్మద్ అజారుద్దీన్, తరువాయి 2లో

## సిరియాలో ఉగ్రవాద స్థావరాలపై

# భారీ దాడులు

అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ ప్రకటన



**వాషింగ్టన్:** సిరియాలో ఇస్లామిక్ స్టేట్ గ్రూప్ శిబిరాలపై అమెరికా సైన్యం శుక్రవారం రాత్రి పొద్దుపోయాక ప్రతీకార దాడులు చేసింది. ప్రాథమిక సమాచారం ప్రకారం ఈ దాడుల్లో ఐదుగురు ఉగ్రవాదులు మరణించారు. ఐఎస్ స్థావరాలపై దాడులు చేసినట్లు అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ శనివారం ప్రకటించారు. డజన్లకొద్దీ స్థావరాలపై ఈ దాడులు చేసినట్లు తరువాయి 2లో

## మరింత కఠినంగా

# భూసేకరణ చట్టం

**అమలు చేయాలని పార్లమెంటరీ కమిటీ విజ్ఞప్తి**
**చట్టబద్ధమైన నిబంధనలు ఉల్లంఘిస్తున్నారని ఆందోళన**



**న్యూఢిల్లీ :** భూసేకరణ, పునరావాసం, పునరావాసంలో న్యాయమైన పరిహారం, పారదర్శకత హక్కు చట్టం 2013 (ఎల్‌ఎఆర్‌ఆర్ యాక్ట్)ను ముఖ్యంగా షెడ్యూల్డ్ ప్రాంతాలలో కఠినంగా అమలు చేయాలని పార్లమెంటరీ కమిటీ కోరింది. చట్టంలోని నిబంధనల ఉల్లంఘనలపై ఆందోళన వ్యక్తం చేసింది. ఈ వారం పార్లమెంట్‌లో ప్రవేశపెట్టబడిన ఒక నివేదికలో గ్రామీణాభివృద్ధి , పంచాయతీరాజ్‌పై పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ అధ్యక్షుడు, కాంగ్రెస్ ఎంపి సప్తగిరి శంకర్ ఉల్క అధ్యక్షతన జరిగిన ఒక సమావేశంలో చట్టబద్ధమైన నిబంధనలు ఉన్నప్పటికీ ఆచరణలో ఉల్లంఘనలు కొనసాగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ముఖ్యంగా మార్కెట్ లావాదేవీలు పరిమితం చేయబడిన షెడ్యూల్ ప్రాంతాలలో భూమిని తక్కువగా అంచనా వేయడం వంటి ఉల్లంఘనలు కొనసాగుతున్నాయి. షెడ్యూల్ ప్రాంతాలు అంటే రాజ్యాంగంలోని 5వ షెడ్యూల్ కింద నియమించబడిన తరువాయి 2లో

## 16 మంది ఎమ్మెల్యేలపై

# సిఎం అసహనం

- పంచాయతీ ఎన్నికల్లో రెబల్స్‌ను సమన్వయం చేయలేకపోవడంపై రేవంత్‌రెడ్డి ఆగ్రహం
- వైఖరి మార్చుకోవాలని ఆదేశం

ప్రజాపక్షం/హైదరాబాద్

పంచాయతీ ఎన్నికలలో రెబల్స్‌ను సమన్వయం చేయలేని ఎమ్మెల్యేలు, నియోజకవర్గ ఇన్‌చార్జీలపై ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, టిపిసిసి అధ్యక్షులు బి.మహేష్‌కుమార్ గౌడ్ అసహనం వ్యక్తం చేశారు. పంచాయతీ ఎన్నికల్లో సరిగా పనిచేయని 16 మంది ఎంఎల్‌ఎలపై వారు ఆగ్రహం వ్యక్తం చేసినట్లు తరువాయి 2లో

## ఏనుగులను

# ఢీకొన్న రైలు

- పట్టాలు తప్పిన సైరాంగ్-న్యూఢిల్లీ రాజధాని ఎక్స్‌ప్రెస్
- ఘటనలో ఏడు గజాలు మృతి, విచారణకు ఆదేశించిన అసోం సిఎం




**నాగావ్/గువాహటి :** రైలు ఢీకొట్టడంతో ఏనుగులు మృత్యువాత పడ్డాయి. శనివారం తెల్లవారుజామున అసోంలోని హోజాయ్ జిల్లాలో సైరాంగ్–న్యూఢిల్లీ రాజధాని ఎక్స్‌ప్రెస్ రైలు ఏనుగుల గుంపును ఢీకొట్టింది. ఈ ఘటనలో ఏడు ఏనుగులు మృతి చెందగా, మరొకటి గాయపడిందని అధికారులు తెలిపారు. అయితే ఐదు బోగీలు, రైలు ఇంజన్ పట్టాలు తప్పాయన్నారు. మొదట ఎనిమిది ఏనుగులూ మరణించినట్లు వార్తలు వచ్చినా, తర్వాత వాటిలో ఒక తరువాయి 2లో



# ప్రపంచం
WORLD NEWS

## ఇరాన్‌లో ఇజ్రాయెల్ గూఢచారికి ఉరిశిక్ష

**టెహ్రాన్:** గూఢచర్యానికి పాల్పడిన నేరంపై ఒక యువకుణ్ణి ఇరాన్ ఉరిశిక్ష అమలు చేసింది. ఇజ్రాయెల్ తరపున గూఢచర్యానికి పాల్పడినందుకుగాను ఈ శిక్ష అమలు చేసినట్లు ఇరాన్ న్యాయస్థానం ప్రకటించింది. ఈ ఏడాది ఇజ్రాయల్, అమెరికా సైన్యాలు 12 రోజులపాటు ఇరాన్‌లో దాడులు చేశాయి. ఇరాన్ అణుకేంద్రాలను లక్ష్యంగా చేసుకుని కీలకస్థావరాలను ధ్వంసం చేమని ఈ రెండు దేశాలు ప్రకటించుకున్నాయి. దీనికి సంబంధించిన కీలక సమాచారం ఏ విధంగా బహిర్గతమైందన్న విషయంపై ఇరాన్ పోలీసులు, గూఢచారులు కొద్దినెలలుగా దర్యాప్తు చేస్తూ పలువురిని విచారించి ఉరిశిక్షలు అమలు చేస్తున్నారు. ఈ పరంపరలో భాగంగా మరో వ్యక్తిని కూడా ఉరితీశారు. అఘిక్ కేశవర్జ్ (27)ను శనివారం ఉదయం ఉరితీసినట్లు ఇరాన్ న్యాయవ్యవస్థ అధికార న్యూస్ ఏజన్సీ మిజాన్ ప్రకటించింది. కేశవర్జ్ ఒక అర్కిటెక్చర్ విద్యార్థి. ఈ ఏడాది ఆరంభంలోనే అతడిని అరెస్టు చేశారు. టెహ్రాన్, ఇస్ఫహాన్, ఉర్మియా, షహ్రౌద్ నగరాలలో దాదాపు 200 గూఢచారి కార్యకలాపాలను కేశవర్జ్ నిర్వహించాడని న్యాయస్థానం పేర్కొంది.

## బంగ్లాదేశ్ హిందూ కార్మికుడి హత్యకేసులో ఏడుగురు అరెస్టు

**ఢాకా/న్యూఢిల్లీ:** బంగ్లాదేశ్ మైమన్‌సింగ్ నగరలోని పారిశ్రామిక కార్మికుడు దీపూ చంద్ దాస్ (25) హత్య కేసులో పోలీసులు ఏడుగురిని అరెస్టు చేశారు. బంగ్లాదేశ్ తాత్కాలిక ప్రభుత్వం శనివారం మధ్యాహ్నం ఎక్స్ వేదికగా ఈ విషయం ప్రకటించింది. జులై ఉద్యమ నాయకుడు, ఒస్మాన్ హది మరణానంతరం బంగ్లాదేశ్‌లో అల్లర్లు చెలరేగిన తర్వాత అల్లరిమూకలు దీపూ చంద్ దాస్‌ను కొట్టి చంపి అతడి శవాన్నీ దహనం చేశారు. ఐతే 48 గంటల్లోనే నేరస్థులను పట్టుకున్నామని ప్రభుత్వం ప్రకటించింది. దేశంలోని వివిధ ప్రాంతాలలో ఈ అరెస్టులు చేశారు. అరెస్టయినవారిలో 19 నుండి 46 ఏళ్ళ లోపు వయసువారు నిందితులుగా ఉన్నారు. పోలీసులు చెప్పిన సమాచారం ప్రకారం దాస్ ఒక పరిశ్రమలో కార్మికుడు. తమ దేవుణ్ణి దూషించారన్న ఆరోపణలపై ఆయనను అల్లరిమూకలు మొదట కర్మాగారం వెలుపల తీవ్రంగా కొట్టి గాయపరిచాయి. ఒక చెట్టుకు ఉరితీశాయి. జాతీయ రహదారి పక్కనే అతడి మృతదేహాన్ని దగ్ధం చేసి అల్లరి మూకలు అక్కడి నుండి పరాయయ్యాయి. పోలీసులు మృతదేహాన్ని స్వాధీనం చేసుకుని మెడికల్ కాలేజీ ఆసుపత్రికి తరలించి పోస్టుమార్టం నిర్వహించారు. మహ్మద్ యూనుస్ నాయకత్వానగల తాత్కాలిక ప్రభుత్వం ఈ చర్యను తీవ్రంగా ఖండించింది. నేరస్థులను వదిలిపెట్టేది లేదని స్పష్టం చేసింది. బంగ్లాదేశ్‌లో తరచు ఇటీవలికాలంలో హిందూ కుటుంబాలపై దాడులు జరుగుతున్నాయి. ఇదిలా ఉండగా, బంగ్లాదేశ్‌లో ఉన్న భారత హై కమిషన్ కార్యాలయం ఒక ప్రకటన చేస్తూ భారతీయులు జాగ్రత్తగా ఉండాలని హెచ్చరించింది. అనవసర ప్రయాణాలు చేయవద్దని, ఊరిగే బయట తిరగొద్దని, అప్రమత్తంగా ఉంటూ రక్షణ చర్యలు తీసుకోవాలని కోరింది.

**భారత్ భూభాగంలో ఇద్దరు బంగ్లాదేశీ యువకులు హత్య**

సరిహద్దుల్లో సిల్హెట్ నగరం సమీపంలో ఇద్దరు బంగ్లాదేశీ యువకులను భారత్‌కు చెందిన ఖాసీవర్గీయులు కాల్చి చంపారని బంగ్లాదేశ్ పత్రికలు శనివారం వార్త ప్రచురించాయి. టీ తోటలతో అంత్యత సుందరమైన టూరిస్టు ప్రదేశాలున్న సిల్హెట్ వద్ద భారత్ ఈశాన్యరాష్ట్ర భూభాగంలోకి చొరబడి తోటలలో ఒక్కలను దొంగిలించారన్న నేరంపై ఇద్దరు బంగ్లాదేశీ యువకులను శనివారం మధ్యాహ్నం కాల్చి చంపారని వార్త వెలువడింది. ఒస్మాన్ హదీ మరణానంతరం చెలరేగిన అల్లర్లలో మైమన్‌సింగ్ నగరంలోని హిందూ పారిశ్రామిక కార్మికుడు దీపూ చంద్ దాస్ (25)ను చంపి జాతీయ రహదారిపై దహనం చేసిన ఘటన తర్వాత ఈ యువకుల హత్య ఉద్రిక్తతలకు దారితీసే అవకాశం ఉండటంతో పోలీసులు అప్రమత్తమయ్యారు. దందమా సరిహద్దు ప్రాంతంలో భారత్ భూభాగంలో జరిగిన ఈ ఘటనలో మరణించిన బంగ్లాదేశీ యువకులను మహ్మద్ అషిక్వర్ (19), మొసైద్ అలీ (22)గా గుర్తించినట్లు బంగ్లాదేశ్ సరిహద్దు గార్డులు ప్రకటించారు.

## ప్రపంచం ముందు గర్వంగా నిలబడతాం

### ఒస్మాన్ హదీకి బంగ్లాదేశ్ నేత యూనుస్ నివాళి

**ఢాకా:** బంగ్లాదేశ్ 'జులై ఉద్యమం' నాయకుడు, 'ఇంక్విలాబ్ మంఛో' పార్టీ వ్యవస్థాపకుడు ఒస్మాన్ హది (32)కి ఢాకాలో వేలాదిమంది శనివారం అంతిమ నివాళులు అర్పించారు. భారీ భద్రత మధ్య ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. హంతకులను 24 గంటల్లో పట్టుకోకపోతే ఉద్యమం ప్రారంభిస్తామని ఇంక్విలాబ్ మంఛో పార్టీ హెచ్చరించింది. అతడి ఆత్మకోసం స్వర్గలోక ద్వారాలు తెరచుకోవాలని కోరుతూ నమాజ్–ఎ–జనజ ప్రార్థనలు నిర్వహించారు. బంగ్లాదేశ్ పార్లమెంటు సమీపంలోని మానిక్ మియా ఎవెన్యూలో ఈ కార్యక్రమం నిర్వహించారు. సౌత్ ప్లాజా జతియా సంఘ్సద్ భవన్ వద్ద జరిగిన అంత్యక్రియల కార్యక్రమానికి ముందు శనివారం మధ్యాహ్నం బంగ్లాదేశ్ తాత్కాలిక ప్రధాన సలహాదారు మహ్మద్ యూనుస్ కూడా పాల్గొన్ని ప్రార్థనలు చేశారు. ''బంగ్లాదేశ్ జాతి నిన్ను ఎన్నటికీ మరచిపోదు, నీ త్యాగం వృథా కాబోదు, నీవు ఎప్పటికీ దేశానికి స్ఫూర్తి రగిలిస్తూనే ఉంటావు, నీవు మరణించలేదు, మా మధ్యే ఉన్నావు, అనేక తరాలపాటు మాతోనే ఉంటావు, ఇక్కడకు వచ్చిన వేలాదిమంది నీకు వీడ్కోలు పలకడానికి రాలేదు, నీ స్ఫూర్తిని తీసుకుని నీపట్ల చిత్తశుద్ధి ప్రకటించేందుకు వీరంతా ఇక్కడకు వచ్చారు,నీవు మాకొక మంత్రోపదేశం చేశావు, బంగ్లాదేశ్ జాతి ఎన్నటికీ తలవంచుకుని నిలబడదు, అన్ని జీవన రంగాలకు నీ స్ఫూర్తిని తీసుకువెళతాం, ప్రపంచం ముందు గర్వంగా నిలబడతాం'' అని నివాళులు అర్పించారు. ''హది బంగ్లాదేశ్ ఎన్నికల్లో పోటీచేసి రాజకీయాలలో తన దార్శనికతను భాగం పంచాలనుకున్నాడు, ఆయన మనకు ఒక మార్గం చూపించాడు, ఆ మార్గంలో కొనసాగుదాం, దేశంలో ప్రతి పౌరుడుకీ న్యాయం జరిగేలా చూస్తాం'' అని భరోసా ఇస్తూ, ప్రజలు శాంతి, సహనం పాటించాలని కోరారు. ఊహించని రీతిలో వేలాదిమంది ఈ ప్రార్థనా కార్యక్రమంలో పాల్గొన్నారు. బంగ్లాదేశ్ జాతీయ కవి కాజీ నజ్రుల్ ఇస్లాం సమాధి పక్కనే హదిని కూడా ఖననం చేశారు. ఈ కార్యక్రమంలో యూనుస్‌తోపాటు ఆయన మంత్రివర్గ సభ్యులు, ఆర్మీ చీఫ్ జనరల్ వాకెర్ ఉజ్ జమాన్ హాజరయ్యారు. ప్రతిపక్ష బిఎన్‌పి పార్టీ మాజీ ప్రధానమంత్రి ఖలీదాజియా తరపున నాయకులు, జమాత్ ఎ ఇస్లామీ, నేషనల్ సిటిజెన్స్ పార్టీ నాయకులు పాల్గొని ప్రార్థనలు చేశారు.



శనివారం దేశవ్యాప్తంగా సంతాపదినం పాటించారు. హది గౌరవార్థం జాతీయ పతాన్ని అవనతం చేశారని హదీకి చెందిన ''ఇంక్విలాబ్ మంచ్'' పార్టీ అధికార ప్రతినిధి చెప్పారు. వందల మంది గుంపులు గుంపులుగా ప్రదర్శనలు చేస్తూ మానిక్ మియా ఎవెన్యూకు చేరుకున్నారు. బంగ్లాదేశ్‌లోని పలు ప్రాంతాలలో రెండో రోజు కూడా అక్కడక్కడ హింసాత్మక ఘటనలు జరిగాయి. హదీకి న్యాయం చేయాలని, ఆయన త్యాగాలు వృథా కారాదని యువకులు నినాదాలు చేశారు. షేక్ హసీనా భారత్ భూభాగం నుండి దేశంలోకి రెచ్చగొట్టే చర్యలకు పాల్పడుతోందని, భారత్‌కు పారిపోయి వెళ్ళిన నేరస్థులకు భారతదేశం ఆశ్రయం ఇస్తోందని వారు నినాదాలు చేశారు. హది అంత్యక్రియల్లో పాల్గొనేందుకు వచ్చేవారితో ఢాకా మెట్రో రైళ్ళు, వాహనాలన్నీ కిక్కిరిసిపోయాయి. అనేకవందలమంది కాలినడకన వెళ్ళారు.

**పత్రికాస్వేచ్ఛపై దాడి**
**బంగ్లాదేశ్ పత్రికా సంఘాల విమర్శ**

బంగ్లాదేశ్‌లో ప్రధానంగా కొన్ని మీడియా సంస్థలను లక్ష్యంగా చేసుకుని దహనాలు, దోపిడీలు, దాడులు జరిగాయి. బంగ్లాదేశ్ జర్నలిజం అధ్యాయంలో ఇది చీకటి రోజు అని గురువారం హింసాకాండపై పలు పత్రికలు వ్యాసాలు రాశాయి. వాస్తవానికి దాడికి గురైన మీడియాలు కూడా ఒస్మాన్ హదీని జాతీయ హీరోగానే చూశాయి. ఈ దాడి బంగ్లాదేశ్ పత్రికాస్వేచ్ఛపై దాడిగా పలు పత్రికా సంఘాలు పేర్కొన్నాయి. ఉద్దేశపూర్వకంగా దాడులు చేసినవారిని చట్టం ముందు నిలబెట్టాలని బంగ్లాదేశ్ పత్రికా సంఘాలు కోరాయి. ఢాకా యూనియన్ ఆఫ్ జర్నలిస్ట్స్ సజ్జాద్ అలమ్ ఖాన్ తపు, ప్రధాన కార్యదర్శి అఖ్తర్ హుస్సేన్ మీడియా కార్యాలయాలపై దాడులను తీవ్రంగా ఖండించారు. బంగ్లాదేశ్‌లో జర్నలిస్టులు, వారి కుటుంబాలు అభద్రతకు గురవుతున్నాయని, వారిని భద్రత కల్పించాలని కోరారు. దాడులు చేసినవారిని అడ్డుకోడానికి ప్రయత్నం చేసిన సంబంధిత సంపాదకులు, ముఖ్యులను అల్లరిమూకలు తీవ్రంగా దూషించి అవమానించారని చెప్పారు.

కాగా ఒస్మాన్ హదిపై కాల్పులకు, మరణానికి ఎలాంటి సంబంధం లేని మీడియాపై అల్లరి మూకలు దాడులు చేయడంపట్ల బంగ్లాదేశ్ ప్రధాన సలహాదారుడు మహ్మద్ యూనుస్ విచారం వ్యక్తం చేశారు. మీడియాకు, జర్నలిస్టులకు న్యాయం చేస్తానని హామీ ఇచ్చారు. ప్రదర్శకులు శాంతి, సహనం పాటించాలని కోరారు.

డిసెంబరు 12న రాజకీయ ప్రచార కార్యక్రమాల్లో పాల్గొన్న హదీ ఒక మసీదు లోపలి నుండి వస్తుండగా ముసుగుమనిషి కాల్పుల్లో తీవ్రంగా గాయపడ్డాడు. తర్వాత మెరుగైన చికిత్స కోసం అతడిని సింగపూర్‌కు తరలించగా గడచిన గురువారం రాత్రి హది మరణించాడు. మరణవార్త తెలియగానే బంగ్లాదేశ్‌లో అల్లర్లు మొదలయ్యాయి. హింసాకాండ చెలరేగింది. మీడియా సంస్థలను కూడా ధ్వంసం చేశారు. మీడియా సిబ్బంది దాదాపు మృత్యువుదాకా వెళ్ళి వెనక్కు వచ్చారు. పత్రికా కార్యాలయాలు ధ్వంసమయ్యాయి.

## ఒడిసా పోర్టు సిటీపై రష్యా దాడులు

### ఎనిమిది మంది మృతి

**మాస్కో:** ఉక్రేన్‌లోని నల్లసముద్ర రేవు పట్టణం ఒడిసా తీర ప్రాంతం లో రష్యా భారీ దాడులు చేసింది. ఈ దాడుల్లో ఎనిమిది మంది మరణించారు. మరో 27 మంది గాయపడ్డారు. ఉక్రేన్ అధికారులు ఈ విషయం ప్రకటించారు. రష్యా దళాలు అదేపనిగా తమ రేవు నగరాన్ని లక్ష్యంగా చేసుకుని దాడులు కొనసాగిస్తోందని తెలిపారు. పివ్‌డెన్నే పట్టణంలో ఉన్న మౌలిక సదుపాయాలపై కూడా క్షిపణి దాడులు చేసి తీవ్ర నష్టం కలిగించిందని తెలిపారు. కొంతమంది బస్సులో ప్రయాణం చేసి వెళుతుండగా ఈ దాడులలో చిక్కుకుని మరణించారు. గడచిన తొమ్మిది రోజులుగా రష్యా తమ రేవు నగరం ఒడిసాను లక్ష్యంగా చేసుకుని క్షిపణి దాడులు ఆపకుండా కొనసాగిస్తోందని ఉక్రేన్ అధికారులు చెప్పారు.

**రష్యన్ ఆస్తుల బహిరంగ దోపిడీ**

యూరప్‌లో విదేశాలలో స్తంభింపజేసిన రష్యన్ ఆస్తులను ఉక్రేన్ ప్రయోజనాలకోసం ఉపయోగించే ప్రయత్నాలు చేస్తే తీవ్ర పరిణామాలు ఎదురవుతాయని రష్యా అధ్యక్షుడు పుతిన్ హెచ్చరించారు. యూరోపియన్ యూనియన్ నాయకులు రష్యా ఆస్తులను బహిరంగంగా దోపిడీ చేయడానికి సిద్ధపడుతున్నారన్నారు. ఏడాది పరిణామాలపై పుతిన్ పత్రికాగోష్ఠి నిర్వహించారు. పలు ప్రశ్నలకు సమాధానాలు చెప్పారు. దొంగలు ఏదైనా రహస్యంగా దొంగిలిస్తారు, కానీ ఇక్కడ బహిరంగ దోపిడీ చేస్తున్నారు, ఇది దోపిడీ అనే మాట కంటే చాలా పెద్దది అని ఆయన విమర్శించారు. ఉక్రేన్‌కు 90 మిలియన్ యూరోలు రుణం ఇస్తున్నట్లు ప్రకటన వెలువడిన తర్వాత పుతిన్ ఈ వ్యాఖ్యలు చేశారు. ''వారు మన ఆస్తులను దోచుకుంటామని ప్రకటించలేదు, కానీ వాటిని సురక్షితం చేసి వాటిపై రుణం ఉక్రేన్‌కు ఇస్తున్నారు, అంటే యూరప్ దేశాలు చాలా వరకూ ఆర్థిక నష్టాలలో, ఆర్థిక సంక్షోభంలో కొనసాగుతున్నాయని బడ్జెట్‌లోటు ఎదుర్కొంటున్నాయని తెలుస్తోందన్నారు. ఫ్రాన్స్ దేశ జాతీయ రుణం 120 శాతం ఉంటే రష్యా రుణం 17.7 శాతం మాత్రమేనన్నారు. ఫ్రాన్స్ బడ్జెట్‌లోటూ ఆరు శాతంగా ఉందని, కానీ రష్యా బడ్జెట్ లోటు 2.7 శాతం మాత్రమేనని, వచ్చే ఏడాదినాటికి ఇది 1.6 శాతానికి చేరుతుందని అన్నారు. ఎదుటివారిని దోచుకోవడానికి నిర్ణయం తీసుకోవడం అంతసులభమైన విషయం కాదని అన్నారు.

## ఎప్సీన్ ఫైల్స్‌లో 550 పేజీలు విడుదల

**వాషింగ్టన్:** అమెరికా జస్టిస్ డిపార్ట్‌మెంట్ ఎడిట్ చేసిన ఎప్సీన్ ఫైల్స్‌లోని 550పైగా పేజీలను విడుదల చేసింది. గతంలో కోర్టు ఇచ్చిన అనుమతి మేరకు ఈ ఫైల్స్‌ను విడుదల చేయడం ప్రారంభించారు. ఐతే అమెరికా ప్రతిపక్షాలు ఈ చర్యను తీవ్రంగా విమర్శించాయి. సున్నితమైన భాగాలను తొలగించారని, సమాచారం సరిగ్గా లేదని విమర్శించారు. జస్టిస్ డిపార్ట్‌మెంట్‌విడుదల చేసిన పేజీలలో కొన్ని ఫోటోలు కూడా ఉన్నాయి. జెఫ్రీ ఎప్సీన్ ఇంటి లోపలిభాగాలు, ఇతరులతో దిగిన ఫోటోలున్నాయి. డెమోక్రటిక్‌పార్టీ నాయకులు తీవ్రంగా విమర్శించారు. బాహాటత్వ విధాన చట్టాన్ని ఉల్లంఘించారని ఆ పార్టీ నాయకులు విమర్శించారు.

## భూసేకరణ చట్టం

(మొదటి పేజీ తరువాయి)

పెద్ద గిరిజన జనాభా ఉన్న ప్రాంతాలు, గిరిజన సంక్షేమం కోసం ప్రత్యేక పాలనను మంజూరు అందిస్తాయి. సరూన డాక్యుమెంటేషన్ లేదా స్థానిక భాషలో సామాగ్రి లభ్యత లేకుండా ఆలస్యమైనా లేదా పైపై గ్రామసభ సంప్రదింపులు, సంప్రదింపు ప్రక్రియన నుండి మహిళలు, బలహీనవర్గాలను మినహాయించడం, ప్రభావిత వర్గాలతో నిజమైన ఆమోదయోగ్యమైన ఒప్పందం లేకుండా సమ్మతి ధృవీకరణ పత్రాలను యాంత్రికంగా జారీ చేయడంపై కూడా నివేదిక ఆందోళన వ్యక్తం చేసింది. డిసెంబరు 18న పార్లమెంట్ ముందు ప్రవేశపెట్టబడిన ఈ నివేదిక ఎల్ఎఆర్ఆర్ చట్టంలో గ్రామసభల ముఖ్యమైన పాత్రను ఎత్తి చూపింది. గ్రామసభ సమ్మతిని కాగితంపై కేవలం లాంఛనప్రాయంగా పొందే సంఘటనలు పెరుగుతున్నాయి. వాస్తవానికి సంబంధిత ప్రాజెక్టల వల్ల జనాభాలో ఎక్కువ మంది ప్రభావితం కాకుండా అటవీ హక్కుల చట్టం (ఎఫ్ఆర్ఎ) 2006 నిబంధనలు ఉల్లంఘించి అటవీ భూమిని సేకరిస్తున్న మానవ సందర్భాల గురించి కమిటీకి సమాచారం అందించబడిందని నివేదిక పేర్కొంది. అటవీ వర్గాల భూమి, వనరుల హక్కులను కాపాడటానికి ఎల్ఎఆర్ఆర్ చట్టం, ఎఫ్ఆర్ఎ మధ్య అనుసంధానం చాలా అవసరమని కూడా ఆ నివేదిక పేర్కొంది. కొన్ని సందర్భాలలో సామాజిక ప్రభావం అంచనాను (ఎస్ఐఎ), పర్యావరణ ప్రభావ అంచనా (ఇఐఎ)లను లాంఛనంగా నిర్వహిస్తున్నారు. నివేదికలు, కొనుగోళ్లకు అనుకూలంగా ఉన్నాయి. కొన్ని సందర్భాలలో భూమి విలువను చాలా వరకు లెక్కించాలని చట్టం చెబుతున్నప్పటికీ సర్కిల్ రేట్లు పాతవి లేదా తక్కువగా నిర్ణయించబడ్డాయి. కాబట్టి మూల విలువ బలహీనంగా ఉందని కమిటీ తెలియజేసింది. డిస్ట్రెస్ సేల్ డీడ్‌లు ధరలను తగ్గిస్తాయని, సరైన సేల్‌డీడ్‌లు చాలా తక్కువ కాబట్టి మార్కెట్ విలువ నిజమైన విలువను ప్రతిబింబించదు అని కమిటీ పేర్కొంది. అంతేకాకుండా గిరిజన కుటుంబాలను సజీవంగా ఉంచే సాధారణ వనరులైన మేత భూములు, కమ్యూనిటీ అటవీ వనరుల ప్రాంతాలు, పవిత్రమైన తోటలు, నీటివనరులు, సాగు ప్రాంతాలను మార్చడం, వెదురు, తేనె, వంట చెరుకు, మేత, ఔషధ మొక్కలు, అడవి ఆహారాలు మొదలైన వాటిని సేకరించే మార్గాలు వదిలివేయబడ్డాయని కమిటీ నివేదిక పేర్కొంది. జాతీయ పర్యవేక్షణ కమిటీ (ఎన్ఎంసి) పనితీరును కూడా ఆ కమిటీ ప్రశ్నించింది. కెన్ బెట్వా లింక్, పోలవరం వంటి ప్రాజెక్ట్‌లను కాలానుగుణంగా సమీక్షిస్తున్నప్పటికీ స్థిరనివాసులలో అసంతృప్తిని చల్లార్చలేకపోయిందని నివేదిక వెల్లడించింది. సంస్థాగత యంత్రాంగాలు ఉన్నప్పటికీ భూసేకరణ, పరిహారం, పునరావాసం, పునరావాసాలకు సంబంధించిన ఫిర్యాదులలో గణనీయమైన తగ్గుదలలు లేకపోవడంపై ఆందోళన వ్యక్తం చేసింది.కెన్‌బెట్వాతో సహా ఈ ప్రాజెక్ట్‌లో పర్యావరణ, సామాజిక సరిహద్దులను దాటి నీరు మళ్లించడం కలిగిఉంటాయని, అటవీ భూమి, నదీ ఆవాసాలు, వరదమైదానాలు, సహజవనరులను స్వాధీనం చేసుకోవడం లేదా మళ్లించడం అవసరమని కమిటీ పేర్కొంది.ఒడిశాలోని నిపుణుల సమర్పణలలో రాయగడ, కలహండి జిల్లాల పరిపాలనా యంత్రాంగాలు సిజిమాలి బాక్సైట్ గనుల కోసం ఏకపక్ష ప్రక్రియలను అనుసరించాయని, అటవీ భూములు, గ్రామ ఉమ్మడి భూములను మళ్లించడం, నకిలీ గ్రామ సభలను నిర్వహించడం వంటివి ఉన్నాయని కమిటీ నివేదిక పేర్కొంది.

## ఉపాధిహామీ రద్దు

(మొదటి పేజీ తరువాయి)

ఉన్నాయని ఆందోళన వ్యక్తం చేసింది. ఉద్యోగ హామీ పథకం నుండి గాంధీ పేరును తొలగించడమే సమస్య కాదని, ఆ పథకం అసలు లక్ష్యమే దెబ్బతిందని, ఇదే ప్రధాన సమస్య అని డిఎంకె పత్రిక 'మురసోలి' పేర్కొంది. గాంధీ పేరును తొలగించిన మొత్తం వ్యవహారంలో ఇతర సమస్యలు కనుమరుగయ్యాయని, గాంధీజీ పేరును తొలగించడం వల్ల ఆయన ప్రతిష్టకు ఎలాంటి నష్టం వాటిల్లదని, ఆయన పేరును తొలగించడం వల్ల ప్రజలు ఆయనను మరింత ఎక్కువగా గుర్తుంచుకుని, ఆయన గురించి మాట్లాడుకుంటున్నారని మురసోలి డిసెంబర్ 20, 2025 నాటి తన సంపాదకీయంలో పేర్కొంది. అధికార పార్టీ 'జి రామ్ జి' గ్రామీణ ఉపాధిహామీ బిల్లును వ్యతిరేకించడానికి 10 కారణాలను కనుగొన్నది. ఆ పేరును పలకడానికి కూడా చాలా కష్టంగా ఉందని తిరస్కరించింది. గ్రామీణ భారతదేశానికి 125 రోజుల పాటు హామీతో కూడిన ఉద్యోగాలను కల్పించే వికసిత్ భారత్ గ్యారంటీ ఫర్ రోజ్‌గార్ అండ్ ఆజీవికా మిషన్ (గ్రామీణ్) లేదా 'విబి– జి రామ్ జి' బిల్లును పార్లమెంటు ఉభయ సభలు ఆమోదించిన విషయం తెలిసిందే. కేంద్రం, రాష్ట్రాల మధ్య 60:40 నిష్పత్తిలో వ్యయ పంపిణీ రాష్ట్రాల నిధులను 'దోచుకోవడమే' అని డిఎంకె పేర్కొంది. కొత్త పథకంలో 125 రోజుల పాటు పని కల్పిస్తామని చెబుతున్నప్పటికీ అది కచ్చితంగా జరగదని, ద్రవిడ తమిళ దినపత్రిక ఒక నిబంధనను ఉదహరించింది. దీని ప్రకారం... రాష్ట్ర ప్రభుత్వాలు ఒక ఆర్థిక సంవత్సరంలో విత్తనాలు వేయడం, పంట కోయడం వంటి ప్రధాన వ్యవసాయ కాలాలను కలుపుకొని, మొత్తం అరవై రోజుల కాలాన్ని ముందుగానే తెలియజేయాలి. ఈ కాలంలో, 'విబి– జి రామ్ జి' చట్టం కింద పనులు చేపట్టరాదు. ఈ నిబంధన వ్యవసాయ పనులలో పాల్గొనని వారిని ప్రభావితం చేస్తుంది. అలాగే, లబ్ధిదారులను కేంద్ర బహుమితీయ పేదరిక సూచిక (ఎంపిఐ) ఉపయోగించి జాబితా చేయనున్నారు. ఇది పేదరికాన్ని నిర్మూలించడానికి పోరాడుతున్న తమిళనాడు వంటి రాష్ట్రాలను నేరుగా ప్రభావితం చేస్తుంది. కొంత డేటాను ఉదహరించి పేదరికం నిర్మూలించబడిందని చెప్పి కొత్త పథకాన్ని నిలిపివేయవచ్చు. పాత చట్టం ప్రకారం, ఉద్యోగం పొంద డం ప్రజల హక్కు, ఇప్పుడు కొత్త బిల్లు ప్రకారం, ఉద్యోగాలు అందుబాటులో ఉంటేనే అందిస్తారు. ఈ కొత్త చర్య సమాఖ్య స్ఫూర్తికి, రాష్ట్ర స్వయంప్రతిపత్తికి విరుద్ధంగా ఉంది. ఒక నిబంధన ప్రకారం ప్రతి రాష్ట్రానికి ఉద్యోగాలను కేంద్రమే నిర్ణయించే అధికారాన్ని కల్పిస్తుంది. ఇటువంటి నిబంధన బిజెపియేతర పాలిత రాష్ట్రాలకు ద్రోహం చేయడానికి దారితీస్తుంది. గత చట్టంలా కాకుం డా, పని కల్పించలేని పక్షంలో పరిహారం అందించడానికి ఇందులో ఎలాంటి అవకాశం లేదు. 125 రోజుల పాటు ఉద్యోగాలు కల్పిస్తారనే హామీ కూడా లేదు. ఈ కొత్త బిల్లులో ఈ పథకాన్ని ఎప్పుడైనా నిలిపివేయడానికి వీలు కల్పించే అన్ని లక్షణాలు ఉన్నాయి. కాగా, ఎఐఎడిఎంకె అధినేత ఎడప్పాడి కె పళనిస్వామిని లక్ష్యంగా చేసుకుని ఉపాధి హామీ పథకానికి జాతిపిత పేరును పునరుద్ధరించాలని కేవలం ఒక ప్రకటన జారీ చేసినందుకు డిఎంకె పత్రిక ఆయనపై విమర్శలు గుప్పించింది. 'పళనిస్వామి ఈ పథకంలో చేసిన ఇతర మార్పులన్నింటినీ అంగీకరిస్తున్నారా? ఇంకా, సిఎఎ, మూడు వ్యవసాయ చట్టాల (తరువాత రద్దు చేయబడ్డాయి) విషయంలో దేశం చూసిన విధంగానే, పళనిస్వామి ప్రజలను మోసం చేసే తన జిమ్మిక్కును పునరావృతం చేస్తున్నారని డిఎంకె పత్రిక ఆరోపించింది.

## పోరాడుతాం

(మొదటి పేజీ తరువాయి)

జీవనోపాధి మార్గంగా మారిందని మాజీ పార్టీ అధ్యక్షురాలు పేర్కొన్నారు. ఉపాధి హామీ పథకం కారణంగా వలసలు ఆగిపోయాయని, ఉపాధికి చట్టపరమైన హక్కు కల్పించబడిందని, గ్రామ పంచాయతీలకు సాధికారత లభించిందని ఆమె అన్నారు. 'మహాత్మా గాంధీ గ్రామ స్వరాజ్య స్ఫూర్తితో కూడిన భారతదేశ కలను సాకారం చేసే దిశగా ఎంజినరేగా ద్వారా ఒక పటిష్టమైన అడుగు పడిందని సోనియాగాంధీ ఉద్ఘాటించారు. 'కానీ ఇటీవల ప్రభుత్వం ఈ విప్లవాత్మకమైన పథంపై బుల్డోజర్ నడపడం చాలా విచారకరమన్నారు. మహాత్మా గాంధీ పేరును తొలగించడమే కాకుండా, ఎలాంటి చర్చ లేకుండా, ఎవరినీ సంప్రదించకుండా, ప్రతిపక్షాలను విశ్వాసంలోకి తీసుకోకుండా ఈ పథకం స్వరూపాన్ని, నిర్మాణాన్ని ఏకపక్షంగా మార్చారని మండిపడ్డారు. కొత్త చట్టం ప్రకారం, ఎవరికి ఎంత ఉపాధి, ఎక్కడ, ఏ పద్ధతిలో లభిస్తుందో, క్షేత్రస్థాయి వాస్తవాలకు దూరంగా ఉన్న ఢిల్లీలోని ప్రభుత్వమే నిర్ణయిస్తుందని ఆమె వాపోయారు. ఎంజి నరేగాను తీసుకురావడంలో, అమలు చేయడంలో కాంగ్రెస్‌కు కీలక పాత్ర ఉందని పేర్కొంటూ, ఇది ఎప్పుడూ ఒక పార్టీకి సంబంధించిన విషయం కాదని ఆమె స్పష్టం చేశారు. 'ఇది జాతీయ ప్రయోజనాలకు, ప్రజల ప్రయోజనాలకు సంబంధించిన పథకం. ఈ చట్టాన్ని బలహీనపరచడం ద్వారా మోదీ ప్రభుత్వం దేశవ్యాప్తంగా గ్రామీణ రంగంలోని కోట్లాది మంది రైతులు, కార్మికులు, భూమిలేని పేదల ప్రయోజనాలను దెబ్బతీసిందన్నారు. ఈ దాడిని ఎదుర్కోవడానికి తామందరం సిద్ధంగా ఉన్నామన్నారు. '20 సంవత్సరాల క్రితం, మన పేద సోదర సోదరీమణులకు ఉపాధి హక్కును కల్పించడానికి నేను కూడా పోరాడాను; ఈ రోజు, ఈ నల్ల చట్టానికి వ్యతిరేకంగా పోరాడటానికి నేను కట్టుబడి ఉన్నాను. నాలాంటి కాంగ్రెస్ నాయకులందరూ, లక్షలాది మంది కార్యకర్తలు మీకు అండగా నిలుస్తారు' అని సోనియాగాంధీ తన వీడియో ప్రకటనలో అన్నారు. రద్దు చట్టానికి వ్యతిరేకంగా తమ పోరాటాన్ని క్షేత్రస్థాయికి తీసుకువెళ్తామని కాంగ్రెస్ ఇంతకు ముందు పేర్కొంది. గురువారం పార్లమెంట్ 20 ఏళ్ల నాటి మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం లేదా ఎంజినరేగా స్థానంలోకి తీసుకురావడానికి ఉద్దేశించిన 'విబి–జి రామ్ జి' బిల్లును ఆమోదించింది.

## ఢీకొన్న రైలు

(మొదటి పేజీ తరువాయి)

ఏనుగు పిల్ల గాయాలతో ఉన్నట్లు గుర్తించామని తెలిపారు. తెల్లవారుజామున 2.17 గంటలకు జరిగిన ఈ ప్రమాదంలో ప్రయాణికులెవరూ గాయపడలేదన్నారు. అసోం ముఖ్యమంత్రి హిమంత బిస్వా శర్మ అటవీ శాఖను వివరణాత్మక విచారణ జరిపి, వన్యప్రాణుల కారిడార్లను సురక్షితం చేయాలని ఆదేశించగా, రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షుడు గౌరవ్ గొగోయ్ ఈ ప్రమాదానికి ప్రస్తుత ప్రభు త్వం హయాంలో ప్రణాళికారహితంగా, సరైన నియంత్రణ లేకుండా జరుగుతున్న అభివృద్ధి కారణమని ఆరోపించారు. ఈ ప్రమాదం తర్వాత పలు రైళ్లను రద్దు చేశారు. మరికొన్నింటిని దారి మళ్లించగా, కొన్నింటిని పాక్షికంగా రద్దు చేశారు. నాగావ్ డివిజనల్ ఫారెస్ట్ ఆఫీసర్ సుహాస్ కదమ్ పిటిఐతో మాట్లాడుతూ చాంగజురాయ్ గ్రామం లో దట్టమైన పొగమంచు కారణంగా జరిగి ఉండవచ్చని అనుమానిస్తున్నట్లు తెలిపారు. మరణించిన ఏనుగులకు పోస్ట్‌మార్టం జరుగుతోంది, గాయపడిన ఏనుగుకు స్థానిక పశువైద్యులు చికిత్స అందిస్తున్నారన్నారు. ఎన్ఎఫ్ఆర్ చీఫ్ అధికార ప్రతినిధి కపింజల్ కిషోర్ శర్మ మాట్లాడుతూ ఈ ప్రమాదం ఏనుగుల కారిడార్‌గా గుర్తించని ప్రదేశంలో జరిగిందని పేర్కొన్నారు. రైలు డ్రైవర్ ఏనుగుల గుంపును గమనించి అత్యవసర బ్రేకులు వేసినప్పటికీ ఏనుగులు రైలును ఢీకొన్నాయన్నారు. ప్రమాదం జరిగిన వెంటనే యాక్సిడెంట్ రిలీఫ్ రైళ్లు, ఎన్ఎఫ్ఆర్ జనరల్ మేనేజర్, లుండింగ్ డివిజనల్ రైల్వే మేనేజర్‌తో సహా ఉన్నతాధికారులు సంఘటనా స్థలానికి చేరుకున్నారని శర్మ చెప్పారు. గౌహతి రైల్వే స్టేషన్‌లో 03612731621/ 2731622/ 2731623 హెల్ప్‌లైన్ నంబర్లను యాక్టివేట్ చేసినట్లు ఆయన తెలిపారు.

## వారి గుండెల్లో రైళ్లు

(మొదటి పేజీ తరువాయి)

ఎంఎల్‌ఎలు వెడమా బొజ్జు, టిపిసిసి ప్రధాన కార్యదర్శులు, సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా టిపిసిసి అధ్యక్షులు బి.మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ జాతీయ ఉపాధి హామీ పథకానికి తూట్లు పొడుస్తూ గాంధీ పేరు తొలగింపు పూర్తిగా అప్రజాస్వామికమని, మహాత్మా గాంధీ పేరు దేశ ప్రజల హృదయాల నుంచి చెరపలేరన్నారు. బిజెపి నేతలు గాడ్సేను పూజించే వారు కాబట్టే గాంధీ పేరును తొలగించారన్నారు. అప్పటి ప్రధాని మన్మోహన్ సింగ్‌తో మాట్లాడి జాతీయ ఉపాధి హామీ పథకం తీసుకొచ్చారని, ప్రజలకు 100 రోజుల ఉపాధి కోసం జాతీయ ఉపాధి హామీ పథకం తీసుకువచ్చారని, 2014 లో అధికారంలోకి వచ్చిన బిజెపి జాతీయ ఉపాధి హామీ పథకానికి నిధులు కోత పెడుతూ వస్తోందని విమర్శించారు. రాజ్యాంగాన్ని మార్చే కుట్రలకు బిజెపి తెర లేపిందని, మను స్మృతి అమలు చేయాలని బిజెపి పన్నాగం పన్నిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. జాతీయ ఉపాధి హామీ పథకం కింద పనిచేసిన వెడమ బొజ్జు ఎంఎల్ఎ అయ్యారని మహేష్‌కుమార్ గుర్తు చేశారు. సోనియా గాంధీ కుటుంబంపై కక్ష్య పూరితంగా కేసులు పెడుతున్నారని, గాంధీ, నెహ్రూ లెగసిని మరిపించే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. లౌకికవాద దేశంలో మోదీ, అమిత్ షా పప్పులు ఉడకవని, కులాలు మతం పేరుతో రాజకీయం చేసే వారికి గుణపాఠం తప్పదన్నారు. వచ్చే ఎన్నికల్లో కేంద్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రావడం రాహుల్ గాంధీ ప్రధాని కావడం ఖాయమన్నారు. తెలంగాణ రాష్ట్రంలో పంచాయతీ ఎన్నికలో బిజెపికి ప్రజలు కర్ర కాల్చి వాత పెట్టారన్నారు.

## సిఎం అసహనం

(మొదటి పేజీ తరువాయి)

సమాచారం. ఇప్పటికైనా నాయకులు తమ వైఖరి మార్చుకుని పార్టీ నియ మ నిబంధనలకు లోబడి పనిచేయాలని ఆదేశించారు. పంచాయతీ ఎన్నికల ఫలితాలపై కాంగ్రెస్ అధిష్టానం టెలికాన్ఫరెన్స్ నిర్వహించింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి టిపిసిసి అధ్యక్షులు బి.మహేష్‌కుమార్ గౌడ్, కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇన్చార్జి మీనాక్షి నటరాజన్ తదితరులు సమావేశానికి హాజరయ్యారు. పంచాయతీ ఎన్నికల ఫలితాలపై వారు చర్చించారు. కాంగ్రెస్ పార్టీ వర్గాల సమాచారం ప్రకారం రెబల్స్‌తో సమన్వయ లోపం, బంధువులను అభ్యర్థులుగా నిలబెట్టడాన్ని వారు తప్పుబట్టారు. పార్టీకి తీరని నష్టం చేశారని ఆగ్ర హం వ్యక్తం చేశారు. తెలంగాణలో జరిగిన గ్రామ పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ జయకేతనం ఎగురవేసింది. మొదటి, రెండో విడతల్లో సుమారు 56 శాతం స్థానాలను గెలిచిన పార్టీ మూడో విడతలోనూ అదే ఆధిక్యాన్ని కొనసాగించింది. కాగా 31 జిల్లాల్లోని 12,733 పంచాయతీ సర్పంచి పదవులకు మూడు విడతల్లో ఎన్నికలు జరిగాయి. ఇందులో 7,010 స్థానాల్లో కాంగ్రెస్ విజయం సాధించింది. 3,502 స్థానాల్లో బిఆర్ఎస్ గెలుపొందిం ది. బిజెపి 688 స్థానాలు పొందగా, ఇతరులు 1,505 స్థానాల్లో గెలిచారు. అయితే తమకు పట్టున్న కొన్ని చోట్ల స్థానాలను కోల్పోవడంపై కాంగ్రెస్ అధిష్టానం సీరియస్‌గా ఉంది. ఈ క్రమంలోనే అందుకు బాధ్యులైన ఎంఎల్‌ఎలు, నియోజకవర్గ బాధ్యులతో సమావేశం నిర్వహించింది.

## భారీ దాడులు

(మొదటి పేజీ తరువాయి)

ఆయన చెప్పారు. వాటిని ధ్వంసం చేశామని, ఈ దాడులు విజయవంతమయ్యాయని రాకీమౌంట్‌లో చెప్పారు. డిసెంబరు 13వ తేదీన సిరియా పాల్మైర్‌లో ఐఎస్ ఉగ్రవాదులు దాడి చేసి ఇద్దరు అమెరికా సైనికులను చంపారు. ఈ దాడుల్లో ఒక అమెరికా సివిలియన్ ఇంటర్‌ప్రెటేటర్ కూడా మరణించాడు. దీనికి ప్రతీకారంగా భారీ ఎత్తున ఐఎస్ స్థావరాలపై శుక్రవారం రాత్రి తొమ్మిది గంటలకు ఈ దాడులు ప్రారంభమయ్యాయి. పశ్చిమ ఆసియా ప్రాంతంలో అమెరికా సైనికులపైన లేదా అమెరికా భాగస్వామ్యదేశాలపైన దాడులు చేయడం లేదా వారిని హాని తలపెట్టిగానీ అమెరికా సైన్యం అవిశ్రాంతంగా పోరాటం చేస్తుందని ఈ సందర్భంగా ట్రంప్ ప్రకటన చేశారు. అమెరికా రక్షణమంత్రి హెగ్సెత్ మాట్లాడుతూ, ఇది యుద్ధారంభం కాదని, కేవలం ప్రతీకార చర్య మాత్రమేనన్నారు. ఈ దాడుల అనంతరం సిరియా ప్రభుత్వం ఒక ప్రకటన చేస్తూ ఐఎస్ఐఎల్ గ్రూపు ఉగ్రవాదులకు సిరియా ఎప్పటికీ స్వర్గథామం కాబోదని, వాటిపై పోరాటానికి సిరియా కట్టుబడి ఉందని పేర్కొంది. అదేవిధంగా అమెరికా సెంట్రల్ కమాండ్ కూడా ఎక్స్ వేదికగా ఒక ప్రకటన చేస్తూ, ఫైటర్ జెట్లు, ఎటాక్ హెలికాప్టర్లు, పదాతిదళ బృందాలు దాదాపు 70 మౌలిక సదుపాయాలు, ఆయుధ కేంద్ర స్థావరాలపై దాడులు చేసినట్లు పేర్కొంది. అనేక ప్రాంతాలలో ఈ స్థావరాలు ఉన్నాయని తెలిపింది. ఐతే ఐఎస్ సంస్థ బహిరంగంగా దీనిపై ఎలాంటి వ్యాఖ్యానాలు చేయలేదు.

## శిక్షకు చట్టం తెస్తాం

(మొదటి పేజీ తరువాయి)

బోధనల స్ఫూర్తితో ప్రజా ప్రభుత్వం పనిచేస్తోందన్నారు.ఎవరు ఎన్ని విధాలుగా ఇబ్బంది పెట్టినా, దుష్ప్రచారం చేసినా, రాష్ట్రంలో శాంతిని కాపాడుతూ సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామన్నారు. క్రిస్టియన్ మిషనరీలు విద్య, వైద్యాన్ని ప్రాధాన్యతగా తీసుకుని పేదలకు అందించాయన్నారు. ఒక యుద్ధంలా, యజ్ఞంలా అంకితభావంతో ప్రభుత్వంతో పోటీ పడి పేదలకు విద్య, వైద్యాన్ని అందించాయని చెప్పారు.

## అజ్మీర్ షరీఫ్ దర్గాకు చాదర్

**ప్రజాపక్షం/హైదరాబాద్:** హజ్రత్ ఖ్వాజా మొహియుద్దీన్ చిష్తి 814వ ఉర్సును పురస్కరించుకుని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తరపున ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి అజ్మీర్ షరీఫ్ దర్గాకు చాదర్‌ను సమర్పించారు. అజ్మీర్ షరీఫ్ దర్గా ఆధ్యాత్మికత, సామాజిక సామరస్యం, ప్రేమ, సోదరభావానికి చిహ్నంగా నిలుస్తుంది. డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో అజ్మీర్ షరీఫ్ దర్గాకు చాదర్ సమర్పించిన సందర్భంగా మంత్రులు మహమ్మద్ అజారుద్దీన్, పొంగులేటి శ్రీనివాస రెడ్డి, ప్రభుత్వ సలహాదారులు వేం నరేందర్ రెడ్డి, మహమ్మద్ షబ్బీర్ అలీ, ఎంపి పోరిక బలరాం నాయక్, పలువురు ఎంఎల్‌ఎలు టిఎంఆర్ఇఐఎస్ వైస్ చైర్మన్ ఫహీమ్ ఖురేషీ, తెలంగాణ హజ్ కమిటీ చైర్మన్ సయ్యద్ అఫ్జల్ ఖాద్రీపాషా బియాబని, వక్ఫ్ బోర్డు చైర్మన్ అజ్మతుల్లా హుస్సేనీ, మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఒబేదుల్లా కొత్వాల్‌తో పాటు ఇతర ముస్లిం మైనారిటీ నేతలు హాజరయ్యారు.



# జనరల్
STATE & REGIONAL NEWS

## 2026-27 ఆర్థిక సంవత్సరం వార్షిక బడ్జెట్ సిద్ధం

ప్రజాపక్షం/హైదరాబాద్: రాష్ట్ర ప్రభుత్వం 2026–27 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన వార్షిక బడ్జెట్‌ను సిద్ధం చేసే ప్రక్రియను ప్రారంభించింది. వచ్చే ఆర్థిక సంవత్సరం లో తమ తమ కార్యకలాపాల కోసం అవసరమయ్యే అంచ నా వ్యయాల ఆధారంగా బడ్జెట్ ప్రతిపాదనలను సిద్ధం చే యాల ని రాష్ట్ర ఆర్థిక శాఖ అన్ని శాఖలను ఆదేశించింది. ఈ మేరకు ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి సందీప్ కుమార్ సు ల్తానియా శనివారం ఉత్తర్వులను (జిఒఎంఎస్ 153) జారీ చేశారు. బడ్జెట్ ప్రతిపాదనలను సిద్ధం చేయడానికి సంబంధించిన వివ రణాత్మక మార్గదర్శకాలను ఈ ఉత్తర్వులలో పొందుపరిచా రు. అన్ని శాఖలూ తమ బడ్జెట్ ప్రతిపాదనల ను 2026 జన వరి 3వ తేదీలోగా సచివాలయంలోని తమ సంబంధిత విభా గాధిపతుల కార్యాలయాలకు ఆన్‌లైన్‌లో సమర్పించాల్సి ఉం టుంది. ఆ తర్వాత, సంబంధిత విభాగాధిపతుల కార్యాల యాలు ఈ ప్రతిపాదనలను తమ వ్యాఖ్యలతో సహా 2026 జనవరి 6వ తేదీలోగా ఆర్థిక శాఖకు పంపాలి.

## మరణాల రేటు నివారించడమే లక్ష్యంగా
# జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాలు

- ప్రతీ జిల్లాలో రోడ్డు భద్రత ఫోర్స్ వలంటీర్ల బృందాల ఏర్పాటు
- రోడ్డు నిబంధనలపై విద్యార్థులకు, డ్రైవర్లకు అవగాహన సదస్సులు
- జిల్లా కలెక్టర్‌లతో వీడియో కాన్ఫరెన్స్‌లో మంత్రి పొన్నం ప్రభాకర్




ప్రజాపక్షం/హైదరాబాద్ : రోడ్డు ప్రమాదాలను పూర్తి గా తగ్గించి మరణాల రేటును నివారించడమే లక్ష్యంగా జనవరి మాసంలో జరిగే జాతీయ రోడ్డు భద్రతా మాసో త్సవాలను విజయవంతం చేయాలని మంత్రి పొన్నం ప్రభాకర్ పిలుపునిచ్చారు. జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాలలో తీసుకోవాల్సిన కార్యాచరణపై సచివా లయంలో సిఎస్ కె.రామకృష్ణారావు, స్పెషల్ సిఎస్ వికా స్ రాజ్, రవాణా శాఖ కమిషనర్ ఇలాంబర్తిలతో కలిసి రవాణా శా ఖ మంత్రి పొన్నం ప్రభాకర్ జిల్లా కలెక్టర్‌ల తో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత సంవత్సరం తెలంగాణలో 25,934 రోడ్డు ప్రమాదాలు జరగగా, 7949 మరణిం చారని, రాష్ డ్రైవింగ్, డ్రైవర్ల నిర్లక్ష్యం వల్లే ప్రమాదాలు జరిగినట్లు గుర్తించామన్నారు. రోడ్డు సేఫ్టీపై ప్రతి జిల్లాలో ఏర్పడిన కమిటీలు ఈ నెలాఖరులోపు సమావే శాన్ని ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్‌లకు సూచించా రు. దీనిలో జిల్లా కలెక్టర్ చైర్మన్‌గా, ఆర్అండ్‌బి అధికా రి కన్వీనర్‌గా ఉంటారని, ఇందులో రవాణా శాఖ, ఆర్ టిసి, విద్యాశాఖ అధికారులు, పోలీస్, ట్రాఫిక్, ఇతర విభాగాల అధికారులు సమన్వయం చేసుకోవాలని సూ చించారు. ప్రతి జిల్లాలో రోడ్ భద్రతా ఫోర్స్ వాలంటీర్ బృందాలను ఏర్పాటు చేసి అన్ని గ్రామాల్లో, పాఠశాలల్లో అధికారులతో కలిసి అవగాహన కల్పించాలని ఆదేశించారు. పాఠశాలల్లో విద్యార్థులకు అవగాహన కల్పించ డానికి ఏర్పాటు చేస్తున్న చిల్డ్రన్ ట్రాఫిక్ అవేర్‌నెస్ పార్క్ అన్ని జిల్లా ల్లో ఏర్పాటు చేయడానికి జిల్లా కలెక్టర్‌లు చొరవ తీసుకోవాలని సూచించారు.

### క్యాష్‌లెస్ ట్రీట్‌మెంట్ ద్వారా రూ. 1.50 లక్షల ఉచిత చికిత్స..

రోడ్డు ప్రమాదానికి గురైన బాధితులకు గోల్డెన్ అవ ర్‌లో చికిత్స అందించే విధంగా కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన క్యాష్‌లెస్ ట్రీట్‌మెంట్ సమర్థవంతం గా అమలవుతుం దని, దీని ద్వారా బాధితుడికి ఏడు రోజుల్లో రూ. 1.50 లక్షల వరకు ఉచితంగా అందజేయబడుతుందన్నారు. అలాగే రోడ్డు ప్రమాద బాధితులను తక్షణ సహాయం అందించిన వా హనదారులను ప్రోత్సహించడానికి రహ వీర్ గుడ్ సమర్థన్ స్కీమ్ ద్వారా రూ.25 వేలు క్యాష్ అవార్డుతో అందించే పథకం రాష్ట్రంలో త్వరలోనే ప్రారం భం కానుందని తెలిపారు. రోడ్డు భద్రత మాసోత్సవం కార్యక్రమంలో మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఐఎఎస్‌లు, ఐపిఎస్‌లు, ఆర్‌టిఎ మెం బర్లు, నూతనంగా ఎన్నికైన గ్రామ పంచాయతీ సర్పంచ్‌లు, వార్డు మెంబర్లు అవగాహన కార్యక్రమంలో పాల్గొనేలా రవాణా శాఖ, పోలీస్ ,ఆర్‌టిసి ఇతర విభాగాల అధికారులు సమ న్వయం చేసుకోవాలని సూచించారు. చీఫ్ సెక్రెటరీ కే.రామకృష్ణ రావు మాట్లాడుతూ రోజురోజుకు పెరుగు తున్న రోడ్డు ప్రమాదాలను తగ్గించడానికి కింది స్థాయి నుండి రాజధాని వరకు విస్తృత అవగాహన ద్వారానే మరణాల రేటు తగ్గించవచ్చని సూచించారు. ప్రజ ల ఆస్తి, ప్రాణ నష్టాలను కాపాడే బాధ్యత మనందరిపై ఉందని, జిల్లా కలెక్టర్‌లు రోడ్‌సేఫ్టీ కమిటీలతో సమావే శాన్ని ఏర్పాటు చేసి, రవాణా శాఖ ఏర్పా టు చేసే కార్యా చరణలో పాల్గొనాలని ఆదేశించా రు. స్పెషల్ సిఎస్ వికాస్ రాజ్, రవాణా శాఖ కమిషనర్ ఇలాంబర్తి, జిల్లా కలెక్టర్‌లు , అడిషనల్ డిజి లా అండ్ ఆర్డర్ మహేష్ భగ వత్, ఆర్‌టిసి ఎండి నాగిరెడ్డి, ఎంజెపి సెక్రటరీ సైదులు, నేషనల్ హైవే స్ అథారిటీ అధికారులు, వివిధ సంక్షేమ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## జూబ్లీహిల్స్ గెలుపులో న్యాయవాదుల పాత్ర మరువలేనిది

నవీన్ యాదవ్ సన్మాన కార్యక్రమంలో మంత్రి పొన్నం



టిపిసిసి లీగల్ సెల్ ఆధ్వ ర్యంలో శనివారం నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్ లో జరిగిన జూబ్లీ హిల్స్ ఎమ్మెల్యే నవీన్ యాదవ్ సన్మాన కార్యక్రమానికి మంత్రి పొన్నం ప్రభాకర్ ముఖ్య అతిథిగా హాజరై ఆయనను సత్కరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ లీగల్ సెల్ చైర్మన్ అశోక్ గౌడ్ ఆధ్వర్యంలో నవీన్ యాదవ్‌కు సన్మానం చేయడం అభినందనీయమని, జూబ్లీహిల్స్ ఉప ఎన్ని కల్లో నవీన్ యాదవ్ గెలుపులో న్యాయవాదుల పాత్ర మరువలేనిదని కొనియాడారు. అడ్వకేట్‌లకి సంబం ధించిన సమస్యలు పరిష్కారం చేసి త్వరలో శుభవార్త అందిస్తానని చెప్పారు. జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే నవీన్ యాదవ్ మాట్లాడుతూ జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో తనకు కాంగ్రెస్ పార్టీ నుండి అవకాశం ఇచ్చిన అధి ష్టానం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రత్యేక ధన్యవా దాలు తెలిపారు. తన విజయం కోసం పొన్నం అశోక్ నేతృత్వంలో న్యాయవాదులు ఎంతో కృషి చేశారని, పార్టీ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో విజ యం సాధించమన్నారు. టిపిసిసి లీగల్ సెల్ చైర్మన్ పొన్నం అశోక్ గౌడ్ మాట్లాడుతూ జూబ్లీహిల్స్‌లో ఎమ్మెల్యేగా మొదటి సారి యువకుడు నవీన్ యాదవ్ విజయం సాధించారని, ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీకి అనుబంధంగా లీగల్ సెల్ ఆధ్వర్యంలో అనేక కార్యక్రమాలు కొనసాగుతున్నా యన్నారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి లీగల్ సెల్ సభ్యులు, న్యాయవాదులు, చిన్న శ్రీశైలం యాదవ్ , తదితరులు పాల్గొన్నారు.




# ప్రభుత్వ భూముల వేలం నిలిపివేయాలి

- గత ప్రభుత్వ హయంలో లీజుకిచ్చిన ప్రభుత్వ భూములను వెనక్కు తీసుకోవాలి
- రౌండ్ టేబుల్ సమావేశంలో సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కలపల్లి శ్రీనివాసరావు

ప్రజాపక్షం/హనుమకొండ : జిల్లాలో ప్రభుత్వ భూములను వేలం వేయ డాన్ని నిలిపివేయాలని సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివా సరావు డిమాండ్ చేశారు. హనుమకొండ బాలసముద్రంలోని సిపిఐ జిల్లా కార్యాలయంలో శనివా రం సిపిఐ , సిపిఎం హనుమకొండ జిల్లా కమిటీ ల ఆధ్వర్యంలో రౌండ్ టేంబుల్ సమావేశం జరిగిం ది. ఈ సమావేశంలో వామపక్ష పార్టీల, ప్రజా సం ఘాల నాయకులు పాల్గొన్నారు. ఈ సంద ర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్ల పల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ భూముల వేలంను నిలిపి వేయాలని అన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో లీజుకు ఇచ్చిన ప్రభుత్వ భూములను వెంటనే వెనక్కి తీసుకోవాలని అన్నా రు. ప్రభుత్వ భూములను పరిరక్షించాలని, వాటిని ప్రజా ప్ర యోజనాల కు ఉపయోగించాలని డిమాండ్ చేశారు. అద్దె భవనాలలో కార్యకలాపా లు నిర్వహిస్తు న్న ప్రభుత్వ కార్యాలయాలు, సంక్షేమ హాస్టల్స్ కోసం ప్రభుత్వ స్థలాలలో భవనాలను నిర్మించాలని సూచించారు. తెలంగాణ ఉద్యమకారుల సం ఘం రాష్ట్ర చైర్మన్, రిటైర్డ్ ప్రొఫెసర్ కూరపాటి వెంక ట నారాయణ మాట్లాడుతూ ప్రభుత్వ భూ ముల పరిరక్షణకై ఉద్యమించా లన్నారు. అందుకు వామపక్ష పార్టీలు నడుం బిగించాలని, ప్రజాసంఘా లు, పౌర సంఘాలను కలుపుకొని ప్రభుత్వం పై ఒత్తిడి తేవాలని సూచిం చారు. ఈ సందర్భంగా ప్రభుత్వ భూములను పరిరక్షించాలని కోరుతూ రానున్న రోజులలో నిర్వహించాల్సిన కార్యాచరణ కార్యక్రమాన్ని రూ పొందించారు. ఈ రౌండ్ టేంబుల్ సమావేశానికి సిపిఐ హనుమకొండ జి ల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి, సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు ఎం.చుక్క య్య అధ్యక్షత వహించగా ఎంసిపిఐ(యు) జిల్లా కార్యదర్శి ఎన్.హంసా రెడ్డి, సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ జిల్లా నాయకులు నున్నా అప్పారావు, డిబిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి చుంచు రాజేందర్, మాల మహానాడు జిల్లా అధ్య క్షుడు కె.రాంచందర్, సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు ఆద రి శ్రీనివాస్, జిల్లా సహాయ కార్యదర్శులు తోట బిక్షపతి, మద్దెల ఎల్లేష్, ప్రజాసంఘాల నా యకులు నేదునూరి రాజమౌళి, ఏదునూరి వెంకటరాజం, ఎన్.అశోక్ స్టా లిన్, కొట్టెపాక రవి, సిపి ఎం జిల్లా నాయకులు బొట్ల చక్రపాణి, టి.ఉప్ప లయ్య, కెవిపిఎస్, డివైఎఫ్ఐ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హక్కు కాపాడుకునేందుకు
# కలిసి కట్టుగా పోరాడుదాం

కేంద్రం కుట్రలకు నిరసనగా ‘ఉపాధి హామీ’నిరసన కార్యక్రమాలను జయప్రదం చేయండి: మంత్రి సీతక్క



ప్రజాపక్షం/హైదరాబాద్: మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హా మీ చట్టాన్ని నిర్వీర్యం చేసే కేంద్ర ప్రభుత్వ కుట్రలను నిరసిస్తూ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యం లో రాష్ట్ర వ్యాప్తంగా ఆదివారం తల పెట్టిన ఆందోళన కార్యక్రమాలను విజయవంతం చేయాలని రాష్ట్ర పం చాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ దానసరి అనసూయ సీతక్క విజ్ఞప్తి చేశారు. కూలీల ఉపాధి హక్కును కాపాడుకునేందుకు కలిసి కట్టుగా పోరాడుతామని, రాజకీయాలకు అతీ తంగా అందరూ ఉపాధి హామీ పరిరక్షణ పోరాటంలో పాలుపంచుకోవాలని కోరారు. నిరసన కార్యక్రమాల్లో కార్మికులు, కర్షకులు, కూలీలు, సర్పంచులు, ప్రజా స్వామ్యవాదు లు, ప్రగతిశీల శక్తులు పెద్ద ఎత్తున పాల్గొని, విజయవంతం చేయాలని పిలుపుని చ్చారు. పల్లెల్లో అర్హులైన ప్రతి కుటుంబానికి ఏడాదికి కనీసం వందరోజుల పాటు ఉపా ధి కల్పించేందుకు 20 ఏళ్ల క్రితం నాటి కాం గ్రెస్ ప్రభుత్వం తీసుకొచ్చిన ఉపాధి హామీ చట్టానికి నరేం ద్ర మోదీ నేతృత్వంలోని బిజె పి కేంద్ర ప్రభుత్వం ఉరి వేస్తోందని సీతక్క శని వారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఉపాధి హామీ కూలీల్లో 90 శాతం మంది ఎస్ సి, ఎస్‌టి, మహిళలు ఉపాధి పొందుతున్నారని, . వారి ఉపాధిని దెబ్బతీసేం దుకు కేంద్రం దుర్మార్గంగా వ్యవహరిస్తోందని సీతక్క మండిపడ్డారు. దేశ వ్యాప్తంగా ఉపాధి కూలీల్లో 60 శా తం మహిళలు, తెలంగాణ రాష్ట్రంలో ఉపాధి హామీ లబ్ధిదారుల్లో 62 శాతం మహిళలే ఉన్నారని, అలాగే 20 శాతం ఎస్‌సిలు, 20 శా తం ఎస్‌టిలు లబ్ధిదారు లుగా ఉన్నారని, కేంద్ర వైఖరి కారణంగా వారంతా ఉ పాధి కోల్పోయే పరిస్థితి వచ్చిందని తెలిపారు. ఉపాధి హామీ చట్టం కేవలం ఉపాధి హా మీ కల్పనకే పరిమితం కాలేదని, మహిళలు అట్టడుగు వర్గాల ఆర్థిక స్వేచ్ఛకు, ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచిందని మంత్రి సీతక్క అన్నారు. బిజెపి ప్రభుత్వం ప్ర తి ఏడాది పనిదినాలను తగ్గిస్తూ పేదల హక్కులను కా లరాస్తోందన్నారు. గత ఏడాదితో పోలిస్తే ఈ ఏడాది దేశ వ్యాప్తంగా 45 కోట్ల పనిదినాలకు కోత, తెలంగాణలో 5 కోట్ల పనిదినాలకు కోత పెట్టారని ఆరోపించా రు. జిరామ్‌జి చట్టం ద్వారా 125 రోజులు పని కల్పిస్తామని చెప్పినప్పటికీ , ఏ ఏడాదిలో కూడా 50 రోజులకు మించి పని ఇవ్వలేద ని, ఇదే విషయాన్ని కేంద్ర ప్రభుత్వమే పార్లమెంటుకు నివేదించిందని సీతక్క వివరించారు.

## ఎన్నికల విధులకు గైర్హాజరు.. షోకాజ్ నోటీసులు

ప్రజాపక్షం/కరీంనగర్ : మూడు విడతల్లో జరిగిన గ్రామపంచాయతీ ఎన్నిక లకు విధులు కేటాయించినప్పటికీ ఎటువంటి ముందస్తు అనుమతి లేకుండా గై ర్హాజరైన 713 మంది ఉద్యోగులకు జిల్లా విద్యాధికారి, గ్రామ పంచాయతీ ఎన్నికల నోడల్ అధికారి అశ్విని తానాజీ వాకడే షోకాజ్ నోటీసులు జారీ చేశారు. 11,14,17 తేదీల్లో జరిగిన ఎన్నికల్లో విధులు కేటాయించినప్పటికీ సంబంధిత ఉద్యోగులు విధులకు హాజరు కాలేదని, తద్వారా ఎన్నికల నిర్వహణకు అసౌ కర్యం ఏర్పడిందని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. జిల్లా ఎన్నికల అధికారి జారీ చేసిన ఆదేశాలను ఉల్లంఘించినందుకు సిసిఏ నియమాల ప్రకారం సదరు ఉద్యోగులపై చర్యలు ఎందుకు తీసుకోరాదో లిఖితపూర్వకంగా తెలియజేయాలని ఆదేశించారు.

## ప్రత్యేక అవసరాలున్న విద్యార్థులకు ఏడాది పొడవునా అడ్మిషన్లు

పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్ నవీన్ నికోలస్

ప్రజాపక్షం/హైదరాబాద్ : హైదరాబాద్‌లోని 3 ప్రత్యేక పాఠశాలల్లో 1నుంచి10వ తరగతి వరకు ప్రవేశాలకు గాను ప్రత్యేక అవసరాలు కలిగిన దివ్యాంగులు (అంధ, బధిర) విద్యార్థు ల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు పాఠశా ల విద్యాశాఖ సంచాలకులు డాక్టర్ ఇ.నవీన్ నికోలస్ తెలిపారు. ఇందుకు సంబంధించి అం ధ విద్యార్థులకు గాను మలక్‌పేట్‌లోని బాలికల పాఠశాల, దారుల్‌షిఫాలో బాలుర పాఠశాలలో హాస్టల్ సదుపాయంతో సహా నడుస్తున్నాయన్నా రు. అదేవిధంగా బధిర విద్యార్థులకు సంబం ధించి మలక్‌పేట్‌లో ఉన్నత పాఠశాల ఉందని తెలిపారు. ఈ మూడు పాఠశాలల్లో ప్రత్యేక అవ సరాలు కలిగిన (అంధ,బధిర) విద్యార్థులకు అన్నివసతులు కల్పించబడ్డయని ఈ పాఠశాల్లో సంవత్సరంపొడవునా అడ్మిషన్ల పొందే అవకా శం ఉంటుందని దీనిని సద్వినియోగం చేసుకో వాలని విద్యా శాఖ సంచాలకులు వెల్లడించా రు. మరిన్ని వివరాల కోసం దారుల్ షిఫా బా లుర (అంధులు) పాఠశాల ప్రిన్సిపల్ శ్రీనివాస్ రెడ్డి, సెల్ నంబర్ 9666691272,మలక్‌పేట్ బాలికల(అంధులు ) పాఠశాల అస్రా ఫాతిమా సెల్ నంబర్ 9849761418,మలక్‌పేట్ (బధి రులు) ఉన్నత పాఠశాల రామ్ మోహన్ సెల్ నంబర్9394889158 ద్వారా సంప్రదించా ల్సిందిగా నవీన్ నికోలస్ కోరారుకోరారు.

## గీత వృత్తిదారులకు ఎక్స్ గ్రేషియో విడుదల చేయాలి

తెలంగాణ రాష్ట్ర గీత పని వారల సంఘం అధ్యక్షుడు బొమ్మగాని ప్రభాకర్ డిమాండ్

ప్రజాపక్షం/హైదరాబాద్: గీత వృత్తిదారులకు విడుదల చేయాల్సిన ఎక్స్ గ్రేషియో రూ.13 కోట్లను తక్షణమే విడుదల చేయాలని, పెన్షన్‌ను రూ.5 వేలకు పెంచాల ని, అర్హులందరికీ మోపెడ్స్, బైకులు, సేఫ్టీ కిట్స్‌ను అం దించాలని తెలంగాణ రాష్ట్ర గీత పని వారాల సంఘం అ ధ్యక్షులు బొమ్మగాని ప్రభాకర్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డి మాండ్ చేశారు. ఈ విషయమై గత నవంబర్‌లో ధర్నా లు నిర్వహించామని, డిసెంబర్ మొదటి వారంలో హైద రాబాద్‌లో రాష్ట్ర సదస్సు నిర్వహించామని, ముఖ్యమం త్రి రేవంత్ రెడ్డి, మంత్రులు జూపల్లి కృష్ణారావు, పొన్నం ప్రభాకర్, ఎక్సైజ్ కమిషనర్‌లకు విజ్ఞాపన పత్రాలను అందజేసినప్పటికీ సమస్యలు అపరిష్కృతంగానే ఉన్నా యని ఆయన శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని బొ మ్మగాని ప్రభాకర్ డిమాండ్ చేశారు.షెడ్యూల్ ఏరియా లో వృత్తిదారులకు సహకార సంఘాలు,టిఎఫ్‌టిలో కే టాయించడం, ఎక్స్‌గ్రేషియా అమలు వర్తింపచేయాల ని, 560 జిఒ ప్రకారం ప్రతి సొసైటికీ పది ఎకరాల భూమి, దుకాణాలకు 100 గజాల స్థలాన్ని కేటాయిం చాలని డిమాండ్ చేశారు. సమస్యల పరిష్కారానికి ఆందోళన కార్యక్రమాలు చేపట్టాలని తెలిపారు.

## గోర్ బంజారా సాహిత్యానికి ‘పోర్యతార’ కొత్త దిక్సూచి

రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు



ప్రజాపక్షం/హైదరాబాద్ :తొలి సారిగా గోర్ బంజారా చరిత్రను నవల రూపంలో ఆవిష్కరించడం శుభపరిణామమని రాష్ట్ర పర్యాట క, సాంస్కృతిక, ఆబ్కారీ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నా రు. రవీంద్రభారతి ఆవరణలోని మంత్రి చాంబర్‌లో తె లంగాణ సాహిత్య అకాడమీ ప్రచురించిన తొలి తెలుగు గోర్ బంజారా చారిత్రక నవల ‘పోర్యతార’ను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విశ్వవ్యాప్తంగా విస్తరించిన గోర్ బంజారాల ఘన చరిత్ర ఇప్పటివరకు లిఖిత రూపంలో అందుబాటులోకి రాలే దని మంత్రి పేర్కొన్నారు. వారి జీవన విధానం, సంస్కృతి, సాహసాలు, పోరాటాలను నవల రూపంలో వెలికి తీసిన రచయిత ఆమ్ గోత్ వెంకట్ పవార్‌ను అభి నందించారు. ఆదివాసీ గిరిజన చరిత్రలను ముద్రణలోకి తీసుకువచ్చి, తెలంగాణ సాంస్కృతిక, సాహిత్య వారస త్వా న్ని నిలబెట్టాలన్న లక్ష్యంతో ప్రభుత్వం ముందుకె ళ్తోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రైకార్ చైర్మన్ డా. తేజావత్ బెల్లయ్య నాయక్, తెలంగాణ సాహిత్య అకాడ మీ కార్యదర్శి డా. బాలాచారి, రచయిత వెంకట్ పవార్, దినకర్ తదితరులు పాల్గొన్నారు


ఫారం - 7

(చట్టం-30/2013 లోని సెక్షన్ 19(1) లోని సబ్ రూల్ (1) రూల్ 25 ప్రకారం)

తెలంగాణ ప్రభుత్వం
రెవిన్యూ (భూసేకరణ) శాఖ

కలెక్టర్/సంయుక్త కలెక్టర్/ప్రత్యేక కలెక్టర్ (భూసేకరణ)/ ప్రత్యేక ఉప కలెక్టర్(భూసేకరణ)

రూఢీ ప్రకటన

గెజిట్ నెం./109/2025. తేది: 17.11.2025

జిల్లా కలెక్టర్ యదాద్రి భువనగిరి ఫైల్ నెం.G/1331/2025. తేది: 21.11.2025

స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ (L.A) యదాద్రి భువనగిరి ఫైల్ నెం. A/12/2025, తేది: .10.2025

తెలంగాణ ప్రభుత్వం / జిల్లా కలెక్టర్, యాదాద్రి భువనగిరి గారి ఆదేశానుసారం ఈ దిగువ నిర్దిష్ట పరిచిన యాదాద్రి భువనగిరిజిల్లా తుర్కపల్లి మండలం గంధమల్ల గ్రామములో విస్తీర్ణం ఎ. 2-20 గుంటల భూమిప్రజా ప్రయోజనార్థం కాళేశ్వరం ప్రాజెక్ట్ క్రింద గందమల్ల జలాశయము బండు నిర్మాణము కొరకు భాగముగా దిగువ చూపిన భూమి అవసరమైయున్నదని నిర్ణయించినారు.

కావున యాదాద్రి భువనగిరి జిల్లాలో తుర్కపల్లి మండలం గంధమల్ల గ్రామములో విస్తీర్ణం ఎ. 2-20 గుంటల భూమి ప్రజా ప్రయోజనార్థం కాళేశ్వరం ప్రాజెక్ట్ క్రింద గందమల్ల జలాశయము బండు నిర్మాణములో భాగముగా దిగువచూపిన భూమి అవసరమైనందున ఈ క్రింద చూపిన విధముగా భూసేకరణ నిమిత్తం (డిక్లరేషన్) జారీచేయనైనది.

షెడ్యూల్

జిల్లా: యదాద్రి భువనగిరి మండలం: తుర్కపల్లి గ్రామం: గంధమల్ల

ప్రాజెక్ట్: కాళేశ్వరం ప్రాజెక్ట్ క్రింద గంధమల్ల జలాశయ నిర్మాణము

| క్ర. సం. | సర్వే నెం./ భూమి స్వభావం విస్తీర్ణం (ఎ.గుం) | పట్టాదారు పేరు మరియు తండ్రి / భర్త పేరు | అనుభవదారు పేరు మరియు తండ్రి / భర్త పేరు | విస్తీర్ణం (ఎ.గుం) | చెట్లు / కట్టడములు |
|---|---|---|---|---|---|
| 1 | 261 ఖుష్కీ / పట్టా 0.20 | కర్నాల పెంటయ్య తండ్రి వెంకటయ్య | కర్నాల పెంటయ్య తండ్రి వెంకటయ్య | 0.20 | --- |
| 2 | 262 ఖుష్కీ / పట్టా 0.01 | కుకుట్ల అయిలయ్య తండ్రి నర్సయ్య కుకుట్ల కొమురయ్య తండ్రి ఓజయ్య కుకుట్ల ఐలయ్య తండ్రి పెంటయ్య కుకుట్లమైసయ్య తండ్రి పెంటయ్య కుకుట్ల జన్నయ్య తండ్రి కొమురయ్య కుకుట్ల నర్సయ్య తండ్రి కొమురయ్య కుకుట్ల మల్లయ్య తండ్రి కొమురయ్య కుకుట్ల మల్లయ్య తండ్రి పెంటయ్య కుకుట్ల అనిత భర్త ఐలయ్య కుకుట్ల వెంకటేశం తండ్రి నర్సయ్య కుకుట్ల యెల్లేష్ తండ్రి ఐలయ్య కుకుట్ల జహంగీర్ తండ్రి ఐలయ్య కుకుట్ల రాజు తండ్రి ఐలయ్య శెట్టి పెంటమ్మ భర్త రాములు అవుల శోభ భర్త మైసయ్య తలమైన రాజ్ కుమార్ తండ్రి నక్క మల్లేశ్ కుకుట్ల కనకయ్య తండ్రి కిస్టాయ్య | ఇతరులు | 0.01 | --- |
| 3 | 319 ఖుష్కీ / పట్టా 0.10.25 | తిప్పిరెడ్డి అనిల్ కుమార్ రెడ్డి తండ్రి లక్ష్మ రెడ్డి | తిప్పిరెడ్డి అనిల్ కుమార్ రెడ్డి తండ్రి లక్ష్మ రెడ్డి | 0.10.25 | --- |
| 4 | 320 ఖుష్కీ / పట్టా 0.06 | తిప్పిరెడ్డి అనిల్ కుమార్ రెడ్డి తండ్రి లక్ష్మ రెడ్డి | తిప్పిరెడ్డి అనిల్ కుమార్ రెడ్డి తండ్రి లక్ష్మ రెడ్డి | 0.06 | --- |
| 5 | 333 ఖుష్కీ / పట్టా 1-10.25 | నాగయిపల్లి బాలనర్సయ్య తండ్రి ఆయిలయ్య | నాగయిపల్లి యాదగిరి తండ్రి శెట్టయ్య | 1-10.25 | --- |
| | | నాగయిపల్లి పోచయ్య తండ్రి బాలయ్య | నాగయిపల్లి మల్లయ్య తండ్రి గాలయ్య | | |
| | | నాగయిపల్లి చిన్న బిక్షపతి తండ్రి మల్లయ్య | నాగయిపల్లి నర్సింహులు తండ్రి యాదగిరి | | |
| | | నాగయిపల్లి చంద్రయ్య తండ్రి చిన్న మల్లయ్య | నాగయిపల్లి బిక్షపతి తండ్రి చంద్రయ్య | | |
| | | నాగయిపల్లి చంద్రయ్య తండ్రి ఆయిలయ్య | నాగయిపల్లి కిస్టాయ్య తండ్రి గలయ్య | | |
| | | నాగయిపల్లి బాలమ్మ భర్త సత్తయ్య | నాగయిపల్లి బిక్షపతి తండ్రి బాలరాజు | | |
| | | నాగయిపల్లి కిస్టాయ్య భర్త బిక్షపతి | నాగయిపల్లి పెంటయ్య తండ్రి మల్లయ్య | | |
| 6 | 332 ఖుష్కీ / పట్టా 0-03.75 | నాగయిపల్లి బిక్షపతి తండ్రి చంద్రయ్య నాగయిపల్లి నవీన్ కుమార్ తండ్రి చంద్రయ్య నాగయిపల్లి మల్లయ్య తండ్రి గలయ్య నాగయిపల్లి కిష్టాయ్య తండ్రి గలయ్య | సాప సత్యానారాయణ తండ్రి నర్సయ్య | 01.50 | --- |
| | | నాగయిపల్లి యాదగిరి తండ్రి శెట్టయ్య నాగయిపల్లి చంద్రయ్య తండ్రి ఆయిలయ్య సాప రామయ్య తండ్రి నర్సయ్య నాగయిపల్లి నర్సయ్య తండ్రి ఐక్క నర్సయ్య సాప లక్ష్మ య్య తండ్రి రామ చంద్రయ్య నాగయిపల్లి నర్సింహులు తండ్రి యాదగిరి | సాప ప్రమీల భర్త లక్ష్మ య్య | 01.50 | --- |
| | | తెలగమ రమేశ్ తండ్రి నర్సింహా | రుద్ర పాండు తండ్రి సత్తయ్య | 0.0075 | --- |
| 7 | 335 ఖుష్కీ / పట్టా 0-02.5 | గట్టు లక్ష్మి నర్సమ్మ భర్త కృష్ణమూర్తి | గట్టు లక్ష్మి నర్సమ్మ భర్త కృష్ణమూర్తి | 0.02.50 | --- |
| | | కసిరబోయిన పెంటయ్య తండ్రి కొమురయ్య కుమ్మరి చిన్న బిక్షపతి తండ్రి మల్లయ్య నాగయిపల్లి చంద్రయ్య తండ్రి చిన్న మల్లయ్య కాశీరాబోయిన లింగయ్య తండ్రి కొమురయ్య వల్లబోజు సూర్యమౌళి తండ్రి పెంటయ్య వల్లబోజు చంద్రమౌళి తండ్రి పెంటయ్య వల్లబోజు వెంకట చారి తండ్రి పెంటయ్య వల్లబోజు మల్లిఖార్జున్ తండ్రి పెంటయ్య వల్లబోజు మురళిధర్ తండ్రి పెంటయ్య నాగయిపల్లి కిస్టాయ్య తండ్రి పెద్ద బిక్షపతి నాగయిపల్లి మహేందర్ తండ్రి బిక్షపతి నాగయిపల్లి శంకర్ తండ్రి బిక్షపతి వల్లబోజు ఉమాదేవి భర్త గోపాలచారి | ఇతరులు | | |
| 8 | 312 ఖుష్కీ / పట్టా 0-03.25 | మైసిరెడ్డి మధుసుధాన్ రెడ్డి తండ్రి కోటిరెడ్డి | మైసిరెడ్డి మధుసుధాన్‌రెడ్డి తండ్రి కోటిరెడ్డి | 0.0025 | --- |
| | | ఇటికల కిష్టయ్య తండ్రి మల్లయ్య శాగా నర్సయ్య తండ్రి బాలయ్య కాగా బాలయ్య తండ్రి ఎర్ర మల్లయ్య గడిపే యాదగిరి తండ్రి ఇస్తారి గడిపే ఇస్తారి తండ్రి మల్లయ్య చిన్న శాగా బిక్ష పతి తండ్రి సాయిలు | ఇతరులు | 0.03 | --- |
| | | శాగా మల్లేశం తండ్రి నర్సయ్య శాగా యాదగిరి తండ్రి నర్సయ్య గాడిపే లక్ష్మి భర్త కిష్టయ్య గాడిపే లక్ష్మి భర్త రాజయ్య శాగా లక్ష్మి భర్త బిక్షపతి | | | |
| | | ఇటిక్యాల బాల నర్సయ్య తండ్రి లింగయ్య ఇటిక్యాల యాదగిరి తండ్రి లింగయ్య గాడిపే మల్లమ్మ భర్త నర్సయ్య ఇటిక్యాల బలమల్లు తండ్రి నర్సయ్య శ్యాగా మహేందర్ తండ్రి బిక్షపతి శ్యాగా సత్తమ్మ భర్త నర్సిహులు ఇటిక్యాల లక్ష్మి భర్త ఆగయ్య గడిపే కృష్ణ తండ్రి చంద్రయ్య గడిపే సరిత భర్త నర్సింహా | | | |
| 9 | 315 ఖుష్కీ / పట్టా 0-0075 | మైసిరెడ్డి మధుసుధాన్ రెడ్డి తండ్రి కోటి రెడ్డి | మైసిరెడ్డి మధుసుధాన్ రెడ్డి తండ్రి కోటి రెడ్డి | 0.0075 | --- |
| 10 | 356 ఖుష్కీ / పట్టా 0-02.25 | బాటా డాకు వెంకటయ్య (పేర్మయ్య) చేర్యాల అఖిల (కనకయ్య) చేర్యాల కనకమ్మ (నర్సింహులు) చేర్యాల లక్ష్మ య్య (మల్లయ్య) చేర్యాల డాకయ్య (మల్లయ్య) తోడేటి మల్లేశం (మల్లయ్య) తోడేటి కిష్టయ్య (రామయ్య) తోడేటి అండమ్మ (యాదగిరి) డాకు నర్సింహులు (డాకయ్య) డాకు రాజయ్య (డాకయ్య) డాకు యాదగిరి (రామయ్య) డాకు జయమ్మ (రామయ్య) డాకు నగేష్ (రామయ్య) డాకు రాములు (రామయ్య) డాకు లక్ష్మ య్య (రామయ్య) | బాటా | 0-02.25 | --- |
| | | మొత్తం విస్తీర్ణం | | 2-20 | |

సెక్షన్ 15 (కేంద్ర చట్టం 30/2013) క్రింద భూసేకరణ పై వచ్చిన అభ్యంతరాలను పరిశీలించిన పిదప ఇట్టి ప్రకటన (డిక్లరేషన్) జారీ చేయనైనది. ఈ భూసేకరణ వలన నిర్వాసితులు కానందున పునరావాసం కల్పించబడు విస్తీర్ణం శూన్యం.

భూసేకరణ తల పెట్టిన భూమిలో బొగ్గు, ఇనుము, ప్లేట్ మరియు ఇతర ఖనిజములు ఇట్టి భూములలో లేదా కొంత భాగములో లభ్యమైనచో, ఆ ఖనిజాలు ప్రాజెక్టు నిర్మాణమునకు ఉపయోగమున్న పక్షములో, వాటిని స్వీకరించబడును లేనిచో స్వీకరించబడవు.

పైన భూమిని భూసేకరణ చేయు భూముల యొక్క నమూనా ప్రత్యేక ఉప కలెక్టరు (భూసేకరణ), యాదాద్రి భువనగిరి జిల్లా నందు కార్యాలయపు పనివేళనందు చూసుకొనవచ్చును.

సం/- ప్రత్యేక ఉప కలెక్టర్ (భూ.సే), ఆర్ అండ్ ఆర్, విభాగము-2, ఇరిగేషన్ ప్రాజెక్ట్స్, యాదాద్రి భువనగిరి జిల్లా
సం/- అదనపు కలెక్టర్, యాదాద్రి భువనగిరి
సం/- జిల్లా కలెక్టర్, యాదాద్రి భువనగిరి

DIPR RO NO. 960/LA/PP/Advt/Pub/2025-26



పురపాలక సంఘం, సిరిసిల్ల, జిల్లా: రాజన్న సిరిసిల్ల

‘ఇ’ ప్రొక్యూర్‌మెంట్ టెండర్ నోటీసు

No. E1/SRCL/E-PROC.18/2025-26, తేది: 19-12-2025

పురపాలక సంఘం, సిరిసిల్ల కమిషనర్ గారిచే ఇ-ప్రొక్యూర్‌మెంట్ ప్లాట్ ఫారమ్ ద్వారా పలు అభివృద్ధి పనులు చేయుటకు గాను ఆన్‌లైన్ టెండర్ ద్వారా పిలువడం జరిగినది.

| | | |
|---|---|---|
| > మొత్తం పనులు | : | (2) |
| > మొత్తం పనుల విలువ | : | రూ. 7.00 లక్షలు |
| > బిడ్ డౌన్ లోడ్ ప్రారంభ తేది & సమయం | : | తేది: 20-12-2025 @11:00 AM |
| > బిడ్ డౌన్ లోడ్ ముగింపు తేది & సమయం | : | తేది: 29-12-2025 @4:00 PM |

ఇతర వివరముల కొరకు www.tender.telangana.gov.in వెబ్ సైట్ ను సంప్రదించగలరు.
సం/- కమిషనర్, పురపాలక సంఘం, సిరిసిల్ల.
DIPR R.O. No. : 12357-PP/CL/ADVT/1/2025-26, Date: 20-12-2025



గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్
ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, సర్కిల్ నెం.6

‘ఇ’ ప్రొక్యూర్‌మెంట్ షార్ట్ టెండర్ నోటీసు

Short Tender NIT No. 32/EE-6/CRZ/GHMC/2025-26, తేది: 20.12.2025

పని పేరు: (7) నెం.ల ఐఆర్‌టి పనులు మరియు (1) నెం. సిసి రోడ్ వేయడం, అంచనా విలువ : రూ.79.00 లక్షలు, బిడ్స్ స్వీకరణకు ప్రారంభ తేది / ఆఖరి తేది & సమయం: క్ర.సం.1-7 డౌన్‌లోడ్ ప్రారంభ తేది: 22.12.2025న ఉ.10.30గం.ల నుండి, బిడ్స్ స్వీకరణకు ఆఖరి తేది: 24.12.2025న ఉ.11.00గం.ల వరకు. క్ర.సం.8 డౌన్‌లోడ్ ప్రారంభ తేది: 22.12.2025న ఉ.10.30గం.ల నుండి, బిడ్స్ స్వీకరణకు ఆఖరి తేది: 29.12.2025న మ.03.00గం.ల వరకు. అధికారి పేరు & చిరునామా: శ్రీ పి.సునిల్ కుమార్, ఇఇ, డివిజన్-6, సిఆర్‌జెడ్, జిహెచ్ఎంసి, హైదరాబాద్. ఫోన్ నెం. 9000922841. మరిన్ని వివరాలకు ఇ-ప్రొక్యూర్‌మెంట్ అనగా www.tender.eprocurement.gov.inలో చూడవచ్చు. గమనిక: టెండర్ నోటీసు తేదీ తర్వాత 1% ఈఎండిని పొందాలి.
సం/- ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, సర్కిల్ నెం.6, చార్మినార్ జోన్, గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్.
DIPR R.O. No. : 12398-PP/CL/ADVT/1/2025-26, Date: 20-12-2025



తెలంగాణ ప్రభుత్వం, మిషన్ భగీరథ శాఖ.
సూపరింటెండింగ్ ఇంజనీర్ కార్యాలయం, మిషన్ భగీరథ సర్కిల్ మహబూబ్‌నగర్.

‘ఇ’ ప్రొక్యూర్‌మెంట్ టెండర్ నోటీసు

| క్ర. సం. | టెండర్ నోటీసు నెం. మరియు తేది | పని పేరు | అంచనా విలువ (రూ. లక్షలలో) | గ్రాంట్ | కాల్ నెం. |
|---|---|---|---|---|---|
| 1 | నెం. T4/Tenders/15/2025-26, తేది: 20.12.2025 | రంగారెడ్డి జిల్లా, ఫరూఖ్‌నగర్ మండలం, దూస్కల్ గ్రామంలోని తెలంగాణ డబుల్ బెడ్‌రూమ్ హౌసింగ్ స్కీమ్‌కు బల్క్ సరఫరా కనెక్షన్ అందించడానికి పైప్‌లైన్ వేయడం. | 41.895 | 2BHK | 2వ పిలుపు |

టెండర్ డాక్యుమెంట్లు ఇ-ప్రొక్యూర్‌మెంట్ మార్కెట్ ప్లేస్‌లో అందుబాటులో ఉన్నాయి : 23.12.2025 నుండి 06.01.2026 మ.3.00గం.ల వరకు. టెండర్లు 06.01.2026 సా.5.00 గం.ల వరకు స్వీకరించబడును. టెండర్లు 07.01.2026న ఉ.11.00గం.లకు తెరవబడును. మరిన్ని వివరాలను ఇ-ప్రొక్యూర్‌మెంట్ ప్లాట్‌ఫారం నుండి పొందవచ్చును. దయచేసి ప్రకటనల వివరాలను ఇ-మెయిల్ ఐడి: setdsp1mbnr@gmail.comకి అందించవచ్చు.
సం/- సూపరింటెండింగ్ ఇంజనీర్, మిషన్ భగీరథ :: మహబూబ్‌నగర్
DIPR R.O. No. : 12319-PP/CL/ADVT/1/2025-26; Date: 20-12-2025



హైదరాబాద్ మెట్రోపాలిటన్ డెవలప్‌మెంట్ అథారిటీ
4వ అంతస్తు, స్వర్ణ జయంతి కమర్షియల్ కాంప్లెక్స్, అమీర్‌పేట్, హైదరాబాద్.

పబ్లిక్ నోటిఫికేషన్

HMDA చట్టం 2008 యొక్క U/S 15 (4) ప్రకారం

(G.O.Ms. No.262 MA & UD డిపార్ట్‌మెంట్, తేదీ : 01.12.2025)

హైదరాబాద్ మెట్రోపాలిటన్ డెవలప్‌మెంట్ అథారిటీ చట్టం, 2008 (2008 యొక్క యాక్ట్ నెం.8) లోని సెక్షన్ 15లోని సబ్‌సెక్షన్ (1) ద్వారా ఇవ్వబడిన అధికారాలను వినియోగించుకుంటూ ప్రభుత్వం G.O.Ms. No.33 MA & UD డిపార్ట్‌మెంట్, తేదీ : 24.01.2013, ద్వారా జారీచేయబడిన నోటిఫైడ్ MDP-2031లో ఊహించిన భూ వినియోగానికి , ఆ సెక్షన్ యొక్క సబ్‌సెక్షన్ (1) ప్రకారం అవసరమైన విధంగా ఈ క్రింది మార్పును చేస్తున్నది.

మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లాలోని శామీర్‌పేట మండలం తుర్కపల్లె (గ్రామం)లోని సర్వే నెంబర్ 563లోని స్థలం 16-20గుంటలు లేదా 66773.12 చదరపు మీటర్ల విస్తీర్ణంలో ఉంది. రోడ్డు 1503.35 మీటర్లు ప్రభావితమైంది. నికర స్థలం 65269.77 చదరపు మీటర్ల విస్తీర్ణంలో ఉంది. ఇది ప్రస్తుతం G.O.Ms. No.33 MA & UD డిపార్ట్‌మెంట్ తేదీ : 24.01.2013 ద్వారా జారీచేయబడిన నోటిఫైడ్ MDP-2031 ప్రకారం కన్సర్వేషన్ ఉపయోగంగా కేటాయించబడింది ఏదైతే ఉందో అది ఇప్పుడు నివాస వినియోగ జోన్‌గా గుర్తించబడింది.

పైన పేర్కొన్న వివరాలు http://gazette.telangana,gov.in// మరియు http://hmda.gov.in// వెబ్‌సైట్‌లలో అందుబాటులో ఉన్నాయి.
సం/- ప్లానింగ్ ఆఫీసర్ (KS) HMDA.
DIPR R.O. No. : 12308-PP/CL/ADVT/1/2025-26, Date: 20-12-2025




# జనరల్
STATE & REGIONAL NEWS

## ఎన్నికల సమయంలో ఉపాధ్యాయుల సస్పెన్షన్లను తక్షణమే రద్దు చేయాలి

**ప్రజాపక్షం/ హైదరాబాద్ :** గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణ సమయంలో నల్లగొండ, ఖమ్మం జిల్లాల్లో అకారణంగా తొలగించిన ఉపాధ్యాయుల సస్పెన్షన్లను తక్షణమే రద్దు చేయాలని తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (టిఎస్‌యుటిఎఫ్) డిమాండ్ చేసింది. మూడు దశల గ్రామ పంచాయతీ ఎన్నికలు విజయవంతంగా, ప్రశాంతంగా నిర్వహించినందుకు ఎన్నికల యంత్రాంగానికి టిఎస్‌యుటిఎఫ్ అభినంధించింది. రాష్ట్ర వ్యాప్తంగా పోలింగ్ సిబ్బందిగా ఉపాధ్యాయులు కీలక పాత్ర పోషించారు. తక్కువ రెమ్యునరేషన్ చెల్లించినప్పటికీ పోలింగ్ కేంద్రాల్లో అరకొర సౌకర్యాలు ఉన్నప్పటికీ సర్దుకుని ఎన్నికల ప్రక్రియను న్యాయంగా, క్రమబద్ధంగా నిర్వహించడంలో ఎంతో కృషి చేశారని టిఎస్‌యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు చావ రవి, ప్రధాన కార్యదర్శి ఎ.వెంకట్ శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

## బిజెపిలో చేరిన ఆమని

### నంది అవార్డు గ్రహీత శోభలత కూడా

**ప్రజాపక్షం/హైదరాబాద్ :** ప్రముఖ సినీనటి ఆమని బిజెపిలో చేరారు. ఈ కార్యక్రమానికి బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి హాజరై ఆమెకు పార్టీ కండువా కప్పి సాదరంగా స్వాగతించారు. ఈ సందర్భంగా ఆమనితో పాటు ఆమె సహచరురాలు, ప్రముఖ మేకప్ ఆర్టిస్ట్, నంది అవార్డు గ్రహీత శోభలత కూడా బిజెపిలో చేరారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎన్. గౌతంరావు, రాష్ట్ర ఉపాధ్యక్షురాలు జయశ్రీ, పార్టీ ఎస్‌సి మోర్చా జాతీయ కార్యదర్శి ఎస్. కుమార్, పార్టీ రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి, మీడియా ఇన్‌చార్జ్ ఎన్.వి. సుభాష్ హాజరయ్యారు.

## ఏ ప్రభుత్వం వచ్చినా మేలు జరగలేదు

### కల్వకుంట్ల కవిత

**ప్రజాపక్షం/హైదరాబాద్:** ప్రత్యేక అవసరాలు గల చిన్నారులకు పెన్షన్‌తో పాటు ప్రభుత్వ పథకాల్లో ప్రాధాన్యత ఇచ్చే విధంగా రాష్ట్ర ప్రభుత్వం పైన ఒత్తిడి తీసుకొస్తామని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత అన్నారు. నెల రోజుల్లోగా ప్రభుత్వం స్పందించకపోతే నిరాహార దీక్ష చేస్తానని హెచ్చరించారు. మానసిక పరిపక్వత తక్కువగా ఉన్న పిల్లలకు ఏ ప్రభుత్వం వచ్చిన కూడా మేలు జరగలేదన్నారు. బోయిన్ పల్లి మనో వికాస్ నగర్‌లోని నేషనల్ ఇన్ స్టిట్యూట్ ఫర్ ఎంపవర్‌మెంట్ ఆఫ్ పర్సన్స్ విత్ ఇంట లెక్చువల్ డిజబులిటీస్ (ఎన్‌ఐఈపిఐడి)లో శిక్షణ పొందుతున్న ప్రత్యేక అవసరాలు గల చిన్నారులు, వారి తల్లితండ్రులతో హైదరాబాద్‌లోని తన నివాసంలో కల్వకుంట్ల కవిత శనివారం సమావేశమయ్యారు. ఈ సందర్భంగా కవిత వారితో ప్రత్యేకంగా మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. మనదేశంలో మానసిక ఎదుగుదల తక్కువగా ఉన్న వారిని దివ్యాంగుల్లో కలపలేదని, ఈ విషయమై తాము పార్లమెంట్‌లో పోరాటం చేస్తే 21 రకాల సమస్యలు ఉన్న వారిని కూడా దివ్యాంగులుగా పరిగణించారని వివరించారు. తెలంగాణ రాష్ట్రంలో కూడా దివ్యాంగుల తల్లితండ్రులకు ప్రభుత్వ పథకాల్లో ప్రాధాన్యత ఇవ్వాలని తానే పోరాటం చేస్తే , జిఒ వచ్చిందని, కానీ దురదృష్టవశాత్తు ఆ జిఒ మాత్రం సక్రమంగా అమలు కాలేదన్నారు. ఇలాంటి పిల్లలు ఉన్నవారికి ఇళ్లు కూడా అద్దెకు దొరకవని, అందుకే వారికి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇవ్వాలని కవిత డిమాండ్ చేశారు. ప్రతి ప్రభుత్వ పథకంలో మానసికవికలాంగులుగా ఉన్న పిల్లల తల్లిదండ్రులకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు.


రాష్ట్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో ఎల్‌బి స్టేడియంలో శనివారం జరిగిన క్రిస్మస్ వేడుకల్లో కేక్ కట్ చేసిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, మంత్రులు , ప్రభుత్వ సలహాదారులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు ఈ సందర్భంగా పేద క్రిస్టియన్ ప్రజలకు కానుకలు అందజేసిన దృశ్యాలు

# పబ్లిక్ సర్వీస్ కమిషన్‌లు పాలనా వ్యవస్థకు వెన్నుముక

**పరీక్షల నిర్వహణలో వార్షిక క్యాలండర్ తప్పని సరి**
**పారదర్శకతే పబ్లిక్ సర్వీస్ కమిషన్‌కు ప్రాణం**
**రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క**




**ప్రజాపక్షం/హైదరాబాద్ :** పబ్లిక్ సర్వీస్ కమిషన్లు దేశ పరిపాలనా వ్యవస్థకు వెన్నెముకలని తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. న్యాయమైన, పారదర్శకమైన, సమగ్ర నియామక విధానాల ద్వారానే ప్రజాసేవలో ప్రతిభకు సరైన స్థానం దక్కుతుందని స్పష్టం చేశారు. పరీక్షల నిర్వహణలో వార్షిక క్యాలెండర్ తప్పనిసరిగా ఉండాలని, దానికి కట్టుబడి వ్యవహరించాల్సిన అవస రం ఉందన్నారు. పరీక్షల్లో జాప్యం వల్ల యువతలో నిరాశ పెరుగుతోందని, అభ్యర్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని ముందస్తు ప్రణాళికతో పరీక్షలు నిర్వహించాల్సిన బాధ్యత కమిషన్లపై ఉందన్నారు. వార్షిక క్యాలెండర్ అమలు చేయ డం ద్వారా వ్యవస్థపై విశ్వాసం పెరుగుతుందని డిప్యూటీ సిఎం అన్నారు. తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ విజయవంతంగా జాబ్ క్యాలెండర్ నిర్వహిస్తోంది కమిషన్ చైర్మన్, సభ్యులను రాష్ట్ర ప్రభుత్వం పక్షాన అభినదిస్తున్నామని చె ప్పారు. హైదరాబాద్‌లో శనివారం జరిగిన పబ్లిక్ సర్వీస్ కమిషన్ల చైర్పర్సన్లు, కమిషన్ సభ్యులు, నిపుణులు, అధికారుల రెండు రోజుల జాతీయ సదస్సు ముగింపు సమావేశం లో ముఖ్య అతిథిగా డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క పాల్గొన్నారు. ఈ సందర్భంగా డిప్యూటీ సిఎం భట్టివిక్రమార్క ప్రసంగిస్తూ పారదర్శకతే పబ్లిక్ సర్వీస్ కమిషన్ల ప్రాణమని అన్నారు. ప్రశ్నాపత్రాల తయారీ నుంచి తుది ఎంపిక వరకు ప్రతి దశ స్పష్టంగా, సందేహాలకు తావులేకుండా ఉండాలన్నారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని విస్తృతంగా వినియోగించి రియల్టైమ్ సమాచారం అందించాలన్నారు. ప్రజల విశ్వాసాన్ని పొందడమే కమిషన్ల ప్రధాన లక్ష్యమని చెప్పారు.

### ప్రశ్నాపత్రాల లీకేజ్‌లు ప్రజాసేవ విలువలకు విరుద్ధం

ప్రశ్నాపత్రాల లీకేజ్‌లు ప్రజాసేవ విలువలకు విరుద్ధమని, ఇవి అభ్యర్థుల కలలను చిదిమేస్తాయని డిప్యూటీ సిఎం ఆవేదన వ్యక్తం చేశారు. లీకేజీలను అడ్డుకునేందుకు ఆధునిక భద్రతా వ్యవస్థలు అమలు చేయాలని, సిబ్బందికి నైతిక విలువలపై శిక్షణ ఇవ్వాలని సూచించారు. తప్పిదాలు చోటుచేసుకుం వేగంగా, నిష్పక్షపాతంగా చర్యలు తీసుకోవాలన్నా రు. ఇంటర్వ్యూలు కేవలం జ్ఞాన పరీక్షలకే పరిమితం కాకుండా వ్యక్తిత్వం, నైతికత, నిర్ణయ సామర్థ్యాన్ని అంచ నా వేసేలా ఉండాలని సూచించారు. పక్షపాతానికి తావులేకుండా, న్యా యంగా ఇంటర్వ్యూలు నిర్వహించాలన్నారు. విభిన్న నేపథ్యాల నిపుణులతో ఇంటర్వ్యూ బోర్డులు ఏర్పాటు చేయాలని డిప్యూటీ సిఎం తెలిపారు.

### రిజర్వేషన్ల అమలులో కమిషన్ల పాత్ర కీలకం

ఎస్‌సి, ఎస్‌టి, బిసి రిజర్వేషన్ల అమలులో కమిషన్ల పాత్ర కీలకమని డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క అన్నారు. రిజర్వేషన్లు కేవలం సంఖ్యలకే పరిమితం కాకుండా వాస్తవికంగా ఫలితాలు ఇచ్చేలా చూడాలని ఆయన సూచించారు. అర్హులైన అభ్యర్థులు అవకాశాలు పొందేలా కోచింగ్, సడలింపులు, పర్యవేక్షణ వ్యవస్థలు ఉండాలని సూచించారు. నియామక ప్రక్రియల్లో న్యాయపరమైన వివాదాలు తగ్గించాల్సిన అవసరం ఉందన్నారు. స్పష్టమైన నిబంధనలు, ముందస్తు సమాచారం ఇవ్వడం ద్వారా లిటిగేషన్‌ను తగ్గించవచ్చని చెప్పారు. కోర్టుల తీర్పుల నుంచి పాఠాలు నేర్చుకుని వ్యవస్థను మరింత బలోపేతం చేయాలన్నారు. పబ్లిక్ సర్వీస్ కమిషన్లు రాజ్యాంగబద్ధమైన స్వతంత్ర సంస్థలని, రాజకీయ ప్రభావాలకు లోనుకాకుండా పనిచేయాలని ఆయన స్పష్టం చేశారు. స్వతంత్రతను సద్వినియోగం చేసుకుని సంస్కరణలకు నాయకత్వం వహించాలని సూచించారు. ఈ సదస్సు చర్చలు కాగితాలకే పరిమితం కాకుండా క్షేత్ర స్థాయిలో అమలవ్వాలని కోరారు. విశ్వాసాన్ని పునర్ నిర్మించి, ప్రతిభకు సమానత్వంతో అవకాశం కల్పిస్తూ, పబ్లిక్ సర్వీస్ కమిషన్లను నిజాయితీకి ప్రతీకగా నిలపాలని డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క పిలుపునిచ్చారు. దేశ భవిష్యత్తు మనం ఎంపిక చేసే అధికారులపై ఆధారపడి ఉందని, నియామకాలు న్యాయంగా, పారదర్శకంగా జరగాలని ఆయన అన్నారు.

## ముగిసిన ట్రేడ్ లైసెన్స్ గడువు

### నేటి నుంచి 25 శాతం జరిమానాలు
### ఫిబ్రవరి 20 తర్వాత 50 శాతం అపరద రుసం

**ప్రజాపక్షం/హైదరాబాద్ :** ట్రేడ్ లైసెన్స్ ఫీజుల వసూళ్లపై మహానగర పాలక సంస్థ(జిహెచ్‌ఎంసి) దృష్టిసారించింది. 2026 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి లైసెన్స్ రెన్యువల్ గడువు శనివారంతో ముగిసింది. ఆ దివారం నుంచి జరిమానాలతో కూడిన వసూళ్లను ప్రారంభించనుంది. ఫీజులు ఎగ్గొడుతున్న వ్యాపారుల విషయంలో కఠినంగా వ్యవహరించాలని అధికారులకు ఇప్పటికే స్పష్టమైన ఆదేశాలు అందాయి.

**చరిత్రలో తొలిసారిగా రూ.100 కోట్ల మార్క్ క్రాస్**

జిహెచ్‌ఎంసి చరిత్రలో మునుపు ఎప్పుడు లేని విధంగా 2025 సంవత్సరానికి సంబంధించి ట్రేడ్ లైసెన్స్ ఫీజుల ద్వారా ఆదాయం రూ.100 కోట్ల మైలురాయిని దాటింది. ఇప్పటివరకు 1.13 లక్షల వ్యాపార సం స్థ ల నుంచి రూ.112 కోట్ల ఆదాయం సమకూరింది. మరో 10 రోజుల్లో అదనంగా రూ.2 కోట్ల వరకు వస్తుందని అధికారులు అంచనా వేస్తున్నారు.

**లక్ష్యానికి, వసూళ్లకు మధ్య భారీ వ్యత్యాసం**

జిహెచ్‌ఎంసి ఆస్తిపన్ను డేటాబేస్ ప్రకారం గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో మొత్తం 3,17,033 నాన్‌రెసిడెన్షియల్ (వ్యాపార) ఆస్తులు ఉన్నాయి. చిన్న చిన్న దుకాణాలను మినహాయించినా కనీసం 2 లక్షల ట్రేడ్ లైసెన్సులు జారీ కావాల్సి ఉండగా, ప్రస్తుతం ఆ సంఖ్య చాలా తక్కువగా ఉంది. క్షేత్ర స్థాయి అధికారుల నిర్లక్ష్యం వల్లే ఆదాయానికి గండి పడుతోందని కమిషనర్ ఆగ్రహం వ్యక్తం చేశారు.

**కమిషనర్ ఆర్.వి. కర్ణన్ కఠిన ఆదేశాలు..**

ప్రతి వ్యాపార సంస్థను తనిఖీ చేయాలని, ట్రేడ్ లైసెన్స్ లేకుండా వ్యాపారం నిర్వహిస్తున్న వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ వదిలిపెట్టవద్దని జిహెచ్‌ఎంసి కమిషనర్ ఆర్.వి. కర్ణన్ అధికారులను ఆదేశించారు. క్షేత్రస్థాయి లో తనిఖీలు పెంచితే ఆదాయం భారీగా పెరిగే అవకాశం ఉందని ఆయ న అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ క్రమంలో సర్కిల్ స్థాయి అధికారులు రంగంలోకి దిగి పెండింగ్ ఉన్న లైసెన్సులపై దృష్టి సారించారు.

**జరిమానాల వివరాలు ఇలా..**

- వచ్చే ఏడాది (2026) లైసెన్స్ రెన్యువల్ కోసం ఈ నెల 20వ తేదీ వరకు గడువు ఇవ్వగా, కేవలం 35 వేల మంది మాత్రమే స్పందించారు.
- డిసెంబర్ 21 (ఆదివారం) నుంచి ఫిబ్రవరి 19 వరకు రెన్యువల్ చేసుకునే వారికి 25 శాతం అపరదరుసుం విధిస్తారు.
- ఫిబ్రవరి 20 తర్వాత చెల్లించే వారు 50 శాతం భారీ జరిమానాతో ట్రేడ్ లైసెన్స్ ఫీజు చెల్లించాల్సి ఉంటుంది.
- వ్యాపారులు జరిమానాల భారం పడకుండా త్వరితగతిన తమ లైసెన్సులను రెన్యువల్ చేసుకోవాలని అధికారులు సూచిస్తున్నారు.

## పంచాయతీ ఎన్నికల్లో కొన్నిచోట్ల ఓట్ల రిగ్గింగ్‌తో బిసిలకు అన్యాయం

### బిసి జెఎసి చైర్మన్, ఎంపి ఆర్.కృష్ణయ్య



**ప్రజాపక్షం / హైదరాబాద్:** గ్రామ పంచాయతీ ఎన్నికల్లో కొన్ని చోట్ల అక్రమంగా ఓట్ల రిగ్గింగ్‌కు పాల్పడి, బిసి అభ్యర్థులకు తీవ్ర అన్యాయం చేశారని బిసి జెఎసి చైర్మన్, ఎంపి ఆర్.కృష్ణయ్య తెలిపారు. రంగారెడ్డి జిల్లా శంకర్‌పల్లి మండలం షేర్‌గూడలో జనరల్‌కు సీటు కేటాయించగా, బిసిలు పోటీ చేశారని తెలిపారు. ఇదే స్థానంలో ఒసి అభ్యర్థి, తన అక్కను గెలిపించేందుకు ఎన్నికల అధికారి దొంగ ఓట్లు వేయించారని, ఆమె విజయానికి సహకరించారని ఆయన ఆరోపించారు. ఎన్నికల అధికారులు తక్షణమే స్పందించి, షేర్‌గూడ సర్పంచ్ ఎన్నికను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. హైదరాబాద్ దేశోద్ధారకభవన్‌లో బిసి సంఘం అధ్యక్షులు గవ్వల భరత్‌కుమార్ అధ్యక్షతన జరిగిన బిసి కోర్ కమిటి సమావేశంలో ఆర్.కృష్ణయ్య మాట్లాడారు. ఎన్నికల్లో రిజర్వేషన్లు 17 శాతానికి తగ్గించినా బిసిలు చైతన్యవంతమై జనరల్ స్థానాల్లో 52 శాతం స ర్పంచ్ పదవులను గెలుచుకున్నారని తెలిపారు. బిసి వాదం బలంగా పెరిగిందనడానికి ఇదే నిదర్శనమన్నారు. ఇకనైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందిం చి రానున్న ఎంపిటిసి, జడ్‌పిటిసి ఎన్నికల్లో బిసిలకు 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. సమావేశంలో బిసి సంఘం నేతలు నీలం వెంకటేశ్, సి.రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

## బ్యాంకుల సహకారంతోనే నేరాలకు కళ్లెం!

### ఆర్‌బిఐ గవర్నర్‌తో హైదరాబాద్ సిపి సజ్జనర్ భేటీ



**ప్రజాపక్షం/హైదరాబాద్:** దేశ ఆర్థిక వ్యవస్థకు, సామాన్యుల కష్టార్జితానికి పెను సవాలుగా మారిన సైబర్ నేరాలు, ఆర్థిక మోసాలకు చెక్ పెట్టాలంటే ప్రస్తుత బ్యాంకింగ్ నిబంధనల్లో సమూల మార్పులు అనివార్యమని హైదరాబాద్ నగర పోలీస్ కమిషనర్ విసి సజ్జనార్ అన్నారు. సైబర్ నేరగాళ్లకు ఆక్సిజన్‌లా మారిన 'మ్యూల్ ఖాతాల' నియంత్రణలో రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బిఐ) మరింత కఠినంగా వ్యవహరించాలని ఆయన చెప్పారు. హైదరాబాద్‌లోని ఆర్‌బిఐ కార్యాలయంలో శనివారం గవర్నర్ సంజయ్ మల్హోత్రాతో నగర సిపి విసి.సజ్జనార్ నేతృత్వంలోని ఉన్నతాధికారుల బృందం ప్రత్యేకంగా భేటీ అయ్యింది. ఈ సందర్భంగా పలు కీలక అంశాలను ఆర్‌బిఐ గవర్నర్ దృష్టికి తీసుకెళ్లింది.

**మ్యూల్ ఖాతాల గుర్తింపునకు 'సెంట్రలైజ్డ్ డేటాబేస్' ఏర్పాటు..**

సైబర్ నేరగాళ్లు అమాయక విద్యార్థులు, కూలీలకు రూ.2 వేల నుంచి రూ. 5 వేల వరకు కమీషన్ ఆశచూపి, వారి పేర్లతో బ్యాంక్ ఖాతాలు తెరిపిస్తున్నారని సిపి సజ్జనార్ ఆవేదన వ్యక్తం చేశారు. బాధితుల నుంచి దోచుకున్న సొమ్మును క్షణాల్లో ఈ ఖాతాల ద్వారానే మళ్లిస్తున్నారని వివరించారు. వీటిని అరికట్టడానికి మ్యూల్ ఖాతాల గుర్తింపునకు ప్రత్యేకంగా 'సెంట్రలైజ్డ్ డేటాబేస్' ఏర్పాటు చేయాలన్నారు. ఖాతాలు తెరిచే సమయంలో బ్యాంకు సిబ్బంది పాటించాల్సిన నిబంధనలను మరింత కఠినతరం చేయాలని కోరారు. ముఖ్యంగా ఖాతాదారుడు భౌతికంగా ఉన్నాడా లేదా అని నిర్ధారించుకునేందుకు 'జియో వెరిఫికేషన్', 'లైవ్ వీడియో కెవైసి'ని తప్పనిసరి చేయాలన్నారు. డైరెక్ట్ సెల్లింగ్, మల్టీలెవల్ మార్కెటింగ్ పేర్లతో జరుగుతున్న పిరమిడ్, పాంజీ స్కీమ్‌లు దేశ ఆర్థిక వ్యవస్థకే ముప్పుగా మారాయని సిపి పేర్కొన్నారు. 'ఇంటి నుంచే సంపాదన', 'పార్ట్‌మ్ జాబ్స్' పేరుతో నిరుద్యోగులు, గృహిణులను మోసగిస్తున్న ఇలాంటి సంస్థలపై ఇడి, సిబిఐ వంటి కేంద్ర దర్యాప్తు సంస్థలతో సమన్వయం చేసుకుంటూ ఆర్‌బిఐ కఠిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. సిపి సజ్జనార్ లేవనెత్తిన అంశాలు, సమర్పించిన మూడు వేర్వేరు లేఖలపై ఆర్‌బిఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా సానుకూలంగా స్పందించి. సమస్యల పరిష్కారానికి తగు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారని సిపి తెలిపారు. ఈ సమావేశంలో హైదరాబాద్ అదనపు సిపి (క్రైమ్స్) ఎం.శ్రీనివాసులు, సిసిఎస్ డిసిపి శ్వేత, సైబర్ క్రైమ్స్ డిసిపి అరవింద్ బాబు, తదితరులు పాల్గొన్నారు.

## సంగీతం ద్వారా దేశ భక్తిని చాటిన పోలీసు బ్యాండ్

### 26వ ఆలిండియా పోలీస్ బ్యాండ్ కాంపిటీషన్ ముగింపు సభలో కేంద్ర మంత్రి జి.కిషన్ రెడ్డి



**ప్రజాపక్షం/హైదరాబాద్:** పోలీసు బ్యాండ్ బృందం యూనిఫాం ధరించి భద్రతకే కాకుండా సంగీతం ద్వారా దేశ భక్తి, నిబద్ధతను అద్భుతంగా ఆవిష్కరించారు. మౌలాలీలోని రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్ శిక్షణా సంస్థలో ఆర్‌పిఎఫ్ ఆధ్వర్యంలో నిర్వహించిన '26వ ఆలిండియా పోలీస్ బ్యాండ్ కాంపిటీషన్ 2025'ముగింపు ఉత్సవాలకు కిషన్‌రెడ్డి ముఖ్య అతిధిగా హాజరై ప్రసంగించారు. భారతీయ పోలీస్ బ్యాండ్‌ల విశిష్ట సంకేతంగా, సైన్య, పోలీస్ బలాల మధ్య ఐక్యత, అనుసరణ ,సేవా భావనను ప్రతిబింబించే వేడుకగా వ్యాఖ్యానించారు.ఈ పోలీసు బ్యాండ్ పోటీల ద్వారా కేవలం సంగీతంలో ప్రతిభాని మాత్రమే కాదు, భద్రత, క్రమశిక్షణ, జట్టుచేత పని చేసే సామర్థ్యాన్ని కూడా మెరుగు పరుస్తున్నాం అని పేర్కొన్నారు. భారతదేశంలో సంగీతం వినోద సాధనం మాత్రమే కాకుండా, మన సంస్కృతి, సంప్రదాయాలు, భారతీయ విలువలతో విడదీయలేనిదన్నారు. ప్రాచీన కాలం నుంచి శంఖనాదం ద్వారా సైనికుల మనోబలాన్ని పెంపొందించడం మన సంప్రదాయం ఉం దేదన్నారు. నేటి ఆధునిక భారతదేశంలో పోలీస్, భద్రతా బలగాల ఐక్యతకు, క్రమశిక్షణకు ప్రతీకగా కొనసాగుతోందని, ప్ర ధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో భారతదేశం సాంస్కృతిక వారసత్వం సరికొత్త ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగుతోందన్నారు. దేశ భద్రత రంగంలో గణనీయమైన పురోగతి సాధించామన్నారు. నక్సల్ ప్రభావిత జిల్లాల సంఖ్య 126 నుంచి11కు తగ్గిందన్నారు. జమ్మూ– కశ్మీర్ పాటు ఈశాన్య భారతంలో శాంతి, అభివృద్ధి చెందుతుందన్నారు. ఉగ్రవాద ఘటనలు 70 నుంచి 80 శాతం తగ్గిందన్నారు. రై ల్వే ప్రొటెక్షన్ ఫోర్స్ భారతదేశ రైల్వే భద్రతకు వెన్నెముకగా నిలుస్తోంది. అంతేకాకుండా ఉగ్రవాదం, మాదకద్రవ్యాల అక్రమ రవాణా, మానవ అక్రమ రవాణా నివారణతో పాటు ప్రయాణికుల భద్రతలో కీలక పాత్ర పోషిస్తోంది. రైలు ప్రమాదాల సంఖ్యలో గణనీయమైన తగ్గుదల నమోదైంది. ఆధునిక సాంకేతికత, 'కవచ్' వంటి భద్రతా వ్యవస్థలతో రైల్వే భద్రత మరింత బలోపేతమైంది. సర్దార్ వల్లభాయ్ పటేల్ గారి 150వ జయంతి సందర్భంగా ఆయన కలలుగన్న బలమైన, క్రమశిక్షణ గల, ఏకీకృత పోలీస్ వ్యవస్థ దిశగా భారతదేశం నిరంతరం ముందుకు సాగుతోందన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్‌పిఎఫ్ డిజి సోనాలి మిశ్రా, జనరల్ మేనేజర్ సంజయ్‌కుమార్ శ్రీవాస్తవ, ఎన్‌పిఎ డైరెక్టర్ అమిత్ గార్గ్, ఇంటెలిజెన్స్ బ్యూరో స్పెషల్ డైరెక్టర్ డాక్టర్ మహేష్ దీక్షిత్ తదితరులు పాల్గొన్నారు.ఈ పోటీల్లో ఆయా రాష్ట్రాల నుంచి 24 బృందాలు పాల్గొన్నాయి. 1307 మంది బ్యాండ్ బృందం సభ్యుల్లో 224 మంది మహిళలు కూడా ఇందులో పాల్గొన్నారు. మెన్స్ బ్రాస్‌బ్యాండ్‌లో ఆర్‌పిఎఫ్ సత్తాచాటింది. పోటీల్లో గెలుపొందిన పోలీసు బ్యాండ్‌లకు కిషన్‌రెడ్డి బహుమతులు ప్రధానం చేశారు.

## రైతుల పాలిట శాపంగా మారిన హెచ్‌ఎండిఎ మాస్టర్ ప్లాన్

### రైతులకు న్యాయం చేయాలంటే జోన్‌ల మార్పు తప్పనిసరి : దత్తాత్రేయ



**ప్రజాపక్షం/హైదరాబాద్ :** హెచ్‌ఎండిఎ మాస్టర్ ప్లాన్ నిర్ణయాలు అమాయక, పేద రైతులకు శాపంగా మారాయని, తక్షణమే ఈ ప్లాన్‌లో మార్పులు చేసి రైతులకు న్యాయం చేయాలని మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ డిమాండ్ చేశారు. సోమాజిగూడలోని హైదరాబాద్ ప్రెస్ క్లబ్‌లో రైతు సమస్యలపై శనివారం నిర్వహించిన 'రౌండ్ టేబుల్' సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సమావేశానికి లోక్‌సత్తా అధ్యక్షులు జయప్రకాశ్ నారాయణ, చెవెళ్ల పార్లమెంట్ సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డి, మాజీ పార్లమెంట్ సభ్యులు బూర నర్సయ్య గౌడ్, పద్మశ్రీ అవార్డు గ్రహీత ఆదర్శ రైతు చింతల వెంకట్ రెడ్డి, మాజీ సర్పంచ్ డాక్టర్ ఎస్. మల్లారెడ్డి, మాజీ శాసన సభ్యులు కె.ఎస్. రత్నం, విశ్రాంత ఐఎఎస్ అధికారి నిర్మల గోనెల, ఫ్యూచరిస్టిక్ సిటీస్ వ్యవస్థాపకురాలు కరుణ గోపాల్‌తో పాటు హెచ్‌ఎండిఎ పరిధిలోని వివిధ గ్రామాల రైతులు పాల్గొన్నారు. ఈ చర్చా వేదికలో పాల్గొన్న రైతులు తమ సమస్యలను వివరించారు. ఈ అంశాలపై సమగ్రంగా అధ్యయనం చేయడానికి ఒక నిపుణుల కమిటీని ఏర్పాటు చేసి, రైతులకు న్యాయం జరిగేలా ప్రభుత్వంపై పోరాడాలని నిర్ణయించారు.

**రిక్రియేషనల్ జోన్‌లను మల్టిపుల్ జోన్‌లుగా మార్చాలి..**

బండారు దత్తాత్రేయ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిన హెచ్‌ఎండిఎ మాస్టర్ ప్లాన్ అమాయక, పేద రైతులకు తీవ్రంగా నష్టం కలిగించే విధంగా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. గత 11 సంవత్సరాలుగా జోన్‌లలో ఎలాంటి మార్పులు చేయకపోవడం వల్ల రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. రైతులకు అనుకూలంగా రిక్రియేషనల్ జోన్‌లను మల్టిపుల్ జోన్‌లుగా మార్చాలని ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు. పేదలు– ధనవంతుల మధ్య ఉన్న అంతరం స్పష్టంగా కనిపిస్తోందని, కొందరు వందల కోట్లకు ఎదుగుతుండగా పేద రైతులు మరింత పేదరికంలోకి నెట్టబడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎకరం, రెండు ఎకరాల భూమి ఉన్న రైతులు కూడా సొంత ఇల్లు లేకుండా జీవించాల్సిన దయనీయ పరిస్థితి ఉందని అన్నారు. ఔటర్ రింగ్ రోడ్ లోపల ఉన్న గ్రామాలన్నింటినీ మునిసిపాలిటీలుగా మార్చి, జిహెచ్‌ఎంసిలో విలీనం చేసిన నేపథ్యంలో, ఆ ప్రాంతాల్లోని భూములను ఇంకా కన్సర్వేషన్, ఓపెన్, రిక్రియేషన్ జోన్‌లలో ఉంచడంలో అర్థం లేదని స్పష్టం చేశారు. రైతుల ప్రయోజనాలకు వ్యతిరేకంగా ఉన్న మాస్టర్ ప్లాన్‌ను తక్ష ణమే సవరించి, రైతులకు అనుకూలంగా కొత్తగా రూపొందించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఎంపి కొండా విశ్వేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ అభివృద్ధిని అడ్డుకోవాలనే ఉద్దేశం తమకు లేదని, కానీ అభివృద్ధి పేరుతో రైతుల పొట్ట కొట్టవద్దని ప్రభుత్వాన్ని కోరారు. రైతులకు నష్టం జరగకుండా ఇతర రాష్ట్రాలు, దేశాల్లో అమలు చేస్తున్న భూ సేకరణ చట్టాలను మన దేశంలో కూడా అమలు చేయాలని ఆయన సూచించారు. బూర నర్సయ్య గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ వచ్చినప్పటి నుండి రాష్ట్రంలో పాలకులు రియల్ ఎస్టేట్ బ్రోకర్లుగా మారారని విమర్శించారు. తెలంగాణ రాజకీయాలు పూర్తిగా రైతుల భూముల చుట్టూనే తిరుగుతున్నాయని, అధికారులు చట్టాలను సక్రమంగా అమలు చేయకుండా రాజకీయ నాయకులకు వత్తాసు పలుకుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. జయప్రకాశ్ నారాయణ మాట్లాడుతూ హైదరాబాద్ నిజంగా అభివృద్ధి చెందాలంటే లండన్ నగరాన్ని ఆదర్శంగా తీసుకోవాలని, పట్టణ ప్రణాళికలు స్పష్టంగా ఉండాలని ఆయన అభిప్రాయపడ్డారు. రైతులకు అన్యాయం జరగకుండా పార్టీలకు అతీతంగా నిపుణుల బృందాన్ని ఏర్పాటు చేసి నిర్ణయాలు తీసుకోవాలని ఈ సమావేశంలో నేతలు ఏకాభిప్రాయానికి వచ్చారు. నిపుణుల కమిటీ ఏర్పాటు చేసుకొని, రైతులకు న్యాయం జరిగేలా పార్టీలకు అతీతంగా పోరాడామని పిలుపునిచ్చారు.


**దక్షిణ మధ్య రైల్వే**
Follow us on @SCRailwayindia దక్షిణమధ్య రైల్వే టెండరు నోటీసుల వివరాలను మా వెబ్‌సైట్: www.scr.indianrailways.gov.inలో చూడగలరు.

**ఇ-వేలం ప్రకటన నెం. Y/C.e-Auction/HYB/2025-26, తేదీ: 18-12-2025.** PUB/1631

భారత రాష్ట్రపతి తరపున, దక్షిణ మధ్య రైల్వే, హైదరాబాద్ డివిజన్‌కు చెందిన సీనియర్ డివిజనల్ కమర్షియల్ మేనేజర్, హైదరాబాద్ డివిజన్‌లోని మొబైల్ ఆస్తులు, ఇతర స్థిర సేవా కాంట్రాక్టులు మరియు పార్శిల్ స్థలం లీజింగ్ యొక్క వాణిజ్య ప్రచార కాంట్రాక్టులను ప్రదానం చేయడానికి IREPS వెబ్‌సైట్ www.ireps.gov.in యొక్క ఇ-వేలం మాడ్యూల్ ద్వారా ఇ-లీజింగ్ మాడ్యూల్ ద్వారా ఇ-వేలాన్ని ఆహ్వానిస్తున్నారు. ఇ-వేలం షెడ్యూల్ క్రింద సవివరంగా ఇవ్వబడింది.

**క్ర.నం. 1. కేటగిరీ :** ADVT - Int – 202068 - 2 - 25 - 1 (లోపలి భాగం, పూర్తి ముఖభాగం). **కేటలాగ్ నెంబర్ :** HYB - మిశ్రమ - NFR. **వివరాలు:** 12789 / 12790 కాచిగూడ - ముర్డేశ్వర్ - కాచిగూడ మరియు 22715/22716 కాచిగూడ - మధురై - కాచిగూడ ఎక్స్‌ప్రెస్ రైళ్ల వెలుపలి భాగం. **వేలం తేదీ :** 01-01-2026. **వేలం ప్రారంభ సమయం :** 11:30. **వేలం ముగింపు సమయం :** 12:00.

**క్ర.నం. 2. కేటగిరీ :** ADVT - HYB - SFX - OH - 124 - 25 - 1 (ఇంటి వెలుపల ప్రకటనలు). **కేటలాగ్ నెం.:** HYB - Mixed - NFR. **వివరాలు:** సఫిల్‌గూడ, దయానంద్ నగర్, రామకృష్ణాపురం రైల్వే స్టేషన్లలో ఇంటి వెలుపల విభాగం కింద ప్రకటనల హక్కులు. **వేలం తేదీ:** 01-01-2026. **వేలం ప్రారంభ సమయం:** 11:40. **వేలం ముగింపుసమయం:** 12:10.

**క్ర.నం. 3. కేటగిరీ :** MSS - HYB-DYE - BS - 95 - 25 - 1 (Misc స్థిర సేవలు - బ్యాటరీ స్వాపింగ్ స్టేషన్లు). **కేటలాగ్ నెం.:** HYB - మిశ్రమ - NFR. **వివరాలు:** దయానంద్ నగర్ స్టేషన్‌లో బ్యాటరీ స్వాపింగ్ స్టేషన్. **వేలం తేదీ:** 01-01-2026. **వేలం ప్రారంభ సమయం:** 11:50. **వేలం ముగింపు సమయం:** 12:20.

**క్ర.నం. 4. కేటగిరీ :** MSS - HYB - KCG - TWnOPS - 105 - 25 - 2 (Misc - స్థిర - సేవలు - ద్విచక్ర వాహనాలు మరియు ఇతర పార్కింగ్ ప్యాకింగ్ సేవలు). **కేటలాగ్ నెం.:** HYB - మిశ్రమ - NFR. **వివరాలు:** కాచిగూడ స్టేషన్‌లో ద్విచక్ర వాహనాల ప్యాకింగ్ / అన్‌ప్యాకింగ్ మరియు ఇతర పార్కింగ్ ప్యాకింగ్ సేవలు. **వేలం తేదీ:** 01-01-2026. **వేలం ప్రారంభ సమయం:** 12:00. **వేలం ముగింపు సమయం:** 12:30.


**క్ర.నం. 5. కేటగిరీ :** MSS - HYB - STPD - GZ - 104 - 25 - 1 (Misc- స్థిర -సేవలు - గేమింగ్ జోన్). **కేటలాగ్ నెం.:** HYB - మిశ్రమ - NFR. **వివరాలు:** మెట్టుగూడలోని రైల్ కళా రంగ్‌లో స్నాక్స్ బార్‌తో కూడిన గేమింగ్ జోన్. **వేలం తేదీ:** 01-01-2026. **వేలం ప్రారంభ సమయం:** 12:10. **వేలం ముగింపు సమయం:** 12:40.

**క్ర.నం. 6. కేటగిరీ :** MSS - HYB - ALW - STGen - 100 - 25 - 1 (Misc - స్థిర -సేవలు - స్థిర సాధారణ). **కేటలాగ్ నెం.:** HYB - మిశ్రమ - NFR. **వివరాలు:** అల్వాల్ హాల్ట్ స్టేషన్‌లో ఫుడ్ ట్రక్ (24x7 వినియోగదారులకు సేవలు అందిస్తుంది) ఫుడ్ ట్రక్కులు / వాట్ స్టాల్‌తో కూడిన జ్యూస్ బార్ / డ్రైవ్ ఇన్‌ల నిర్వహణ మరియు పర్యవేక్షణ. **వేలం తేదీ:** 01-01-2026. **వేలం ప్రారంభ సమయం:** 12:20. **వేలం ముగింపు సమయం:** 12:50.

**క్ర.నం. 7. కేటగిరీ :** పార్శెల్ - SLR. **కేటలాగ్ నెం.:** 12794 -SLR - F1 - NZB- TPTY- 25 - 1 (పార్శెల్ - SLR). **వివరాలు:** SLR కోచ్‌లో పార్శెల్ స్థలం(సింగిల్ కంపార్ట్‌మెంట్). **వేలం తేదీ:** 03-01-2026. **వేలం ప్రారంభ సమయం:** 11:00. **వేలం ముగింపు సమయం:** 11:40.

**క్ర.నం. 8. కేటగిరీ :** పార్శెల్ - SLR. **కేటలాగ్ నెం.:** 17023 - SLR - F1 - KCG- KRNT- 25 - 1 (పార్శెల్ - SLR). **వివరాలు :** SLR కోచ్‌లో పార్శెల్ స్థలం (సింగిల్ కంపార్ట్‌మెంట్). **వేలం తేదీ:** 03-01-2026. **వేలం ప్రారంభ సమయం:** 11: 00. **వేలం ముగింపు సమయం :** 11: 40.

A2074 సీనియర్ డివిజనల్ కమర్షియల్ మేనేజర్, హైదరాబాద్.



# జాతీయం
NATIONAL & GENERAL NEWS

## లాలూకు విజయవంతంగా కంటి శస్త్రచికిత్స

**న్యూఢిల్లీ:** ఆర్‌జెడి చీఫ్ లాలూ ప్రసాద్ యాదవ్ శనివారంనాడు కంటి ఆపరేషన్ చేయించుకున్నారు. స్థానిక 'సెంటర్ ఫర్ సైట్' ఆసుపత్రిలో జరిగిన క్యాటరాక్ట్, రెటీనర్ సర్జరీ విజయవంతమైందని ఆసుపత్రి వర్గాలు తెలిపాయి. సెంటర్ ఫర్ సైట్ గ్రూప్ ఐ ఆసుపత్రుల చైర్మన్, మెడికల్ డైరెక్టర్ డాక్టర్ మహిపాల్ సింగ్ సచ్‌దేవ్ పర్యవేక్షణలో ఈ ఆపరేషన్ జరిగింది. లాలూ ప్రసాద్ కంటి శస్త్రచికిత్స విజయవంతమైందని, చికిత్సకు బాగా స్పందించారని, త్వరలోనే పూర్తిగా కోలుకుంటారని ఆసుపత్రి వర్గాలు ఒక ప్రకటనలో తెలిపాయి. అడ్వాన్స్‌డ్ ఆప్థమాలిక్ టెక్నిక్స్ ఉపయోగించి ఎలాంటి కాంప్లికేషన్స్ లేకుండా సర్జరీ పూర్తి చేసామని, సర్జరీ అనంతరం డిశ్చార్ చేశామని, ఆయన ఇంట్లోనే విశ్రాంతి తీసుకుంటారని వెల్లడించాయి. లాలూ ప్రసాద్ ఆరోగ్య పరిస్థితిని ఆయన కుమార్తె మిసా భారతి సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో అందరితో పంచుకున్నారు. తన తండ్రి ఆరోగ్యం కోసం ప్రార్థించిన శ్రేయాభిలాషులు, వైద్య బృందం, సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు. 77 ఏళ్ల లాలూ 2022 డిసెంబర్‌లో కిడ్నీ మార్పిడి శస్త్రచికిత్స చేయించుకున్నారు.

## ట్రంప్‌నకు 'శాంతి' చేకూర్చేందుకే

- పార్లమెంట్‌లో న్యూక్లియర్ బిల్లు బుల్డోజ్ అని కాంగ్రెస్ మండిపాటు
- 'శాంతి' చట్టాన్ని 'టంప్' చట్టంగా అభివర్ణించిన జైరామ్ రమేష్



**న్యూఢిల్లీ:**పార్లమెంటు శీతాకాల సమావేశాల్లో శాంతిబిల్లును బలవంతంగా ఆమోదింపచేయడంపై కేంద్ర సర్కార్‌పై కాంగ్రెస్ విరుచుకుపడింది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తన ఒకప్పటి మంచి స్నేహితుడితో శాంతిని పునరుద్ధరించుకోవడానికే న్యూక్లియర్ బిల్లును బలవంతంగా ఆమోదింపజేశారని ఆరోపించింది. శాంతి బిల్లు పౌర అణు నష్ట పరిహార చట్టంలోని కీలక నిబంధనలను తొలగిస్తుందని, ఈ విషయంపై యునైటెడ్ స్టేట్స్ 2026 జాతీయ రక్షణ అధికార చట్టంలో ఆందోళన వ్యక్తం చేయబడిందని కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జైరాం రమేష్ అన్నారు. అమెరికా 2026 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన జాతీయ రక్షణ అధికార చట్టంపై ఆ దేశ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇప్పుడే సంతకం చేశారని రమేష్ ఎక్స్‌లో పేర్కొంటూ 'ఈ చట్టం 3,100 పేజీల పొడవు ఉంది. 1,912వ పేజీలో అణు బాధ్యత నిబంధనలపై యునైటెడ్ స్టేట్స్, భారతదేశం మధ్య ఉమ్మడి అంచనాకు సంబంధించిన ప్రస్తావన ఉంది. ఈ వారం ప్రారంభంలో ప్రధానమంత్రి పార్లమెంటులో శాంతి బిల్లును ఎందుకు బలవంతంగా ఆమోదింపజేశారో ఇప్పుడు మాకు కచ్చితంగా తెలిసింది. ఈ బిల్లు, ఇతర విషయాలతో పాటు, పార్లమెంటు ఏకగ్రీవంగా ఆమోదించిన 2010 పౌర అణు నష్ట పరిహార చట్టంలోని కీలక నిబంధనలను తొలగించింది. ఇది తన ఒకప్పటి మంచి స్నేహితుడితో శాంతిని పునరుద్ధరించుకోవడానికే' అని కాంగ్రెస్ నాయకుడు తన పోస్ట్‌లో అమెరికా చట్టం కాపీని జతచేస్తూ అన్నారు. 'శాంతి చట్టాన్ని ట్రంప్ చట్టం— ది రియాక్టర్ యూజ్ అండ్ మేనేజ్‌మెంట్ ప్రామిస్ యాక్ట్' అని కూడా పిలవవచ్చని రమేష్ పేర్కొన్నారు. అమెరికా చట్టంలోని 1,912వ పేజీలో 'అణు బాధ్యత నిబంధనలపై యునైటెడ్ స్టేట్స్, భారతదేశం మధ్య ఉమ్మడి అంచనా' అనే శీర్షిక కింద ఒక విభాగం ఉందన్నారు. కాగా, రాజ్యసభలో ఈ బిల్లుపై జైరామ్ రమేష్ మాట్లాడుతూ అణు విద్యుత్ మౌలిక సదుపాయాలను నిర్మించడంలో ప్రభుత్వ రంగాన్ని పణంగా పెట్టి ప్రైవేట్ రంగాన్ని ప్రోత్సహించవద్దని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. దేశంలో ఇంధన సామర్థ్యాన్ని పెంచడానికి అందుబాటులో ఉన్న స్వదేశీ సాంకేతిక పరిజ్ఞానాన్ని ప్రోత్సహించాలని పిలుపునిచ్చారు. దేశంలోని ప్రభుత్వ రంగ సంస్థలపైకి ప్రైవేట్ సంస్థలు ప్రవేశించలేవు కాబట్టి అవి అణు రంగం వృద్ధికి చోదకంగా ఉండలేవని కూడా ఆయన అన్నారు. పార్లమెంట్ గురువారం అణు ఇంధన బిల్లును ఆమోదించింది. పటిష్టంగా నియంత్రించబడిన పౌర అణు రంగాన్ని ప్రైవేట్ భాగస్వామ్యం కోసం తెరవడానికి ఉద్దేశించిన చట్టానికి రాజ్యసభ ఆమోదం తెలిపింది. ప్రతిపాదిత చట్టాన్ని పార్లమెంటరీ కమిటీకి పంపాలని ప్రతిపక్ష సభ్యులు ప్రతిపాదించిన అనేక సవరణలను తిరస్కరిస్తూ, ఎగువ సభ సస్టయినబుల్ హార్నెసింగ్ అండ్ అడ్వాన్స్‌మెంట్ ఆఫ్ న్యూక్లియర్ ఎనర్జీ ఫర్ ట్రాన్స్‌ఫార్మింగ్ ఇండియా (శాంతి) బిల్లును మూజువాణి ఓటు ద్వారా ఆమోదించింది. దీనిని బుధవారం లోక్‌సభలో ఆమోదించారు. ఈ బిల్లుపై జరిగిన చర్చకు సమాధానమిస్తూ, అణు ఇంధన శాఖ సహాయ మంత్రి జితేంద్ర సింగ్ మాట్లాడుతూ భారతదేశాన్ని అణుశక్తిలో స్వావలంబన చేయడం, ఇతర ఇంధన వనరులపై ఆధారపడటాన్ని తగ్గించడం దీని లక్ష్యమని అన్నారు.

## నేషనల్ హెరాల్డ్ కేసులో కాంగ్రెస్ అధిష్ఠానంపై విద్వేష రాజకీయాలు

- గాంధీ భారతదేశాన్ని గాడ్సే భారత్‌గా మారనివ్వం
- నరేగా నుంచి గాంధీ పేరును తొలగించిన వారు ద్రోహులు
- కర్ణాటకలో నిరసన కాంగ్రెస్ ప్రదర్శన



**బెంగళూరు:** మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం (ఎం.నరేగా) పేరును మార్చడాన్ని వ్యతిరేకిస్తూ కర్ణాటకలో కాంగ్రెస్ ప్రభుత్వం నిరసన తెలిపింది. అలాగే, నేషనల్ హెరాల్డ్ కేసులో పార్టీ నాయకత్వంపై 'విద్వేష రాజకీయాలకు' పాల్పడుతోందని ఆరోపించింది. కర్ణాటక రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షుడు, ఉప ముఖ్యమంత్రి డి.కె. శివకుమార్ నేతృత్వంలో బెంగళూరులోని ఫ్రీడమ్ పార్క్‌లో జరిగిన నిరసన కార్యక్రమంలో పలువురు పార్టీ నాయకులు, శాసనసభ్యులు పాల్గొన్నారు. ఈ నిరసన సభలో శివకుమార్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ, కార్యకర్తలు గాంధీ భారతదేశాన్ని గాడ్సే (నాథూరామ్ గాడ్సే) భారత్‌గా మార్చడానికి అనుమతించరన్నారు. దేశ ఐక్యత, స్వాతంత్ర్యం కోసం తన జీవితాన్ని త్యాగం చేసిన మహాత్మా గాంధీ పేరును తొలగించడానికి నాథూరామ్ గాడ్సే పార్టీ (స్పష్టంగా బిజెపిని ఉద్దేశిస్తూ) ప్రయత్నిస్తోం దని మండిపడ్డారు. నరేగా పథకం నుండి మహాత్మా గాంధీ పేరును తొలగించినందుకు వారిని ద్రోహులు అని అభివర్ణించారు. గాంధీ విగ్రహాల ముందు నిరసనలు తెలిపే హక్కును బిజెపి నాయకులు కోల్పోయారని శివకుమార్ అన్నారు. 'ఇకపై మీరు (బిజెపి) గాంధీ విగ్రహాల ముందు నిరసనలో కూర్చోకూడదని సూచించారు. కరెన్సీ నోట్లపై ఉన్న మహాత్మాగాంధీ చిత్రాన్ని తొలగించాలని బిజెపిపి, కేంద్రంలోని ఆ పార్టీ ప్రభుత్వానికి సవాలు విసురుతూ, 'చరిత్రను వక్రీకరించడానికి మీరు చేసే ప్రయత్నాలను మేము విజయవంతం కానివ్వం. కాంగ్రెస్ దీనిని జరగనివ్వదు' అని ఆయన అన్నారు. నెహ్రూ–గాంధీ కుటుంబం ఈ దేశం కోసం తమ ఆస్తిని, ప్రాణాలను, అధికారాన్ని త్యాగం చేసిందని పేర్కొంటూ, నేషనల్ హెరాల్డ్ కేసులో సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, ఇతర కాంగ్రెస్ నాయకులను లక్ష్యంగా చేసుకున్నందుకు కేంద్ర ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. బిజెపి గౌరవాన్ని కోల్పోయిందని ఆరోపించారు. రాజకీయ విద్వేషంతో ఏజెన్సీలను ఉపయోగించి కాంగ్రెస్ నాయకత్వంపై తప్పుడు కేసులు పెడుతోందని కేంద్ర ప్రభుత్వంపై మండిపడ్డారు. ఈనెల 8–19 వరకు రాష్ట్ర శాసన సభ శీతాకాల సమావేశాలు జరిగిన బెళగావిలోని సువర్ణ విధాన సౌధ వద్ద ఉన్న గాంధీ విగ్రహం ముందు 17న ఈ విషయంపై ముఖ్యమంత్రి సిద్ధరామయ్య, మంత్రులు, శివకుమార్ నిరసనలో పాల్గొన్నారు.

## శక్తిమంతమైన దేశం

### తన ఇష్టాలను ఇతరులపై రుద్దొద్దు

అది సమంజసం కాదు: జైశంకర్



**న్యూఢిల్లీ:** ఒక దేశం శక్తిమంతమైన దేశమైనంత మాత్రాన అది తన ఇష్టాలను ఇతరులపై రుద్దడం సరికాదని భారత విదేశాంగమంత్రి ఎస్.జైశంకర్ స్పష్టం చేశారు. ప్రపంచీకరణ మన ఆలోచన, పని విధానాల్లో ఎన్నో మార్పులు తీసుకువచ్చిందని అన్నారు. శనివారం మహారాష్ట్ర పుణెలోని సింబయోసిస్ ఇంటర్నేషనల్‌లో జరిగిన స్నాతకోత్సవంలో కేంద్రమంత్రి మాట్లాడారు. ప్రపంచవ్యాప్తంగా ఆర్థిక, రాజకీయ వ్యవస్థల్లో గణనీయమైన మార్పులు చోటుచేసుకున్నాయని, అనేక అధికార కేంద్రాలు ఉద్భవించాయని మంత్రి జైశంకర్ చెప్పారు. అధికారం అనేదానికి ఎన్నో అర్థాలు ఉంటాయని.. వాణిజ్యం, మిలిటరీ, ఇంధనం, సాంకేతికత, ప్రతిభ ఆధారంగా అవి మారుతుంటాయని పేర్కొన్నారు. ఈ అధికారం ఏ ఒక్క దేశానికి పరిమితం కాదని, ఈ విషయాన్ని గ్లోబల్ పవర్స్ గుర్తించాల్సిన అవసరం ఉందని అన్నారు. ఎంత శక్తిమంతమైన దేశమైనా సరే అది తన ఇష్టాలను ఇతరులపై రుద్దలేదని, ప్రపంచ దేశాల మధ్య సహజమైన పోటీ ఉందని మంత్రి పేర్కొన్నారు. ఇక భారత్ వంటి పెద్ద ఆర్థిక వ్యవస్థలు తయారీ రంగంలో దూసుకువెళ్లాల్సిన ఆవశ్యకతను ఆయన గుర్తుచేశారు. ఇదిలావుంటే ప్రస్తుతం భారత్‌అమెరికా మధ్య వాణిజ్య ఒప్పందం కోసం చర్చలు జరుగుతున్నాయి. ఇరుపక్షాల మధ్య చర్చలు జరుగుతుండగానే ట్రంప్ భారత వస్తువులపై టారిఫ్‌ను రెట్టింపు చేసి 50 శాతానికి చేర్చారని మంత్రి చెప్పారు. అమెరికా నుంచి వచ్చే వ్యవసాయ దిగుమతులపై భారత్ పన్నులు తగ్గించాలని అగ్రరాజ్యం కోరుతోందని, అందుకు భారత్ ఒప్పుకోవడం లేదని తెలిపారు. ఆ నేపథ్యంలోనే ట్రంప్ టారిఫ్‌లను ఆయుధంగా వాడుకుంటున్నారని అన్నారు.

## గగన్‌యాన్ గాలిగుమ్మటాల పనితీరు భేష్:ఇస్రో

**బెంగళూరు:**గగనయాన్ ప్రయోగానికి ముందుగా జరుగుతున్న అనేక వరుస పరీక్షలలో భాగంగా గాలిగుమ్మటాల పరీక్షను ఇస్రో విజయవంతంగా నిర్వహించింది. గగనయాన్ యాత్ర ముగించుకుని సురక్షితంగా తిరిగి వచ్చే సమయంలో వ్యోమగాములను తీసుకువచ్చే మాడ్యూల్‌ను తీవ్రమైన గాలి ఒత్తిడి నుండి నియంత్రించడానికి సంబంధించిన గాలిగుమ్మటం పారాచ్యూట్స్ విజయవంతంగా తెరుచుకుని పనిచేశాయని ఇస్రో అధికారులు చెప్పారు. ఈ గాలి గుమ్మటాలు మాడ్యూల్ వేగాన్ని తగ్గించి సురక్షితంగా దిగడానికి దోహదం చేస్తాయి. ఈనెల 18,19 తేదీలలో చండీగఢ్‌లోని టర్మినల్ బాలిస్టిక్ రీసెర్చ్ లేబొరేటరీలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఆర్‌టిఆర్‌ఎస్ (రైల్ ట్రాక్ రాకెట్ స్లెడ్) ట్రాక్ ద్వారా ఈ పరీక్షలను విజయవంతంగా పూర్తిచేసినట్లు చెప్పారు. వ్యోమగాములు గగనయాన్ లక్ష్యం పూర్తిచేసుకుని సురక్షితంగా భూమ్మీద దిగడానికి మాడ్యూల్ తోక భాగంలో నాలుగు రకాలైన పది గాలిగుమ్మటాలను అమరుస్తారు. భూమి వాతావరణంలోకి ప్రవేశించిన తర్వాత నిర్దేశిత సమయానికిఈ గాలిగుమ్మటాలు కమాండ్స్‌కు అనుగుణంగా తెరచుకోవాల్సి ఉంటుంది. అగ్రభాగాన ఉండే మూతనుండి రెండు పారాచ్యూట్స్ వేరుకావడంతో గాలిగుమ్మటాలు తెరచుకునే ప్రక్రియ ప్రారంభం అవుతుంది. పారాచ్యూట్స్ ఉండే విభాగంపై రక్షణగా ఉన్నమూత తొలగిపోవడంతో ఈ ప్రక్రియ ప్రారంభం అవుతుంది. ఆ తర్వాత మాడ్యూల్ వేగాన్ని నియంత్రించడానికి, స్థిరీకరించడానికి పారాచ్యూట్స్ పనిచేయడం ప్రారంభిస్తాయి. గాలిగుమ్మటాలు తెరచుకోగానే దానికి రక్షణగా ఉంటే మూడు గాలిగుమ్మటాలు ప్రధానమైన పారాచ్యూట్‌ను లాగడానికి విస్తరించుకుంటాయి. దాంతో వ్యోమగాములున్న మాడ్యూల్ మెల్లిగా వేగం తగ్గుతూ ఉంటుంది. ఈ పరీక్షకు సంబందించిన అన్ని లక్ష్యాలను విజయవంతంగా ఇస్రో పూర్తిచేయగలిగిందని అధికారులు చెప్పారు.

## బిడిఎస్ అడ్మిషన్ల నిబంధనలు ఉల్లంఘన..
# 100 డెంటల్ కాలేజీలకు జరిమానా

- రూ.10 కోట్ల చొప్పున విధిస్తూ 'సుప్రీం' తీర్పు



**జైపూర్ :** అడ్మిషన్లలో 10 ప్రైవేట్ దంత వైద్య కళాలలు అక్రమాలకు పాల్పడ్డాయన్న నేరాభియోగంపై విచారించిన సుప్రీంకోర్టు శనివారం తన కీలక తీర్పును వెలువరించింది. ఒక్కో కళాశాలకు రూ.10 కోట్ల చొప్పున జరిమానా విధించింది. వారు చట్టవిరుద్ధమైన చర్యలకు పాల్పడ్డారని, నిబంధనలను ఉద్దేశపూర్వకంగా ఉల్లంఘించడమేనని, అది 'కఠినమైన శిక్షార్హమైన చర్య' అని వ్యాఖ్యానించింది. ఈ కేసులో వైద్య విద్యా ప్రమాణాలు దిగజారాయని గమనించిన న్యాయమూర్తులు జస్టిస్ విజయ్ బిష్ణోయ్, జస్టిస్ జె.కె. మహేశ్వరిలతో కూడిన ద్విసభ్య ధర్మాసనం ఈ డెంటల్ కళాశాలల తీరు, రాష్ట్ర ప్రభుత్వం ఎలాంటి చర్యలు చేపట్టకపోవడంపై తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేసింది. 20162017 విద్యాసంవత్సరానికి బిడిఎస్ (బ్యాచిలర్ ఆఫ్ డెంటల్ సర్జరీ) అడ్మిషన్లలో చట్టపరమైన విధానాలను పాటించనందుకు రాజస్థాన్ స్టేట్ లీగల్ సర్వీసెస్ అథారిటీ (ఆర్‌ఎస్‌ఎల్‌ఎస్‌ఎ)లో రూ. పది లక్షలు డిపాజిట్ చేయాలని కూడా అత్యున్నత న్యాయస్థానం రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది. రాజస్థాన్ రాష్ట్ర ప్రభుత్వం అనుమతి లేకుండానే బిడిఎస్ విద్యార్థులకు అవసరమైన కనీస పర్సంటైల్‌కు వ్యతిరేకంగా నీట్ (నేషనల్ ఎలిజిబిలిటీ కమ్ ఎంట్రెన్స్ టెస్ట్) 10శాతం, 5 శాతం తగ్గించిన అడ్మిషన్ల ప్రక్రియలో తీవ్ర అవకతవకలు చోటుచేసుకున్నాయని గుర్తించిన తర్వాత కోర్టు ఈ కఠినమైన ఉత్తర్వులు జారీచేసింది. ఈ తగ్గింపులు డెంటల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ఏర్పాటుచేసిన కనీస అర్హత ప్రమాణాలను అందుకోలేకపోయినప్పటికీ కొంతమంది విద్యార్థులు డెంటల్ కళాశాలల్లో ప్రవేశాలు పొందేందుకు వీలు కల్పించాయి. అలాగే ఈ 10+శాతం మించి మరికొంతమంది విద్యార్థులను చేర్చుకున్నాయి. డిసెంబరు 18న కోర్టు ఇచ్చిన తీర్పులో 20162017 విద్యా సంవత్సరానికి నీట్ పర్సంటైల్ సడలింపు తర్వాత ప్రవేశం పొందిన విద్యార్థులకు పూర్తి న్యాయం చేయడానికి రాజ్యాంగంలోని ఆర్టికల్ 143 కింద తన పూర్తి అధికారాన్ని వినియోగించి వారి బిడిఎస్ డిగ్రీలను క్రమబద్ధీకరించడం ద్వారా కోర్టు ఉపశమనం కల్పించింది. ప్రధాన పిటీషన్‌లో, 59మంది విద్యార్థుల తరపున న్యాయవాది రిచెబ్ సాంచెటి మాట్లాడుతూ సుప్రీంకోర్టు ఆదేశం మేరకు విద్యార్థులు అందరూ రాజస్థాన్ హైకోర్టు ముందు అఫిడవిట్లు దాఖలు చేయాలని, రాష్ట్ర ప్రభుత్వానికి అవసరమైనప్పుడు సేవలు అందించాలని కోరినట్లు తెలిపారు. 10+5 శాతం సడలింపుతో విద్యార్థులను చేర్చుకోవడం ద్వారా డెంటల్ కళాశాలలు 2007 నిబంధనలను స్పష్టంగా ఉల్లంఘించాయని సుప్రీంకోర్టు ఎత్తిచూపిందతి. రాష్ట్ర ప్రభుత్వం అలాంటి సడలింపులను మంజూరు చేయడానికి అనధికారిక చర్య తీసుకోవడంతోపాటు , కేంద్ర ప్రభుత్వం, డిసిఐకి నిర్ణయాలను వెంటనే తెలియజేయడంలో విఫలమైందని తీవ్రంగా విమర్శించింది. 'ప్రస్తుత కేసులో వైద్య విద్యా ప్రమాణాలు క్షీణించడం పట్ల మేము మా అసంతృప్తిని వ్యక్తం చేయాల్సి వచ్చింది. కళాశాలలు 10+5శాతం దాటి విద్యార్థులను చేర్చుకోవడం ద్వారా 2007 నిబంధనలను ఉద్దేశపూర్వకంగా ఉల్లంఘించాయని, బహిరంగంగా, చట్టవిరుద్ధంగా వ్యవహరించాయని, అందువల్ల కఠినమైన శిక్ష చర్య అవసరం' అని అత్యున్నత న్యాయస్థానం వ్యాఖ్యానించింది. కాగా జరిమానా మొత్తాలను 8వారాలలోగా ఆర్‌ఎస్‌ఎల్‌ఎస్‌ఎకు జమచేయాలని, ఆ నిధులను రాష్ట్రంలోని వన్‌స్టాప్ సెంటర్లు, నారీ నికేతన్స్, ఓల్డ్ ఏజ్ హోమ్స్, చైల్డ్ కేర్ వంటి సామాజిక సంస్థల సంక్షేమానికి ఉపయోగించాలని సుప్రీంకోర్టు ఆదేశించింది.

## అది దురదృష్టకర ఘటన..

### హిజాబ్‌పై బిహార్ సిఎం క్షమాపణ చెప్పాలి

మాయావతి



**న్యూఢిల్లీ:** ఇటీవల బిహార్‌లో జరిగిన ఓ ప్రభుత్వ కార్యక్రమంలో ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి నితీశ్ కుమార్ ఒక ముస్లిం మహిళ ముఖంపై ఉన్న హిజాబ్‌ను లాగడం వివాదాస్పదమైంది. ఈ ఘటనపై దేశవ్యాప్తంగా తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఈ క్రమంలో బిఎస్పి అధ్యక్షురాలు మాయావతి ఈ అంశంపై స్పందించారు. ఘటనపై నితీశ్ కుమార్ సారీ చెప్పాలని సలహా ఇచ్చారు. నితీశ్ తన తప్పును ఒప్పుకుని సారీ చెప్పకుండా పెద్దది చేశారని, కొందరు మంత్రులు, ఇతరుల వ్యాఖ్యలు ఆ వివాదాన్ని మరింత పెద్దది చేశాయని మాయావతి తన ఎక్స్ ఖాతాలో పేర్కొన్నారు. ఇలా జరగడం దురదృష్టకరమని, అది చింతించాల్సిన విషయమని అభిప్రాయం వ్యక్తంచేశారు. వైద్యులకు అపాయింట్‌మెంట్ లెటర్స్ పంపిణీ చేసే ఆ కార్యక్రమంలో మహిళల భద్రతకు, గౌరవానికి భంగం కలుగకుండా చూసుకోవాల్సిన అవసరం ఉండెనని అభిప్రాయపడ్డారు. ముఖ్యమంత్రి నితీశ్ కుమార్ ఆ ఘటనపై క్షమాపణ చెప్పి విషయం మరింత పెద్దది కాకుండా చూసుకోవాల్సి బాధ్యత ఉండేనని మాయవతి పేర్కొన్నారు. ఇప్పటికైనా సారీ చెప్పి వివాదానికి తెరదించాలని సలహా ఇచ్చారు.

## 'మహా జంగిల్‌రాజ్'ను అంతం చేస్తాం

- అవినీతి, బంధుప్రీతి, బుజ్జగింపు రాజకీయాలు బెంగాల్ అభివృద్ధిని అడ్డుకుంటున్నాయ్
- టిఎంసి ప్రభుత్వంపై ప్రధాని మండిపాటు



**కోల్‌కతా:** పశ్చిమ బెంగాల్‌లోని తృణమూల్ కాంగ్రెస్‌పై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. రాష్ట్రంలో నెలకొన్న పరిస్థితిని 'మహా జంగిల్ రాజ్'గా అభివర్ణించిచారు. అధికార పార్టీ అవినీతి, బంధుప్రీతి, బుజ్జగింపు రాజకీయాలు రాష్ట్ర అభివృద్ధిని అడ్డుకుంటున్నాయని ఆరోపించారు. నాదియా జిల్లాలోని తాహెర్‌పూర్‌లో జరిగిన భారీ సభనుద్దేశించి కోల్‌కతా నుంచి ఫోన్ ద్వారా ప్రసంగించారు. సభా ప్రాంగణంలో దట్టమైన పొగమంచు కారణంగా ప్రధానమంత్రి హెలికాప్టర్ తాహెర్‌పూర్‌లోని తాత్కాలిక హెలిప్యాడ్‌లో దిగలేకపోయింది. దీంతో ఆయన కోల్‌కతా విమానాశ్రయానికి తిరిగి వెళ్లవలసి వచ్చింది. రాష్ట్రంలో డబుల్ ఇంజిన్ ప్రభుత్వం ఏర్పాటు చేయడానికి 2026 అసెంబ్లీ ఎన్నికలలో బిజెపికి అవకాశం ఇవ్వాలని ప్రజలను కోరారు. 'టిఎంసి నన్ను, బిజెపిని ఎంతగా వ్యతిరేకించినా వ్యతిరేకించనీయండి, కానీ అధికార పార్టీ ప్రజలను బందీలుగా ఉంచి, వారిని ఇబ్బందులకు గురిచేసి, బెంగాల్ అభివృద్ధిని ఆపలేదు' అని ఈ ఏడాది బెంగాల్‌లో జరిగిన నాల్గవ 'పరివర్తన్ సంకల్ప సభ'లో మోదీ అన్నారు. అవినీతి, బంధుప్రీతి, బుజ్జగింపు రాజకీయాలు రాజ్యమేలుతున్న బెంగాల్‌లో టిఎంసి 'మహా జంగిల్ రాజ్'ను తాము అంతం చేస్తామని హెచ్చరించారు. ఈ ప్రాంతానికి సద్భావన, పథకాలు, నిధులకు కొరత లేనప్పటికీ, 'కట్ మనీ, కమిషన్' సంస్కృతి రాష్ట్రంలో అభివృద్ధిని నిలిపివేసిందని ప్రధానమంత్రి ఆరోపించారు. బెంగాల్‌లో అభివృద్ధిని తీసుకురావడానికి తన పూర్తి శక్తిని ఉపయోగించాలనుకుంటున్నానన్నారు. బిజెపికి అవకాశం ఇవ్వండి... ఇక్కడ డబుల్ ఇంజిన్ ప్రభుత్వా న్ని తీసుకురండి అంటూ వచ్చే ఏడాది రాష్ట్ర ఎన్నికల కోసం తన పార్టీ ఎన్నికల శంఖారావాన్ని పూ రిస్తూ మోదీ ఉద్ఘాటించారు. ఇటీవల ముగిసిన బి హార్ ఎన్నికలలో ఎన్‌డిఎ సాధించిన భారీ విజయాన్ని ఆయన ప్రస్తావిస్తూ, పొరుగు రాష్ట్రంలోని ఫలితాలు బెంగాల్‌లో పార్టీ భవిష్యత్తుపై సానుకూ ల ప్రభావం చూపుతాయని పేర్కొన్నారు. బిహార్ ఎ న్నికల ఫలితాలు బెంగాల్‌లో బిజెపి విజయానికి త లుపులు తెరిచాయని, ఎందుకంటే గంగానది బిహా ర్ నుండి బెంగాల్ లోకి ప్రవహిస్తుందని అందరికీ తెలుసునన్నారు. బెంగాల్‌లో క్షేత్రస్థాయిలో ప్ర జల మనోభావం టిఎంసి దుర్మార్గపు పాలన నుం డి విముక్తి పొందడమే అని మోదీ పేర్కొన్నారు. 'రాష్ట్రంలోని వీధులు, సందులు 'బంచేతే చాయ్, బిజెపి తాయ్' (జీవించడానికి బిజెపి కావాలి) అనే నినాదంతో మారుమోగుతున్నాయి' అని అన్నారు. మోదీ తన ప్రసంగంలో మతువా శాఖకు చెందిన మత నాయకులు, వ్యవస్థాపకులైన హరిచంద్ ఠా కూర్, గురుచంద్ ఠాకూర్‌లను స్మరించుకున్నారు. సమాజ అభివృద్ధికి వారు చేసిన సేవలను కొనియాడారు. ప్రధానమంత్రి తహేర్‌పూర్ ర్యాలీలో పా ల్గొన్న ప్రజలకు ఆ ప్రాంతానికి చెందిన 15వ శతాబ్దపు బెంగాలీ సాధువుకు గుర్తింపుగా 'జై నితాయ్' నినాదంతో శుభాకాంక్షలు తెలిపారు. అలాగే, మతువా సమాజం పూజించే మరో భక్తి సాధువు, ఆ ప్రాంతానికి చెందిన చైతన్య మహాప్రభు చేసిన సేవలను కూడా ఆయన నొక్కి చెప్పారు. రాష్ట్రంలో బిజెపి ప్రధాన ఎన్నికల ఎజెండాలలో ఒకటైన చొరబాటుదారుల సమస్యను ప్రస్తావించిన మోదీ తృణమూల్ కాంగ్రెస్‌పై విరుచుకుపడ్డారు. బెంగాల్‌లో చొరబాటుదారులకు టిఎంసి మద్దతు, ఆశ్రయం కల్పిస్తోందని ఆరోపించారు. చొరబాటుదారులను గుర్తించకుండా కాపాడటానికే టిఎంసి ఎస్ఐఆర్ ప్రక్రియను వ్యతిరేకిస్తోందని, అదే ఆ పార్టీ నిజస్వ రూపమని మోదీ అన్నారు. పార్లమెంటులో జరిగిన బంకిమ్ దా వివాదంపై మాట్లాడుతూ, ప్రధాని వ ందేమాతరం సృష్టికర్తను ఋషి బంకిమ్ బాబు అ ని పిలుస్తూ స్మరించుకున్నారు.

## జస్టిస్ స్వామినాథన్‌పై అభిశంసనయత్నం
# ప్రజాస్వామ్యానికి విఘాతమట!

**న్యూఢిల్లీ:** మత సామరస్యాన్ని దెబ్బతీసేవిధంగా మద్రాసు హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ జి.ఆర్. స్వామినాథన్ ఇచ్చిన ఉత్తర్వులను తప్పుపడుతూ చట్టసభలో అభిశంసించేందుకు ప్రతిపక్షాలు సిద్ధం కావడాన్ని 36 మంది మాజీ న్యాయమూర్తులు మూకుమ్మడిగా వ్యతిరేకించారు. ఈ చర్యకు అనుమతించినట్లయితే ప్రజాస్వామ్యం, భారత న్యాయ వ్యవస్థ స్వాతంత్ర్య మూలాలను తెగ్గోసినట్టే కాగలదని వారు పేర్కొన్నారు. ప్రతిపక్ష నాయకుల చర్యను బహిరంగంగా వ్యతిరేకించాలని పార్లమెంటేరియన్లు, ప్రజలకు వారు పిలుపు ఇచ్చారు. కార్తీకమాసంలో తమిళనాడు తిరుప్పరంకుండ్రంలోని కొండపై ఉన్న సికిందర్ బాద్‌షా దర్గాకు కొన్ని మీటర్ల దూరంలో ఉన్న కొండపై రాతిస్తంభంమీద కార్తీకదీపం వెలిగించాలని గత కాలపు తీర్పులకు విరుద్ధంగా వివాదాస్పద ఉత్తర్వులు ఇవ్వడం వివాదానికి దారితీసింది. ఇటీవల ముగిసిన పార్లమెంటు శీతాకాల సమావేశాల్లో డిఎంకె సారథ్యంలో అనేకమంది ప్రతిపక్ష ఎంపీలు డిసెంబరు 9వ తేదీన లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాకు నోటీసు ఇచ్చారు. మద్రాసు హైకోర్టు సింగిల్ జడ్జ్ జస్టిస్ స్వామినాథన్‌ను తొలగించాలని కోరుతూ సభలో స్పీకర్‌కు ఒక తీర్మానం అందజేశారు. ఈ తీర్మానాన్ని అనుమతిస్తే అది ప్రజాస్వామ్యానికి ప్రమాదకరమంటూ తాజాగా 36 మంది న్యాయమూర్తులు ప్రతిస్పందించారు. లోక్‌సభలో ప్రతిపక్షాలు ఈ విధంగా ఒక తీర్మానం ప్రవేశపెట్టాలని స్పీకర్‌ను కోరడాన్ని ఈ న్యాయమూర్తులు తీవ్రంగా తప్పుపట్టారు. సమాజంలో ఒక ప్రత్యేక వర్గానికి రాజకీయ మినహాయింపులు ఇవ్వకుండా, వారి సైద్ధాంతిక భావజాలాన్ని సమర్థించకుండా ఉన్న న్యాయమూర్తులను నిస్సిగ్గుగా బెదిరించి, కన్నెర్రజేసే ప్రయత్నమేనని ఒక ప్రకటనలో ఆ న్యాయమూర్తులు ఆరోపించారు. ఈ విధమైన తీర్మాన ప్రక్రియకు సభలో అనుమతించినట్లయితే, ప్రజాస్వామ్యమూలాలను తెగ్గోసినట్టే కాగలదని వారు విమర్శించారు. న్యాయ వ్యవస్థ స్వాతంత్ర్యాన్ని హరించినట్లే కాగలదన్నారు. "అందువల్ల మేం పార్టీలకు అతీతంగా ఎంపీలు అందరూ, న్యాయవాదుల సంఘాల సభ్యులు, పౌర సమాజం, విస్తారంగా ఉన్న పౌరులు చాలా స్పష్టంగా నిరసన వ్యక్తం చేయాలని, వ్యతిరేకించాలి, ఇలాంటి చర్యలను మొగ్గలోనే తుంచేసేవిధంగా స్పందించాలి" అని పిలుపు ఇచ్చారు. న్యాయమూర్తులు భారత రాజ్యాంగానికి, వారు దానిపై చేసిన ప్రతిజ్ఞకు కట్టుబడి ఉండాలేతప్ప పక్షపాత ధోరణితో కూడి రాజకీయ ఒత్తిడులకు, బెదిరింపులకు గురిచేసే సిద్ధాంతాలకు కట్టుబడి ఉండాల్సిన అవసరం లేదని న్యాయమూర్తులు తమ ప్రకటనలో పేర్కొన్నారు.

## హిమాచల్‌ప్రదేశ్‌లో నలుగురి అరెస్ట్

**న్యూఢిల్లీ:** హిమాచల్‌ప్రదేశ్ , ఢిల్లీ ఎన్ సి ఆర్ మధ్య మాదక ద్రవ్యాల గొలుసును డిల్లీ పోలీస్‌లు ఛేదించారు. నలుగురిని అరెస్టు చేసి సుమారు చరస్‌ను పట్టుకున్నారు. పోలీస్‌లు తెలిపిన వివరాల ప్రకారం నలుగురిలో ఒకరైన కుందన్‌లాల్ (40) కుల్లు జిల్లా వాసి, ఇతనిని ఈనెల 12న పహార్ గంజ్ లోని ఒక హోటల్‌లో పోలీస్‌లు పట్టుకున్నారు. అతని వద్దనుండి 1,136 గ్రాముల చరస్‌ను స్వాధీనం చేసుకున్నారు. కుందన్‌ను నార్కోటిక్ డ్రగ్స్ ,సైకోట్రోపిక్ సబ్‌స్టాన్సెస్ చట్టం ప్రకారం అరెస్ట్ చేశారు. 2024లో హిమాచల్ ప్రదేశ్‌లోని బిలాస్ పూర్‌లో ఇతనిపై దీనికి సంబంధించిన కేసులు ఉన్నాయని తెలిసిందన్నారు. కుందన్ చరస్‌ను డిల్లీ ఎన్‌సిఆర్‌లో పంపిణీ చేయటం కోసం తెచ్చాడన్నాడు. ఈస్ట్ డిల్లీ నివాసులైన గౌరవ్‌వర్మ పియూష్ కుమార్ అలియాస్ ఎలు ఇద్దరు కాంట్రాబాడ్ రిసీవర్లుగా ఉన్నారని పేర్కొన్నారు. వీరిని 13న దాడుల్లో అరెస్ట్ చేశారు. వీరిలో కుల్లూ జిల్లా నివాసి మనీష్ కుమార్ అలియాస్ మనీష్ ఠాకూర్ సరఫరా నెట్‌వర్క్‌లో కీలక వ్యక్తిగా పేర్కొన్నారు. మజ్నుకా తిలా ఐఎస్‌బిటి ప్రదేశంలో దాడులలో ఈనెల 18న అరెస్టు చేశారన్నారు. అతని వద్ద 562 చరస్ ఉందన్నారు.

## అక్రమ కోడైన్ సిరప్ బాధ్యులపై బుల్‌డోజర్ యాక్షన్:అఖిలేశ్ డిమాండ్

లక్నో: వివాదాస్పద కోడైన్ సిరప్ అక్రమ వాణిజ్యంపై ఉత్తర ప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్, సమాజ్‌వాదీపార్టీ నాయకుడు అఖిలేశ్ యాదవ్ మధ్య మాటల యుద్ధం మరింత పెరిగింది. యోగి ఆదిత్య ద్విపదలతో, పద్యాలతో విమర్శలు ప్రారంభించగా అఖిలేశ్ యాదవ్ కవితాత్మకంగా ఎదురుదాడి చేశారు. లక్నోలోని సమాజ్‌వాదీపార్టీ కేంద్ర కార్యాలయంలో శనివారం ఆయన పత్రికా గోష్ఠిలో మాట్లాడుతూ, నేరస్థులకు వ్యతిరేకంగా చర్యలు తీసుకోకుండా ప్రభుత్వం రాజకీయ ఆరోపణలు చేస్తోందని, ఫొటోలు అందరికీ పంచుతోందని విమర్శించారు. కోడైన్ సిరప్ అక్రమాలు, మరణాలకు సంబంధించిన కేసులో బాధ్యులైన, భాగస్వాములైన అందరినీ రాజకీయ అనుబంధాలకు అతీతంగా మట్టుపెట్టాలని, 'బుల్డోజర్ యాక్షన్' తీసుకోవాలని కోరారు.ఈ సమస్య కేవలం ఉత్తర ప్రదేశ్ రాష్ట్రానికి మాత్రమే పరిమితం కాదనీ, ప్రధానమంత్రి పార్లమెంటరీ నియోజకవర్గం వారణాసికి కూడా సంబంధం ఉందని అన్నారు. ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ పద్యం ద్వారా చేసిన విమర్శలను అఖిలేశ్ యాదవ్ ప్రస్తావిస్తూ, తాను స్వతహాగా ఒక కవిని కాదని, కానీ తన పార్టీకి చెందిన సీనియర్ నాయకుడు ఉదయ్ ప్రతాప్ తన పక్కనే కూర్చుని ఉన్నారనీ, ఆయకు సాహిత్యంతో చాలా బాగా పరిచయం ఉందని అన్నారు. ఆయన రాసిన రచనలలోని కొన్ని వాక్యాలను అఖిలేశ్ ఉటంకించారు. "నీ మొహాన్ని నీ అంతట నువ్వు శుభ్రం చేసుకోలేక అకారణంగా అద్దాన్ని ముక్కలు చేస్తున్నావు" అనేదే ఆయన ఉటంకించిన కవితలోని అంతరార్థం. పరులపై నిందలు వేయవద్దంటూ ముఖ్యమంత్రికి ఈ కవిత ద్వారా పరోక్ష హెచ్చరిక చేశారు. శీతాకాల శాసనసభ సమావేశాలు ప్రారంభం కావడానికి ముందుగా, ముఖ్యమంత్రి ఆదిత్యనాథ్ శుక్రవారం మాట్లాడుతూ, ముఖంమీద మట్టి ఉంది గానీ నేను అద్దాన్ని శుభ్రంగా ఉంచుతున్నానని కవితాత్మకంగా చెప్పారు. అఖిలేశ్ యాదవ్‌తో కలిసి మాఫియాలు, ఇతరులు కలిసి ఉన్న ఫొటోలను ఆదిత్యనాథ్ ప్రదర్శించారు. ఈ విషయంలో దర్యాప్తు చేయడం ద్వారా నిజాలు బహిర్గతం అవుతాయని ఆయన అన్నారు. దీనిపై అఖిలేశ్ యాదవ్ పైవిధంగా ఎదురుదాడి చేశారు. తన సొంత పార్టీ నాయకులను, కార్యకర్తలను దాచిపెట్టి వారికి రక్షణ కల్పిస్తూ, ముఖ్యమంత్రి ఎదుటివారిపై దాడి చేస్తున్నారని విమర్శించారు.

## యువకుడి హత్య కేసులో ఇద్దరు మావోయిస్టులు అరెస్టు

**న్యూఢిల్లీ :** పోలీసు ఇన్ఫార్మర్ అనే అనుమానంతో మహారాష్ట్రకు చెందిన ఒక యువకుడిని హత్య చేసిన కేసులో ప్రమేయం ఉన్న ఇద్దరు మావోయిస్టులను జాతీయ దర్యాప్తు సంస్థ (ఎన్ఐఎ) అరెస్టు చేసింది. నిషేధిత సిపిఐ (మావోయిస్టు) ఉగ్రవాద సంస్థకు చెందిన ఈ ఇద్దరినీ తెలంగాణలోని నిజామాబాద్ జిల్లాకు చెందిన రఘు అలియాస్ ప్రతాప్, మహారాష్ట్రలోని గడ్చిరోలి జిల్లాకు చెందిన శంకర్ మహాకాగా గుర్తించినట్లు వారు తెలిపారు. పోలీస్ ఇన్ఫార్మర్ అని, రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ (ఆర్ఎస్ఎస్) సభ్యుడని అనుమానంతో, బాధితుడైన దినేష్ పుసు గవాడేను నవంబర్ 2023లో గడ్చిరోలిలో సిపిఐ (మావోయిస్ట్) సభ్యులు కిడ్నాప్ చేసి దారుణంగా హత్య చేశారని ఎన్ఐఎ జారీ చేసిన ఒక ప్రకటనలో తెలిపింది.అరెస్టు చేయడానికి ఎన్ఐఎ కృషి చేస్తోందని పేర్కొంది.




## రహస్య డ్రోన్ల మర్మం ఏమిటో?



అందుబాటులోకి వచ్చిన అత్యాధునిక సాంకేతికత ఒక్కోసారి సమస్యలకు, ఆందోళనలకు కారణమవుతున్నది. ఇటీవల పశ్చి మ యూరప్‌లోని కొన్ని దేశాల విమానాశ్రయాలు, ప్రధాన మౌలిక వసతుల ప్రాంతాలపై అనుమతిలేని రహస్య డ్రోన్లు కనిపించడం ఆందోళనకు కారణమైంది. ఈ డ్రోన్లు ఎవరు నడుపుతున్నారో, ఏ ఉద్దేశంతో పంపిస్తున్నా రో స్పష్టత లేకపోవడంతో భద్రతా సమస్యలు తీవ్రమయ్యాయి. ఇలాంటి డ్రోన్ల వల్ల విమానా లు లేదా ల్యాండింగ్ సమయంలో ప్రమాదాలకు కారణమయ్యే అవకాశం ఉంది. విమానాశ్రయా లు, విద్యుత్ కేంద్రాలు, సైనిక స్థావరాలపై డ్రోన్లు కనిపించడం వల్ల ఇవి గూఢచర్యం లేదా విధ్వంసక చర్యలపై అనుమానాలు పెరిగాయి. ప్రత్యక్ష యుద్ధం కాకుండా, టెక్నాలజీ, సైబర్, డ్రోన్ల ద్వారా దేశాలను అస్థిరం చేసే హైబ్రిడ్ యుద్ధ వ్యూహాలలో భాగమై ఉండవచ్చని నిపుణులు భావిస్తున్నారు. రాడార్, రేడియో ఫ్రీక్వెన్సీ సెన్సర్లు, ఎఐ ఆధారిత గుర్తింపు పద్ధతులు అమలుచేసే విషయంపై విస్తృత చర్చ మొదలైంది. డ్రోన్లను జామ్ చేయడం, నియంత్రణ స్వాధీనం చేసుకోవడం (టేక్‌ఓవర్), లేదా అవసరమైతే నిర్వీర్యం చేయడం వంటి పద్ధతుల దిశ గా వివిధ దేశాలు ఆలోచిస్తున్నాయి. కాగా, డ్రోన్ వినియోగంపై కఠిన నియమాలు, శిక్షలు అమలు చేయాలని యూరోప్ దేశాలు పరిశీలిస్తున్నాయి.



## మూఢ భక్తికి పరాకాష్ట



ఉత్తరప్రదేశ్‌లోని మథుర జిల్లా, బృందావన్ (బృందావనం) బిహారి గుడిలో జరిగిన ఒక వింత వైరల్ ఘటన సోషల్ మీడియాలో వైరల్ అయింది. ఒక ఆలయంలో భక్తులు ఎయిర్‌కండిషనర్ నుంచి కారుతున్న నీటిని దేవుని చరణామృతంగా భావించి తాగిన దృశ్యాలు వీడియోగా బయటకు వచ్చాయి. ఆలయంలో అమర్చిన ఎసి నుంచి నీరు చుక్కలుగా కారడాన్ని చూసిన కొంత మంది భక్తులు ఆ నీటిని దేవుని పవిత్ర జలంగా భావించారు. తీర్థం మాదిరి తీసుకున్నారు. కొంతమంది టీ గ్లాసులతో నీటిని పట్టుకొని వెళ్లారు. మూఢ భక్తికి పరాకాష్టగా చాలా మంది ఈ ఘటనను విమర్శిస్తుంటే, కొంతమంది మాత్రం ఇది నిజమైన భక్తిని నిదర్శనమంటూ సమర్థించుకుంటున్నారు. ఏ విధంగా చూసినా ఇలాంటి ఘటనలు సమాజానికి ఏమాత్రం మంచిది కాదు. శాస్త్రీయ అవగాహన లేకపోతే, మూఢ విశ్వాసాలు పెరుగుతాయి. ఎసి నీరు శుభ్రమైనది కాదని, తాగితే ఆరోగ్యానికి హానికరమని అందరికీ తెలుసు. కానీ, గుడిలోని ఎసికీ, గదిలోని ఎసికి తేడా ఉంటుందని వాదించడం దారుణం. అంధ విశ్వాసాలు సమాజంలో ఎలా వ్యాపిస్తున్నాయనడానికి ఇదో నిదర్శనం. భక్తి, విజ్ఞాన అవగాహన మధ్య సమతుల్యత ఎంత ముఖ్యమో ఈ ఘటన గుర్తుచేస్తుంది. విశ్వాసం వ్యక్తిగత విషయం అయినప్పటికీ, ఆరోగ్యం, తర్కం కూడా సమానంగా అవసరమని స్పష్టం చేస్తున్నది.

## కశ్మీర్‌లో ప్రాచీన నాణెం



ఈ చిత్రంలో కనిపిస్తున్న ప్రాచీన హూన్ నాణెం కశ్మీర్ ప్రాంతంలో లభించింది. ఇది క్రీస్తు శకం ఐదవ శతాబ్దం నాటి క్లిష్టమైన స్కైథియన్‌హూన్ సమాఖ్యకి సాక్ష్యంగా నిలుస్తుంది. ఈ సమాఖ్య అనేది అనేక యావనిక గోత్రాల సంయోగ ఫలితం. మరో రకంగా చెప్పాలంటే, వివిధ రకాల జాతుల సమ్మేళనం. అందులో స్కైథియన్లు, హూన్లు, సార్మాటియన్లు, అలాన్లు వంటి గోత్రాలు ఒకే సైనిక శక్తిగా ఏకమయ్యాయి. వీరు మధ్య ఆసియా నుండి యూరప్ వరకు విస్తరించిన అత్యంత శక్తివంతమైన సంచార జాతుల సమూహాల్లో ఒకటిగా పేరుపొందారు. వారి సమాజ నిర్మాణం వంశపారంపర్య విధానంలో ఉండేది. యోధుల వర్గం అత్యంత ప్రధానమైది. ఈ వర్గానికి ఆధిపత్యం ఉండేది. వీరి నాయకత్వం కింద యుద్ధాలు, భూభాగ విస్తరణ లు, వాణిజ్య మార్పిడి వంటి కార్యక్రమాలు తరచుగా చోటుచేసుకునేవి. ఈ నాణెం వంటి పురావస్తువులు ఆ కాలంలో హూన్ సమాజం ఆర్థిక వ్యవస్థ శ్రేణులు ఎంత విస్తరించాయో చూపిస్తాయి. ఒక ప్రాంతం నుండి మరొక ప్రాంతానికి వాణిజ్య సంబంధాలు నెలకొన్నాయి, ముఖ్యంగా భారత ఉపఖండం, మధ్య ఆసియా, చైనాతో హూన్ జాతుల ఆర్థిక పరస్పరాలు ఉన్నాయి. కశ్మీర్ ప్రాంతం ఆ కాలంలో వ్యూహాత్మకంగా ప్రాముఖ్యమైన కేంద్రంగా ఉండేది. ఇది ఇండోస్కైథియన్, కుశాణ రాజ్యాల ఆనవాళ్లు కలిగి ఉండటం వల్ల హూన్ ప్రభావం ఇక్కడ స్పష్టంగా కనిపించింది.

## విశ్వ నమూనాలకు సవాళ్లు!



కాస్మిక్ మైక్రోవేవ్ బ్యాక్‌గ్రౌండ్ (సిఎంబి)ని ఖగోళ శాస్త్రవేత్తలు విశ్వానికి సంబంధించిన శిశువయసు ఫొటోగా అభివర్ణిస్తారు. ఇది బిగ్ బ్యాంగ్ తర్వాత సుమారు 3.8 లక్షల సంవత్సరాలకు విడుదలైన కాంతి అవశేషం. అయితే, ఈ సిఎంబిలో ఇటీవల గుర్తించిన కొన్ని అసాధారణ లక్షణాలు ప్రస్తుత ప్రమాణ విశ్వ మోడల్‌కు సవాలు విసురుతున్నాయి. డైపోల్ అసిమెట్రీ (విశ్వం ఒక దిశగా వంగినట్లు కనిపించడం), తక్కువ స్థాయి తరంగాల లోపం వంటి లక్షణాలను సిఎంబిలో శాస్త్రవేత్తలు గమనించారు. ఇవి యాదృచ్ఛికంగా ఏర్పడ్డవా? లేక విశ్వ నిర్మాణంలో దాగి ఉన్న లోతైన సంకేతాలా? అన్నది ఇప్పుడొక పెద్ద చర్చగా మారింది. ఇటీవలి పరిశోధనల ప్రకారం, ఈ అసాధారణతలు విశ్వం వల్ల కాకుండా, మన సౌర వ్యవస్థ కదలికలు, మన గెలాక్సీ ప్రయాణ దిశ లేదా మన స్థానిక ఖగోళ పరిసరాల వల్ల ఏర్పడిన కలుషిత ప్రభావం కావచ్చని సూచిస్తున్నాయి. విశేషమేమిటంటే, సిఎంబిలో కనిపించే కొన్ని సంకేతాలు మన సౌర వ్యవస్థ సమతలంతో లేదా మిల్కీవే గెలాక్సీ కదలిక దిశతో ఆశ్చర్యకరంగా సరిపోతున్నాయి. అయితే, ఈ అంశం శాస్త్రవేత్తలను రెండు వర్గాలుగా చీల్చింది. ఇవన్నీ యాదృచ్ఛిక సమాంతరాలు మాత్రమేనని ఒక వర్గం అంటోంది. ఇవి కొత్త భౌతిక శాస్త్రానికి సంకేతాలు కావచ్చని మరో వర్గం విశ్వసిస్తున్నది.

— బిఎస్ఎస్ మైత్రేయి

## బంగ్లా, నేపాల్ ఎన్నికల క్షేత్రం

నూతన సంవత్సరం తొలి త్రైమాసికం (జనవరి – మార్చి) భారతదేశం తన ఇరుగుపొరుగు దేశాలైన బంగ్లాదేశ్, నేపాల్ సార్వత్రిక ఎన్నికల ఫలితాలకోసం ఆసక్తితో ఎదురుచూడాల్సిన సందర్భం. వాటిని ఎంతోకొంత ప్రభావితం చేయగల సత్సంబంధాలను భారత్ కోల్పోయింది. రెండు దేశాల్లోనూ ప్రజాస్వామ్యయుత ప్రభుత్వాలు అర్ధాంతరంగా కూలిపోవటానికి ఆ ప్రభుత్వాల 'అవినీతి' పాలనపై యువతరం ఆకస్మిక తిరుగుబాటు, వీధిపోరాటం కారణం. రానున్న ఎన్నికల్లో ఆ యువత కొత్త రాజకీయ శక్తిగా అవతరించి తమ దేశాలకు కొత్తబాట వేస్తుందా? ప్రస్తుతానికైతే అది ఎండమావిగానే కనిపిస్తున్నది. రెండు దేశాల్లోను స్థిరపడిన సాంప్రదాయక పార్టీల మధ్య లేదా వాటి కూటముల మధ్య పోరాటానికే ఎన్నికల గోదా సిద్ధమవుతుంది. బంగ్లాదేశ్‌లో అయితే ప్రధాని షేక్ హసీనాను దేశం నుంచి తరిమి వేయటమేగాక ఆమె పార్టీ అవామీలీగ్‌ను ఎన్నికల్లో పోటీచేయకుండా నిషేధించారు. ఆమెకు భారత్ ఆశ్రయం ఇచ్చింది. ఆమెపై నేరారోపణలతో కోర్టు ఉరిశిక్ష సైతం విధించగా, ఆమెను అప్పగించాలనే డిమాండ్‌తో అక్కడ భారత్ వ్యతిరేక ఆందోళనలు జరుగుతున్నాయి. భారత ప్రభుత్వానికి ఇది మరీ ఇబ్బందికర పరిస్థితి. ఎవరితో మాట్లాడాలో తెలియదు, ఏమి చేయాలో తోచదు. 1971లో పాకిస్థాన్ అణచివేతనుంచి తూర్పు పాకిస్థాన్ విముక్తి ఉద్యమానికీ, పర్యవసానంగా బంగ్లాదేశ్ ఆవిర్భావానికీ సైనికంగా తోడ్పడిన భారత్‌కు ఈ స్థితి ఎదురుకావటం కలలోనైనా ఊహించలేని పరిణామం. అందుకు అవామీలీగ్ అధినేత షేక్ హసీనా నిరంకుశ పాలనే ప్రధానం. అధికారంకోసం వేచిచూస్తూ అవకాశాన్ని వెతుక్కుంటున్న ప్రధాన ప్రతిపక్షపార్టీ బిఎన్‌పి అధినేత బేగం జియా, పాకిస్థాన్ అనుకూల ముస్లిం మతతత్వ సంస్థ జమాతే ఇస్లామీ గత జులైలో జన్–జడ్ ఉద్యమానికి దన్నుగా నిలిచాయి. 2024 ఆగస్టు 5న ప్రధాని షేక్ హసీనా వాజెద్ ప్రత్యేక విమానంలో భారత్ చేరి ఆశ్రయం పొందారు. గత 16 మాసాల్లో రాజకీయ పార్టీల స్థితిలో పెనుమార్పులు సంభవించి — ఫిబ్రవరి 12 ఎన్నికల అనంతర బంగ్లాదేశ్ భవిష్యత్ అనిశ్చితంగా కనిపిస్తున్నది. మహమ్మద్ యూనస్ నాయకత్వంలోని తాత్కాలిక ప్రభుత్వం ప్రజల్లో ఆశలు నింపలేకపోయింది. ప్రధాన ప్రతిపక్షనేత బేగం జియా తీవ్ర అనారోగ్యంతో విదేశాల్లో చికిత్స పొందుతున్నారు. జమాత్ రాజకీయ పార్టీగా కొంత బలం పుంజుకున్నా దాన్ని ప్రత్యామ్నాయంగా అంగీకరించటానికి ప్రజలు సిద్ధంగా లేరు. జులై ఉద్యమ విద్యార్థి గ్రూపుల నేతలు 9 నెలల క్రితం ఏర్పాటు చేసిన రాజకీయ పార్టీ నేషనల్ సిటిజన్స్ పార్టీ (ఎన్‌సిపి) స్థిరమైన ప్రత్యామ్నాయంగా ఆవిర్భవించలేదు. ఆ ఉద్యమ ముఖ్య నాయకుల్లో ఒకరైన షరీఫ్ ఉస్మాన్ హది ఎన్నికల ప్రచార సభలో కాల్పులకు గురై సింగపూర్ ఆసుపత్రిలో గురువారం రాత్రి మరణించటంతో సరికొత్త సంక్షోభం తలెత్తింది. అల్లర్లకు దిగిన గుంపులు పత్రికా కార్యాలయాలపైన, హిందూ మైనారిటీలపైన దాడులకు పాల్పడి అరాచకం సృష్టిస్తున్నారు. ఈ పరిస్థితుల్లో ఎన్నికల నిర్వహణ సాధ్యమా? జరిగితే ఏ శక్తులు అధికారంలోకి రాగలుగుతాయి, భారత్‌పై దాని పర్యవసానాలెలా ఉంటాయి – ఇవన్నీ వేచిచూడదగిన పరిణామాలు. ఏ ప్రభుత్వం వచ్చినా దానితో నేర్పుగా వ్యవహరించటమే ఢిల్లీ ముందున్న కర్తవ్యం – అయితే హసీనా భవిష్యత్ ఏమిటన్నది ప్రశ్న.

ప్రజాపక్షం 21-12-2025, ఆదివారం

నేపాల్‌లో వచ్చే మార్చి 5న సార్వత్రి క ఎన్నికలు జరుగుతాయి. 20 ఏళ్ల క్రితం రాచరిక వ్యవస్థ అంతమై రిపబ్లిక్‌గా ఏర్పడిన నాటినుంచి మూడుముక్కలాటగా ప్రభుత్వాలు పనిచేస్తున్నాయి. కె.ఎస్.ఓలి నాయకత్వంలోని నేపాలీ కమ్యూనిస్టుపార్టీ (యూనిఫైడ్–మార్క్సిస్టు–లెనినిస్ట్), పుష్ప కుమార్ దహల్ అకా ప్రచండ నాయకత్వంలోని నేపాలీ కమ్యూనిస్టుపార్టీ (మావోయిస్టు సెంటర్), నేపాలీ కాంగ్రెస్ పార్టీల్లో ఏ రెండు పార్టీలు కలిస్తే ఆ ప్రభుత్వం ఏర్పడి అర్ధాంతరంగా కూలిపోతూ దేశం రాజకీయ అస్థిరతలో ఉంది. ఓలీ–ఎన్‌సిపి చివరి ప్రభుత్వం ఈ సంవత్సరం సెప్టెంబర్ రెండవ వారంలో జన్–జడ్ తరం రెండు రోజుల హింసాత్మక వీధి పోరాటంతో కూలిపోయింది. సుప్రీంకోర్టు జడ్జిగా పనిచేసిన సుశీల కార్కి యువతరం తోడ్పాటుతో తాత్కాలిక ప్రధాని బాధ్యతలు చేబట్టారు. బంగ్లాదేశ్‌లో పార్లమెంటు ఎన్నికలతోపాటు నూతన రాజ్యాంగ రచనకు కమిషన్‌ను ఏర్పాటు చేయటంపై రెఫరెండం నిర్వహిస్తున్నట్లు నేపాల్‌లో కూడా అవినీతి తదితర కొన్ని ముఖ్య సమస్యలపై రెఫరెండం ఆలోచన చేస్తున్నారు. అయితే ఇప్పటి వరకు అరడజనుపైగా పాత ప్రధాన పార్టీలే కూడికలు– తీసివేతలతో ఎన్నికల క్షేత్రంలో ఉన్నాయి. జన్–జడ్ యువతరం పార్టీ ఏర్పడలేదు. యువకులు అనేక స్థానిక పార్టీలు రిజిస్టర్ చేసుకున్నారు. సెప్టెంబర్ తిరుగుబాటులో లేవనెత్తిన అంశాలు సాధించుకునేందుకు ఈ యువత పార్టీలన్నీ ఐక్యం అవుతాయా? ఈ అనిశ్చితిని జాగ్రత్తగా గమనిస్తూ చిరకాల హిమాలయన్ మిత్రదేశంతో సంబంధాలు నెరపటమే భారత్‌కు ప్రయోజనం.

# పిల్లి శాపనార్థాలకు ఉట్టి తెగి పడుతుందా?



ఎస్.బాబు
వర్కింగ్ కమిటీ సభ్యులు
ఎ.ఐ.టి.యు.సి

భారతీయ జనతా పార్టీ జాతీయ కౌన్సిల్ సభ్యులు ఎస్. విష్ణువర్ధన్ రెడ్డి 12–12–2025న ఆంధ్రజ్యోతి పత్రికలో ''కార్మిక లోకానికి శాపం... ఈ కమ్యూనిస్టులు'' అనే వ్యాసాన్ని వ్రాశారు. దాన్ని పూర్తిగా ఖండిస్తున్నాను. ఆయన కమ్యూనిస్టులను విమర్శించటం మానుకుని ప్రవచనాలు, పేదరాశి పెద్దమ్మ కథలు చెప్పుకుంటే మంచిదని నా అభిప్రాయం. భారతదేశంలో మొగల్ సామ్రాజ్యంపై నాదిర్ షా దండయాత్ర చేసి, నెమలి సింహాసనాన్ని, కోహినూర్ వజ్రాన్ని కొల్లగొట్టాడు. అలాగే నరేంద్ర మోదీ లేబర్ చట్టాలపై దాడిచేసి, వారికి నచ్చిన రీతిలో మార్పులు చేసి పెట్టుబడిదారుల ప్రయోజనాల కోసం కార్మిక వర్గాన్ని హత్య చేశారు అనేది నిజం. కార్మిక లోకానికి కమ్యూనిస్టులు శాపం కాదు వరం. కార్మిక వర్గం శతాబ్దం పైగా ఎన్నో పోరాటాలు, త్యాగాలు చేసి బ్రిటిష్ వారికి కార్మిక గుండె చప్పుడు వినిపించి రుధిర ధారలు చిందించి సంపాదించిన హక్కులు, సౌకర్యాలకు ఒక చరిత్ర ఉంది. చరిత్రను వక్రీకరించే బిజెపి నాయకులకు ఆ చరిత్ర పునాది అర్థం కాదు. అర్థం కావాలనే భ్రమలు కూడా నాకు లేవు. కార్మిక హక్కుల పోరాటాల చరిత్ర మొదలయినప్పుడు బిజెపి పిండోద్భవం కూడా జరగలేదు. కాబట్టి ఆ చరిత్ర వారికి తెలియదు. భాజపా జాతీయ కార్యదర్శి వ్రాసిన వ్యాసంలో కమ్యూనిస్టులు మరియు కమ్యూనిజంపై తమ అక్కసు వెళ్ళగక్కారు. ఆయన శాపనార్థాలేమంటే... 1. 70 ఏళ్ళు దాటినా కమ్యూనిస్టులు ఏమీ మారలేదు అన్నారు. కమ్యూనిస్ట్ పార్టీ పుట్టి 100 సంవత్సరాలైన సందర్భంగా శత జయంతి ఉత్సవాలు జరుగుతున్నాయి అనే విషయం వారికి తెలియకపోవటం విచారకరం. 2. కొత్తగా వచ్చిన 4 లేబర్ కోడ్‌లు కార్మికులకు వ్యతిరేకం అని రెచ్చగొట్టే రాజకీయాలు చేస్తున్నారు అని వ్రాసుకొచ్చారు. కొత్తగా వచ్చిన 4 లేబర్ కోడ్‌లలో ఏం ఉందో, వాటి వల్ల కార్మిక వర్గానికి ఏ నష్టం జరిగిందో తప్పక వివరిస్తాను. 3. కమ్యూనిస్టులు కార్మిక హక్కుల పోరాటం అంటారు. కాని పరిశ్రమల నాశనమే విధానంగా పని చేస్తున్నారు అన్నారు. 4. కమ్యూనిస్టులు కార్మికులను ఓటు బ్యాంకుగా చూస్తారు అన్నారు. ఎవరు ఎవరిని ఓటు బ్యాంకుగా చూస్తున్నారో దేశ ప్రజలు గమనిస్తున్నారు. ఓటు బ్యాంకు రాజకీయాలు కమ్యూనిస్టు సిద్ధాంతం కాదు. అవి బిజెపి లాంటి బూర్జువా పార్టీలవి. చార్మినార్ భాగ్యలక్ష్మి ఆలయం దగ్గర బిజెపి నాయకులు హిందువులు ఓట్లువేస్తే చాలు అని అనడం ఓటు బ్యాంకు రాజకీయం కిందికి రాదా? 5. వారికి పుట్టగతులుండవు. కార్మికులు, ప్రజలు వారికి అవకాశం ఇవ్వరు. సరైన సమయంలో బుద్ధి చెప్తారు అన్నారు. కమ్యూనిస్ట్ పార్టీ అధికారం కోసం వెంపర్లాడే పార్టీ కాదు. కార్మికులు, ప్రజలు అవకాశం ఇవ్వరు అని శాపనార్థాలు పెట్టనవసరం లేదు. పిల్లి శాపనార్థాలు పెట్టినంత మాత్రాన ఉట్టి తెగిపడదు. సమయం చూసుకుని ప్రజలు బిజెపికు బుద్ధి చెప్తూనే ఉన్నారు. మొన్న జూబ్లీహిల్స్ ఎన్నికల్లో బుద్ధి చెప్పారు. ఇప్పుడు తెలంగాణ లోకల్ బాడీ ఎలక్షన్స్ లో ప్రజలు బాగానే బుద్ధి చెప్పారు.

గతంలో కూడా ఇలాంటి శాపనార్థాలతో వి.వి.సుబ్రహ్మణ్యం అనే ఆయన ఈ పత్రికలోనే మార్క్సిజంపై విమర్శలు గుప్పించారు. ఇప్పుడీ బిజెపి జాతీయ కార్యదర్శి ఎస్.విష్ణువర్ధన్ రెడ్డి కమ్యూనిజంపై అవాకులు, చవాకులు పేల్చారు. ఈ 4 కోడ్‌లలో ఏముందో కమ్యూనిస్టులకే స్పష్టత లేదు అన్నదానికి స్పష్టత ఇవ్వదలచాను. 44 చట్టాలను 4 లేబర్ కోడ్స్ గా మార్చి పోరాడి సాధించుకున్న హక్కులు, సౌకర్యాలను మళ్ళీ పెట్టుబడి దారులకు ఈ కోడ్‌ల ద్వారా తాకట్టు పెట్టటం వాస్తవం కాదా? వర్కింగ్ క్లాస్‌ని బలహీన పరిస్తే కమ్యూనిస్టుల శక్తి నశిస్తుందని బిజెపిఆలోచన. కమ్యూనిస్టుల అణచివేతే వారి ఏకైక లక్ష్యం. అందుకే ఆపరేషన్ కగార్. పెట్టుబడిదారీ వ్యవస్థను ఎప్పటికైనా కూలదోసేది కమ్యూనిస్టు సిద్ధాంతమే – అది మార్క్సిజం. ఇది చారిత్రక సత్యం. కార్మిక చట్టాలను కోడ్‌లుగా మార్చటం వలన పర్మినెంట్ ఉద్యోగులు ఉండరు. కాంట్రాక్ట్ లేబర్, క్యాజువల్ వర్కర్స్, అవుట్ సోర్సింగ్ ఉద్యోగులుంటారు. ఫిక్స్‌డ్ టర్మ్ ఉద్యోగాలుంటాయి. లే ఆఫ్, రిట్రెంచ్మెంట్, క్లోజర్‌లు ఉంటాయి. యాజమాన్యం హైర్ అండ్ ఫైర్ సిస్టమ్‌ని అమలు చేస్తుంది. ఒక ఉదాహరణ చెప్తాను. ఆర్టీసిలో 57 వేల మంది ఉద్యోగులుండే వారు. ప్రస్తుతం 39 వేలమంది మాత్రమే ఉన్నారు. రిటైర్‌మెంట్, రిమూవల్స్ తప్ప రిక్రూట్మెంట్ లేదు.

ఏడాదికి 2 కోట్ల ఉద్యోగాలు ఇస్తామని మోదీ అన్నారు. ఆ ఉద్యోగాలు ఏమయ్యాయో, ఈ 11 ఏళ్ళలో ఎంతమందికి ఇచ్చారో వారు చెప్తేనే బాగుంటుంది. బోనస్ 8.33 శాతం పెంచామని వ్యాసకర్త అన్నారు. ఇది గతంలో బోనస్ యాక్ట్ లో ఉన్నదే అనే విషయం బిజెపి జాతీయ కార్యదర్శి తెలుసుకుంటే మంచిది. కొత్త కోడ్‌లో అసలు బోనస్ సీలింగ్ ప్రస్తావనే లేదు. బోనస్ సీలింగ్ ఎత్తివేయాలని కమ్యూనిస్టులు పోరాటం చేస్తున్నారు. అసలు ఆర్టీసి కార్మికులకు బోనస్ లేదనే విషయం ఆయనకు తెలియదు. లేబర్ కోడ్స్ పై కమ్యూనిస్టులకు స్పష్టత ఉంది. ఆ స్పష్టతకు కూడా ఒక లెక్కుంది. గతంలో ఉన్న కార్మిక చట్టాల్లో 100 మంది కార్మికులు పనిచేసే పరిశ్రమ మూసివేయాలంటే ప్రభుత్వం నుండి ముందస్తు అనుమతి కావాలి. కాని నరేంద్రమోదీ కొత్తగా మార్చి తెచ్చిన ''ది ఇండస్ట్రియల్ కోడ్ 2020'' సెక్షన్ 77 లో ఆ సంఖ్యను 300 కు పెంచారు. ఇది వర్కింగ్ క్లాస్ కి నష్టమని వారికి తెలియదా? దీన్నిబట్టి బిజెపి ప్రో క్యాపిటలిస్టిక్ క్యారెక్టర్ అని స్పష్టం అవుతోంది. ఇవి మోదీ తెస్తున్న లేబర్ రిఫార్మ్స్ కాదు. లేబర్ వినాశనం. 50 మంది పని చేసే పరిశ్రమను లే ఆఫ్ చేస్తే మారిన కోడ్ సెక్షన్ 65 ప్రకారం నష్టపరిహారం ఇవ్వాల్సిన పనిలేదు. గత చట్టంలో నష్ట పరిహారం ఇవ్వాలని ఉంది. మరి మారిన కోడ్ వలన కార్మికుడికి లాభమా? పెట్టుబడిదారీ వర్గానికి లాభమా?నష్టపరిహారం ఇవ్వకపోతే అంతకాలం సర్వీస్ చేసిన కార్మికుడి గతి ఏమిటి? అందుకే కమ్యూనిస్టుల పోరాటం. మార్చిన కోడ్ ప్రకారం కాంట్రాక్ట్ లేబర్‌కి లే ఆఫ్/క్లోజర్ సమయాల్లో నష్టపరిహార హక్కులు లేవు. చట్టాన్ని మార్చినప్పుడు ఎంతోకొంత సౌకర్యం కార్మికులకు ఉండాలి కదా? మరి ఈ కోడ్‌లో అది లేదు. పోరాటం చేయాలా వద్దా? అందుకే కమ్యూనిస్టులుంటారు. అధికారం కోసం అడ్డదారుల్లో, అవినీతి పద్ధతుల్లో అందలం ఎక్కడానికి కాదు, తెగించి కార్మికవర్గం తరపున పోరాడటానికి.

7 మంది ఉంటే ట్రేడ్ యూనియన్ పెట్టుకోవచ్చు. ఇది పాత చట్టం. మారిన కోడ్ ప్రకారం పరిశ్రమ సిబ్బందిలో 10 శాతం లేదా 100 మంది సిబ్బంది ఉంటేనే ట్రేడ్ యూనియన్ పెట్టాలి. దీన్ని అడ్డం పెట్టుకుని బిజెపి ప్రభుత్వం ట్రేడ్ యూనియన్లను ఖననం చేస్తోంది. మరి వ్యాసకర్త అయిన బిజెపి జాతీయ కార్యదర్శి దీన్నేమంటారు? కొత్తగా వచ్చిన ఈ కోడ్ కంటే 1926 లో బ్రిటిష్ పీరియడ్‌లో వచ్చిన ట్రేడ్ యూనియన్ యాక్ట్ బెటర్ అవునా, కాదా? పోనీ ఈ 100 మంది వర్కర్స్ ఉంటేనే ట్రేడ్ యూనియన్ పెట్టాలి అనే దానికి ఐ.ఎల్.ఒ అప్రూవల్ ఉందా? అది లేకుండా కోడ్ ఎలా అమలు అవుతుంది? తెల్లదొరలు నల్లవారికి కొంతైనా న్యాయం చేస్తే, నల్లవారు అధికారంలో ఉండి నేల నాకించేస్తున్నారు. అందుకే ఉద్యమాలకు ఊపిరులూదాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఇది కమ్యూనిజం ఉనికి కోసం కాదు. కార్మికులను రెచ్చగొట్టానికి అంతకన్నా కాదు. ఈ కొత్త కోడ్ ప్రకారం కార్మికుడు, యజమాని మధ్య వివాదం తలెత్తితే సెక్షన్ 97 ప్రకారం సివిల్ కోర్టులో ఈ వివాదాలు వేయరాదు. బిజెపి నాయకుడేమో పారిశ్రామిక వివాదాలు ఈ కొత్త కోడ్ వల్ల సత్వరం పరిష్కారం అవుతాయంటున్నారు. ఇది కార్మికవర్గాన్ని మోసం చేయటం కాదా? ఇప్పటికే ట్రిబ్యునల్స్‌లో దశాబ్దాల కాలంగా కేసులు పరిష్కారానికి నోచుకోవటం లేదు. 2000లో వేసిన ఆర్టీసి ఎన్.ఎం.ఆర్ ల కేసుపై తీర్పు రావటానికి 25 సంవత్సరాలు పట్టింది అనేది వ్యాసకర్త తెలుసుకుంటే మంచిది.

పాత ఐడి యాక్ట్ 1947 సెక్షన్ 22 (ఎ) (బి) ప్రకారం కార్మికులు సమ్మె చేసుకోవచ్చు. బిజెపి ప్రభుత్వం కొత్తగా తెచ్చిన ఇండస్ట్రియల్ రిలేషన్స్ కోడ్ 2020 ప్రకారం సమ్మె పూర్తిగా నిషేధించబడింది. ఇది కార్మికుడి సమ్మె హక్కుని లాక్కోవటం కాదా? ఈ కోడ్ ద్వారా కార్మికవర్గాన్ని బిజెపి ప్రభుత్వం 8 దశాబ్దాలు వెనక్కి నెట్టింది. 4 గోడల మధ్య పిల్లిని బంధిస్తే అది తిరగబడి కళ్ళు పీకుతుంది. అది ప్రకృతి ధర్మం. ఆ ధర్మాన్నే కమ్యూనిజం ఆచరిస్తోంది. సమ్మె నిషేధం అన్నారంటే బిజెపి అనేది యాంటీ వర్కింగ్ క్లాస్ పార్టీ. పెట్టుబడిదారుల తాబేదారు అని స్పష్టం అవుతోంది. మహిళలకు మెటర్నిటీ బెనిఫిట్ 26 వారాలకు కొత్త కోడ్‌లో పెంచామని వ్యాసకర్త వ్రాసుకొచ్చారు. కాని ఈ కొత్తగా వచ్చిన కోడ్ ప్రకారం ఈ బెనిఫిట్ యూనివర్సల్ కాలేదు. ఈ కోడ్‌లో ఎస్టాబ్లిష్మెంట్ అనే పదాన్ని చేర్చారు. ఈ పదంలో అసంఘటిత రంగ మహిళలను కలపలేదు. కాబట్టి అసంఘటిత రంగంలో ఉన్న మహిళలకు ఈ మెటర్నిటీ బెనిఫిట్ వర్తించదు. చరిత్రను వక్రీకరించటం బిజెపికు అలవాటు. అలాగే లేని హక్కుని వక్రీకరించి తప్పుడు ప్రచారం చేస్తూ మహిళల ఉసురు పోసుకోకూడదు. 90 శాతం అసంఘటిత రంగానికి పి.ఎఫ్ హామీ లభిస్తుందని బిజెపి నాయకుని ఉవాచ. కాని మైక్రో మరియు చిన్న ఎంటర్ ప్రైజెస్‌లో పని చేస్తున్న కొన్ని మిలియన్ల కార్మికులకు ఈ కొత్త కోడ్ వర్తించటం లేదు అనేది సత్యం. రాముణ్ణి మారీచుడు తప్పుదారి పట్టించినట్లు, కార్మికులను నమ్మించి మోసం చేస్తున్నారు బిజెపి నాయకులు.

అసంఘటితరంగంలో 90 శాతం మందికి మారిన కోడ్ ప్రకారం గ్రాట్యుటీలో మేలు జరుగుతుందని వ్యాస రచయిత చెప్పారు. కాని అది అమలులో లేదు. ఒక చిన్న షాపులో పనిచేస్తున్న కార్మికుడికి ఈ కొత్త కోడ్ ప్రకారం యజమాని గ్రాట్యుటీ ఇస్తున్నాడా? ఇది బిజెపి ప్రచార పటాటోపం తప్ప మరేమీ కాదు. కోవిడ్ 2019లో పనిచేసిన ఆశా మరియు అంగన్ వాడీ వర్కర్లకు గ్రాట్యుటీ లేదు. అంగన్ వాడీ వర్కర్లకు గ్రాట్యుటీ ఇవ్వాలని పోరాటం చేసి లక్షన్నర రూపాయలు సాధించింది ఈ కమ్యూనిస్టులే. గిగ్, ప్లాట్‌ఫాం వర్కర్లకు ఈ న్యూ కోడ్‌లో అమోఘమైన భద్రత లభిస్తుందని వ్యాసకర్త అభిప్రాయం. ఈ వర్కర్లు ఈ మధ్యకాలంలో ప్రాచుర్యం పొందారు. కాని కొత్త కోడ్‌లో వారికి నమ్మదగిన రక్షణ లేదు. వారి సోషల్ సెక్యూరిటీపై కూడా ఈ కోడ్ మూగనోము పట్టింది. కొత్త కోడ్ అమలైతే బేసిక్ పే, పి.ఎఫ్ పెరుగుతాయని వ్యాసంలో వ్రాశారు. టేక్ హోం పే తగ్గుతుంది, రిటైర్మెంట్ సేవింగ్స్ పెంచుతారు. ఇది ప్రస్తుతానికి చాలా ఆకర్షణీయంగా ఉంటుంది. కాని కార్మికులు రిటైర్ అయినప్పుడు విలువలో సేవింగ్స్ మొత్తాలు చాలా చిన్నగా కనిపిస్తాయి. దీనివల్ల అయ్యో నేను మోసపోయానని కార్మికుడు నెత్తీ నోరు కొట్టుకుని లబోదిబోమంటాడు. వేజెస్ రీ స్ట్రక్చర్ కావటం వలన ప్రభుత్వానికి ఇన్ కం ట్యాక్స్ రూపంలో ఎర్నింగ్స్ పెరుగుతాయి. ఇది కార్మికుడికి నష్టం, ప్రభుత్వానికి లాభం. కమ్యూనిజం అంటేనే ఆర్థిక అసమానతలను తొలగించటం. మరి ఈ అన్యాయాన్ని కార్మికవర్గానికి చెప్పి చైతన్యపరచటమే కమ్యూనిజం. దీనివల్ల బిజెపి అభద్రతా భావానికి లోనైతే కమ్యూనిస్టులు చేయగలిగిందేమీ లేదు.

కొత్త కోడ్ ప్రకారం రోజుకి 8 గంటలు, వారానికి 48 గంటలు పని చేయాలని వ్యాస రచయిత అంటున్నారు. ఇది పాత ఎంటిడబ్ల్యు యాక్ట్‌లో ఉన్న విషయమే. కాని ఆర్టీసి కార్మికులు రోజుకు 16 గంటలు, వారానికి 96 గంటలు పనిచేస్తున్నారు. ఒక డ్రైవర్ రోజుకు 600 కిలోమీటర్ల డ్యూటీ చేస్తున్నాడు. మరి ఈ కొత్త కోడ్ ఎటుపోయింది? ఈ కోడ్‌లో చెప్పిన ప్రకారం డ్యూటీలు ఎటుపోయాయి? వీరి ఆరోగ్యంపై పడే ప్రతికూల ప్రభావాలు ప్రభుత్వం ఎందుకు గుర్తించదు? కమ్యూనిస్టులు పడికట్టు పదాలు వాడుతారని బిజెపి జాతీయ కార్యదర్శి అభిప్రాయం. కాని ఆ పడికట్టు పదాలతో వారికొచ్చే నష్టమేమిటో చెప్పలేదు. అలా అంటూనే వారు కూడా అలాంటి పదాలనే వాడుతున్నారు. మేకిన్ ఇండియా అంటారు, వికసిత భారత్ అంటారు, వన్ నేషన్ – వన్ ఎలక్షన్ అంటారు, స్వచ్ఛ భారత్ అంటారు, మన్ కీ బాత్ అంటూ వస్తుంటారు. ఎలక్షన్లు వస్తుంటే అధికారం నిలుపుకోవడం కోసం కార్గిల్ వార్ చేస్తారు, సర్జికల్ స్ట్రైక్స్ అంటారు. ఆపరేషన్ సింధూర్ అంటారు.

ఇప్పటికైనా బిజెపి జాతీయ కార్యదర్శి కమ్యూనిస్టులను విమర్శించటం మాని, చేతనైతే కొత్త కోడ్‌లలో మార్పులు చేయించి కార్మిక వర్గానికి న్యాయం చేయాలి. లేకపోతే అజ్ఞానాన్ని దాచుకోవటం ఉత్తమం.

# అసమానతలో అగ్రస్థానం భారతదేశానిదే!

అత్యంత సమానత్వం కలిగిన దేశాల్లో భారతదేశం నాల్గవ స్థానంలో ఉందని భారత ప్రభుత్వం ఐదు మాసాల క్రితం – 2025 జులైలో గొప్పలు చెప్పుకుంది. అయితే వాస్తవానికి దేశంలో అసమానత అత్యున్నత స్థానంలో ఉన్నట్లు ప్రపంచ అసమానత నివేదిక, 2026 కనుగొన్నది. అంతేగాక ఈ విషయంలో ఇటీవల సంవత్సరాల్లో ఏమాత్రం మెరుగుదల లేదని పేర్కొన్నది.

ప్రపంచ అసమానత నివేదిక, 2026ను ప్రపంచ అసమానత లాబ్ విడుదల చేసింది. అందులో ఇలా ఉంది: ''ఆదా

గ్యాన్ పాథక్

యార్జనపరుల్లో పైస్థాయిలోని 10శాతం మంది జాతీయాదాయంలో సుమారు 58 శాతం సొంతం చేసుకుంటుండగా, దిగువ 50 శాతం 15 శాతం మాత్రమే పొందుతున్నారు. సంపదలో అసమానత ఇంకా హెచ్చుగా ఉంది. అత్యంత ధనికులైన 10శాతం మంది చేతిలో మొత్తం సంపదలో 65 శాతం ఉండగా, పై స్థాయిలోని 1 శాతం మంది చేతిలో సుమారు 40 శాతం ఉంది. పై 10 శాతం, దిగువ 50 శాతం మధ్య ఆదాయ వ్యత్యాసం 2014–2024 మధ్య స్థిరంగా ఉంది. తలసరి వార్షికాదాయం సగటు సుమారు 6200 యూరోలు (పిపిపి),సగటు సంపద 28,000 యూరోలు (పిపిపి).శ్రామికశక్తిలో స్త్రీలు పాల్గొనటం చాలా తక్కువగా 15.7 శాతం వద్దే ఉంది. గత దశాబ్దంలో ఇందులో మార్పు లేదు. మొత్తంమీద భారతదేశంలో అసమానత ఆదాయం, సంపద, లింగ కోణాల్లో గాఢంగా పాదుకుని ఉంది. ఆర్థిక వ్యవస్థలోపల పట్టి ఉన్న నిర్మాణాత్మక విభజనను ఇది తెలియచేస్తున్నది.''

భారత ప్రభుత్వం నుంచి ప్రెస్ ఇన్ఫర్మేషన్ బ్యూరో (పిఐబి) జులైలో విడుదలచేసిన పత్రికా ప్రకటన, భారతదేశం ప్రపంచంలో అత్యంత సమానత్వం కలిగిన దేశాల్లో నాల్గవదిగా ఉందని చెప్పింది. దాన్ని అనేకమంది కేంద్రమంత్రులు, సోషల్ మీడియాపై బిజెపి నాయకులు నొక్కి వక్కాణించారు. అధికారిక పత్రికా ప్రకటన చెప్పినదేమంటే, ''భారతదేశం 25.5 జినీ ఇండెక్స్(2022 డేటా ప్రకారం) కలిగి ఉంది. అది దేశాన్ని ''ఒక మోస్తరు తక్కువ అసమానత'' శ్రేణిలో ఉంచింది. ఇది మన దేశాన్ని అమెరికా(41.8), చైనా (35.7) వంటి అతిపెద్ద ఆర్థిక వ్యవస్థలకన్నా ముందు, ప్రపంచంలో అత్యంత సమానత్వం కలిగిన దేశాల్లో నాల్గవస్థానంలో ఉంచింది.

జినీ కోఎఫిషిఎంట్ అంచనా నిమిత్తం ఆదాయ డేటాను కాకుండా వినిమయ డేటాను ఉపయోగించి ప్రపంచబ్యాంక్ తయారు చేసిన వసంతకాలం, 2025 దారిద్ర్యం, సమానత అంచనా' ఆధారంగా ప్రభుత్వం తన ప్రకటన తయారు చేసింది. వినిమయం ప్రాతిపదికగా జినీ సూచీ చిత్రంగా అసమానతను ఆదాయం ప్రాతిపదికన్నా ఆకర్షణగా చూపుతుంది. ఇది వాస్తవానికి గణాంకాల జూదం.

భారతదేశం 80 కోట్లకుపైగా ప్రజలకు ఉచిత ఆహార ధాన్యాలు సరఫరా చేస్తున్నది. ఉచిత వైద్యం, విద్య, సబ్సిడీపై వస్తువులు, సేవలు అందిస్తున్నది. ఈ వాస్తవాలను గమనంలో ఉంచుకోవాలి. వాటిని కప్పిపుచ్చి వినిమయం ఎంతో మెరుగుపడిందని చూపటం డేటాను తారుమారు చేయటమే. అసమానతను కొలవటానికి తమ నివేదికలకు ప్రాతిపదిక అయిన వినిమయాన్ని ప్రమాణంగా తీసుకోవాలని ప్రభుత్వం ఐఎల్‌ఒ, ప్రపంచ బ్యాంక్‌లకు నచ్చజెప్పింది. అటువంటి వినిమయం ప్రాతిపదికపై ప్రపంచబ్యాంక్ భారత్‌కు ప్రపంచంలో అత్యంత సమానత్వం కలిగిన నాల్గవదేశం ర్యాంక్ ఇచ్చింది.

అయితే ప్రపంచ అసమానత ల్యాబ్ వినిమయం బదులు ఆదాయాన్ని అసమానత కొలతకు ప్రాతిపదికగా తీసుకుంది. అది సరైనది. ఉచిత ఆహారధాన్యాలు, మందులు, విద్య లేదా సబ్సిడీపై వస్తువులు పేదవాణ్ణి ధనికుణ్ణి చేయవు. వారి జీవితాన్ని కొంత మెరుగుపరుస్తుంది, అంతే. పేద–ధనికుల మధ్య అసమానత తొలగిపోదు. డేటా చూపుతున్నట్లు పేదలు మరింత పేదలవుతారు. సంపన్నులు మరింత కూడబెట్టుకుంటారు. అందువల్ల ప్రజలమధ్య అసమానత కొలవటానికి ఆదాయమే సరైన కొలమానం. మోదీ ప్రభుత్వం క్లెయిం ''మేధోపరంగా నిజాయితీ లేనిది'', ''మోసపూరితమైంది'' అని ప్రతిపక్షాల నుంచి, ఆర్థికవేత్తల నుంచి విమర్శలకు గురైంది. వినిమయానికి, ఆదాయానికీ చాలా విస్తృతమైన భిన్నత్వం ఉంటుంది. అటువంటి సర్వేల్లో సంపన్నుల స్థితి పూర్తిగా లెక్కలోకి రాదు. అందువల్ల వినిమయాన్ని ప్రాతిపదికగా తీసుకోవటం తప్పుత్రోవ పట్టిస్తుందని వారు అభిప్రాయపడ్డారు. ఆ లెక్కలు తీసుకున్నప్పుడు, భారత్‌ను ఆదాయం ప్రాతిపదికపై కొలిచినట్లయితే ప్రపంచంలోని అసమానతలో 216 దేశాలకు గాను రమారమీ 176వ స్థానంలో ఉండేది.

1980లో ప్రపంచ సంపన్నులు అత్యధికంగా ఉత్తర అమెరికా, ఓసియానా, ఐరోపాల్లో కేంద్రీకృతమై ఉన్నారు. లాటిన్ అమెరికాలో కూడా అగ్రశ్రేణికి చేరువలో కొందరున్నారు. అయితే చైనా, భారత్‌లు ఆ విభజనలో అట్టడుగు సగభాగంలో ఉన్నాయి.ఆనాడు చైనాలో ప్రపంచ కుబేరులెవ రూ లేరు. కాగా భారత్, స్థూలంగా ఆసియా, సబ్–సహారన్ ఆఫ్రికాలో అతి తక్కువ శాతాల్లో వారు కేంద్రీకరించి ఉన్నారు.

2025 నాటికి ఈ దృశ్యం గణనీయంగా మారింది. చైనా పరిస్థితి ఎగబాకింది. దాని జనాభాలో ఎక్కువ భాగం మధ్యస్థాయి 40శాతంలోకి మారారు. ఎగువ మధ్యతరగతిలో చేరేవారి సంఖ్య పెరుగుతున్నది. ఇతర ఆసియాదేశాల్లో కూడా ఇది వాస్తవం. కాగా సాపేక్షికంగా భారత్ పరిస్థితి దిగజారింది. 1980లో దాని జనాభాలో పెద్ద భాగం మధ్య స్థాయి 40 శాతంలో ఉండగా, నేడు అట్టడుగు 50 శాతంలో ఉన్నారు. భారతదేశ మధ్యతరగతి తక్కువ స్థాయి ల్లో ఉండగా, చైనీయుల ఆదాయం హెచ్చుగా ఉంది.

డబ్ల్యుఐఆర్ నివేదిక 2026, డేటాను చారిత్రక కోణంలో ఉంచింది. అతి చిన్నదేశాలు – 1,00,000 లోపు జనాభా ఉన్నదేశాలు 1970 నుంచి తలసరి ఆదాయాలను ప్రపంచ సగటుకన్నా ఎక్కువగా నమోదు చేస్తున్నాయి. అవి సాపేక్షికంగా ఇంకా మెరుగుపడుతున్నాయి. 2024 నాటికి వాటి ఆదాయాలు ప్రపంచ సగటుకన్నా నాలుగురెట్లు హెచ్చుగా ఉన్నాయి. 50 కోట్ల మందికి పైగా జనాభా ఉన్న అతిపెద్ద దేశాలు – ఉదాహరణకు చైనా, భారత్‌లో ఆదాయాలు, అందుకు భిన్నంగా, ఎప్పుడూ ప్రపంచ సగటుకు తక్కువగా ఉంటున్నాయి.

ఫలితాలలోని భిన్నత్వం ఆయాదేశాల్లోని పరిస్థితులు, ప్రత్యేకతలకు అసమానతలకు గల అంతర్ సంబంధాన్ని ఎత్తిచూపుతున్నాయి. భారతదేశంలో కుల, మత అస్థిత్వాలు ఆదాయం, విద్య వ్యత్యాసాలను గణనీయంగా ప్రభావితం చేస్తున్నాయి అని ఆ నివేదిక వక్కాణించింది. భారతదేశంలో అగ్రస్థాయిలోని 1 శాతం సగటు ఆదాయం 1,40,649 యూరోలు, కాగా వారి సగటు సంపద 11,28,435 యూరోలు. తద్భిన్నంగా క్రింది 50శాతం సగటు ఆదాయం 940 యూరోలు, సంపద 1801 యూరోలు. అసమానత అగాధం ఎంత పెద్దగా ఉందో విదితమవుతున్నది.

## సోమవారం ప్రజావాణి రద్దు



ప్రజాపక్షం/మేడ్చల్ మల్కాజిగిరి : రాష్ట్రపతి ద్రౌపది ముర్ము నగరంలో శీతాకాల విడిది ముగించుకొని తిరిగి సోమవారం ఢిల్లీ నుండి వెళ్లనుండటంతో పాటు విపత్తుల సమయంలో నివారణ చర్యలపై మాక్ డ్రిల్ ఏర్పాట్ల విషయమై జిల్లా యంత్రాంగం నిమగ్నమై ఉన్న కారణంగా ఈ నెల 22 సోమవారం జరుగనున్న ప్రజావాణిని రద్దు చేస్తున్నామని జిల్లా కలెక్టర్ మనుచౌదరి తెలిపారు.

## క్రిస్మస్ వేడుకల్లో కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్



ప్రజాపక్షం /కూకట్‌పల్లి : ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని ఎల్లమ్మబండ పిజెఆర్ నగర్ క్రీస్తు ఆపోస్తులీక్ సంఘం వారి ఆధ్వర్యంలో శనివారం క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ హాజరై పాస్టర్లు, స్థానిక నాయకులతో కలిసి కేక్ కట్‌చేసి క్రిస్టియన్ సోదరసోదరీమణులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లోకరక్షకుడు, కరుణామయుడు, ఏసుక్రీస్తు పుట్టిన పవిత్రమైన రోజున జరుపుకునే క్రిస్మస్ పండుగ అందరూ ఆనందంగా జరపుకోవాలని అన్నారు. డివిజన్‌లోని ప్రజలందరికి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు.



## మహిళలను అన్ని విధాలా ఆదుకుంటున్న ప్రభుత్వం : పట్నం మహేందర్ రెడ్డి

ప్రజాపక్షం/ఘట్‌కేసర్ : మహిళలను అన్ని విధాల ఆదుకుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వ అని ఎమ్మెల్సీ ప్రభుత్వ విప్ పట్నం మహేందర్ రెడ్డి అన్నారు. శనివారం మేడ్చల్ నియోజకవర్గం ఘట్‌కేసర్‌లోని బంధన్ ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను ప్రభుత్వ విప్ పట్నం మహేందర్ రెడ్డి, మేడ్చల్ నియోజకవర్గం ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్, ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి, మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ ముల్లి పావనిజంగయ్య యాదవ్, మేడ్చల్ నియోజకవర్గం బిబ్లాక్ అధ్యక్షులు వేముల మహేష్ గౌడ్‌లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి మార్కెట్ కమిటీ చైర్మన్ నర్సింహులు, కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ అధ్యక్షులు మామిడ్ల ముత్యాలు యాదవ్, ప్రధాన కార్యదర్శి బర్ల రాధాకృష్ణ ముదిరాజ్‌లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహేందర్ రెడ్డి మాట్లాడుతూ మేడ్చల్ నియోజకవర్గానికి మంజూరైన 350 మంది లబ్ధిదారులకు 4కోట్ల 6లక్షల కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేశామని అన్నారు. ఈ కార్యక్రమానికి మాజీ మేయర్‌లు, మాజీ డిప్యూటీ మేయర్లు మాజీ వైస్ చైర్మన్లు, మాజీ కౌన్సిలర్లు, తదితరులు పాల్గొన్నారు.



## సమస్యల పరిష్కారానికే పాదయాత్ర

ప్రజాపక్షం /కూకట్‌పల్లి : ప్రజా సమస్యల పరిష్కారానికే పాదయాత్ర చేపట్టడం జరిగిందని కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు అన్నారు. శనివారం హైదర్‌నగర్ డివిజన్ పరిధిలోని గౌతమి నగర్ కాలనీలో గల పలు సమస్యలు, చేపట్టవలసిన పలు అభివృద్ధి పనులపై కార్పొరేటర్ నార్నే శ్రీనివాసరావు జిహెచ్‌ఎంసి ఇంజనీరింగ్ విభాగం, జలమండలి అధికారులు, కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులతో కలిసి పాదయాత్ర చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల నుండి వచ్చిన వినతి మేరకు మా దృష్టికి వచ్చిన సమస్యలను పరిగణలోకి తీసుకొని ప్రత్యేక చొరవతో డివిజన్‌లో అత్యవసరమైన చోట, నిత్యం సమస్యలతో ఉన్న ప్రాంతాలలో ప్రథమ ప్రాధాన్యతగా పనులు పూర్తి చేస్తామన్నారు. కాలనీలో మౌలిక వసతుల కల్పనకు నిరంతరం కృషి చేస్తున్నామన్నారు. సమస్య రహిత ఆదర్శవంతమైన హైదర్ నగర్ డివిజన్‌గా తీర్చిదిద్దడమే నా ప్రథమ లక్ష్యమని అన్నారు. అన్నివేళలా ప్రజలకు అందుబాటులో ఉంటూ, మెరుగైన ప్రజా జీవనానికి అన్ని రకాల మౌలిక వసతుల కల్పనకు తనవంతు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో జిహెచ్‌ఎంసి వర్క్ ఇన్‌స్పెక్టర్ మహదేవ్, జలమండలి మేనేజర్ విలియమ్స్, వర్క్ ఇన్‌స్పెక్టర్ నాగరాజు, సూపర్‌వైజర్ నరేంద్ర, వారి సిబ్బంది, కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా గణిత దినోత్సవం

ప్రజాపక్షం/శామీర్‌పేట: సికింద్రాబాద్ జిహెచ్‌ఎంసి పరిధిలోని తూంకుంట ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో గణిత దినోత్సవాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. ఉమ్మడి శామీర్‌పేట మండలాలకు చెందిన విద్యార్థులకు మండలస్థాయిలో గణితంలో ప్రతిభా పరీక్షను నిర్వహించారు. గణిత దినోత్సవంలో భాగంగా తూంకుంట వేదికగా ప్రతిభా పరీక్షలను నిర్వహించడం జరిగిందని ఉపాధ్యాయులు తెలిపారు. మూడుచింతలపల్లి మున్సిపల్‌లో దీక్షిత జడ్పిహెచ్ఎస్ అనంతారం, నక్షత్ర, తరుణ్, జడ్పిహెచ్ఎస్ కేశవరం విజేతలుగా నిలిచారు. శామీర్‌పేట మండలంలో ఇంగ్లీష్ మీడియంలో ఎండి బహదూర్ ఆలీఖాన్ జడ్పిహెచ్ఎస్ తూంకుంట, వెంకట్ జడ్పిహెచ్ఎస్ మజీద్‌పూర్, గణేష్ జడ్పిహెచ్ఎస్ తూంకుంట, తెలుగు మీడియంలో హాసిని, శిరీష, హేమంత్‌లు విజేతలుగా నిలిచారని వారికి సర్టిఫికెట్‌లు ప్రదానం చేశామని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ హెడ్‌మాస్టర్ నాగశారద, జిల్లా అధ్యక్షులు రాజు, హెచ్ఎం ప్రభాకర్, కన్వీనర్ రజిని, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## వికసిత్ భారత్ గ్రామీణ బిల్లు హర్షణీయం

ప్రజాపక్షం/ఘట్‌కేసర్ : భారతదేశ గ్రామీణ ప్రాంతాల్లో నివసిస్తున్న 70శాతానికి పైగా జనాభాలో ఉపాధి అవసరాల కొరకు గతంలో ఉన్న గ్రామీణ ఉపాధి హామీ పథకం 100 రోజుల నుండి 125 రోజులకు పెంచుతూ నరేంద్ర మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం వికసిత్ భారత్ గ్యారంటీ ఫర్ రోజ్ అండ్ ఆజీవిక (గ్రామీణ) బిల్లును తీసుకురావడం హర్షణీయం అని సుదర్శన్ రెడ్డి పేర్కొనారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ పథకం 2005లో తెచ్చినప్పుడు మహాత్మాగాంధీ పేరు లేనప్పటికీ కాంగ్రెస్ పార్టీకి 2009 పార్లమెంట్ ఎన్నికల్లో జీవన్మరణ సమస్య నుండి బయట పడడానికి మహాత్ముడి పేరును వాడుకుని నేడు మొసలి కన్నీళ్లను కురిపిస్తుందని విమర్శించారు. ప్రతి అంశంలోనూ తప్పుదోవ పట్టించే విధంగా కాంగ్రెస్ పార్టీ చేస్తున్న విష ప్రచారాలను ప్రజలు గమనిస్తున్నారని సుదర్శన్ రెడ్డి అన్నారు.

## రేణుక ఎల్లమ్మ జాతర ఉత్సవాల్లో ఎమ్మెల్యే



ప్రజాపక్షం/తాండూరు:యాలాల మండల పరిధి ముద్దాయిపేట్ రేణుక ఎల్లమ్మ తల్లి జాతర ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. ఉత్సవాలలో భాగంగా శనివారం తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి ముద్దాయి పేట్ రేణుక ఎల్లమ్మ తల్లిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ కమిటీ ఆధ్వర్యాన ఎమెల్యేకు ఘనంగా స్వాగతం పలికారు.

### సిపిఐ ఆధ్వర్యంలో జరిగిన 12 రోజుల సమ్మెతో

# తలవంచిన షాహి ఎక్స్‌పోర్టు సంస్థ

* కార్మిక శాఖ జెసి సమక్షంలో లిఖితపూర్వకంగా హామీ
* సంస్థ ఎదుట మహిళా కార్మికుల సంబురాలు
* మహిళా కార్మికుల పోరాట పటిమకు జోహార్లు తెలిపిన వివిఎస్. బోస్



ప్రజాపక్షం/మేడ్చల్ మల్కాజిగిరి: సిపిఐ మద్దతు తో గత 12 రోజులుగా వేతన సమస్యల పరిష్కార డిమాండ్‌తో రోడ్డెక్కి కదం తొక్కిన మహిళా కార్మికులు ఎట్టకేలకు సఫలీకృతులయ్యారు. ఆర్టీసీ క్రాస్‌రోడ్ సమీపంలోని రాష్ట్ర కార్మిక శాఖ కమిషనరేట్ కార్యాలయంలో జాయింట్ లేబర్ కమిషనర్ శ్యామ్‌సుందర్ రెడ్డి మహిళా కార్మికులు, ట్రేడ్ యూనియన్ నేతలు,సంస్థ జిఎం మురళితో మూడు దఫాలుగా నిర్వహించిన జాయింట్ మీటింగ్ చర్చలతో చివరికి సంస్థ యాజమాన్యం కార్మికుల డిమాండ్లకు దిగి వచ్చింది. కార్మిక డిమాండ్లను పరిష్కరిస్తామంటూ జాయింట్ కమిషనర్ సమక్షంలో లిఖిత పూర్వకంగా సంస్థ అధికారులు హామీ ఇచ్చారు. దీంతో సంస్థ మహిళా కార్మికులు తమ సమ్మె విజయానికి బాణసంచా కాల్చి ఆనంద డోలికలతో సంబురాలు చేసుకొన్నారు. ఈ సందర్భంగా ఎఐటియు సి రాష్ట్ర పూర్వ ప్రధాన కార్యదర్శి వివిఎస్ బోస్ మాట్లాడుతూ మహిళా కార్మికుల పోరాటం అద్వితీయమని, మొక్కవోని పోరాట పటిమ కనబర్చి ఎట్టకేలకు సంస్థ యాజమాన్యం దిగి వచ్చేలా చేయటంలో విజయం సాధించారన్నారు. యాజమాన్యం జీతభత్యాల పెంపు అంశంలో ఏప్రిల్ మాసంలోపు హైలెవెల్ కమిటీ ద్వారా కార్మిక చట్టం ప్రకారం ఇంక్రిమెంట్లు ఆయా విభాగాల వారీగా జీతాల పెంపుదల చేస్తామని ఆమోదించారన్నారు. అలాగే సమ్మె చేసిన కార్మి



కులపై వేధింపులు ఉండవని, సంస్థలో కార్మికుల సౌకర్యార్థం టాయిలెట్లు వంటి మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయటంతో పాటు క్యాంటిన్ ఏర్పాటు చేసేందుకు సంస్థ ముందుకు వచ్చిందని ఆయన తెలిపారు. జీతాల చెల్లింపులలో అనవసర కటింగ్‌లు ఇకపై ఉండవని, ఒక రోజు సెలవు పెడితే గతంలో మాదిరి రూ.800 కటింగ్ చేసే విధానాన్ని స్వస్తి చెబుతామని యాజమాన్యం ఒప్పుకొందని బోస్ తెలిపారు. సమ్మె కాలానికి కార్మికులందరికీ వేతనాలు యాజమాన్యం ఇవ్వనుందన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మేడ్చల్ జిల్లా కార్యదర్శి ఉమామహేష్, జిల్లా కార్యవర్గ సభ్యులు కె. ధర్మేంద్ర, ఉప్పల్ మండల కార్యదర్శి టి.సత్యప్రసాద్, ఐఎన్‌టియుసి నేతలు రామకృష్ణా రెడ్డి, హబీబ్, ఎఐటియుసి నేతలు గిరి బాబు, ఆజీమ్, శేఖర్, స్వప్న, మహిళా కార్మికులు



రజిత, షాలిని, పద్మ, తదితరులు పాల్గొన్నారు.

**సమ్మెలో సిపిఐ ప్రధాన నేతలు**

సిపిఐ ఉప్పల్ మండల కార్యదర్శి టి.సత్యప్రసాద్ ఆధ్వర్యంలో కొనసాగిన మహిళా కార్మికులసమ్మె ప్రారంభం నుండి సిపిఐ జాతీయ కంట్రోల్ కమిషన్ చైర్మన్ కె.నారాయణ, ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం, భారత జాతీయ మహిళా సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నేదునూరి జ్యోతి, రాష్ట్ర ఉపాధ్యక్షురాలు ఎస్.ఛాయాదేవి, మేడ్చల్ ప్రధాన కార్యదర్శి జె.లక్ష్మి తదితరులు మహిళా కార్మికుల సమ్మెలో పాల్గొని సంఘీభావం ప్రకటిస్తూ వారి న్యాయపరమైన కార్మిక సమస్యలన్నింటిని పరిష్కరించాలంటూ డిమాండ్ చేసారు.

## క్రీడలను ప్రోత్సహించేందుకు ప్రభుత్వం ప్రాధాన్యత

### కలెక్టర్ మనుచౌదరి



ప్రజాపక్షం/మేడ్చల్ మల్కాజిగిరి : విద్యార్థులు, యువతలో క్రీడలను ప్రోత్సహించేందుకు ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని, అంతర్జాతీయ క్రీడలకు వెళ్లే ఒక్కో విద్యార్థిపై రూ.4 నుండి 5 లక్షల వరకు ఖర్చు చేస్తోందని, ఈ అవకాశాలను క్రీడలపట్ల ఆసక్తి ఉన్న వారు వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ మనుచౌదరి అన్నారు. శామీర్‌పేట మండలం హకీంపేటలోని తెలంగాణా ప్రభుత్వ క్రీడల పాఠశాలను ఆయన శనివారం ఆకస్మికంగా తనిఖీ అక్కడ ఏయే క్రీడల్లో శిక్షణ కొనసాగుతోంది, కోచ్‌లు ఏ విధంగా ప్రాక్టీస్ చేయిస్తున్నారు, ఎంతమంది విద్యార్థులు శిక్షణ పొందుతున్నారన్న విషయాలను అడిగి తెలుసుకొన్నారు. పదో తరగతి విద్యార్థులతో ఆయన ముచ్చటిస్తూ విద్యతో పాటు క్రీడలు సైతం ఎంతో అవసరమని, ప్రస్తుతం కొనసాగుతున్న క్రీడలకు అదనంగా మరే క్రీడలు కావాలా అని ప్రశ్నించగా తమకు బ్యాడ్మింట్, వాలీబాల్, సైక్లింగ్, హాకీలు కావాలని, వీటికి తగిన ఏర్పాట్లు చేయాలని కలెక్టర్‌ను కోరారు. తాను ఈ విషయంలో పరిశీలించి తగు ఏర్పాట్లు చేస్తానన్నారు. క్రీడల్లో రాణించటానికి చిత్తశుద్ధి, అంకితభావం, స్వీయ క్రమశిక్షణ ఎంతో అవసరమన్నారు. విద్యార్థులకు భవిష్యత్తులో ఉద్యోగ, వ్యాపార ఆసక్తి అంశాల విషయంలో తాను సహాయం అందిస్తానన్నారు.



## భూ కబ్జాకు పాల్పడుతున్న అక్రమార్కులు

### విలేకరుల సమావేశంలో గోడును వెళ్లబోసుకున్న రైతులు

ప్రజాపక్షం/శామీర్‌పేట : తరతరాలుగా మా భూమిలో సేద్యం చేసుకుంటు జీవనం సాగిస్తున్నామని కొంతమంది భూ బకాసురులు తమ భూములను లాక్కోవడానికి ప్రయత్నం చేస్తున్నారని శామీర్‌పేట మండలం బొమ్మరాశిపేట గ్రామ రైతులు ఆరోపించారు. శనివారం శామీర్‌పేట మండలం బొమ్మరాశిపేటకు చెందిన రైతు లు వీరన్నగారి వెంకయ్య, నర్సింహల వారసులు ప్రెస్ క్లబ్‌లో విలేకరుల సమావేశంలో తమ గోడును వెళ్లబోసుకున్నారు. గత మూడు తరాలుగా శామీర్‌పేట మండలం బొమ్మరాశిపేట గ్రామంలోని సర్వే నెంబర్ 432లో మొత్తం భూమి 10 ఎకరాల 27 గుంటలు ఉందని ఆ భూమిని సాగు చేస్తు జీవనం సాగిస్తున్నామన్నారు. గత 80 సం.ల నుంచి 5.04 గుంటల భూమిని కబ్జాలో ఉంటు సాగు చేస్తున్నామని మాతో పాటు కబ్జాదారైన నక్క ఎల్లయ్య నుంచి కొనుగోలు చేశామని పేర్కొన్నారు. అక్రమార్కులు లియోనియా రిసార్ట్ ఉన్నట్టుగా తప్పుడు పత్రాలు సృష్టించి అక్రమంగా రెవెన్యూ అధికారులను మభ్యపెట్టి వీరన్నగారి వెంకయ్య, నర్సింహ వారసులైన మా పేర్లను తొలగించి లియోనియా చక్రవర్తి రాజు పేరును నమోదు చేసుకున్నారని ఆరోపించారు. 2011లో రెవెన్యూ కార్యాలయానికి వెళ్లి రికార్డులను పరిశీలించగా మా పేర్ల ను తొలగించి చక్రవర్తి పేరును నమోదు చేసినట్లు ఉందని ఆరోపించారు. చక్రవర్తి రాజు బినామి అయిన వెంకటరామరాజు పేరు మీద కబ్జా కాలంలో నమోదు చేయించి 2015లో వీరన్నగారి వారసులమైన మాకు కోర్టు సమన్లు జారీ చేశారని వాపోయారు. ఈ నెల 19న మధ్యాహ్నం మా భూమిలో కొందరు వ్యక్తులు వచ్చి కడీలు డంప్ చేసి సుమారు 15 కడీలను పాతడానికి వచ్చారని అన్నారు. రాత్రికి రాత్రే సిసి కెమరాలను ఏర్పాటు చేయాల్సిన అవసరం ఏముందని ప్రశ్నించారు. జిల్లా కలెక్టర్, సిఎం రేవంత్‌రెడ్డిలు విచారణచేసి మా భూమి మాకు ఇప్పించాలని బాధితులు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో వీరన్నగారి వెంకయ్య, నర్సింహులు, వారసులు కృష్ణమూర్తి, సురేందర్, దేవేందర్, తదితరులు పాల్గొన్నారు.

## సమాజసేవే బిఎన్ఆర్ ట్రస్ట్ ప్రధాన లక్ష్యం

ప్రజాపక్షం/శామీర్‌పేట : సమాజ సేవే లక్ష్యంగా బిఎన్ఆర్ ట్రస్ట్ లక్ష్యమని రక్తదాన శిబిరాలు నిర్వహించి అవసరమైన వారికి రక్తదానం చేయడానికి యువకులు ముందుకు రావాలని రాష్ట్ర దళిత సమాఖ్య అధ్యక్షుడు, బిఎన్ఆర్ ట్రస్ట్ అధ్యక్షులు బిఎన్ రామ్మోహన్ అన్నారు. శనివారం జిహెచ్‌ఎంసి పరిధిలోని తూంకుంటలో బిఎన్ఆర్ ట్రస్ట్. లయన్స్ క్లబ్ హైద్రాబాద్ అడ్వైజర్ సంయుక్త ఆధ్వర్యంలో తలసేమియా బాధితులకు రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా రక్తదాన శిబిరంలో స్థానిక యువకులతో



పాటు వివిధ వర్గాల ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. అనంతరం జిల్లా ఆర్‌టిఏ మెంబర్ బీమిడి జైపాల్‌రెడ్డి మాట్లాడుతూ రక్తదానం చేయడం ద్వారా ఎంతోమంది ప్రాణాలను కాపాడవచ్చని ప్రతి ఆరోగ్యవంతుడు సంవత్సరానికి కనీసం ఒకసారైన రక్తదానం చేయాలని పిలుపునిచ్చారు. లయన్స్ క్లబ్ హైద్రాబాద్ అడ్వంచర్ రీజన్ చైర్ పర్సన్ దొంతి శ్రీనివాస్ మాట్లాడుతూ రక్తదాన శిబిరాల వలన అవసరమైన వారికి సకాలంలో రక్తం అందే అవకాశం ఉంటుందన్నారు.

ఈ కార్యక్రమంలో జోన్ చైర్ పర్సన్ రవికుమార్, కాంపా చైర్ పర్సన్ భవని ప్రసాద్, అడ్వైజర్ చైర్ పర్సన్ రాజిరెడ్డి, మాజీ కౌన్సిలర్ మధుసూదన్‌రెడ్డి, మాజీ సర్పంచ్ దయాసాగర్, ఎఎంసి డైరక్టర్ బిక్షపతి, రామాలయం ధర్మకర్త పట్నం నర్సింహారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాభిప్రాయానికి వ్యతిరేకంగా మున్సిపాలిటీల విలీనం : ఎమ్మెల్యే కెపి వివేకానంద

ప్రజాపక్షం/ నిజాంపేట్ : రాష్ట్ర ప్రభుత్వం అనాలోచితంగా, ప్రజాభిప్రాయానికి వ్యతిరేకంగా శివారు మున్సిపాలిటీలను జీహెచ్‌ఎంసీలో విలీనం చేసిందని బిఆర్ఎస్ పార్టీ ఎల్పీ విప్, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కెపి వివేకానంద ధ్వజమెత్తారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని నిజాంపేట్ కార్పొరేషన్, బండారి లే అవుట్ కాలనీలోని మల్టీ పర్పస్ ఫంక్షన్ హాల్‌లో నిజాంపేట్ సర్కిల్ బిఆర్ఎస్ క్రియాశీల కార్యకర్తల ఆత్మీయ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా స్థానిక ఎమ్మెల్యే కెపి వివేకానంద విచ్చేసి మాట్లాడుతూ జీహెచ్‌ఎంసీ ఆదాయం పెంచుకోవడానికి శివారు మున్సిపాలిటీలను గ్రేటర్‌లో విలీనం చేసిందని, ప్రభుత్వం అనాలోచితంగా, ప్రజాభిప్రాయానికి వ్యతిరేకంగా నిర్ణయం తీసుకుందని అన్నారు. రాష్ట్ర నేడు దుష్ట పరిపాలన కొనసాగుతుందని, అశాస్త్రీయంగా చేసిన విలీన ప్రక్రియ ప్రజా కంటక ప్రభుత్వంగా పాలన నిర్వహిస్తుందని ఆరోపించారు.

ప్రజల్లో కాంగ్రెస్ పట్ల విసుగు, అసహ్యం పుట్టిందని, దానికి నిదర్శనమే మొన్న జరిగిన గ్రామ పంచాయతీ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీకి సుమారు నాలుగు వేల స్థానాలు రావడమని పేర్కొన్నారు. ఈ పార్టీ ఫిరాయింపుల పై ఎవరైనా ప్రశ్నిస్తే రాజ్యాంగం గురించి రాహుల్ తో మాట్లాడుకోండని ముఖ్యమంత్రి వెకిలి నవ్వులు నవ్వుతుండడం శోచనీయమని అన్నారు.

ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నిజాంపేట్ కార్పొరేషన్ అధ్యక్షుడు రంగరాయ ప్రసాద్, బిఆర్ఎస్ మాజీ కార్పొరేటర్‌లు దన్‌రాజ్, ఆగం రాజు ముదిరాజ్, బొర్రా దేవి చందు ముదిరాజ్, జ్యోతి నర్సింహా రెడ్డి, బాలాజీ నాయక్, మాజీ కోఆప్షన్ సభ్యులు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## అసమానతలను రూపుమాపడానికి ప్రధాన ఆయుధం విద్యే

### డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క

ప్రజాపక్షం/మేడ్చల్ మల్కాజిగిరి : సమాజంలో పాతుకుపోయిన అసమానతలను రూపుమాపడంలో ప్రధాన ఆయుధం విద్య మాత్రమే అని రాష్ట్ర డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క అన్నారు. శనివారం ఆల్వాల్‌లోని లయోలా విద్యా సంస్థల గోల్డెన్ జుబ్లీ వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నైపుణ్యంతో పాటు మానవ విలువలను కల్గిన విద్యను అందించటమే రేవంత్‌రెడ్డి నాయకత్వంలోని రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమన్నారు. దీనిలో భాగంగా భారత్ ఫ్యూచర్ సిటీలో స్కిల్ యూనివర్సిటీ పనులు వేగంగా కొనసాగుతున్నాయన్నారు. రాష్ట్రంలోని 100 ఐటిఐలను అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్లుగా మార్చామని, వీటిద్వారా రాష్ట్ర యువతకు ఉపాధితో పాటు రాష్ట్ర జిడిపి పెరుగుదలకు ఉపయోగపడుతుందన్నారు. సామాజిక అసమానతలను రూపుమాపే లక్ష్యంతో అన్ని వర్గాల విద్యార్థులు ఒకే ప్రాంగణంలో ఇంటర్నేషనల్ స్టాండర్డ్స్‌తో విద్యనభ్యసించే విధంగా యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ నిర్మిస్తున్నామని డిప్యూటి సిఎం తెలిపారు. ఒక్కో పాఠశాలకు రూ.200 కోట్లతో 25 ఎకరాల విస్తీర్ణంతో అత్యాధునిక వసతులతో నిర్మిస్తున్నామని, రాష్ట్రంలో ఇప్పటికే 100 పాఠశాలల నిర్మాణానికి నిధులు మంజూరు చేయగా నిర్మాణాలు శరవేగంగా జరుగుతున్నాయన్నారు. సుదీర్ఘ కాలం అభివృద్ధి, నాయకత్వం వహించాలంటే లోతైన మానవ మూలధనమే పునాది అని, అగ్రదేశాలను లోతుగా పరిశీలిస్తే ఈ విషయం స్పష్టమవుతుందన్నారు. ఒక లక్ష్యంతో క్యాంపస్ గోడలు దాటి దీర్ఘ కాల ప్రభావాన్ని చూపుతుందని లయోలా అకాడమీ నిరూపిస్తోందన్నారు. యాభై ఏళ్లు పూర్తిచేసిన సంస్థలను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ సలహాదారు కె.కేశవరావు, మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు, జలగం వెంకట్రావు, తదితరులు పాల్గొన్నారు.



## ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డిని కలిసిన నూతన సర్పంచ్‌లు

ప్రజాపక్షం/తాండూరు:తాండూరు నియోజకవర్గంలోని పలు గ్రామ పంచాయతీలలో స్వతంత్రులుగా విజయం సాధించిన నూతన సర్పంచ్‌లు తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్‌రెడ్డిని మర్యాద పూర్వకంగా కలుసుకున్నారు. తాండూరు నియోజకవర్గంలోని పలు గ్రామాలకు చెందిన నూతన సర్పంచ్‌లు శనివారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే బుయ్యని మనోర్‌రెడ్డిని కలుసుకున్నారు. ఎమ్మెల్యే ను కలసిన వారిలో పెద్దేముల్ మండల పరిధి కందనెల్లి తాండ నూతన సర్పంచ్ ఆనంద్ నాయక్, బషీరాబాద్ మండల పరిది పర్సానాయక్ తాండ నూతన సర్పంచ్ లక్ష్మి బాయి, కోట్‌పల్లి మండల ఒగులాపూర్ నూతన సర్పంచ్ చెన్నకేష్‌పాటు వార్డు మెంబర్లు ఉన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సర్పంచ్‌లను ఘనంగా సన్మానించి ధన్యవాదాలు తెలియజేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధికి తనవంతు సహకారం అందజేస్తానని అన్నారు. నూతనంగా ఎన్నికైన సర్పంచ్‌లు ప్రజలకు ఎప్పుడు అందుబాటులో ఉండి సేవలు అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిసిసి అధ్యక్షులు ధారాసింగ్, మండల పార్టీ అధ్యక్షులు గోపాల్, తదితరులు ఉన్నారు.

## సంగయ్యను పరామర్శించిన ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే పైలెట్



ప్రజాపక్షం/తాండూరు:నూతనంగా ఎన్నికైన కోట్‌పల్లి సర్పంచ్ భర్త జంగం సంగయ్య స్వామిని తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్‌రెడ్డి పరామర్శించారు. సంగయ్య స్వామిపై గ్రామంలో గుర్తు తెలియని వ్యక్తులు దాడిచేసిన విషయం తెలిసిందే. తీవ్ర గాయాల పాలైన జంగం సంగయ్య స్వామి హైదరాబాద్‌లోని యశోద ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే బుయ్యని మనోహర్‌రెడ్డి శనివారం ఆసుపత్రికి చేరుకుని సంగయ్యస్వామిని పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితిని వైద్యులను అడిగి తెలుసుకున్నారు. పరామర్శించిన వారిలో డిసిసి అధ్యక్షులు ధారాసింగ్, సీనియర్ నాయకులు జ్ఞానేశ్వర్ తదితరులు ఉన్నారు. గుర్తు తెలియని వ్యక్తులు కోట్‌పల్లి నూతన సర్పంచ్ భర్త జంగం సంగయ్య స్వామిపై దాడి చేసిన విషయాన్ని తెలుసుకున్న తాండూరు మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్‌రెడ్డి, జిల్లా పార్టీ అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే మెతు కు ఆనంద్ పరామర్శించారు. శనివారం హైదరాబాద్‌లోని ఆసుపత్రిలో సంగయ్య స్వామిని కలుసుకున్నారు.

## రుద్రారంలో వైభవంగా అయ్యప్ప స్వామి మహాపడిపూజ

ప్రజాపక్షం/పెద్దేముల్: పెద్దేముల్ మండల పరిధి రుద్రారం గ్రామంలో సీనియర్ నాయకులు మహిపాల్‌రెడ్డి బాబాయి మాజీ వైస్ ఎంపిపి గోపాల్‌రెడ్డి నివాసంలో నిర్వహించిన అయ్యప్ప స్వామి మహాపడిపూజ వైభవంగా నిర్వహించారు. మహాపడిపూజలో అయ్యప్ప స్వాములు ఆడిపాడిన భక్తి గీతాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. పడిపూజకు తాండూరు ఎంఎల్ఏ బుయ్యని మనోహర్‌రెడ్డి హజరై స్వామివారిని దర్శించుకున్నారు.ఈ కార్యక్రమంలో తాండూరు మార్కెట్ కమిటి చైర్మన్ పట్లోళ బాల్‌రెడ్డి, డిసిసి అధ్యక్షులు ధారాసింగ్, కోట్‌పల్లి మార్కెట్ కమిటి చైర్మన్ అంజయ్య, సీనియర్ నాయకులు మహిపాల్‌రెడ్డి, గోపాల్‌రెడ్డి, ఎల్లారెడ్డి, బందెయ్య తదితరులు ఉన్నారు.

## యధావిధిగా ప్రజావాణి

### కలెక్టర్ సి.నారాయణరెడ్డి



**ప్రజాపక్షం/రంగారెడ్డి:** ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం ప్రతి సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం లోని సమావేశ మందిరంలో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని ఈ నెల 22వ తేదీ (సోమవారం) నుండి యధావిధిగా నిర్వహించడం జరుగుతుందని రంగారెడ్డి కలెక్టర్ సి.నారాయణ రెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణ నేపథ్యంలో ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులో ఉండడం వల్ల ప్రజావాణి కార్యక్రమాన్ని తాత్కాలికంగా వాయిదా వేయడం జరిగిందని అన్నారు.ప్రస్తుతం గ్రామ పంచాయతీ ఎన్నికల ప్రక్రియ ముగిసినందున ప్రజావాణి కార్యక్రమం తిరిగి యధావిధిగా కొనసాగుతుందని కలెక్టర్ తెలిపారు.

## పనుల్లో నాణ్యత తప్పనిసరి



**ప్రజాపక్షం/ఎల్‌బినగర్:** పనుల్లో నాణ్యాత ప్రమాణాలు పాటించాలని బిఎన్‌రెడ్డి నగర్ డివిజన్ కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి అన్నారు. శనివారం వైదేహి నగర్ కాలనీలో 83 లక్షల వ్యయంతో నూతనంగా ఏర్పాటు చేస్తున్న సీసీ రోడ్డు పనులను కాలనీ వాసులతో కలిసి ప్రారంభించారు. లచ్చిరెడ్డి మాట్లాడుతూ డివిజన్‌లో ప్రతి సమస్యలను దశల వారిగా పరిష్కరించడం జజరిగిందన్నారు. కాలనీ సంక్షేమ సంఘాలతో సహకారంతో డివిజన్ ను అన్ని విధాలుగా అభివృద్ధి చేయడం జరిగిందన్నారు. పనుల్లో నాణ్యాత ప్రమాణాలు పాటిస్తూ, నాణ్యత లోపం లేకుండా సంబంధిత అధికారులు పరివేక్షణ ఉండాలనిసూచించారు. నాయకులు విష్ణువర్ధన్‌రావు, కాలనీ అధ్యక్షులు దామోదర్‌రెడ్డి,ఆదినారాయణ, నామా కోటేష్, జంగారెడ్డి, రామచంద్ర గౌడ్,శివరాం ప్రసాద్, సురేష్ కుమార్, గోవర్ధన్‌రెడ్డి, రామ్మోహన్ చౌదరి, రాజేష్ స్వామి పాల్గొన్నారు.

## ప్రజల గుండెల్లో చిరస్థాయిగా ఎర్రజెండా

### సిపిఐ సీనియర్ నాయకులు ఉజ్జిణి రత్నాకర్‌రావు




**ప్రజాపక్షం/ సరూర్‌నగర్:** దేశ ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలి చింది సిపిఐ ఎర్రజెండా అని సిపిఐ తెలంగాణ రాష్ట్ర సీనియర్ నా యకులు ఉజ్జిణి రత్నాకర్‌రావు అన్నారు. శనివారం న్యూనాగోల్‌లోని యూనియన్ బ్యాంక్ వద్ద సిపిఐ వంద సంవత్సరాలు పూర్తయిన సం దర్భంగా ఉడతల మల్లేష్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రత్నాకర్‌రావు ముఖ్యఅతిధిగా హాజరై పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ భారత దేశంలో స్వతంత్ర్యానికి పూర్వం నుండే ఉజ్వల పోరాటాలు చేశారని గుర్తు చేశారు. ఎందరో త్యాగధనులు చిందించిన రక్తంతో ఎరుపెక్కిన ఈ జెండా ఈ దేశంలో జరిగిన అనేక పోరాట ఉద్యమాలు ప్రపంచ చరిత్ర పుటల్లోకి ఎక్కాయని గుర్తు చేశా రు. ఈ శత వసంతాల ముగింపు భారీ బహిరంగ సభ ఖమ్మం గడ్డపై, ఐదులక్షలమందితో నిర్వహిస్తున్నామని, బహిరంగ సభను విజయ వంతం కావడానికి దేశం నలుమూలల నుంచి కార్మికులు కష్టజీవులు పీడిత తాడిత ప్రజలు తరలివస్తున్నారని తెలిపారు. దేశం నలుమూల నుంచి ఇప్పిటికే ప్రచార జాతాలు ప్రారంభమైన అని తెలిపారు. మీ వంతు కర్తవ్యంగా మీరు కూడా పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎఐటియూసి నాయకులు ఎం.మద్దిలేటి, నరేష్, పి.లలిత, లక్ష్మి, ఎల్లయ్య, జంగయ్య, వెంకటయ్య, యాదయ్య, నర్సయ్య, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ‘అడ్వకేట్ యాక్ట్–1961ను సవరించాలి’




**ప్రజాపక్షం/ హైదరాబాద్ :** బార్ కౌన్సిల్ ఎన్నికలలోని అడ్వకేట్ యాక్ట్ –1961ని వెంటనే సవరించాలని సీనియర్ న్యాయవాది జిల్లా రమణారావు, హైకోర్టు మాజీ ఎపిపి బాలసాని సురేశ్‌గౌడ్ కేంద్రప్రభుత్వాన్ని కోరారు. తద్వారా దేశవ్యాప్తంగా 20 లక్షల మంది న్యాయవాదులకు న్యాయం జరుగుతుందన్నారు. శనివారం హైదరాబాద్ సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో వారు మాట్లాడుతూ సామాజిక న్యాయం పాటిస్తూ రాష్ట్రంలోని అన్ని జిల్లాల నుంచి బార్ కౌన్సిల్ ఎన్నికకు ప్రాతినిథ్యం ఇవ్వాలని డిమాండ్ చేశారు. బార్ కౌన్సిల్ సభ్యుల కాలపరిమితిని ఐదేండ్ల నుంచి మూడేళ్లకు తగ్గించాలని తద్వారా అందరికీ అవకాశాలు వస్తాయన్నారు. బార్ కౌన్సిల్ ఎన్నికలో సభ్యులు గెలిచినా, ఓడినా రెండు పర్యాయాలు అవకాశం కల్పించాలన్నారు. న్యాయవాద వృత్తిని ఆధునీకరించడం, దాని స్వతంత్ర్యాన్ని కాపాడుకొంటూ ప్రపంచ ప్రమాణాలకు అనుగుణంగా మార్చాల్సిన అవసరం ఉన్నదన్నారు. సమావేశంలో న్యాయవాదులు అంబాల వేణు, శ్రీనివాస్, విరాట్, అవినాశ్, వల్లభ, శిరీష తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు క్రమశిక్షణతో మెలగాలి : డిసిపి శ్రీనివాస్



**ప్రజాపక్షం / ఖైరతాబాద్ :** విద్యార్థులు క్రమశిక్షణతో మెలుగుతూ తమ భవిష్యత్తుకు బంగారు బాటలు వేసుకోవాలని డిసిపి కె.శ్రీనివాస్ సూచించారు. శనివారం కూకట్‌పల్లిలోని గీతాంజలి టాలెంట్ స్కూల్ 23వ వార్షికోత్సవం హైదరాబాద్ రవీంద్రభారతిలో ఘనంగా జరిగింది. దీనికి ముఖ్య అతిథిగా శ్రీనివాస్ విచ్చేసి, మాట్లాడారు. తల్లిదండ్రులు ఆడ, మగ తేడా లేకుండా తమ పిల్లలను సమానంగా చూడాలన్నారు. అబ్బాయిలకు ప్రాధాన్యం ఇచ్చే ధోరణిని వీడాలని సూచించారు. నీతి, నిజాయితీ, విలువలతో కష్టపడుతూ కష్టపడుతూ విజయం అందుకోవాలని ఆయన విద్యార్థులకు సూచించారు. స్కూల్ డైరెక్టర్ శ్రవణ్‌కుమార్ మాట్లాడుతూ విద్యార్థులు ఆధునిక సాంకేతికతను అందిపుచ్చుకొని తమ నైపుణ్యాలను వృద్ధి చేసుకోవాలన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకొన్నాయి. కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు, బోధన, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

## ‘ఎస్‌సిల రిజర్వేషన్లు పెంచాలి’

**ప్రజాపక్షం / ఖైరతాబాద్ :** రాష్ట్రంలో జనాభా దామాషా ప్రకారం ఎస్‌సిల రిజర్వేషన్లను 20శాతానికి రిజర్వేషన్ పోరాట సమితి వ్యవస్థాపకులు పిడమర్తి రవి, రాష్ట్ర అధ్యక్షులు పులిజాల గెల్వయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు శనివారం హైదరాబాద్ బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో వారు మాట్లాడుతూ కర్ణాటకలో 17శాతం, పంజాబ్‌లో 20శాతం, హర్యానాలో 25శాతం ఎస్‌సి రిజర్వేషన్లు ఉన్నందున తెలంగాణలో కూడా 20శాతం పెంచాలని కోరుతున్నామన్నారు. ఎస్‌సి రిజర్వేషన్ పోరాట సమితి రాష్ట్ర కన్వీనర్‌గా మీసాల మల్లేశ్ ఎన్నికయ్యారు. సమావేశంలో సమితి కో–ఆర్డినేటర్ డా.బొమ్మెర స్టాలిన్, మాదుగుల శివ, బోరెల్లి సురేశ్, నరేశ్,దర్శనం జాను, వరలక్ష్మి, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## శేరిగూడ ఎన్నికల వివాదంపై నిరసన

### ఎంపిడిఒ వెంకయ్యగౌడ్ సస్పెన్షన్‌కు డిమాండ్



**ప్రజాపక్షం/శంకర్‌పల్లి:** శంకర్‌పల్లిమండల పరిధిలోని శేరిగూడ గ్రామంలో గత రెండు మూడు రోజులుగా కొనసాగుతున్న గ్రామపంచాయతీ ఎన్నికల వివాదంపై శనివారం గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో శంకర్ పల్లి మండల ఎంపిడిఒ కార్యాలయానికి చేరుకుని నిరసన తెలిపారు.ఎంపిడిఒ వెంకయ్య గౌడ్‌ను తక్షణమే సస్పెండ్ చేయాలి అంటూ నినాదాలు చేశారు. అధికారుల తీరు పక్షపాతంగా ఉందని ఆరోపించారు.ఎన్నికల పనుల నిమిత్తం వచ్చిన అనిత వద్ద సరైన ఉత్తర్వుల ప్రతులు లేవని,ఆర్డర్ కాపీ చూపలేదని గ్రామస్తులు ఆరోపించారు.ఈ వ్యవహారంపై ఉన్నతాధికారులు విచారణ చేపట్టి తమకు న్యాయం చేయాలని వారు డిమాండ్ చేశారు.






వందేళ్ల సిపిఐ త్యాగాల, విజయాల స్ఫూర్తి సభ సందర్భంగా శనివారం సభా ప్రాంగణంలో ఏర్పాటు చేసిన సిపిఐ జెండాను జాతీయ కార్యదర్శి పల్లా వెంకటరెడ్డి ఆవిష్కరించారు. అమరుల స్థూపం వద్ద నివాళులర్పించారు. కార్యక్రమంలో ప్రజా నాట్య మండలి ఆటా, పాట దృశ్యాలు..

# నిజామ్ నాటి చెరువుకు ప్రాణం పోసిన హైడ్రా




**ప్రజాపక్షం/హైదరాబాద్ :** పాతబస్తీలో నిజాంల నాటి చారిత్రక బమ్– రుక్న్– ఉద్– దౌలా చెరువుకు హైడ్రా పునరుజ్జీవనం కల్పించింది. ఆక్రమణలు తొలగించి, ఆనవాళ్లు కోల్పోయిన చెరువును తిరిగి అభివృద్ధి చేసి చారిత్రక వైభవాన్ని చాటుతోంది. జనవరిలో చెరువు ప్రారంభానికి సన్నాహాలు చేస్తున్న నేపథ్యంలో హైడ్రా కమిషనర్ ఏ.వి. రంగనాథ్ శనివారం అభివృద్ధి పనులను క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. చరిత్రకు ప్రాణం పోస్తున్నందున ప్రతి అంశంలో జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. చెరువు చుట్టూ వాకింగ్ ట్రాక్‌లు, ఫెన్సింగ్, పిల్లల కోసం ప్లే ఏరియాలు, వృద్ధుల కోసం గజబోలు, పార్కులు, ఓపెన్ జిమ్‌లు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఔషధ గుణాలు ఉన్న వృక్షజాతిని నాటాలని, పచ్చని వాతావరణంతో విహార కేంద్రంగా అభివృద్ధి చేయాలని సూచించారు. వరద నియంత్రణకు ఇన్‌లెట్‌లు, ఔట్‌లెట్‌లు విశాలంగా ఉండేలా చర్యలు చేపట్టాలన్నారు.

### చారిత్రక ప్రాధాన్యం..

1970లో మూడవ నిజాం సికందర్ జాహ్ పాలనలో నవాబ్ రుక్న్– ఉద్– దౌలా ఈ చెరువును నిర్మించారని చారిత్రక ఆధారాలు చెబుతున్నాయి. ఒకప్పుడు 104 ఎకరాల్లో ఉన్న ఈ చెరు వు, ఆక్రమణల వల్ల 4 ఎకరాలకు కుంచించుకుపోయింది. హైడ్రా చొరవతో ఇప్పుడు 17.05 ఎకరాల భూమి అందుబాటులోకి వచ్చింది. గత ఏ దాది హైడ్రా ఆక్రమణలు తొలగించి భూమిని పూర్తిగా అందుబాటులోకి తెచ్చింది. స్థానికులు ఈ అభివృద్ధిపై హర్షం వ్యక్తం చేస్తూ, చరిత్రను తిరిగి తీసుకొచ్చిన హైడ్రాకు అభినందనలు తెలుపుతున్నారు.

### 15 ఏళ్ల రోడ్డు సమస్యకు హైడ్రా పరిష్కారం

**హైదరాబాద్ :** మేడ్చల్– మల్కాజిగిరి జిల్లా అల్వాల్ మండలం ఆర్విండ్ ఎన్‌క్లేవ్‌లో 15 ఏళ్లుగా ఉన్న రోడ్డు సమస్యకు హైడ్రా శాశ్వత పరిష్కారం చూపింది. 50 అడుగుల రహదారిపై అక్రమంగా నిర్మించిన గోడలు, నిర్మాణాలను శనివారం తొలగించింది. కాలనీ వాసులు ప్రజావాణిలో చేసిన ఫిర్యాదును పరిశీలించిన అనంతరం హైడ్రా కమిషనర్ ఏ.వి. రంగనాథ్ ఆదేశాల మేరకు చర్యలు చేపట్టారు. దీంతో కాలనీ వాసులు కిలో మీటరు దూరం చుట్టూ తిరగాల్సిన అవసరం లేకుండా, కేవలం 100 మీటర్లలోనే ప్రధాన రహదారికి చేరుకునే వెసులుబాటు కలిగింది. అత్యవసర సమయాల్లో అంబులెన్సులు, అగ్నిమాపక వాహనాల రాకపోకలకు మార్గం సుగమమైందని స్థానికులు హర్షం వ్యక్తం చేస్తూ హైడ్రా అధికారులను అభినందించారు.

## పసుమాములలో హైడ్రా అధికారుల తనిఖీ

### సర్వేనం.403లో కబ్జాకు గురైన అసైండ్ భూమి పరిశీలన



**ప్రజాపక్షం/అబ్దుల్లాపూర్‌మెట్:** పార్కుల కబ్జాలపై వచ్చిన ఫిర్యాదుల పై హైడ్రా అధికార్లు శనివారం అబ్దుల్లాపూర్మెట్ మండలంలోని పసుమాములలో పర్యటించి వివరాలు సేకరించారు. పసుమాములలోని సాధన లేఅవుట్, ఇటుకల లేఅవుట్‌లలోగల చాల పార్కు స్థలాలు, టెంపుల్ స్థలాలు, హాస్పిటల్ స్థలాలు, పబ్లిక్ రోడ్లు కబ్జా చేసి ప్రీకాస్ట్ వాల్స్ ఏర్పాటు చేసి సేల్ డీడ్స్ చేస్తున్నారని ఇటీవల హైడ్రాకు ఫిర్యాదు రావడంతో అధికార్లు స్వయంగా వచ్చి పరిశీలించారు. కబ్జాకు గురైన పార్కుల వివరాలు హైడ్రా అధికార్లు ఫిర్యాదు చేసిన వారి నుండి సేకరించారు. అదే విధంగా పసుమాముల సర్వేనంబర్ 403లోని అసైండ్ భూమిలో ప్లాట్స్ చేసి కబ్జాకు పాల్పడిన 2.11 ఎకరాల స్థలాన్ని హైడ్రా అధికార్లు పరిశీలించారు. కబ్జాలపై పూర్తి స్థాయి విచారణ చేసి త్వరలోనే చర్యలు తీసుకుంటామని హైడ్రా అధికార్లు తెలిపారు.

## పంచాయతీల అభివృద్ధికి సర్పంచ్‌ల కృషి

### చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య



**ప్రజాపక్షం/షాబాద్:** గ్రామ పంచాతీల అభివృద్ధి కోసం సర్పంచులు కృషి చేయాలని చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య అన్నారు. గుడిమల్కాపూర్ మార్కెట్ వైజ్ చైర్మెన్, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు చంద్రశేఖర్ ముదిరాజ్ ఆధ్వర్యంలోశనివారం షాబాద్ మండలంలో గెలుపొందిన హైతాబాద్ సర్పంచ్ కర్రోల శాంతమ్మ యాదయ్య, అంతారం సర్పంచ్ ప్రభాకర్ రెడ్డి, కేసారం సర్పంచ్ సుభాష్, నాగర్‌గూడ సర్పంచ్ స్వరూప మహేందర్ గౌడ్, పోతుగల్ సర్పంచ్ పామెన నర్సింలు ఎమ్మెల్యే కాలే యాదయ్య, జిల్లా గ్రంథాలయ చైర్మెన్‌లను కలిసి సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యాదయ్య, జిల్లా గ్రంథాలయ చైర్మెన్ మధుసుదన్ రెడ్డిలు షాబాద్ మండలంలో గెలుపొందిన సర్పంచులను అభినందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాలే యాదయ్య మాట్లాడుతూ.. గ్రామ అభివృద్ధి కోసం ప్రత్యేక నిధులు మంజూరు చేసి మౌలిక వసతులు కల్పించేందుకు కృషి చేస్తున్నట్లు వివరించారు.
తెలంగాణ ప్రజలకు ఇచ్చిన హామీలు దశల వారిగా అమలు చేస్తున్నట్లు చెప్పారు. ఈ కారర్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు ఉన్నారు.

## అధికారుల నిర్లక్ష్యంతో అవస్థలు



**ప్రజాపక్షం/ఎల్‌బి నగర్:** జిహెచ్‌ఎంసి అధికారుల నిర్లక్ష్యంతో ప్రజలు తీవ్ర అవస్థలు పడుతున్నారని బిజెపి ఎల్‌బి నగర్ అసెంబ్లీ ఇంచార్జి సామ రంగారెడ్డి, హయత్ నగర్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి లు అన్నారు. శనివారం వనస్థలిపురం రైతు బజార్ నుంచి సుష్మ థీయేటర్ కు వెళ్లే రోడ్డును తొవ్వి వదిలివేయడంతో వలన బిజెపి పార్టీ ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ రోడ్డు నుంచి వందల వాహనాలు వెళ్లే దారిరావడంతో ప్రజలు తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నారు. అధికారులు పట్టించుకోక పోవడం వలన ప్రజలు అవస్థలు పడే పరిస్థితి ఉందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. కాంట్రాక్టర్ నిర్లక్ష్యంతో రోడ్డు పూర్తి చేయకుండా వదిలేసిన కాంట్రాక్టర్‌ను బ్లాక్ లిస్టులో పెట్టాలని వారు డిమాండ్ చేశారు. అధికారుల చొరవ లేకపోవడంతోనే కాంట్రాక్టర్ ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని వారు ఆరోపించారు. తక్షణమే రోడ్డు పనులు పూర్తి చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు గంగాని శ్రీనివాస్, నూతి శ్రీనివాస్, క్రాంతి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## గాంధీ పేరు మార్చడం దుర్మార్గం

**ప్రజాపక్షం/షాద్‌నగర్:** ఉపాధి చట్టానికి గాంధీ పేరు మార్చడం దుర్మార్గం అని కాంగ్రెస్ పార్టీ గిరిజన సెల్ కోఆర్డీనేటర్ రఘు నాయక్ అన్నారు.శనివారం షాద్‌నగర్ పట్టణ కేంద్రంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. బిజెపి ప్రభుత్వం కుల మతాలకు రంగులు పూస్తు ప్రజలను విడతీసి రాక్షస పాలన కోనసాగిస్తుందని విమర్శించారు. ఉపాధి హామీ పథకం నిరు పేదలకు అండగా ఉండే ఈ పథకానికి పేరు మార్చి ఉపాధి లేకుండ చేసే ప్రయత్నం కనిపిస్తుందని తెలిపారు.

## ‘ఉపాధి’ ఎత్తివేతకే ఎన్‌డిఎ కుట్ర

### మాజీ కౌన్సిలర్ పబ్బతి లక్ష్మణ్

**ప్రజాపక్షం/అబ్దుల్లాపూర్‌మెట్:** గ్రామీణ ప్రాంతం లోని ప్రజలు పని చేసుకొని బతకటానికి అవకాశం కావాలని కమ్యూనిస్ట్‌పార్టీ పోరాటాలు చేసి ంది.. 20సంవత్సరాల తరువాత ఉపాధి పథకం పేరును మార్చడమే కాకుండా పలు మార్పుల తో ఆ చట్టాన్ని నిర్వీర్యం చేయాలని ఎన్‌డిఎ సర్కార్ చూస్తోందని సిపిఐ రంగారెడ్డి జిల్లా కార్యవర్గ సభ్యుడు, మాజీ కౌన్సిలర్ పబ్బతి లక్ష్మణ్ ఆవేదన వ్యక్తం చేశారు.గతంలో 90 శాతం నిధులు కేంద్రం ఇచ్చేది ఇప్పుడు 60 శాతం మాత్రమే ఇస్తామంటే, మిగతా 40 శాతం రాష్ట్రాల మీద భారంగా మారుతుంది. నిధులు లేకుంటే పరోక్షంగా ఆ పథకం ఉదేశ్యం క్షీణిస్తుంది.పంచాయతీ లకు పని నిర్ణయించుకునే హక్కు కోల్పోయిందన్నారు. 125 రోజులు పని కల్పిస్తామంటూనే, ఉపాధి కార్మికుల సంఖ్యను తగ్గించారు అని నూతన చట్టంలో ఇలాంటి మార్పులు ఎన్నో చేసారన్నారు. మహాత్మ గాంధీ మీద కోపం మొత్తం గ్రామీణ ప్రజల జీవనోపాధి పైన చూపిస్తున్న మోడీ సర్కార్ విధానం సరైనది కాదని, మహాత్మ గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి పథకం నేడు వీభీజీరామ్ జీ గా మార్చడం సరైన ఆలోచన కాదని, రాజ్యాంగబద్ధంగా దక్కిన పని హక్కును కాలరాస్తున్న కేంద్ర సర్కార్ కొత్త ఉపాధి హామీలేని చట్టాన్ని ప్రతి ఒక్కరు ఎండగట్టాలని లేకపోతే ప్రజాసంక్షేమ పథకం యొక్క గౌరవం, విలువ, విశ్వాసం మరియు కార్మికుల యొక్క పని గ్యారంటీ ఏదీ లేదని పబ్బతి లక్ష్మణ్ ఈ సందర్భంగా మీడియాకు ఫోన్ ద్వారా తెలిపారు.

## చేవెళ్ల ఎమ్మెలపై తప్పడు ఆరోపణలు మానండి

**ప్రజాపక్షం/శంకర్‌పల్లి:** చేవెళ్ల మాజీ ఎమ్మెల్యే కెఎస్ రత్నం ప్రస్తుత ఎమ్మెల్యే కాలే యాదయ్యపై తప్పుడు ఆరోపణలు మానుకోవాలని, లేకుంటే చేవెళ్ల ప్రజలు తగిన బుద్ధి చెప్తారని శంకర్ పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చేకూర్త గోవిందమ్మ గోపాల్ రెడ్డి అన్నారు. శనివారం స్థానిక ఎఎంసి కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ ఎమ్మెల్యే కాలే యా దయ్యకు మున్సిపల్ నుంచి డిజల్, డ్రైవర్‌కు జీతాలు ఇవ్వవలసిన కర్మ లేదని అన్నారు. ఎల్లపుడు ప్రజలకు అందుబాటులో ఉండి, గ్రామాలలో ఎపుడు ప్రజా సమస్యలు పరిష్కరించే ఎమ్మెల్యే కాలే యాదయ్య పై మాజీ ఎమ్మెల్యే కే ఎస్ రత్నం తప్పుడు ఆరోపణలు చేయడం సరికాదన్నారు.మున్సిపల్ మాజీ కౌన్సిలర్ చంద్రమౌళి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ లు సర్తజ్, ప్రశాంత్, శ్రీహరి, సాత సంతోష్, మల్లేష్, నాయకులు ఎస్‌శ్రీనివాస్‌రెడ్డి,భాస్కర్‌రెడ్డి, మల్లికార్జున్ పాల్గొన్నారు.

## రాజకీయాల్లో గెలుపు, ఓటములు సహజమే

**ప్రజాపక్షం/రంగారెడ్డి:** రాజకీయంలో జీవితంలో గెలుపు, ఓటమి రెండింటినీ ఒకే విధంగా,సమభావంతో స్వీకరించాలని రాష్ట్ర మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్, ఉప్పల ట్రస్ట్ చైర్మన్, మాజీ జెడ్పిటిసి ఉప్పల వెంకటేష్ బిఆర్ఎస్ కార్యకర్తలకు సూచించారు.శనివారం మండల పరిధిలోని చౌదర్ పల్లి గ్రామంలో ఇటీవల జరిగిన పంచాయతీ ఎన్నికల్లో సర్పంచ్ అభ్యర్థిగా దుడ్డు పావని కృష్ణయ్య పోటీచేసి స్వల్ప ఓ(15)తేడాతో ఓడిపోవడం జరిగింది. ఈ సందర్భంగా గ్రామ బిఆర్ఎస్ పార్టీ నాయకులు మాజీ సర్పంచ్ చంద్రయ్య,మాజీ ఎంపిటిసి మాదుగుల రామస్వామి,మాజీ వార్డు సభ్యులు కాలే శేఖర్,తూర్పు శ్రీను, కార్యకర్తలు హైదరాబాద్ లో రాష్ట్ర మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్, ఉప్పల ట్రస్ట్ చైర్మన్, మాజీ జెడ్పిటిసి ఉప్పల వెంకటేష్ మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా రాష్ట్ర మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్, ఉప్పల ట్రస్ట్ చైర్మన్, మాజీ జెడ్పిటిసి ఉప్పల వెంకటేష్ మాట్లాడుతూ స్వల్ప ఓట్ల తేడాతో సర్పంచ్ ఓడిపోవడం బాధాకరమని, ఓటమి నుండి బయటపడి వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో గ్రామంలో గులాబీ జెండా ఎగరవేయాలని కార్యకర్తలకు సూచించారు. అనంతరం పంచాయతీ ఎన్నికల్లో గెలుపొందినవార్డుసభ్యులు తిరుమణి శేఖర్, దుడ్డు మల్లమ్మ, శివలక్ష్మి లను శాల్వాతో సన్మానించి శుభాకాంక్షలుతెలిపారు.నాయకులు మల్లయ్య, స్వామి, రాఘవేందర్, రవీందర్ రెడ్డి, శివరాజా, రమేష్, శ్రీశైలం, మల్లయ్య, రామకృష్ణ, విష్ణు, శ్యాంసుందర్, శివ, నాగేష్, కృష్ణయ్య, మహేష్, మల్లేష్, అఖిల్‌పాల్గొన్నారు.

## బిసి జన భోజనాల గోడపత్రిక ఆవిష్కరణ

**ప్రజాపక్షం/హయత్ నగర్:** 130 బిసి కులాల ఐక్యతే లక్ష్యంగా ఏర్పాటు చేసిన బిసి జనభోజనాల గోడ పత్రిక శనివారం ఉదయం ఆటోనగర్ లోని అనన్య ఎకో రిసార్ట్స్ లో బిసి నేతలు ఆవిష్కరించారు. బిసి నేతలు మాట్లాడుతూ ఈ నెల 28న హైదరాబాద్ ఆటో నగర్ అనన్య రిసార్ట్స్‌లో జరిగే బిసి జన భోజనాల కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. 130 బిసి కులాల ఐక్యతతోనే బిసి రాజ్యాధికారం సాధ్యమని, కలసి తిందాం రాజ్యాధికారాన్నిపంచుకుందామన్నారు.ఈశ్వరమ్మ యాద వ్, ముద్దగౌని లక్ష్మీ ప్రసన్న, కుంట్లూరు వెంకటేష్ గౌడ్,గుజ్జ సత్యం,బొమ్మ రఘురాం నేత, కూరెళ్ళ వేములయ్య గౌడ్, పెద్ది జగదీష్ నేత, మల్యాల మదన్మోహన్ పటేల్, పొట్టబత్తిని జ్ఞానేశ్వర్ నేత, కందికంటి శ్రీధర్ గౌడ్, ఓరుగంటి వెంకటేష్ గౌడ్, దుస్స యాదగిరి, తదితరులున్నారు.

# క్రీడ

## 2026 టీ20 ప్రపంచకప్
# భారత జట్టు ప్రకటన
### గిల్‌కు షాక్.. ఇషాన్‌కు ఛాన్స్




వచ్చే ఏడాది భారత్‌-శ్రీలంక వేదికగా జరుగనున్న టీ20 ప్రపంచకప్‌లో సూర్యకుమార్ యాదవ్ నాయకత్వంలోని టీమిండియా డిఫెండింగ్ చాంపియన్‌గా బరిలో దిగనున్నది. ఈ సారి టైటిల్‌ను నిలబెట్టుకోవాలని భారత జట్టు భావిస్తున్నది. అజిత్ అగార్కర్ నేతృత్వంలోని జాతీయ సెలక్షన్ కమిటీ శనివారం టీ20 ప్రపంచ టోర్నమెంట్ కోసం 15 మంది సభ్యుల జట్టును ప్రకటించింది. భారత క్రికెట్ నియంత్రణ మండలి (బిసిసిఐ) ప్రధాన కార్యాలయంలో జరిగిన సెలక్షన్ కమిటీ సమావేశంలో జట్టును ఎంపిక చేసింది. ఇదే జట్టు జనవరిలో న్యూజిలాండ్‌తో జరిగే టీ20 సిరీస్‌లో కూడా ఆడనుంది.



రోహిత్ శర్మ కెప్టెన్సీలో భారత్ 2024లో దక్షిణాఫ్రికాను ఓడించి ట్రోఫీని గెలుచుకుంది. భారత్ తన టైటిల్‌ను నిలబెట్టుకోవాలనే సంకల్పంతో ఈ టోర్నమెంట్‌లోకి ఎంట్రీ ఇవ్వనున్నది. ఈ ఇది టోర్నమెంట్ 10వ ఎడిషన్. ఈ టోర్నమెంట్‌లో ఇప్పటి వరకు ఏ జట్టు కూడా టైటిల్‌ను నిలబెట్టుకోలేకపోయాయి. సొంత గడ్డపై ఈ రికార్డును బద్దలు కొట్టాలని టీమిండియా కృతనిశ్చయంతో ఉన్నది. టీ20 ప్రపంచ కప్ కోసం భారత జట్టులో శుభ్‌మన్ గిల్ దూరమయ్యాడు. మొన్నటి వరకు వైస్ కెప్టెన్‌గా కొనసాగిన గిల్ స్థానంలో అక్షర్ పటేల్‌కు ఈ బాధ్యతలు అప్పగించారు. ఇటీవల ఫామ్ లేమితో గిల్ ఇబ్బంది పడుతున్న విషయం తెలిసిందే.

ఇదిలా ఉండగా.. వికెట్ కీపర్, బ్యాట్స్‌మెన్ ఇషాన్ కిషన్, రింకు సింగ్ జట్టులోకి తిరిగి వచ్చారు. ఇషాన్ చివరిగా 2023 నవంబర్ 28న ఆస్ట్రేలియాపై భారత్ తరపున చివరి మ్యాచ్ ఆడాడు. ఆ తర్వాత ఇషాన్ దక్షిణాఫ్రికా పర్యటనకు ఎంపికయ్యాడు. కానీ అక్కడ ఒక్క మ్యాచ్ కూడా ఆడే ఛాన్స్ రాలేదు. పర్యటన మధ్యలోనే ఇషాన్ తిరిగి స్వదేశానికి వచ్చాడు. దేశవాళీ క్రికెట్ కంటే ఐపిఎల్‌కు ప్రాధాన్యత ఇస్తున్నాడన్న విమర్శలు వచ్చాయి. ఈ క్రమంలోనే జాతీయ జట్టులో చోటు కోల్పోయాడు. తాజాగా రెండేళ్ల తర్వాత జట్టులోకి తిరిగి వచ్చాడు. రింకు సింగ్ చివరిసారిగా ఆసియా కప్‌లో ఆడాడు. ఆస్ట్రేలియా, దక్షిణాఫ్రికాతో జరిగిన టీ20 సిరీస్‌లో మాత్రం చోటు దక్కలేదు. శుభ్‌మన్ గిల్ స్థానంలో అక్షర్ పటేల్‌ను టీ20 జట్టు వైస్ కెప్టెన్‌గా నియమించారు. అక్షర్ గతంలో కూడా టీ20ల్లో వైస్ కెప్టెన్‌గా వ్యవహరించాడు. వాస్తవానికి ఈ సారి ఎవరూ ఊహించని విధంగా ఇషాన్ కిషన్ జట్టులోకి తిరిగి వచ్చాడు. కిషన్ ఇటీవల సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీ ఫైనల్‌లో 101 పరుగులు చేశాడు. టోర్నమెంట్ మొత్తం అద్భుతమైన బ్యాటింగ్‌తో అలరించాడు. ఇషాన్ చేరికతో జితేష్ శర్మ చోటు కోల్పోయాడు. సంజు శాంసన్ వికెట్ కీపర్‌గా వ్యవహరిస్తాడు. జట్టును ప్రకటించే సమయంలో అజిత్ అగార్కర్ మాట్లాడుతూ.. సంజు శాంసన్ వికెట్ కీపర్‌గా కొనసాగుతాడని తెలిపాడు. గిల్ జట్టులో లేకపోవడంతో అభిషేక్ శర్మతో కలిసి ఇన్నింగ్స్‌ను ప్రారంభించనున్నాడు. శాంసన్, అభిషేక్ ఓపెనింగ్ జోడీ అద్భుతంగా ఉంటుంది. గతంలో ఇద్దరు ఓపెనర్లుగా వచ్చి పరుగుల వరద పారించారు. దక్షిణాఫ్రికాతో జరిగిన ఐదవ టీ20లోనూ ఇదే దృశ్యం కనిపించింది. ఈ ఏడాది ఫిబ్రవరి 7 నుంచి మార్చి 8 వరకు టీ20 ప్రపంచకప్ జరుగనున్నది. భారత్‌శ్రీలంక సంయుక్తంగా టీ20 ప్రపంచకప్‌నకు ఆతిథ్యం ఇస్తున్నాయి. ఇప్పటికే ఐసిసి వేదికలను ఖరారు చేసిన విషయం తెలిసిందే. టీమిండియా టీ20 ప్రపంచకప్‌లో తొలి మ్యాచ్‌ను ఫిబ్రవరి 7న ముంబయిలో యూఎస్‌ఏతో ఆడుతుంది. ఆ తర్వాత ఫిబ్రవరి 12న నమీబియాతో ఢిల్లీలో ఆడుతుంది. ఫిబ్రవరి 15న కొలంబోలోని ఆర్ ప్రేమదాస స్టేడియంలో పాకిస్తాన్‌తో మ్యాచ్ ఆడుతుంది. అనంతరం ఫిబ్రవరి 18న అహ్మదాబాద్‌లోని భారీ నరేంద్ర మోదీ స్టేడియంలో నెదర్లాండ్స్‌తో చివరి గ్రూప్ మ్యాచ్ ఆడుతుంది.

### భారత జట్టు

సూర్యకుమార్ యాదవ్ (కెప్టెన్), అభిషేక్ శర్మ, సంజూ శాంసన్ (వికెట్ కీపర్), తిలక్ వర్మ, హార్దిక్ పాండ్యా, శివమ్ దూబే, అక్షర్ పటేల్ (వైస్ కెప్టెన్), రింకూ సింగ్, జస్‌ప్రీత్ బుమ్రా, హర్షిత్ రాణా, అర్ష్‌దీప్ సింగ్, వాషింగ్టన్ సుందర్, కుల్దీప్ యాదవ్, ఇషాన్ కిషన్, వరుణ్ చక్రవర్తి.

### భగవద్గీత చదివి ఒత్తిడి, కష్టాలను అధిగమించా.. : ఇషాన్



దేశవాళీలో విధ్వంసక ఆటతో సెలెక్టర్లకు సవాల్ విసిరిన ఇషాన్ కిషన్ మళ్లీ నీలిరంగు జెర్సీ వేసుకోనున్నాడు. ఇటీవలే ముగిసిన సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీలో జార్ఖండ్‌ను తొలిసారి ఛాంపియన్‌గా నిలిపిన ఇషాన్ అనుకున్నట్టే ప్రపంచ కప్ బెర్తు దక్కించుకున్నాడు. వచ్చే ఏడాది ఫిబ్రవరిలో స్వదేశంలో జరుగబోయే టీ20 ప్రపంచకప్ స్క్వాడ్‌కు తనను ఎంపిక చేయడంపై ఇషాన్ స్పందించాడు. ఈ లెఫ్ట్ హ్యాండర్ శనివారం ఏఎన్‌ఐతో మాట్లాడుతూ తనకు చాలా సంతోషంగా ఉందని అన్నాడు. భగవద్గీత చదవడం ద్వారా ఒత్తిడి, కష్టాలను అధిగమించానని చెప్పాడీ హిట్టర్. న్యూజిలాండ్‌తో ఐదు టీ20 సిరీస్‌తో పాటు ప్రపంచకప్ కోసం ఎంపిక చేసిన 15మంది స్క్వాడ్‌లో ఇషాన్‌కు చోటు లభించింది. శవాళీలో మెరుపు ఇన్నింగ్స్‌లతో అవకాశం దక్కించుకున్నాడు. దాంతో.. రెండేళ్ల క్రితం చివరి టీ20 ఆడిన ఇషాన్ కిషన్‌ను మళ్లీ బ్లూ జెర్సీలో చూసే రోజులొచ్చేశాయి. టాపార్డర్‌లో రెండో వికెట్ కీపర్ ఉండాలనే ఉద్దేశంతోనే ఇషాన్‌కు చోటిచ్చామని చీఫ్ సెలెక్టర్ అజిత్ అగార్కర్ వెల్లడించాడు. దాంతో.. ఈ చిచ్చరపిడుగుకు ప్రపంచకప్ స్క్వాడ్‌లోకి వచ్చాడు. ఈ సందర్భంగా ఎన్ఐఏ భారత స్టార్‌ను పలకరించింది. చాలా సంతోషంగా ఉంది. దేశవాళీలో నా టీమ్ జార్ఖండ్ తొలి సారి సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీ గెలుపొందడం పట్ల కూడా చాలా సంతోషంగా ఉంది. ప్రతిఒక్కరూ చాలా బాగా ఆడారు అని ఇషాన్ తెలిపాడు.

# ఫోకస్




## జపాన్ వడ్డీ రేట్ల పెంపుపై చర్చ



జపాన్ కేంద్ర బ్యాంక్ (బ్యాంక్ ఆఫ్ జపాన్‌–బిఒజె) కీలక వడ్డీ రేటును 0.25 శాతం పెంచి 0.75 శాతానికి చేర్చడంపై ప్రపంచ వాణిజ్య రంగంలో చర్చనీయాంశమైంది. గత 30 ఏళ్లలో అత్యధిక స్థాయి కావడమే అందుకు కారణం. ఈ నిర్ణయం ప్రపంచ మార్కెట్లపై ప్రభావం చూపే అవకాశముందని విశ్లేషకులు చెబుతున్నారు. ఇతర ప్రధాన దేశాలు వడ్డీ రేట్లు తగ్గించే దశలో ఉండగా, జపాన్ వాటిని పెంచుతోంది. దశాబ్దాలుగా తక్కువ లేదా ప్రతికూల వడ్డీ రేట్లతో ఆర్థిక మాంద్యాన్ని ఎదుర్కొన్న జపాన్, ద్రవ్యోల్బణం 2 శాతం లక్ష్యాన్ని మించి స్థిరపడడంతో ఈ నిర్ణయం తీసుకుంది. అమెరికన్ డాలర్‌తో పోలిస్తే యెన్ బలహీనపడటంతో దిగుమతుల ధరలు పెరిగి ద్రవ్యోల్బణం వేగంగా పెరిగింది. వడ్డీ రేట్లు పెరగడంతో యెన్ విలువ బలపడే అవకాశం ఉందని, ఇది ధరల ఒత్తిడిని కొంత తగ్గించవచ్చని అంచనా. జపాన్ రేటు పెంపు 'క్యారీ ట్రేడ్'పై ప్రభావం చూపవచ్చు. యెన్‌లో తక్కువ వడ్డీకి రుణాలు తీసుకుని ఇతర దేశాల్లో పెట్టుబడులు పెట్టే వ్యూహం దీని వల్ల బలహీనపడే అవకాశం ఉంది. దీంతో షేర్ మార్కెట్లు, క్రిప్టోకరెన్సీలు వంటి ఆస్తులపై ఒత్తిడి రావొచ్చని నిపుణులు హెచ్చరిస్తున్నారు. కాగా, ఆర్థిక వృద్ధిని ప్రోత్సహించడం, ద్రవ్యోల్బణాన్ని నియంత్రించడం మధ్య సమతుల్యత సాధించడం బిఒజెకు సవాలుగా మారింది. జీతాలు పెరుగుతాయని గవర్నర్ కాజుఓ ఉయేదా ఆశాభావం వ్యక్తం చేసినప్పటికీ, భవిష్యత్తులో మరిన్ని రేటు పెంపులపై ఆయన వ్యాఖ్యలపై మార్కెట్లు దృష్టి సారిస్తున్నాయి.

### ఈ వారం స్టాక్ మార్కెట్లు

**బాంబే స్టాక్ ఎక్స్ఛేంజ్ (బిఎస్ఇ/ క్లోజింగ్):**
సెన్సెక్స్ 84,929.36 పాయింట్లు (ఈ వారం ప్రారంభంలో 85,267.66 పాయింట్లు. నష్టం 338.3 పాయింట్లు).

**జాతీయ స్టాక్ ఎక్స్ఛేంజ్ (ఎన్ఎస్ఇ/ క్లోజింగ్):**
నిఫ్టీ 25,966.40 పాయింట్లు (ఈ వారం ప్రారంభంలో 26,047.00 పాయింట్లు. నష్టం 81.26 పాయింట్లు)

## బులియన్ మార్కెట్లు

బంగారం ధరలు గతంలో ఎన్నడూ లేని రీతిలో రికార్డు స్థాయిలో కొనసాగుతున్నాయి. ప్రపంచ వ్యాప్తంగా నెలకొన్న ఆర్థిక అస్థిరత, ద్రవ్యోల్బణ భయాలు పెరగడం, అలాగే సురక్షిత పెట్టుబడుల వైపు ఇన్వెస్టర్లు మొగ్గు చూపడం వల్ల విలువైన లోహాలపై డిమాండ్ భారీగా పెరిగింది. 2025లో బంగారం ధరలు మొత్తం సంవత్సరంలో సుమారు 63 శాతం వరకు పెరిగాయి. కేంద్ర బ్యాంకుల వడ్డీ రేట్లపై స్పష్టత లేకపోవడం, అంతర్జాతీయ రాజకీయ ఉద్రిక్తతలు, డాలర్ విలువలో మార్పులు వంటి అంశాలు బంగారానికి మరింత బలం చేకూర్చాయి. కాగా, శనివారం దేశంలో బంగారం 24 క్యారట్ల గ్రాము ధర రూ.13,418. 22 క్యారట్ల గ్రాము బంగారం ధర రూ. 12,300. అలాగే 18 క్యారట్ల గ్రాము బంగారం ధర రూ.10,064. వివిధ కారణాలతో బంగారానికి డిమాండ్ తగ్గడం లేదు. డాలర్‌కు రూపాయి మారకం విలువ క్షీణత పెట్టుబడిదారులను భయాందోళనలకు గురి చేస్తున్నాయి. ఫలితంగా రక్షణాత్మక విధానాలను అనుసరిస్తూ, వారు బంగారంపై దృష్టి కేంద్రీకరిస్తున్నారు. వచ్చే వారం కూడా పరిస్థితి ఇదే రీతిలో కొనసాగవచ్చని మార్కెట్ నిపుణులు అంచనా వేస్తున్నారు.

## నిర్లక్ష్యం చేస్తే సమస్యలు తప్పవు





ఆదాయ పన్ను రిటర్న్స్, ఆధార్‌–పాన్‌కార్డ్ లింక్ వంటి పనులను నిర్లక్ష్యం చేస్తే, భవిష్యత్తులో సమస్యలు తప్పవని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఈనెలాఖరులోగా ఈ రెండు విషయాలపై స్పందించాలని సూచిస్తున్నారు. ఆర్థిక సంవత్సరం 2024–25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి ఇప్పటి వరకు ఆదాయపు పన్ను రిటర్నులు (ITR) దాఖలు చేయకపోతే, ఈనెల 31వ తేదీలోగా బిలేటెడ్ ఐటిఆర్‌ను దాఖలు చేసుకోవచ్చు. అయితే, వార్షిక ఆదాయం రూ. 5 లక్షల లోపు ఉంటే.. రూ. 1,000 ఫైన్ కట్టాలి. అలాగే ఆదాయం రూ. 5 లక్షల కంటే ఎక్కువగా ఉంటే.. రూ. 5,000 వరకు పెనాల్టీ తప్పదు. ఈ గడువు తర్వాత రిటర్న్స్ దాఖలు చేసే అవకాశం అస్సలు ఉండదు. రావాల్సిన ట్యాక్స్ రిఫండ్ నిలిచిపోతుంది. ట్యాక్స్ బకాయిలపై అదనంగా వడ్డీ కూడా చెల్లించాల్సి వస్తుంది. భవిష్యత్తులో లోన్లు తీసుకోవాలన్నా, వీసా అప్లై చేయాలన్నా ఐటీఆర్ లేకపోవడం పెద్ద సమస్యగా మారుతుంది. అదే విధంగా పాన్ కార్డ్‌ను ఆధార్‌తో లింక్ చేసుకునే అవకాశం వాస్తవానికి 2024 అక్టోబర్ ఒకటో తేదీతో ముగిసింది. అయితే, ఇప్పుడు గడువును ఈనెల 31 వరకూ ఉంది. ఈ అవకాశాన్ని తప్పనిసరిగా వినియోగించుకోవాలి. లేకపోతే, పాన్‌కార్డ్ ఇన్‌యాక్టివ్ అవుతుంది. బ్యాంకు లావాదేవీల నుంచి పెట్టుబడుల వరకూ అన్ని రకాలుగా ఇబ్బందులు తప్పవు. ఈ లింక్ కోసం ఎక్కడికీ వెళ్లాల్సిన అవసరం లేదు. ఆన్‌లైన్‌లో, ఇంటి వద్ద నుంచే చేసుకోవచ్చు. ముందుగా, ఇన్‌కమ్ ట్యాక్స్ వెబ్‌సైట్ (incometax.gov.in)కి వెళ్లాలి. 'Quick Links' విభాగంలో 'Link Aadhaar' క్లిక్ చేసి, అక్కడ పాన్ నెంబర్, ఆధార్ నంబర్లను ఎంటర్ చేసి ఒటిపి ద్వారా వెరిఫై చేయాలి. అవసరమైన ఫీజు చెల్లించి ప్రక్రియను పూర్తి చేయాలి. లేదా రిజిస్టర్డ్ మొబైల్ నుండి 567678 నంబర్‌కు UIDPAN అని SMS పంపడం ద్వారా కూడా లింగ్ చేసుకోవచ్చు.

'బిజినెస్' శీర్షికన ఇస్తున్న సమాచారం కేవలం పాఠకుల అవగాహన కోసం మాత్రమే. పెట్టుబడులు లేదా లాభనష్టాలపై 'ప్రజాపక్షం' ఎలాంటి బాధ్యత వహించదు. నిపుణులను సంప్రదించి, మార్కెట్ తీరును సమీక్షించుకొని, వ్యక్తిగత బాధ్యతపై నిర్ణయాలు తీసుకోవాలని సూచిస్తున్నాం.

## అధికారుల తీరుతో దెబ్బతింటున్న సింగరేణి ప్రతిష్ఠ
### ఆల్ ఇండియా ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ గౌరవాధ్యక్షుడు వాసిరెడ్డి సీతారామయ్య

**ప్రజాపక్షం/ శ్రీరాంపూర్ :** సింగరేణి సంస్థలో కొంతమంది అధికారులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తూ సంస్థ కీర్తి ప్రతిష్టలను దెబ్బతీస్తున్నారని ఆల్ ఇండియా ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ గౌరవాధ్యక్షుడు వాసిరెడ్డి సీతారామయ్య విమర్శించారు. శనివారం విడుదల చేసిన ఒక ప్రకటనలో ఆయన అధికారుల తీరుపై మండిపడ్డారు. పదవీ విరమణ పొందిన కార్మికులు క్వార్టర్ ఖాళీ చేస్తేనే లాభాల వాటా, దీపావళి బోనస్ చెల్లిస్తామనడం విడ్డూరంగా ఉందని దుయ్యబట్టారు. గతంలో ఇలాంటి నిబంధనలు ఎప్పుడూ లేవని, క్వార్టర్ ఖాళీ చేయకపోతే కేవలం గ్రాట్యూటీ మాత్రమే ఆపేవారని గుర్తు చేశారు. కొత్త నిబంధనల పేరుతో కార్మికులను ఇబ్బందులకు గురిచేయడాన్ని యూనియన్ తరపున వ్యతిరేకిస్తున్నట్లు తెలిపారు. విద్యుత్ సంస్థల నుండి సింగరేణికి రావాల్సిన రూ. 40 వేల కోట్ల బకాయిలను రాబట్టడంలో అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని సీతారామయ్య ఆరోపించారు. సింగరేణి లేని జిల్లాల్లో కోట్ల రూపాయలు ఖర్చు చేస్తూ, సింగరేణి అవతరణ దినోత్సవ వేడుకలకు మాత్రం నిధులు లేవనడం హాస్యాస్పదమని అన్నారు. ఏరియాల వారీగా ఘనంగా జరుపుకునే వేడుకలను కేవలం జనరల్ మేనేజర్ కార్యాలయాలకే పరిమితం చేయాలని చూడటం కార్మికులను రెచ్చగొట్టడమేనని పేర్కొన్నారు. సంస్థ భవిష్యత్తును నిర్వీర్యం చేసేలా వ్యవహరిస్తున్న అధికారులు తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు.

## గ్రామాల అభివృద్ధికి కృషి
### సర్పంచ్‌లకు గోదా శ్రీరాములు సూచన



**ప్రజాపక్షం/యాదగిరిగుట్ట :** స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయకేతనం ఎగరవేసిన సర్పంచులు గ్రామాల సర్వతోముఖాభివృద్ధికి నూతనంగా ఎన్నికైన సర్పంచులు కృషి చేయాలని సిపిఐ రాష్ట్ర కమిటీ సభ్యుడు గోదా శ్రీరాములు సూచించారు. యాదగిరిగుట్ట పట్టణంలో సిపిఐ కార్యాలయం వద్ద శనివారం ధర్మారెడ్డిగూడెం సర్పంచు కొల్లూరి రాజయ్య, మల్లిగూడెం సర్పంచ్ బోదాస్ స్వప్న జగన్, ఉప సర్పంచు, వార్డు సభ్యులకు అభినందన సభలో సత్కరించి మాట్లాడారు. కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో విజయం కైవసం చేసుకున్న సర్పంచులు గ్రామాల అభివృద్ధి ధ్యేయంగా పనిచేయాలన్నారు. గ్రామాల్లో సర్పంచులుగా పాలన కొనసాగించి ప్రజలలో మంచి గుర్తింపు సాధించాలన్నారు. భారత కమ్యూనిస్టు పార్టీ శత జయంతి ఉత్సవాల సందర్భంగా మండలంలో ఇద్దరు సర్పంచులు గెలవడం సంతోషమన్నారు. సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కళ్లెం కృష్ణ, పేరబోయిన మహేందర్, సిపిఐ మండల కార్యదర్శి కల్లేపల్లి మహేందర్, యాదగిరిగుట్ట మాజీ ఎంపీపీ దడిగ ఇస్తారీ, సీపీఐ పట్టణ కార్యదర్శి బబ్బూరి శ్రీధర్, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు గోరేటి రాములు, మున్సిపల్ మాజీ కోఆప్షన్ సభ్యుడు పేరబోయిన పెంటయ్య, నాయకులు సుబ్బూరి నర్సయ్య, పేరబోయిన బంగారి, మీసాల దాసు, రాయగిరి బాలకృష్ణ, గోపగాని రాజు, ఆరే పుష్ప, మునుకుంట్ల నరసమ్మ, బోదాసు స్వామి, కోకల రవీందర్, గుండు వెంకటేష్, ముక్కెర్ల పెంటయ్య, పబ్బాల స్వామి, అనంతుల నరసింహ, నమిల సంజీవ, రేఖల మల్లు స్వామి, పాకాలపాటి రాజు, కళ్లెం సిద్దులు, ఆర్టీసీ యాదగిరి,తుమ్మలఇస్తారి,కంబాలవెంకటేష్, స్వామి, కంబాల యాదయ్య, నాతగాని కిష్టమ్మ, నేరేటి లక్ష్మి, మద్దూరి భాగ్యమ్మ, అంజమ్మ, లక్ష్మయ్య, బిక్షపతి, ఆటో కార్మిక సంఘం, టాంగా కార్మిక సంఘం, భగత్ సింగ్ యూత్ మున్సిపల్ కార్మిక సంఘం, ఉంగరాల సంఘం, చిన్న వ్యాపారుల సంఘం, ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ సన్మానించారు.

# పాలన ఆదర్శవంతంగా ఉండాలి
### ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు
### సిపిఐలో చేరిన కోడిపుంజులవాగు సర్పంచ్ అజ్మీరా మహేశ్వరి



**ప్రజాపక్షం/పాల్వంచ :** ప్రజలు మెచ్చే రీతిలో ప్రజా సమస్యల పరిష్కారం కోసం, గ్రామాభివృద్దిలో ఆదర్శంగా పాలన కొనసాగించాలని ఎంఎల్ఏ కూనంనేని సాంబశివరావు అన్నారు. మండల పరిధి కోడిపుంజులవాగు సర్పంచ్ అజ్మీరా మహేశ్వరి శ్రీనివాస్ కూనంనేని సాంబశివరావు సమక్షంలో శనివారం సిపిఐలో చేరారు. వారిని ఎర్ర కండువా కప్పి ఆహ్వానించారు. నియోజకవర్గంలో ఎంఎల్ఏ కూనంనేని చేస్తున్న అభివృద్ధికి ఆకర్షితులై పార్టీలో చేరామని సర్పంచ్ మహేశ్వరి చెప్పారు. అనంతరం కూనంనేని మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా గ్రామ పంచాయితి పాలన సాగించాలన్నారు. రాగాద్వేషాలకుఅతీతంగాపారదర్శకంగా పంచాయితీ అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. పేదల పక్షాన పోరాడే సిపిఐలోకి రావటం అభినందనీయమన్నారు. ప్రజల పక్షాన చేపట్టే ప్రతీ మంచిపని వెనకాల సిపిఐ అండదండలు ఉంటాయని స్పష్టం చేశారు. సర్పంచ్ మహేశ్వరి చేరికతో స్థానిక సంస్థలల్లో మరింత బలం చేకూరిందన్నారు.సిపిఐజిల్లాకార్యదర్శి ఎస్‌కే. సాబీర్‌పాషా, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ముత్యాల విశ్వనాథం, మండల కార్యదర్శి వీసంశెట్టి పూర్ణచందర్‌రావు, నాయకులు గుండాల నాగరాజు, మ్నెం వెంకన్న, అజ్మీరా రాములు నాయక్, అజ్మీరా శ్రీనివాస్‌నాయక్, బదావత్ రాంజీ, గుగులోత్ రాములు, బదావత్ లక్పతి, బానోత్ చందు, అజ్మీరా బాలు, క్రిష్ణ, తేజావత్ రమేష్, లచ్చిరాం పాల్గొన్నారు.

# గాంధీ పేరు మార్చడమంటే స్వేచ్ఛను హరించడమే
### సిపిఐ మహబూబాబాద్ జిల్లా సహాయ కార్యదర్శి అజయ్‌సారథిరెడ్డి




**ప్రజాపక్షం/మహబూబాబాద్:** ఉపాధి కార్మికులారా ఉద్యమించండి అని సిపిఐ జిల్లా కార్యదర్శి బి.అజయ్‌సారథిరెడ్డి, బికెఎంయు జిల్లా ప్రధాన కార్యదర్శచింతకుంటలవెంకన్న పిలుపునిచ్చారు. బిజెపి కేంద్ర ప్రభుత్వం జాతీయ గ్రామీణ ఉపాధి పథకంలో మహాత్మా గాంధీ పేరు మారుస్తూ చట్టాన్ని నిర్వీర్యం చేసే చర్యలను నిరసిస్తూ భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ), తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం బికెఎంయు ఆధ్వర్యంలో స్థానిక మహాత్మా గాంధీ విగ్రహం ముందు గాంధీ మాస్కులు ధరించి, చిత్ర పటాలను పట్టుకొని నిరసన తెలిపారు. వారు మాట్లాడుతూ కేంద్ర బిజెపి సర్కార్‌మహాత్మాగాంధీ పేరు మార్చడం చరిత్రలో చీకటి రోజుగా అభివర్ణించారు. దేశ స్వాతంత్రం తీసుకువచ్చి జాతిపితగా పిలువబడే మహాత్మా గాంధీ పేరునే మార్చడం అంటే ఈ దేశంలోని 130 కోట్ల మంది ప్రజల స్వేచ్ఛను హరించడమేనని అన్నారు. దేశ స్వాతంత్రాన్ని అవమానించే విధంగా రాజ్యాంగాన్ని అవమానించే పరంగా బిజెపి చర్యలను ప్రజలంతా ఖండించాలని వారు పిలుపునిచ్చారు. బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత స్వాతంత్రోద్యమాన్ని రాజ్యాంగాన్ని కించపరిచేలా వ్యవహరిస్తోందని, బిజెపి సర్కార్ నెహ్రూ, నేడు గాంధీ వరుసగా దేశ స్వతంత్రం కించపరిచేలా వ్యవహరిస్తోందన్నారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ పేరును యధావిధిగా కొనసాగించాలని, 200 రోజుల పని కల్పించాలని వారు డిమాండ్ చేశారు. లేకపోతే ఉపాధి కార్మికులుఉప్పెనలా కదలి వచ్చి మోడీని గద్దె దించాలన్నారు.గాంధీని, అంబేద్కర్‌ను, రాజ్యాంగాన్ని అవమానించిన మోడీకి పతనం తప్పదని, ఉపాధిహామీ పేరు యధావిధిగా ఉంచాలన్నారు. పెరుగు కుమార్, రేశపల్లి నవీన్, తండ సందీప్, కొమ్ము నారాయణ, వెలుగు శ్రావణ్, కేదాసు రమేష్, జలగం ప్రవీణ్, ఆబోతు అశోక్, వంకాయలపాటి చిరంజీవి, మంద శంకర్, తండా శ్రీనాథ్,బల్లెం శ్రీకాంత్, మెతుకు కుమార్, రాజు, కూరాకుల పాల్, బోళ్ళ భద్రయ్య, నక్క నాగార్జున ,మేక వెంకటేష్, కొండమీది రవి ఉన్నారు.

## లోపభూయిష్ఠంగా సైన్స్ ఫెయిర్
### డిఆర్ఒకు ఎఐఎస్ఎఫ్ వినతి



**ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ :** విద్యార్థులకు వసతుల కల్పనలో జిల్లా విద్యాశాఖ విఫలమైందని, లోపాభూయిష్టంగా సైన్స్ ఫెయిర్ నిర్వహణ ఉం దని ఎఐఎస్ఎఫ్ జాతీయ కార్యవర్గ సభ్యులు ఇటికాల రామకృష్ణ తెలిపారు. ఎఐఎస్ఎఫ్ ఖమ్మం జిల్లా సమితి ఆధ్వర్యంలో డిఆర్‌వో ఎ. పద్మశ్రీకి వినతి పత్రం సమర్పించారు. ఇటికాల రామకృష్ణ మాట్లాడుతూ జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సైన్స్‌ఫెయిర్ కార్యక్రమం ప్రచార ఆర్భాటమే తప్ప సౌకర్యాలు కల్పించలేదన్నారు. సైన్స్ ఫెయిర్ వీక్షించేందుకు వచ్చిన విద్యార్థులకు వసతులు కల్పించకపోవడంతో ఇబ్బందులు పడ్డారన్నారు. ట్రాలీ ఆటోల్లో విద్యార్థులు రావడం వల్ల ప్రమాదాలు జరిగే ప్రమాదం ఉందన్నారు. విద్యార్థులకు ప్రత్యేక వాహనాలను ఏర్పాటు చేయాలని కోరారు. జిల్లా కలెక్టర్ సైన్స్‌ఫెయిర్‌పై దృష్టి సారించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎఐఎస్ఎఫ్ జిల్లా సహయ కార్యదర్శి శివానాయక్, గోపి, పవన్, నరేందర్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## కార్మిక వ్యతిరేక ప్రభుత్వాన్ని గద్దెదించాలి : బాలనరసింహ్మా





**ప్రజాపక్షం/అమరచింత/మక్తల్ :** కేంద్ర ప్రభుత్వం అవలంభిస్తున్న కార్మిక, కర్షక వ్యతిరేక విధానాలను వ్యతిరేకిస్తూ ఆ ప్రభుత్వాన్ని గద్దె దించేందుకు అందరూ సన్నద్ధం కావాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు ఎం.బాలనరసింహ పిలుపునిచ్చా రు. శనివారం అమరచింత మండల కేంద్రంలో సిపిఐ పార్టీ మండల కార్యాలయాన్ని బాల నరసింహాతో పాటు సిపిఐ జిల్లా కార్యదర్శి విజయ రాములు కలిసి ప్రారంభించారు. అనంతరం జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ కేంద్రంలోని మోడీ ప్రభుత్వం ఇష్టానుసారింగా నిర్ణయాలు తీసుకుంటూ కార్మిక రంగానికి, రైతులకు నష్టధాయం కలిగించే నూతన చట్టాలను తెచ్చి కార్మిక చట్టాలను నిర్వీర్యం చేస్తోందని బాల నరసింహ ఆందోళన చెందారు. జాతీయ ఉపాధి పథకాన్ని పేరు మార్చి ఆ పథకం నిర్వీర్యం చేసేలా కుట్ర పన్నుతున్నారని ఆరోపించారు. వంద సంవత్సరాల చరిత్ర కలిగిన సిపిఐ పార్టీ క్షేత్రస్థాయిలో ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడుతుందని బాల నరసింహ గుర్తు చేశారు. రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలన్నింటిని నెరవేర్చాలని ఆయన కోరారు. కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలపై కార్యకర్తలు ఎప్పటికప్పుడు ఉద్యమించాలని ఆయన పిలుపునిచ్చారు. అనంతరం నూతన కార్యాలయం ముందు జెండా ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ జిల్లా కార్యదర్శి విజయరాములు, కళావతమ్మ, లక్ష్మీనారాయణ, అబ్రహం, రవీందర్, రాబర్ట్, శ్రీహరి, నరసింహ శెట్టి, భాస్కర్, కుతుబ్, రమేష్, గోపాలకృష్ణ, అంజి, సుజాత, శ్యాంసుందర్ తదితరులు పాల్గొన్నారు.

## రిజర్వేషన్ల సాధనకు పోరాటాలే మార్గం
### బిసి హక్కులసాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు వెంకట్రాములు

**ప్రజాపక్షం/ వరంగల్ :** దేశ జనాభాలో సగానికి పైగా ఉన్న బిసిల సమస్యలు పార్లమెంట్ శీతాకాల సమావేశాలలో ప్రస్తావనకే రాకపోవడం అత్యంత బాధాకరమని బిసి హక్కుల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు తాటిపాముల వెంకట్రాములు ఒక ప్రకటనలో విమర్శించారు. డిసెంబర్ 1 నుండి 19 వరకు జరిగిన పార్లమెంట్ సమావేశాలలో బిసి రిజర్వేషన్లపై ప్రతిపక్ష, అధికారపక్షాలేవి కూడా పట్టించుకోకపోవడం దారుణమన్నారు. కోట్లాదిమంది ఎస్సి, ఎస్టి, బిసిపేద వర్గాలకు ఉపాధిని కలిగిస్తున్న నరేగా ను రద్దుచేసి ఎవరు కోరుకోని వీబీజీ రామ్ జీ తో సహా 8 బిల్లులను మంద బలంతో ఆమోదించిన పార్లమెంట్ బిసిల డిమాండ్స్ పై దేశవ్యాప్తంగా ఆందోళనలు జరుగుతున్న ఆ సమస్యల్ని పట్టించుకోకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. రాష్ట్ర శాసనసభలో బిసిలకు విద్యా, ఉద్యోగ, రంగాలలో, స్థానిక సంస్థలలో 42శాతం రిజర్వేషన్స్ ఆమోదించి కేంద్రానికి పంపిన బిల్లులు పెండింగ్ లో ఉంటే ప్రధాన ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ, రాష్ట్రంలోని కాంగ్రెస్, బిజెపి, బిఆర్ఎస్ పార్లమెంట్ సభ్యులు ప్రస్తావించకుండా చర్చకు పెట్టకుండా మౌనంగా ఉండటంలో ఆంతర్యం ఏమిటో అర్థమవుతుందన్నారు. బిసిలకు రిజర్వేషన్లకు తాము మద్దతు ఇస్తున్నట్లు ప్రకటిస్తూనే బిసిలకు తీరని ద్రోహం చేస్తున్నారని, చిత్తశుద్ధి లేని శివ పూజ లేల అన్నట్లుగా వీరి వైఖరి ఉందన్నారు. బిసి రిజర్వేషన్స్ ఇతర డిమాండ్స్ సాధనకై రాజకీయాలకతీతంగా చైతన్యంతో సంఘటితమై సమరశీల పోరాటాలకు సిద్ధం కావాలన్నారు.



# స్థానికం REGIONAL NEWS
మహబూబ్‌నగర్, నారాయణపేట, వనపర్తి, నాగర్‌కర్నూల్

## రోడ్డు ప్రమాదాల నివారణే లక్ష్యం

ట్రాఫిక్ ఎస్ఐ సురేందర్

**ప్రజాపక్షం/వనపర్తి:** రోడ్డు ప్రమాదాల నివారణలో భాగంగా శనివారం రోజు వనపర్తి జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు వనపర్తి ట్రాఫిక్ ఎస్సై సురేందర్ ఆధ్వర్యంలో ట్రాఫిక్ పోలీసులు ప్రత్యేక తనిఖీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ స్పెషల్ డ్రైవ్‌లో నెంబర్ ప్లేట్లు లేకుండా తిరుగుతున్న వాహనాలపై కఠినంగా చర్యలు చేపట్టారు. వనపర్తి పట్టణంలోని ప్రధాన కూడళ్ల వద్ద నెంబర్ ప్లేట్లు లేని వాహనాలను ఆపి, వాహనదారులకు రోడ్డు భద్రతపై అవగాహన కల్పిస్తూ కౌన్సెలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా సుమారు 40 నెంబర్ ప్లేట్లు లేని వాహనాలను గుర్తించి, కౌన్సిలింగ్‌తో పాటు జరిమానా విధించినట్లు ట్రాఫిక్ ఎస్సై తెలిపారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ ఎస్సై మాట్లాడుతూ నెంబర్ ప్లేట్లు లేని వాహనాలు రోడ్డు ప్రమాదాలకు మాత్రమే కాకుండా చైన్ స్నాచింగ్, దొంగతనాలు వంటి నేరాలకు కూడా వినియోగిస్తున్న ఘటనలు పెరుగుతున్నాయని పేర్కొన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణే ప్రధాన లక్ష్యంగా పోలీసులు చేపట్టే కార్యక్రమాలకు పట్టణ ప్రజలు సహకరించాలని ట్రాఫిక్ పోలీసులు విజ్ఞప్తి చేశారు.

## సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నివారణకు చర్యలు

మున్సిపల్ కమిషనర్, ట్రైనీ కలెక్టర్ ప్రణయ్ కుమార్




**ప్రజాపక్షం/ మక్తల్ :** సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌ను పూర్తిగా నివారించకుంటే కఠిన చర్యలు తప్పవని మున్సిపల్ కమిషనర్, ట్రైనీ కలెక్టర్ ప్రణయ్ కుమార్ హెచ్చరించారు. నారాయణపేట జిల్లా మక్తల్ పట్టణ పురపాలక సంఘం మున్సిపల్ కమిషనర్‌గా విధులు స్వీకరించిన ట్రైనీ కలెక్టర్ ప్రణయ్‌కుమార్ మక్తల్ మున్సిపాలిటీలోని అన్ని విభాగాలపై సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో మున్సిపాలిటీలో జరుగుతున్న పరిపాలనా పనులు, అభివృద్ధి కార్యక్రమాలు, పారిశుధ్య నిర్వహణ, ఆదాయ వనరులు, ప్రజా సమస్యల పరిష్కారం అంశాలతో పాటు సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగ నియంత్రణ అనే ప్రధాన అంశంపై విస్తృతంగా చర్చ జరిగింది. సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగాన్ని పూర్తిగా నివారించేందుకు కఠిన చర్యలు తీసుకోవాలని అలాగే ప్రకటనలపై విధించబడే ఫీజుల విషయంలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని కమిషనర్ సంబంధిత అధికారులకు ఆదేశించారు. అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేసి ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని ఆయన సూచించారు. ఈ సమీక్ష సమావేశంలో మున్సిపల్ కమిషనర్, మున్సిపల్ ఏఈ, మున్సిపల్ మేనేజర్‌తో పాటు వివిధ విభాగాల అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## బివిఎస్ విద్యార్థుల వైజ్ఞానిక ప్రదర్శన



**ప్రజాపక్షం/ధన్వాడ :** ధన్వాడ మండల కేంద్రంలోని భారతి విద్యానికేతన్ పాఠశాల ఆవరణలో కరస్పాండెంట్ విజయలక్ష్మి తోటి ఉపాధ్యాయుల సహకారంతో ఆ పాఠశాల విద్యార్థులు సైన్స్ ఫేర్ నిర్వహించడం జరిగింది. ఈ ప్రదర్శనలో విద్యార్థులు తమ ఆలోచనలతో వివిధ రకాల ప్రయోగా ప్రదర్శనలతో వాటి గురించి క్లుప్తంగా వివరించడం జరిగింది. దాదాపు 110 రకాల విజ్ఞాన పరికరాలను తయారుచేసిన వాటి విజ్ఞానాన్ని తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ విజయలక్ష్మి మాట్లాడుతూ మా పాఠశాలలో చదివే విద్యార్థులు ఈ ప్రదర్శనను ఎంతో ఆసక్తిగా వారి ఆలోచనకు తగ్గ విజ్ఞానాన్ని తయారు చేయడం ఎంతో సంతోషకరమైంది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాల సందర్శన



**ప్రజాపక్షం/కల్వకుర్తిరూరల్ :** కల్వకుర్తి నియోజకవర్గంలోని కల్వకుర్తి మండలం పంజుగుల యుపిఎస్ పాఠశాలను శనివారం ఉన్నతవిద్యమండలి వైస్ చైర్మన్ మహ్మద్ సందర్శించారు. ఉపాధ్యాయులతో మాట్లాడుతూ జాతీయ విద్యావిధానం గురించి రెసిడెన్షియల్ పాఠశాలలు, సెమిరెసిడెన్షియల్ పాఠశాలల ప్రాముఖ్యత గురించి, ఎన్ఇపి 2020 జాతీయ విద్యావిధానంలో ఉన్నటువంటి అంశాలలో మన ప్రస్తుత పాఠశాలకు ఏవిధంగా తోడ్పాటు అందిస్తుందన్నారు. ప్రాథమిక పాఠశాలలో విద్యావిధానంతో పాటు మధ్యాహ్న భోజనపథకం గురించి నిధులు, మధ్యాహ్న భోజనకార్మికుల వేతనాలు, స్కూల్‌కాంప్లెక్స్ పాఠశాలల ఆంగ్లమాధ్యమ బోధన ప్రాముఖ్యత పనితీరుల గురించి, విద్యార్థుల హాజరుశాతం పెంచడానికి తీసుకోవాల్సిన చర్యల గురించి, పాఠశాలస్థాయిలో వృత్తివిద్యాకోర్సులు ఎలాంటి ప్రవేశపెడితే బాగుంటుందని అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు రామేశ్వరయ్య, వైదూర్య, అజిర, మురళి, విద్యార్థిసంఘం అధ్యక్షుడు దారమోనిగణేష్ పాల్గొన్నారు.

## మౌలిక వసతులు కల్పించండి



**ప్రజాపక్షం/వంగూర్ :** మండలపరిధిలోని చౌదర్‌పల్లిగ్రామంలో ప్రాథమిక పాఠశాలలో టాయిలెట్స్‌లేక ఉపాధ్యాయులు , విద్యార్థులు ఇబ్బందులుపడుతున్నారని విద్యార్థుల తల్లిదండ్రులు తెలిపారు. శనివారం ప్రాథమిక పాఠశాలలో పేరెంట్స్ సమావేశంలో విద్యార్థుల తల్లిదండ్రులు హాజరయ్యారు. అందులోభాగంగా ఒకే టాయిలెట్స్ ఉండటంవలన ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. గతంలో ఈపాఠశాలకు బాత్‌రూమ్స్ మంజూరైన ఇంకావాటిని పూర్తిచేయకుండా ముందుగానే ఆరునెలలకిందనే గ్రామపంచాయతీ నుండి నిధులు తీసుకున్నారు. కాంట్రాక్టర్ ఎర్ర తిరుమలయ్య బాత్‌రూమ్స్ లాక్‌వేసుకొని స్కూల్ ఉపాధ్యాయులకు ఇవ్వకుండా వాటి కనెక్షన్‌కూడా నిలిపివేశారన్నారు. ఏఈ మణిపాల్‌కు చెప్పిన కూడా స్పందించడం లేదని విద్యార్థుల తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా విషయం తెలుసుకొని ఎంపిడిఓ తక్షణమే వారిపైన చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఉగ్ర నరసింహుండికి దివ్యాలంకరణ

**ప్రజాపక్షం/వీపనగండ్ల:** మండల పరిధిలోని సంగినేనిపల్లి గ్రామ శివారులో కొలువై ఉన్న శ్రీ ఉగ్ర లక్ష్మీ నరసింహ స్వామి వారికి భక్తుడి విశిష్ట సేవతో దివ్య అలంకరణ నిర్వహించారు. గ్రామానికి చెందిన తూడికుర్తి నరేష్ స్వామి వారిపై తమకున్న అపారమైన భక్తిని చాటుకుంటూ, శంఖం, చక్రం, హారం, కిరీటాలతో కూడిన అద్భుత ఆభరణాలను సమర్పించి ప్రత్యేకంగా అలంకరించారు. ఈ సందర్భంగా స్వామి వారు అత్యంత భవ్యంగా దర్శనమిచ్చి భక్తులను ఆకట్టుకున్నారు. ఆలయానికి వచ్చిన భక్తులు స్వామి వారి దివ్య రూపాన్ని దర్శించి పూజలు నిర్వహించారు. తూడికుర్తి, నరేష్ సేవాభావాన్ని గ్రామస్తులు, భక్తులు ప్రశంసిస్తూ ఇది ఆదర్శప్రాయమైన భక్తి సమర్పణగా కొనియాడారు.

# కాంగ్రెస్ ప్రభుత్వంలో పేదల అభివృద్ధికే పెద్దపీట

ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

**ప్రజాపక్షం/కల్వకుర్తి :** కాంగ్రెస్ ప్రభుత్వంలో పేదల అభివృద్ధికే పెద్దపీట అని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. శనివారం కల్వకుర్తి పట్టణానికి చెందిన 66మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరుపత్రాల పంపిణీ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించారు. ఈకార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరై లబ్ధిదారులకు ఇండ్లమంజూరు పత్రాలు అందజేసి మాట్లాడారు. పార్టీలకతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తున్నామని తెలిపారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం 60గజాలలో మాత్రమే లబ్ధిదారులు ఇంటినిర్మాణం చేపట్టాలని సూచించారు. కల్వకుర్తి పట్టణానికి 400 ఇందిరమ్మ ఇండ్లు మంజూరుచేసినట్లు తెలిపారు. పేదప్రజలు ఉన్నస్థితినుండి ఉన్నతస్థితికి రావాలన్నదే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆశయమన్నారు. పేదల అభివృద్ధికి గత బిఆర్ఎస్ ప్రభుత్వం చేసిందేమి లేదని విమర్శించారు. వందపడకల ఆస్పత్రి నిర్మాణం చేయకుండా మాయమాటలతో కాలం వెళ్లదీశారని గతపాలకుల తీరును ఎండగట్టారు. అభివృద్ధికి పాటుపడుతున్న కాంగ్రెస్‌ప్రభుత్వానికి ప్రజలు అండగా ఉండాలని కోరారు. కల్వకుర్తి పట్టణంలో రెండు సంవత్సరాలలో రూ.58.6లక్షలతో అభివృద్ధి పనులు చేసినట్లు తెలిపారు. కల్వకుర్తినుంచి ఎల్లికల్‌దారిలో ఉన్న బ్రిడ్జి నిర్మాణానికి కోటి రూపాయలు మంజూరైనట్లు తెలిపారు. గ్రంథాలయ నిర్మాణానికి రూ.1.50లక్షలు మంజూరు చేశామన్నారు. డబుల్‌బెడ్‌రూమ్ మరమ్మత్తుల కోసం రూ.2కోట్లు ఖర్చు చేసినట్లు తెలిపారు. అదేవిధంగా కల్వకుర్తి నుండి కుర్మిద్దవరకు రోడ్డు నిర్మాణానికి రూ.3.75లక్షలతో శంకుస్థాపన చేశారు. పట్టణంలోని ప్రభుత్వబాలికల ఉన్నత పాఠశాల మరమ్మతులకు రూ.10లక్షలు, విద్యానగర్‌లో ఉన్న ప్రాథమిక పాఠశాల మరమ్మతులకు రూ.10లక్షలు, ప్రభుత్వ ఉన్నత పాఠశాల మరమ్మతులకు రూ.10లక్షలు, ప్రభుత్వ బాలుర ఉన్నతపాఠశాల మరమ్మతులకు రూ.10లక్షలు, తిమ్మరాశిపల్లిలోని ప్రాథమికోన్నత పాఠశాల మరమ్మతులకు రూ.10లక్షల నిధులు మంజూరు చేసి శంకుస్థాపన చేశారు. పాఠశాలల బలోపేతానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందన్నారు. కార్యక్రమంలో




పిసిబిమెంబర్ ఠాగూర్ బాలాజిసింగ్, ఎంఈవో శంకర్‌నాయక్, మున్సిపల్ కమీషనర్ మహమూద్ షేఖ్, మాజీసర్పంచ్ ఆనంద్‌కుమార్, పట్టణకాంగ్రెస్ అధ్యక్షులు శ్రీకాంత్‌రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు విజయ్‌కుమార్‌రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి మిరియాల శ్రీనివాస్‌రెడ్డి, మాజీ కౌన్సిలర్లు గోరటిశ్రీను, ఏజాస్, బాలునాయక్, రవీందర్, మార్కెట్ డైరెక్టర్ రమాకాంత్‌రెడ్డి, సర్పంచులు భీమ్లానాయక్, ఆంజనేయులు, మహిళ నాయకురాలు రేష్మబేగం, ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారులు, కాంగ్రెస్‌పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# బంగారం చోరీ నిందితుడు అరెస్టు

రూ.3 లక్షల నగదు, 25 తులాల బంగారం స్వాధీనం

సిఐ నాగార్జున

**ప్రజాపక్షం/కల్వకుర్తి :** బంగారంతోపాటు నగదును చోరీచేసిన నిందితుడిని అరెస్టు చేశామని కల్వకుర్తి సీఐ నాగార్జున తెలిపారు. శనివారం ఆయన మాట్లాడుతూ పట్టణంలోని విద్యానగర్‌లో నవంబర్ 30వతేదిన చిరివెళ్లి శ్రీనివాస్‌శర్మ తన నివాసంలో ఎవరులేని సమయంలో గుర్తు తెలియని వ్యక్తులు 57 తులాల బంగారం, రూ.7లక్షల నగదు పోవడం జరిగిందని చిరివెళ్లి శ్రీనివాస్‌శర్మ ఫిర్యాదు చేయడంతో ఈ సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేశామన్నారు. సాంకేతిక పరిజ్ఞానంతో ఆధారాలు సేకరించి ఉత్తర ప్రదేశ్ రాష్ట్రానికి చెందిన సమయుద్దీన్ అలియాస్ సమ్మ, శంసు అలియాస్ శంషుద్దీన్‌లు అనే వ్యక్తులు శ్రీనివాస్‌శర్మ నివాసంలో చోరికి పాల్పడినట్లు గుర్తించి జిల్లా ఎస్‌పి డాక్టర్ సంగ్రామ్‌సింగ్‌జి పాటిల్, డిఎస్‌పి వెంకట్‌రెడ్డిల పర్యవేక్షణలో ఒక టిటెక్షన్ టీంను ఏర్పాటు చేసి నిందితులను పట్టుకోవడానికి ఉత్తరప్రదేశ్ రాష్ట్రానికి పంపించగా నిందితులలో సమయుద్దీన్ అలియాస్ సమ్మ, శంషు అలియాస్ శంషుద్దీన్‌లు అనే వ్యక్తులు వాంటెడ్ నేరస్తులని గుర్తించడం జరిగిందన్నారు. ఉత్తరప్రదేశ్‌లోని షామ్లి జిల్లా పోలీసులతో జరిగిన కాల్పులలో నిందితుడు ఎ1 సమయుద్దీన్ మృతి చెందడం జరిగిందని, ఎ2 షంషు అలియాస్ శంషుద్దీన్ తప్పించుకోవడం జరిగిందన్నారు. ఈనెల 17న కల్వకుర్తి పోలీసు బృందంతోపాటు ఉత్తరప్రదేశ్‌లోని కంద్లా పోలీస్‌స్టేషన్ ఎస్‌హెచ్‌ఓ ఆధ్వర్యంలో ఉమ్మడి ఆపరేషన్ నిర్వహించడంతో





అదేరోజురాత్రి 10.30నిమిషాల సమయంలో ఎ3 మహ్మద్ ఉస్మాన్‌ను అరెస్టు చేయడం జరిగింది. అతనిని విచారించగా సమయుద్దీన్ తన బావమరిది అని, షంషు తన స్నేహితుడు అని ఒప్పుకోవడంతో పాటు వారు కైరానా బిదౌలి సరిహద్దు వద్ద నన్ను కలిసి కొన్ని బంగారు ఆభరణాలు నగదును అందజేశారని మహ్మద్ ఉస్మాన్ ఒప్పుకున్నట్లు సీఐ తెలిపారు. అతనిని విచారించగా తెలంగాణరాష్ట్రంలోని కల్వకుర్తి పట్టణానికి వెళ్లి ఇండ్లలో దొంగతనాలు చేశారని, వారు దొంగిలించిన సొత్తును తన ఇంట్లో దాచిపెడతానని మహ్మద్ ఉస్మాన్ తెలిపారని సీఐ నాగార్జున తెలిపారు. నిందితుడు నుండి రూ.3లక్షల2400 నగదు, 25తులాల నాలుగు గ్రాముల బంగారు ఆభరణాలను స్వాధీనం చేసుకోవడంతోపాటు నిందితుడిని కల్వకుర్తి న్యాయస్థానంలో హాజరుపర్చినట్లు సీఐ తెలిపారు.

## నల్లమల అడవుల విశిష్టతలపై సిఇసి జ్ఞానేష్‌కుమార్ ఆరా



**ప్రజాపక్షం/నాగర్‌కర్నూల్ :** నల్లమల అడవుల విశిష్టతలపై జాతీయ ఎన్నికల ప్రధాన అధికారి జ్ఞానేష్‌కుమార్ ఆరా తీశారు. శనివారం నాగర్‌కర్నూల్ జిల్లా అమ్రాబాద్ నల్లమల అడవుల్లో ఉన్న అపారమైన సహజవనరులు, జలపాతాలు, వన్యమృగసంపద, శైవక్షేత్రాలు, చారిత్రక కట్టడాలు, ఎకో టూరిజం అవకాశాలపై జాతీయ ఎన్నికల ప్రధాన అధికారి జ్ఞానేష్‌కుమార్ జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్‌ను సమగ్రంగా వివరాలు అడిగి తెలుసుకున్నారు. నల్లమల అమ్రాబాద్ టైగర్ రిజర్వు ఫారెస్టు పరిధిలో ఉన్న వన్యప్రాణులు, అడవుల సంరక్షణకు తీసుకుంటున్న చర్యలు, జీవవైవిధ్య పరిరక్షణ కార్యక్రమాలు, అటవీప్రాంతాల్లో ఎకోటూరిజం అభివృద్ధి ప్రణాళికలపై అధికారులు జాతీయ ఎన్నికల ప్రధాన అధికారికి వివరించారు. నల్లమల అమ్రాబాద్ ఎకో ఫారెస్టు ఆధ్వర్యంలో రూపొందించిన ప్రత్యేక జ్ఞాపికను అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ నల్లమల అటవీప్రాంతాల సహజ అందం, జీవవైవిధ్యం, పర్యాటక ప్రదేశం తనను ఎంతో ఆకట్టుకున్నాయని తెలిపారు. ఈ పర్యటన తనకు ఎంతో సంతృప్తినిచ్చిందని పేర్కొంటూ సమన్వయంతో పని చేస్తున్న జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్‌పితోపాటు అటవీశాఖ అధికారులను ఆయన అభినందించారు.

# నిజమైన మానవతా సేవకు ప్రతిరూపం



ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి

**ప్రజాపక్షం/మహబూబ్‌నగర్ :** తెలంగాణ ఆమెరికా తెలుగు సంఘం ఆధ్వర్యంలో నగరంలోని మెట్టుగడ్డ ప్రాంతంలో ఉన్న లిటిల్ స్కాలర్స్ పాఠశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన సేవా కార్యక్రమానికి మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని దివ్యాంగులకు కృత్రిమ అవయవాలు, ట్రైసైకిళ్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, శారీరక వైకల్యాలతో బాధపడుతున్న వారికి జీవితాల్లో మార్పు తీసుకొచ్చే ఇటువంటి కార్యక్రమాలు నిజమైన మానవతా సేవకు ప్రతిరూపమని అన్నారు. విదేశాల్లో నివసిస్తున్నప్పటికీ స్వదేశం పట్ల మమకారం, సేవాభావంతో తెలంగాణ ఆమెరికా తెలుగు సంఘం సభ్యులు ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం ప్రశంసనీయమని కొనియాడారు. దివ్యాంగులకు స్వయంగా తమ దైనందిన అవసరాలు తీర్చుకుంటూ ఆత్మగౌరవంతో జీవించేందుకు కృత్రిమ అవయవాలు, ట్రైసైకిళ్లు ఎంతగానో ఉపయోగపడతాయని తెలిపారు. ఇలాంటి సహాయక పరికరాలు వారి కదలికలకే కాకుండా, వారి మనోధైర్యాన్ని పెంచి సమాజంలో సమాన అవకాశాలతో ముందుకు సాగేందుకు దోహదపడతాయని పేర్కొన్నారు. ఈ సేవా కార్యక్రమాలు నిర్వహించిన ప్రతినిధుల బృంధాన్ని ఆయన ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వినోద్ కుమార్, డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, తెలంగాణ ఆమెరికా తెలుగు సంఘం అధ్యక్షులు నవీన్ రెడ్డి, డాక్టర్ విజయ్ పాల్ రెడ్డి, టిటిఎ ప్రతినిధుల, ప్రమోద్ కుమార్, సంపత్, రంగారావు, సాంబశివరావు, నాయకులు తిరుమత వెంకటేష్, తిరుపతి, వర్ధ రవి, ఖాజా పాషా, ప్రశాంత్, రవికిరణ్ పులిజాల, యేసు, నాచా శ్రీనివాస్, లబ్ధిదారులు, వారి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఉపసర్పంచ్‌గా రంగమ్మ ఎన్నిక



**ప్రజాపక్షం/వీపనగండ్ల:** రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు వీపనగండ్ల మండలం కల్వరాల గ్రామ పంచాయితీలో నూతన ఉపసర్పంచు ఎన్నికను శనివారం నిర్వహించారు. ఈ ఎన్నికను మండల ఎంపీడీఓ శ్రీనివాసరావు అధ్యక్షతన పంచాయితీ కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో గ్రామ పంచాయితీ వార్డు సభ్యుల మెజార్టీ మద్దతు తడకల రంగమ్మకు లభించడంతో, ఆమెను కల్వరాల గ్రామ నూతన ఉపసర్పంచుగా ఎన్నిక చేసినట్లు ఎంపీడీవో శ్రీనివాసరావు ప్రకటించారు. అనంతరం ఆమె నియామకానికి సంబంధించిన ఉత్తర్వులను అధికారికంగా జారీ చేశారు. నూతనంగా ఎన్నికైన ఉపసర్పంచు తడకల రంగమ్మ మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో నూతనంగా ఎన్నికైన గ్రామ సర్పంచు బండారు రాముడు, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

# అక్రమ కేసులు పెడితే సహించేది లేదు

**ప్రజాపక్షం/కొత్తపల్లి/మద్దూర్/మాగనూర్/కృష్ణ :** సమాజంలో నిరంతరం సమస్యల పరిష్కారానికి పెన్నుతో పోరాడుతున్న జర్నలిస్టులపై అక్రమ కేసులు పెట్టిడానికి నిరసనగా శనివారం ఉమ్మడి మద్దూర్ మండల జర్నలిస్టులు కొత్తపల్లి ,మద్దూర్ తహసీల్దార్లు జయరాములు, వాసుదేవారావులకు వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా జర్నలిస్టులు మాట్లాడుతూ ఈ నెల 17న నారాయణపేట జిల్లా కేంద్రంలో బస్సుల కొరతపై సాక్షి దినపత్రిక విలేకరి రాజేష్‌తో పాటు మరో విలేకరి శంకర్‌పై వివిధ సెక్షన్‌ల కింద అక్రమ కేసులు పెట్టడం తగదన్నారు. విద్యార్థులకు సరిపడా బస్సులను అందుబాటులో ఉంచకుండా నిజాన్ని దాచే ప్రయత్నంలో భాగంగానే ఈ రోజు జర్నలిస్టులపై అక్రమ కేసులు పెడుతున్నారన్నారు. ఇలాంటి చర్యలకు పాల్పడితే రాష్ట్రవ్యాప్తంగా జర్నలిస్టు మిత్రులు ఏకతాటిపైకి వచ్చి పెద్ద ఎత్తున ఆందోళన చేయడం జరుగుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి మద్దూర్ మండల జర్నలిస్టులు అంజయ్య, శబ్బీర్, విజయ్‌కుమార్, శఫి, కేశవ్, తదితరులు పాల్గొన్నారు.

సమాజంలో నిరంతరం సమస్యల పరిష్కారానికి పెన్నుతో పోరాడుతున్న జర్నలిస్టులపై అక్రమ కేసులు పెడితే సహించేది లేదని మాగనూరు మండలం ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు దండు రాము శనివారం ఒక ప్రకటన డిమాండ్ చేశారు. ఇప్పటికైనా అధికారులు నారాయణపేట జిల్లా కేంద్రంలో జర్నలిస్టులపై పెట్టిన అక్రమ కేసులను ఎత్తివేయాలని అదే విధంగా పల్లెల్లో పట్టణాల్లో విద్యార్థులు సరిపడా బస్సులు కేటాయించాలని డిమాండ్



చేశారు. ఈ కార్యక్రమంలో మాగనూర్ ప్రెస్‌క్లబ్ సభ్యులు ప్రహ్లాద్ రెడ్డి, నాగేష్, రమేష్ గౌడ్, కథలప్ప, ఆంజనేయులు, రాజు, శివ, నరేష్, సగరం రాజు, శ్రీనివాసులు, సురేష్, భాస్కర్ తదితరులు ఉన్నారు.

జర్నలిస్తులపై అక్రమ కేసులు చేస్తే సహించేది లేదంటూ కృష్ణ మండల తహసీల్దార్ కార్యాలయం ఎదుట నిరసన తెలిపి తహసీల్దార్ శ్రీనివాస్‌కు వినతిపత్రం అందించారు. పాత్రికేయులపై ఆర్టీసీ అధికారులు అక్రమ కేసులు నమోదు చేయించడం తగదని, ఈ విషయంపై జిల్లా ఉన్నత అధికారులు సమగ్ర విచారణ జరిపించి విలేకరులపై పెట్టిన అక్రమ కేసులను తక్షణమే ఎత్తివేయాలని మండల విలేకరులందరూ ముక్తకంఠంతో డిమాండ్ చేస్తున్నామని, లేనిచో ప్రజా సమక్షంలో పాత్రికేయులు ఏకాతాటిపై ఆందోళనకు సిద్ధమవుతారని తెలిపారు.

## రోడ్డు ప్రమాదాల నివారణకు కార్యాచరణ



జిల్లా కలెక్టర్ బదావత్‌సంతోష్

**ప్రజాపక్షం/నాగర్‌కర్నూల్ :** రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు సమర్థవంతమైన కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ అధికారులను ఆదేశించారు. శనివారం నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టరేట్‌లోని వీడియోకాన్ఫరెన్స్ సమావేశమందిరంలో ఆర్‌అండ్‌బిశాఖ ఆధ్వర్యంలో పోలీసు, విద్య, వైద్య ఆరోగ్య, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ తదితర శాఖల అధికారులతో రహదారిభద్రత కమిటి సమావేశానికి జిల్లా ఎస్‌పి డాక్టర్‌సంగ్రామ్‌సింగ్‌జి పాటిల్, జిల్లా కలెక్టర్ బదావత్‌సంతోష్ అధ్యక్షతన నిర్వహించారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ బదావత్‌సంతోష్ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలు వాటిని నివారించే క్రమంలో వివిధ ప్రభుత్వశాఖల ఆధ్వర్యంలో చేపడుతున్న భద్రతపరమైన అంశాలపై మరింతంగా దృష్టిసారించాలని కలెక్టర్ ఆదేశించారు. నాగర్‌కర్నూల్ జిల్లాలో 8వేల వాహనాలు ఫిట్‌నెస్ లేకుండా ఉన్నాయని, ఆవాహన యాజమాన్యాలకు వెంటనే నోటీసులు జారీ చేయాలని, ఫిట్‌నెస్‌లేని ట్రాన్స్‌ఫోర్టు, నాన్ ట్రాన్స్‌ఫోర్టు వాహనాలను తనిఖీ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈసమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ పి.అమరేందర్, డిప్యూటి సిఇఓ గోపాల్‌నాయక్, డిఇఓ రమేష్‌కుమార్, డిఎంహెచ్‌ఓ రవినాయక్, డిటిడబ్ల్యూఓ ఫిరంగి, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ విజయ్‌కుమార్, ఆర్‌అండ్‌బి ఇతరశాఖల అధికారులు పాల్గొన్నారు.

**ఆహార నాణ్యత తనిఖీలు విస్తృతంగా చేపట్టాలి**

ఆహారభద్రత ప్రమాణాలను పాటించని హోటల్స్, రెస్టారెంట్లు, షాపుల యజమానులపై చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ బదావత్‌సంతోష్ ఆహార ప్రమాణాల తనిఖీ అధికారులను ఆదేశించారు. శనివారం నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టరేట్‌లోని వీడియోకాన్ఫరెన్స్ సమావేశమందిరంలో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన నిర్వహించిన ఆహారభద్రత, ఆరోగ్యకరమైన ఆహారాలపై జిల్లా స్థాయి సలహా కమిటి సమావేశాన్ని నిర్వహించారు. జిల్లాలోని ప్రైవేట్, ప్రభుత్వ సంక్షేమవసతిగృహాలు, ఇతర ఆహారం తయారుచేసే కేంద్రాల్లో నాణ్యత తనిఖీలు ఫుడ్‌ఇన్‌స్పెక్టర్ విస్తృతంగా చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఈసమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ ఆహారకల్తీ, నాసిరకమైన ఆహారం తయారుచేయడంపట్ల కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో కొన్ని హోటళ్లలో నాన్‌వెజ్, వెజిటేరియన్ ఆహర పదార్థాలను కలిపి తయారుచేస్తున్నట్లు ఫిర్యాదులు అందుతున్నాయని, అనుబంధశాఖల సమన్వయంతో కొన్ని బృందాలను నియమించుకోవాలని వాటి ఆధ్వర్యంలో ముమ్మర తనిఖీలు నిర్వహించాలన్నారు.సమావేశంలో అదనపు కలెక్టర్ పి.అమరేందర్, ఉమ్మడి జిల్లా ఫుడ్ అధికారి ఆనంద్‌రావు, డిఇఓ రమేష్‌కుమార్, డిఎంహెచ్‌ఓ డాక్టర్ రవికుమార్, డిటిడబ్ల్యూఓ ఫిరంగి, ఫుడ్ ఇన్‌స్పెక్టర్లు శ్రీలత, నీలిమ పాల్గొన్నారు.

## కగార్ ఆపరేషన్ వ్యతిరేకిద్దాం

**ప్రజాపక్షం/మహబూబ్‌నగర్ :** మహబూబ్‌నగర్‌లోని అమరవీరుల స్తూపం దగ్గర మహబూబియా హాల్లో ప్రముఖ పౌర హక్కుల నాయకులు బుచ్చారెడ్డి అధ్యక్షతన కాకోరి అమరవీరుల 98వ అమరత్వదినం సందర్భంగా ఘనంగా సంస్మరణ సభ నిర్వహించారు. రాంప్రసాద్ బిస్మిల్ అష్ఫాఖుల్లా ఖాన్ స్మారక కమిటీ ఆధ్వర్యంలో జరిగిన సభలో పలు ప్రజా సంఘాల, వామపక్ష పార్టీల నాయకులు ప్రసంగించారు. టిఎఫ్‌టియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్ఎం ఖలీల్ మాట్లాడుతూ భరతదేశంలో స్వతంత్రం సాధించినప్పటి నుండి ఇప్పటి వరకు అనేక ప్రజా ఉద్యమాలు జరిగాయని తెలిపారు. పాలమూరు అధ్యయన వేదిక మహబూబ్‌నగర్ ఉమ్మడి జిల్లా కన్వీనర్ రాఘవాచారి మాట్లాడుతూ హిందువులుగా, ముస్లింగా స్పందించడం కాకుండా మనుషులుగా స్పందించాలని పిలిపించారు. సిఐటియు సీనియర్ నాయకులు కిల్లె గోపాల్ మాట్లాడుతూ కార్మిక చట్టాలన్నింటిని కేంద్ర ప్రభుత్వం రద్దు చేయడం దుర్మార్గమన్నారు. తెలంగాణ ఉద్యమకారులు హనీఫ్ అహ్మద్ మాట్లాడుతూ ముస్లింలు భారతదేశ మూలవాసులు అని పేర్కొన్నారు. చైతన్య మహిళా సంఘం నాయకురాలు శ్రీదేవి మాట్లాడుతూ మహిళలపై వివక్షత అత్యాచారాలు జరుగుతున్నామన్నారు. సభానంతరం కాకోరి అమరవీరుల సమస్మరణార్థం కొవొత్తుల ప్రదర్శన నిర్వహించారు. ఆర్ అండ్ బి



గెస్ట్ హౌస్‌లోని అమరవీరుల స్తూపం వద్ద ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రజా ఫ్రంట్ నాయకులు మన్నెంకొండ, సిఐటియు నాయకులు ఎన్.కురుమూర్తి, మైనార్టీ నాయకులు ఎటిన్ సిరాజ్, నూరూల్ హసన్, రాజ్యాంగ రక్షణ కమిటీ నాయకులు వి.లక్ష్మయ్య, మీర్ మహబూబ్ అలీ ఖాన్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు ఎంఎ రహీం, జామే మస్జిద్ కార్యదర్శి ఎం.ఏ మజీద్, ప్రముఖ పాత్రికేయులు షేక్ అబ్దుల్లా, మైనార్టీ నాయకులు ఖాజా నిజాముద్దీన్, రిటైర్డ్ హెడ్మాస్టర్ రెహమాన్, బామ్ సేఫ్ నాయకులు చెన్నయ్య, డిటిఎఫ్ నాయకులు వామన్ కుమార్, తెలంగాణ ఆల్మేవ నాయకులు నిజముద్దీన్, పాలమూరు అధ్యయన వేదిక నాయకులు ఏ.తిమ్మప్ప, కేసి.వెంకటేష్, టిఎఫ్టియు నాయకులు జి.గట్టన్న, జలాల్ పాషా తదితరులు పాల్గొన్నారు.



# స్థానికం
REGIONAL NEWS
నల్లగొండ, సూర్యాపేట యాదాద్రి, గద్వాల

## ప్రజల మన్ననలు పొందాలి



**ప్రజాపక్షం/గరిడేపల్లి:** ప్రజల చేత సర్పంచ్‌గా ఎన్నికై సేవ చేసే భాగ్యం రావడం ఎంతో అదృష్టమని, ప్రజలకు, గ్రామాభివృద్ధికి కృషి చేసి ప్రజల మన్ననలు పొందాలని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గన్నా చంద్రశేఖర్ అన్నారు. శనివారం మండలంలోని రంగాపురం గ్రామ సర్పంచ్‌గా సిపిఐ తరుపున సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేసి గెలుపొందిన కట్టా కళ్యాణిని పార్టీ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లుతో కలిసి ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాభివృద్ధితో పాటు సిపిఐ బలోపేతానికి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎల్లావుల రాములు, కంబాల శ్రీనివాస్, దేవరం మల్లీశ్వరి, గుండు వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## సిపిఐ అభ్యర్థులు విజయ కేతనం

### పనిచేసి గెలిపించిన పార్టీ నాయకులకు, ఓటర్లకు అభినందనలు తెలిపిన సర్పంచ్‌లు







**ప్రజాపక్షం/డిండి :** భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) తరుపున గ్రామ పంచాయతీ ఎన్నికల్లో పోటీ చేసిని ఖానాపూర్, రహమంతాపూర్, కింది శేషాయికుంట గ్రామ పంచాయతీల్లో సిపిఐ అభ్యర్థులు విజయ కేతనం ఎగరవేశారు. ఖానాపూర్‌లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సిపిఐ అభ్యర్థి తిప్పర్తి ప్రతిమ విజేందర్‌రెడ్డి 153 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. రహమంతాపూర్ సిపిఐ అభ్యర్థి 167 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. కింది శేషాయి కుంటలో కాంగ్రెస్ బలపరిచిన సిపిఐ అభ్యర్థి వరికుప్పల స్వప్న 131 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. మండలంలో పోటీ చేసిన మూడు గ్రామ పంచాయతీల్లో సిపిఐ జెండా ఎగరవేశారు. ఈసందర్భంగా ఖానాపూర్ సర్పంచ్ తిప్పర్తి ప్రతిమ విజేందర్‌రెడ్డి, రహమంతాపూర్ సర్పంచ్ పెంటమళ్ళ రాములమ్మ, కింది శేషాయికుంట సర్పంచ్ వరికుప్పల స్వప్నలు మాట్లాడుతూ సిపిఐ అభ్యర్థులుగా తమకు అవకాశం కల్పించి గెలుపుకోసం కృషి చేసిన సిపిఐ డిండి మండల నాయకత్వానికి, ఓట్లు వేసి గెలిపించిన ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. పార్టీని బలోపేతం చేసేందుకు కృషి చేస్తూ గ్రామాల అభివృద్ధికి పనిచేయనున్నట్లు తెలిపారు.

## యువత డ్రగ్స్ ఊబిలో చిక్కుకోవద్దు



**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్:** మాదక ద్రవ్యాల రహిత సమాజమే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని నల్లగొండ డిఎస్‌పి కె.శివరాం రెడ్డి పిలుపునిచ్చారు. మిషన్ పరివర్తన్ కార్యక్రమంలో భాగంగా జిల్లా ఎస్‌పి శరత్ చంద్ర పవార్ ఆదేశానుసారం నల్లగొండ వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో శనివారం ప్రభు త్వ మెడికల్ కళాశాలలో మాదకద్రవ్యాల నివారణ పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా డి.ఎస్.పి కె శివరాం రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ డ్రగ్స్ తీసుకోవడం వల్ల తమ విలువైన జీవితాలను నాశనం చేసుకుంటున్నారని విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని సూచించారు. పోలీసు వ్యవస్థ మాదక ద్రవ్యాల నివారణ పై ఉక్కుపాదం మోపిందని డ్రగ్స్‌ను సరదా కోసం మొదలు పెట్టి వాటి ఊబిలో చిక్కుకోవద్దని సూచించారు. అనంతరం, విద్యార్థుల అందరి చేత ప్రతిజ్ఞ చేయించారు. వన్ టౌన్ ఇన్స్పెక్టర్ ఏమి రెడ్డి రాజశేఖర్ రెడ్డి,వన్ టౌన్ ఎస్ఐ సతీష్ , కళాశాల ప్రిన్సిపల్ సత్యనారాయణ విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రైవేట్ కంటి ఆసుపత్రుల అక్రమాలపై కొరడా

**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** ప్రైవేట్ కంటి ఆసుపత్రుల అక్రమాలపై కొరడా ఝుళిపించారు. శనివారం పట్టణంలోని తెలంగాణ మెడికల్ కౌన్సిల్ బృందం ఆకస్మిక తనిఖీలు మిర్యాలగూడలో నకిలీ కంటి వైద్యుల బాగోతం బట్టబయలు అయింది. తెలంగాణ మెడికల్ కౌన్సిల్ ఆధ్వర్యంలో శనివారం పట్టణంలోని పలు కంటి ఆసుపత్రుల్లో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంఆ బృందం సభ్యులు డాక్టర్ వి.నరేష్‌కుమార్, కె.రవికుమార్, జె.శ్రీకాంత్, విజిలెన్స్ అధికారి ఎం.రాకేష్‌లు మాట్లాడుతూ పట్టనంలోని ఎనిమిది ఆసుపత్రులను పరిశీలించామని ఏ ఆసుపత్రిలోనూ అర్హత కలిగిన వైద్యులు లేరని గుర్తించామని తెలిపారు. వీరిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ జిల్లా కలెక్టర్‌కు విన్నవిస్తామని, ప్రజారోగ్యం పరిరక్షణ కోసం నకిలి వైద్యులపై నిరంతరం తనిఖీలు కొనసాగిస్తామని తెలిపారు. అనంతరం ఈ తనిఖీలకు పూర్తి రక్షణ కల్పించిన డీఎస్పీ కె.రాజశేఖర్‌రాజుకు కృతజ్ఞతలు తెలిపారు.

## టచ్‌లో అధికార పార్టీ ఎమ్మెల్యేలు.. బడా నాయకులు...

### కాంగ్రెస్ నాయకులపై మాజీ మంత్రి సంచలన వ్యాఖ్యలు

**ప్రజాపక్షం/హాలియా:** నల్లగొండ జిల్లాలో సగం మంది కాంగ్రెస్ ఎమ్మెల్యేలు... అధికార పార్టీ బడా నాయకులు నాకు టచ్ లోనే ఉన్నారని మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంట కండ్ల జగదీశ్వర్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. శనివారం హాలియాలో టిఆర్ఎస్ పార్టీ మద్దతుతో గెలిచిన సర్పంచ్ లకు ఏర్పాటుచేసిన సన్మాన కార్యక్రమంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేయడం గమనించదగ్గ విషయం. క్షేత్రస్థాయిలో కాంగ్రెస్ పార్టీ పై ప్రజలకు విశ్వాసం సన్నగిల్లిందని తనకు టచ్ లో ఉన్న ఎమ్మెల్యేల ద్వారానే స్పష్టం అవుతుందని ఆరోపించారు. అన్న మరో రెండేళ్లు ఆగే మేము మీతో వస్తామంటూ సగం మంది ఎమ్మెల్యేలు తనకు టచ్ లోకి వస్తున్నారని ఆయన చేసిన ఆరోపణలు సంచలం సృష్టిస్తున్నాయి. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలనపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత ఉందని చెప్పడానికి స్థానిక సంస్థల్లో టిఆర్ఎస్ పార్టీ గెలిచిన అభ్యర్థుల లెక్కలే బహిర్గతం చేస్తున్నాయని తెలిపారు. అధికార పార్టీకి చెందిన బడా నాయకులు తనతో తరచూ మాట్లాడుతూ మరో రెండేళ్లలో మేము మీ వెంట నడుస్తామని చెబుతుండడం తనకు విస్మయం కలిగించిందని చెప్పారు. కార్యకర్తలు ఎవరు కూడా భయపడాల్సిన పనిలేదని మరో రెండేళ్లలో తాము అధికారంలోకి రాబోతున్నామని జోస్యం చెప్పారు.

## రాజేష్ కేసులో ప్రధాన నిందితుడు ఎస్ఐ సురేష్‌రెడ్డి

### ఎంఆర్‌పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణమాదిగ

**ప్రజాపక్షం/కోదాడ:** కోదాడ పట్టణ దళిత బిడ్డ కర్ల రాజేష్ మృతికి ప్రధాన నిందితుడు చిలుకూరు ఎస్సై సురేష్‌రెడ్డిపై చర్యలు తీసుకోవాలసిందేనాని, మాజీ ఎమ్మెల్యే మౌనం వెనుక వెనుక మర్మం ఎమిటో తెలియజేయాలని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు పద్మశ్రీ మంద కృష్ణమాదిగ అన్నారు. శనివారం కోదాడ పట్టణ పబ్లిక్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ కోదాడ రూరల్ సి.ఐ బి.సి వర్గానికి చెందినవాడు కావడంతో సస్పెండ్ చేశారు. సురేష్ రెడ్డి వర్గం కావడంతో జిల్లాకు అటాచ్ చేశారని మిగత వారిపై ఎందుకు చర్యలు తీసుకోలేదని డిమాండ్ చేశారు. రాజేష్ కేసులో కుల, మతాలకు అతీతంగా చర్యలు తీసుకోవాలని డీజీపీకి, ఎస్సీ కమీషన్‌కు పిర్యాదు చేశామని తెలిపారు. మృతునికి ఎస్కార్టుగా వచ్చిన వారిని, డిఎస్‌పి, ఎస్పీపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. గాంధీలో ఎంతో మంది వైద్యులు ఉన్న రెడ్డి కమ్యూనిటి వైద్యునితో పోస్టుమార్టం చేయించడంపై అనుమానం వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో మతురాలి తల్లి , ఎమ్మార్పీఎస్ నాయకులు ఏపూరి రాజు, చింతా బాబుమాదిగ, కొండపల్లి ఆంజనేయులు, యలమర్తి రాము, నాయకులు పాల్గొన్నారు.

## ప్రతి గ్రామానికి 25-30 ఇందిరమ్మ ఇండ్లు

### సర్పంచ్‌లు బాధ్యతగా పనిచేయాలి
### ఓడిన వారు లోపాలు తెలుసుకోవాలి
### మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి



**ప్రజాపక్షం/హుజూర్‌నగర్:** ఇటీవల జరిగిన ఎన్నికల్లో గెలిచిన సర్పంచులు ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేయాలని తెలంగాణ రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. హుజూర్‌నగర్ నియోజకవర్గంలో గెలిచిన కాంగ్రెస్ పార్టీ సర్పంచులను అభినందిస్తూ శనివారం పట్టణంలోని కౌండిన్య గార్డెన్ ఫంక్షన్ హాల్‌లో ఆత్మీయ సన్మానం కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. సర్పంచులను మూడు రంగుల కండువాలతో మంత్రి ఉత్తమ్ సత్కరించి అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల గెలిచిన సర్పంచులు వార్డు సభ్యులు తమ గ్రామాల అభివృద్ధికి పాటుపడాలన్నారు. అలాగే కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి మరింతగా కృషి చేయాలన్నారు. ఓడిపోయిన కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థులు వార్డు సభ్యులు ఓటమికి గల కారణాలను తెలుసుకుని జాగ్రత్తగా వ్యవహరించాలన్నారు. తెలంగాణ రాష్ట్రంలో భారత దేశంలో హుజూర్‌నగర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ కంచుకోగా నిలవడానికి గల కారణం కార్యకర్తలే అన్నారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చేతుల మీదుగాగత మార్చి నెలలో ఉగాది పర్వదినం రోజున సన్నబియ్యం కార్యక్రమానికి హుజూర్‌నగర్ గడ్డపై నుండి శ్రీకారం చుట్టామన్నారు. రాష్ట్రంలో 85 శాతం మంది ప్రజలకు ఒక్కొక్కరికి ఆరుకేజీల చొప్పున సన్నబియ్యం అందజేయడం జరుగుతుందన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్‌కార్డులు అందజేయడం జరుగుతుందని, త్వరలోనే అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు ఇస్తామన్నారు. ప్రతి గ్రామ పంచాయతీకి 25 నుండి 30 ఇండ్లను మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం గెలిచిన నాటి నుండి ప్రజలకు అందజేస్తున్న సంక్షేమ పథకాలను ఒక్కొక్కటికిగా వివరించారు. హుజూర్‌నగర్ నియోజకవర్గంలో వేలాది కోట్ల రూపాయలతో చేపట్టిన అభివృద్ధి పనులను ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, నూ తన సర్పంచులు, వార్డు సభ్యులు పాల్గొన్నారు.



## ఇసుక ట్రాక్టర్లు సీజ్

**ప్రజాపక్షం/సూర్యాపేట :** ఇసుకను తెగ తోడేస్తున్నారు!... రాజకీయ నాయకుల కన్నుసైగల్లోనే... పట్టించుకోని అధికారులు అంటూ శనివారం ప్రజాపక్షం మెయిన్ ఎడిషన్‌లో ప్రచురితమైన వార్తా కథనానికి మైనింగ్ అధికారులు స్పందించారు. సూర్యాపేట మైనింగ్ టెక్నికల్ అసిస్టెంట్ వెంకన్న తన సిబ్బందితో కలిసి మూసీ పరివాహక ప్రాంతాలలోని రహదారులపై విస్తృతంగా తనిఖీలు చేశారు. ఇసుక లోడ్‌తో వెళ్తున్న ట్రాక్టర్లను ఆపి అనుమతులు ఉన్నాయా లేవాఅని ఇసుకను తరలిస్తున్న వారిని అడిగి తెలుసుకున్నారు. ఎ లాంటి అనుమతులు లేకుండా ఇసుక అక్రమ రవాణా చేస్తున్న మూడు (03) వాహనాలకు జరిమానాలు విధించారు. మరో ఇసుక ట్రాక్టర్‌ను సీజ్ చేశారు.

## నిరుపేద క్రీడాకారులకు సహకారం అందిస్తాం

### ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి



**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్ :** గ్రామీణ ప్రాంతాల్లో టాలెంట్ ఉన్న పేద విద్యార్థులను గుర్తించి వారిని జాతీయ, రాష్ట్ర స్థాయి క్రీడాకారులుగా తీర్చి దిద్దడానికి సుశీలమ్మ ఫౌండేషన్ తరపున సహకరిస్తామని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి స్పష్టం చేశారు.నల్లగొండ పట్టణంలోని ఎన్జీ కళాశాలలో కోమటిరెడ్డి ప్రతీక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో గత 20 రోజులుగా జరుగుతున్న నల్లగొండ ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్ శనివారం ప్రశాంతంగా ముగిసింది. ఫైనల్‌కు చేరిన ఆదా సీ.సీ, డీకే వారియర్స్ టీంల మధ్య జరిగిన మ్యాచ్ లో డీకే వారియర్స్ టీం విజేతగా నిలిచింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బహుమతుల ప్రదానోత్సవం కార్యక్రమానికి మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని ఎమ్మెల్సీ శంకర్ నాయక్, జిల్లా ఎస్పీ శరత్‌చంద్ర పవర్‌తో కలిసి విజేతలకు బహుమతులను ప్రదానం చేశారు. ఈ సందర్భంగా రాజగోపాల్ రెడ్డి మాట్లాడుతూ క్రీడలతో మానసిక ఉల్లాసంతో పాటు శారీరక సామర్థం మెరుగుపడుతుందని అన్నారు. జిల్లా కేంద్రంలో క్రికెట్ ఫుట్‌బాల్ లాంటి ఆటలు ఆడడానికి 10 ఎకరాల స్థలంలో నూతన హంగులతో స్టేడియం ఏర్పాటు చేసుకొని సామర్థం ఉన్న క్రీడాకారులను తయారు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు గుమ్ముల మోహన్ రెడ్డి,మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి,వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్ గౌడ్,మార్కెట్ కమిటీ చైర్మన్ జూకూరి రమేష్,మాజీ జడ్‌పిటీసీలు వంగూరి లక్ష్మయ్య, నర్సింగ్ శ్రీనివాస్ గౌడ్,డిసిసిబి డైరెక్టర్ పాశం సంపత్ రెడ్డి,టోర్నమెంట్ ఆర్గనైజర్స్ ప్రదీప్ నాయక్,కేసాని వేణుగోపాల్ రెడ్డి పాల్గొన్నారు.



## సిసిరోడ్లకు సైడ్ బర్మ్స్ పనులు ప్రారంభం

**నందికొండ/ప్రజాపక్షం:** సీసీ రోడ్లు వేశారు సైడ్ బర్మ్స్ మరిచారు.. పనుల్లో నిర్లక్షం ప్రాణాలతో చెలగాటం" అనే శీర్షికతో ఈ నెల 16న ప్రజాపక్షం దినపత్రికలో ప్రచురితమైన కథనానికి అధికారులు స్పందించారు. కథనంలో ప్రస్తావించిన లోపాలపై దృష్టి సారించిన సంబంధిత శాఖ అధికారులు,సీసీ రోడ్లకు సైడ్ బర్మ్స్ నిర్మాణ పనులను శుక్రవారం మట్టిని పోసి శనివారం పనులు ప్రారంభించారు.ఇప్పటివరకు సైడ్ బర్మ్స్ లేకపోవడంతో వాహనదారులు, పాదచారులు ప్రమాదాలకు గురవుతున్నారని, ముఖ్యంగా వర్షాకాలంలో రోడ్డు అంచులు కుంగిపోతున్నాయని ప్రజాపక్షం కథనం ద్వారా వెల్లడైంది. ఈ అంశం ప్రజల్లో చర్చకు దారి తీసి అధికారులపై ఒత్తిడి పెరగడంతో ఎట్టకేలకు చర్యలు చేపట్టారు. ప్రస్తుతం ఆయా రోడ్ల ఇరువైపులా మట్టిని సమతలపరుస్తూ, సైడ్ బర్మ్స్ ఏర్పాటు చేసే పనులు సాగుతున్నాయి. స్థానికులు ఈ చర్యపై హర్షం వ్యక్తం చేస్తూ, పూర్తిస్థాయిలో నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ పనులు పూర్తి చేయాలని కోరుతున్నారు. భవిష్యత్తులో ఇలాంటి నిర్లక్ష్యం పునరావృతం కాకుండా పర్యవేక్షణ పెంచాలని కూడా డిమాండ్ చేస్తున్నారు.

## యూరియా,ఎరువులు పారదర్శకంగా అందించాలనే 'యాప్'



ఈయాప్ పట్ల రైతులు ఎలాంటి అపోహలు నమ్మొద్దు
నల్లగొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి


**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్:** రైతులకు అవసరమైన యూరియా,ఎరువులు సమయానికి,పారదర్శకంగా అందించాలనే లక్ష్యంతో ఫర్టిలైజర్స్ యూరియా ఆన్‌లైన్ బుకింగ్ యాప్‌ను ప్రారంభించినట్లు నల్లగొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి తెలిపారు.శనివారం ఆమె జిల్లా కేంద్రంలో మన గ్రోమోర్ కోరమండల్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ కంపెనీలో ఫర్టిలైజర్ యూరియా బుకింగ్ యాప్ ప్రారంభించారు. ఈయాప్ వల్ల బోగస్ కంపెనీలు లేకుండా,బ్లాక్ మార్కెట్ జరగకుండా పారదర్శకంగా జరుగుతుందన్నారు. ఈ యాప్ పట్ల రైతులు ఎలాంటి అపోహలు నమ్మవద్దని, వ్యవసాయ శాఖ మంచి అడుగు వేసిందని,అవసరమైతే రెవిన్యూ సిబ్బందిని ఉపయోగించుకుంటామని తెలిపారు. ఈ యాప్ ద్వారా రైతులు తమకు అవసరమైన యూరియాను ముందుగానే బుక్ చేసుకుని, నేరుగా సమీప డీలర్ వద్ద పొందే సౌకర్యం కల్పించబడిందని కలెక్టర్ తెలిపారు.ఇకపై ఎరువుల కోసం రైతులు క్యూలో నిలబడాల్సిన అవసరం ఉండదని, ఎరువుల అక్రమ నిల్వలు, దళారుల బెడద తగ్గుతుందని చెప్పారు.ఈ కార్యక్రమంలో రెవిన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్,వ్యవసాయ శాఖ జెడి శ్రవణ్ కుమార్ ,మార్కెట్ కమిటీ చైర్మన్ జూకూరు శ్రీనివాస్,పిఏసిఎస్ డైరెక్టర్ సంపత్ రెడ్డి పాల్గొన్నారు.

**ఆర్థికహక్కులపై ప్రజలు అవగాహన ఉండాలి**

ఆర్థికహక్కులపై ప్రజలు అవగాహన కలిగి ఉండాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి పిలుపునిచ్చారు. శనివారం ఉదయాదిత్య భవన్‌లో జిల్లా బ్యాంకర్లు, ఖాతాదారులతో అన్ క్లైమెడ్ ఖాతాల పై సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బ్యాంకుల్లోని పొదుపు ఖాతాలు ,ఫిక్స్‌డ్ డిపాజిట్లు ,రికరింగ్ డిపాజిట్లు,షేర్లపై వచ్చే డివిడెండ్లు,మ్యూచువల్ ఫండ్ యూనిట్లు, ఇన్సూరెన్స్ పాలసీల మెచ్యూరిటీలు, డెత్ క్లైమ్‌లు, పోస్టాఫీస్ పథకాలు తదితర ఆర్థిక ప్రయోజనాలు చాలా చోట్ల సరైన సమాచారం లేకపోవడం వల్ల క్లైమ్ చేయకుండా మిగిలిపోతున్నాయని అన్నారు.

## రైల్లో ప్రయాణిస్తూ జారిపడి ఒకరు మృతి

**ప్రజాపక్షం/ నల్లగొండ టౌన్:** శ్రీరాంపురం,చిట్యాల రైల్వే స్టేషన్ల మధ్య ఏదో ఒక గుర్తు తెలియని రన్నింగ్ రైల్లో ప్రయాణిస్తూ శనివారం ప్రమాదవశాత్తు జారీ కిందపడి మృతి చెందాడని ప్రభుత్వ రైల్వే పోలీస్ స్టేషన్ ఎస్ఐ బొడిగె రామకృష్ణ తెలిపారు.మృతుడు 5.6 ఎత్తు,గోధుమ కలర్ షర్ట్,బ్లూ కలర్ జీన్స్ పాయింట్,బ్రౌన్ కలర్ బెల్ట్,నలుపు రంగు షోల్డర్ బ్యాగ్,కోల ముఖం,కలర్ తెలుపు రంగు,మృతుని వద్ద ఎలాంటి ఆధారాలు లభించలేదన్నారు. దీనిపైన నల్లగొండ రైల్వే స్టేషన్ స్టేషన్ సూపరిండెంట్ నవీన్ కుమార్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారని తెలిపారు. మృతుని గురించి ఏమైనా సమాచారం తెలిస్తే ప్రభుత్వ రైల్వే పోలీస్ స్టేషన్ నల్లగొండ ఎస్ఐ ఫోన్ నెంబర్:8712658595 కు సమాచారం ఇవ్వాలని కోరారు.



## పట్టు నిలుపుకున్న పటేల్

### బాలెంల సర్పంచ్ గాలి మమత నగేష్‌లు కాంగ్రెస్‌లో చేరిక

**ప్రజాపక్షం/సూర్యాపేట రూరల్ :** తెలంగాణ రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ చైర్మన్ పటేల్ రమేష్‌రెడ్డి తన స్వంత గ్రామంలో తిరిగి తన పట్టును నిలుపుకున్నారు. ఈనెల 11వ తేదీన మొదటి విడతలో జరిగిన పంచాయితీ ఎన్నికల్లో తన స్వంత గ్రామం బాలెంలలో పార్టీ తరపున మామిడి రేణుక యల్లయ్యను పంచాయితీ ఎన్నికల్లో సర్పంచ్ అభ్యర్థిగా బరిలోకి దింపగా బిఆర్ఎస్ బలపర్చిన అభ్యర్థి గాలి మమత నగేష్ చేతిలో 147 ఓట్ల తేడాతో ఓటమి పాలయ్యారు. దీంతో పటేల్ తన స్వంత గ్రామంలో పట్టు కోల్పో యాడని సొంత పార్టీలోని తన వ్యతిరేక వర్గంతోపాటు, ఇతర పార్టీల నాయ కులు పెద్దఎత్తున ప్రచారం చేశారు. బాలెంలలో కాంగ్రెస్ అభ్యర్థి ఓటమికి కారణం పార్టీలో ఉన్న వర్గ పోరేనని పటేల్ అనుచరులు తిప్పికొట్టే ప్రయత్నం చేశారు. ఇదిలా ఉండగా ఎన్నికలు ముగిసిన పది రోజులలోనే బాలెంల గ్రామ సర్పంచ్‌గా విజయం సాధించిన గాలి మమత నగేష్‌లు బిఆర్ఎస్ పార్టీ సభ్యత్వానికి రాజీనామా చేసి కాంగ్రెస్ నాయకులు శివరాత్రి శేఖర్ ఆధ్వ ర్యంలో శనివారం హస్తం గూటికి చేరారు. సర్పంచ్ మమత నగేష్‌లకు తెలంగాణ రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ చైర్మన్ పటేల్ రమేష్‌రెడ్డి, ఆయన సోదరుడు, స్ప్రెడ్ ఇండియా సేవా సంస్థ చైర్మన్ పటేల్ శ్రీధర్ రెడ్డిలు పార్టీ కండువా కప్పి కాంగ్రెస్‌లోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మారపల్లి ప్రభాకర్, ఆలకుంట్ల ముత్తిలింగం, పలాస నరేష్ గౌడ్, ప్రశాంత్ పాల్గొన్నారు.

## ఈనెల 23 మినీ జాబ్ మేళా

**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్:** జిల్లాలోని నిరుద్యోగ యువతి యువకులకు పలు ప్రైవేటు కంపెనీలలో ఉద్యోగాలను కల్పించుటకు ఈనెల 23 ఉదయం 10:30లకు జిల్లా ఉపాధి కల్పన కార్యాలయము,ఐటిఐ క్యాంపస్, నల్లగొండ నందు జాబ్ మేళ నిర్వహించనున్నట్లు జిల్లా ఉపాధి కల్పన అధికారి ఎన్.పద్మ తెలిపారు.జాబ్ మేళలో ఎంపిక కాబడిన వారికి రూ.10వేల నుండి25వేల వరకు జీతం ఇవ్వబడతాయి అన్నారు.

## డ్రగ్స్‌రహిత జిల్లాకు అధికారులు సమన్వయంగా కృషి

### యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు



**ప్రజాపక్షం/యాదాద్రి :** జిల్లాను డ్రగ్స్ రహిత జిల్లాగా చేయడంలో అధికారులు, పోలీస్ శాఖ సమన్వయంతో కృషి చేయాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు అధికారులకు సూచించారు. శనివారం వీడియో కాన్ఫరెన్స్ హాలులో అడిషనల్ డీసీపీ లక్ష్మీ నారాయణ, ఎక్సైజ్ సర్కిల్ ఇన్స్పెక్టర్ రాధా కృష్ణ, భువనగిరి రెవెన్యూ డివిజనల్ అధికారి కృష్ణా రెడ్డి, తదితర సంబంధిత విభాగాలతో కలిసి డ్రగ్స్ నిర్మూలన పై జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో గంజాయి రవాణా సరఫరా చేసిన వారిని గుర్తించి పోలీస్ శాఖ ద్వారా 4 కేసులు, ఎక్సైజ్ శాఖ ద్వారా 1 కేసు మొత్తం 5 కేసులు నమోదు చేయడం జరిగిందని తెలిపారు. అన్ని విభాగాల సమన్వయంతో జిల్లాలో డ్రగ్స్, మాదకద్రవ్యాల నిర్మూలనకు కృషి చేయాలని ఆయన సూచించారు. ఈ సమావేశంలో జిల్లా విద్యా శాఖ ఏడి ప్రశాంత్ రెడ్డి, ఫారెస్ట్ రేంజ్ అధికారి రమేష్ నాయక్, జిల్లా సంక్షేమ శాఖ అధికారి నరసింహా రావు, డ్రగ్ ఇన్స్పెక్టర్ బాలకృష్ణ, సంబంధిత అన్ని విభాగాల సిబ్బంది పాల్గొన్నారు.

## మాక్ డ్రిల్ ఎక్సర్‌సైజ్‌పై విస్తృత ఏర్పాట్లు



కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్

**ప్రజాపక్షం/సూర్యాపేట కలెక్టరేట్ :** ఆకస్మికంగా సంభవించే వరదలు అగ్నిప్రమాదాల నివారణపై ఈనెల 22న నిర్వహించు మాక్‌డ్రిల్ ఎక్సర్‌సైజ్‌పై విస్తృత ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ తెలిపారు. అనుకోకుండా జరిగే వరదలు, అగ్ని ప్రమాదాలలో ప్రజలను అప్రమత్తం చేయడానికి మాక్‌డ్రిల్ ఎక్సర్‌సైజ్ ఏర్పాట్లపై శనివారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ జిల్లా ఎస్‌పి కె నరసింహాతో కలిసి అధికారులతో సమీక్షాసమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 22న కోదాడ పట్టణంలోని షిరిడి సాయినగర్ నందు మాక్‌డ్రిల్ ఎక్సర్‌సైజ్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ మాక్ డ్రిల్ ఎక్సర్‌సైజ్‌లో భాగంగా ఆకస్మికంగా వరదలు, అగ్ని ప్రమాదాలు జరిగినప్పుడు ప్రజలను ఏవిధంగా అప్రమత్తం చేయాలి, వారి ప్రాణాలు ఎలా కాపాడుకోవాలో అలాగే ఆస్తి, ప్రాణ నష్టం జరగకుండా వారిని ఎలా రక్షించాలో కండ్లకు కట్టినట్టుగా ఈ మాక్‌డ్రిల్ ఎక్సర్సైజ్ ద్వారా ప్రదర్శించటం జరుగుతుందన్నారు. దీనిలో రెవెన్యూ, అగ్నిమాపక, పోలీస్, వైద్య ఆరోగ్య, పంచాయితీరాజ్, ఇరిగేషన్, మున్సిపాలిటి, ఎలక్ట్రిసిటి, స్పోర్ట్స్ అండ్ యూత్, ప్రజలను భాగస్వాములు చేయడం జరుగుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ కె సీతారామారావు, అదనపు ఎస్‌పి జనార్ధన్ రెడ్డి, జిల్లా ఫైర్ ఆఫీసర్ వై కృష్ణారెడ్డి, కోదాడ ఆర్‌డిఓ సూర్యనారాయణ, డిఏఓ శ్రీధర్ రెడ్డి, డిఇఓ అశోక్, డిఎస్ఓ మోహన్‌బాబు, అదిషనల్ సిఈఓ శిరీష, ఇరిగేషన్, వైద్య ఆరోగ్య, అగ్నిమాపక సిబ్బంది పాల్గొన్నారు.

## మండలంలో కాంగ్రెస్ పార్టీకి పూర్వవైభవం

**ప్రజాపక్షం/పెన్‌పహాడ్ :** మండలంలో కాంగ్రెస్ పార్టీకి పూర్వవైభవం ప్రారంభమైందని, భవిష్యత్తులో సాధించబోయే అఖండ విజయాలకు పెన్‌పహాడ్ పునాది వేసిందని ఏఐసిసి సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ కొప్పుల వేణారెడ్డి అన్నారు. ఇటీవల గెలిచిన కాంగ్రెస్ పార్టీ సర్పంచ్‌లు, ఉపసర్పంచ్‌లకు శనివారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని పద్మావతి ఫంక్షన్ హాల్‌లో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తూముల సురేష్ రావు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఆత్మీయ సన్మానం కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా హాజరైన వారు గెలిచిన సర్పంచ్‌లను సన్మానించి మాట్లాడారు. త్వరలో జరగబోయే మండల పరిషత్ ఎన్నికల్లో అత్యధిక స్థానాలను గెలుచుకోవాలని పిలుపునిచ్చారు. రావిచెరువును మాజీ మంత్రి జగదీష్‌రెడ్డి ఎస్ఎస్‌పి కెనాల్ నుండి నీళ్ళు తెస్తానని 3 సార్లు నమ్మబలికి మోసం చేసిందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో పిసిసి మాజీ కార్యదర్శి, మాజీ మార్కెట్ కమిటి చైర్మన్ భుజంగరావు, మాజీ జడ్‌పిటిసి పిన్నెని కోటేశ్వరరావు, మార్కెట్ కమిటి డైరెక్టర్లు దామోదర్ రెడ్డి, ఆర్తి కేశవులు, మండల సీనియర్ నాయకులు, అనుబంధ సంఘాల అధ్యక్షులు పాల్గొన్నారు.



# రీల్

## 25న 'వృషభ'



మలయాళ స్టార్ హీరో మోహన్ లాల్ నటిస్తున్న మూవీ 'వృషభ'. ఈ భారీ బడ్జెట్ చిత్రాన్ని గీతా ఫిలిం డిస్ట్రిబ్యూషన్ తెలుగు ఆడియెన్స్ ముందుకు తీసుకొస్తోంది. ఈ నెల 25 'వృషభ' సినిమా థియేట్రికల్ రిలీజ్ కు రెడీ అవుతోంది. ఈ చిత్రాన్ని కన్నెక్ట్ మీడియా, బాలాజీ టెలిఫిలింస్, అభిషేక్ ఎస్ వ్యాస్ స్టూడియోస్ బ్యానర్లపై శోభా కపూర్, ఏక్తా ఆర్ కపూర్, సి.కె. పద్మ కుమార్, వరుణ్ మాథుర్, సౌరభ్ మిశ్రా, అభిషేక్ ఎస్ వ్యాస్, ప్రవీర్ సింగ్, విశాల్ గుర్నాని, జూహి పరేఖ్ మెహతా నిర్మిస్తున్నారు. విమల్ లహోటి సహ నిర్మాతగా వ్యవహరిస్తున్న 'వృషభ' సినిమాను దర్శకుడు నందకిశోర్ మలయాళం, తెలుగులో రూపొందించారు. తాజాగా 'వృషభ' సినిమా ట్రైలర్‌ను రిలీజ్ చేశారు. 'వృషభ' సినిమా ట్రైలర్ ఎలా ఉందో చూస్తే బిజినెస్ మ్యాన్ ఆఫ్ ది సెంచరీగా పేరు తెచ్చుకుని వ్యాపార రంగంలో ఖ్యాతి సంపాదిస్తాడు ఆదిదేవ వర్మ (మోహన్ లాల్). ఈ లెజెండరీ బిజినెస్ మ్యాన్ కు శత్రువులు ఎక్కువే. కెరీర్‌లో తిరుగులేని ఆదిదేవ వర్మ మానసికంగా కొన్ని ఇబ్బందులు ఎదుర్కొంటూ ఉంటాడు. అతనికి తన గత జన్మ జ్ఞాపకాలు గుర్తుకువస్తుంటాయి. ఆ జ్ఞాపకాల్లో రాజా విజయేంద్ర వృషభ (మోహన్ లాల్) అసమాన యోధుడిగా తన సామ్రాజ్యాన్ని, ప్రజల్ని కాపాడుకుంటూ ఉంటాడు. ఆదిదేవ వర్మ కొడుకు (సమర్జీత్ లంకేష్) సైకియాట్రిస్టులతో సంప్రదింపులు చేస్తూ, శత్రు దాడుల నుంచి తండ్రిని కాపాడుకుంటూ ఉంటాడు. ఆదిదేవ వర్మను వెంటాడుతున్నవి పునర్జన్మ జ్ఞాపకాలేనా, ఆ జ్ఞాపకాల్లోని రాజా విజయేంద్ర వృషభ గొప్పతనం ఏంటి, ఈ గతాన్ని, ఈ వర్తమానాన్ని కలుపుతూ కథ ఎలాంటి మలుపులతో సాగింది అనేది ట్రైలర్‌లో ఆసక్తి కలిగించింది.

## 'ఈషా' వార్నింగ్ వీడియో విడుదల




హార్రర్ సినిమా ఈషా విడుదలకు సిద్ధం అవుతోంది. బన్నీవాస్, వంశీ నందిపాటి కలిసి 'ఈషా' ఓహారర్ థ్రిల్లర్‌ను ప్రేక్షకుల ముందుకు తీసుకరాబోతున్నారు. వంశీ నందిపాటి ఎంటర్ టైన్ మెంట్స్, బన్నీ వాస్ వర్క్స్ బ్యానర్స్‌పై వంశీ నందిపాటి, బన్నీ వాస్ గ్రాండ్‌గా ఈ చిత్రాన్నిడిసెంబరు 25న చిత్రాన్ని థియేట్రికల్ రిలీజ్ చేస్తున్నారు. అఖిల్‌రాజ్‌తో పాటు త్రిగుణ్ హీరోలుగా నటిస్తున్న ఈ చిత్రంలో హెబ్బాపటేల్ కథానాయిక. సిరి హనుమంతు, బబ్లూ, పృథ్వీరాజ్ ఇతర ముఖ్యపాత్రల్లో నటిస్తున్న ఈ చిత్రాన్ని హెచ్‌విఆర్ ప్రొడక్షన్స్ పతాకంపై ప్రముఖ నిర్మాత కేఎల్ దామోదర ప్రసాద్ సమర్పణలో హేమ వెంకటేశ్వరరావు ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. శ్రీనివాస్ మన్నె దర్శకత్వంలో రూపొందిన ఈ చిత్రం నుంచి ఇటీవల విడుదలైన ట్రైలర్‌కు అనూహ్యమైన స్పందన వచ్చింది తెలిసిందే.. ముఖ్యంగా ఈ చిత్రంలో ఉండే సడన్ ట్విస్ట్‌లను, హారర్ సీన్స్‌ను హార్ట్‌వీక్‌గా ఉన్న వాళ్లు చూడకూడదని మేకర్స్ నుంచి వార్నింగ్ కూడా వచ్చిన సంగతి తెలిసిందే. అయితే తాజాగా ఈ చిత్ర నిర్మాతలు 'ఈషా' వార్నింగ్ పేరిట శనివారం మరో వీడియోను విడుదల చేశారు. ఈ వీడియోను గమనిస్తే.. ఇప్పటి వరకు వచ్చిన హారర్ థ్రిల్లర్ జానర్లో వార్నింగ్ పేరిట ఇలాంటి వీడియోను విడుదల చేయడం ఇదే తొలిసారి. ఇదొక ఆసక్తికరమైన పాయింట్‌తో అల్లుకున్న భయపెట్టే కథ అనిపిస్తుంది. మీరు ఊహించని చీకటి ప్రపంచం మరొకటి ఉంది అని ట్రైలర్‌లో భయపెట్టిన ఈ చిత్ర దర్శకుడు ఈ వార్నింగ్ వీడియోలో మనుషుల్లాగే కొన్నిస్థలాలు కూడా పుట్టుకతోనే శాపగ్రస్తమై ఉంటాయి.. తరువాత అవి క్రమంగా ఆత్మలకు నిలయాలుగా మారుతాయి అంటూ ఈ తాజా వీడియోలో వార్నింగ్ ఇస్తున్నాడు. దెయ్యాలు, ఆత్మలు ఇలాగే ఉంటాయెమో అంటూ సిరి చెప్పే డైలాగ్.. అందరిని ఒక్కసారిగా ఆత్మల గురించి అందరి మదిలో మెదిలేటట్టు చేస్తుంది. ఆత్మలు లేవని బలంగా నమ్మే స్నేహితుల చుట్టూ ఈ కథ తిరుగుతుంది. సమాజంలో ఉన్న మూఢనమ్మకాలను, దొంగ బాబాలను ఎక్స్ పోజ్ చేయడానికి బయలుదేరిన వీరికి, బాబ్లూ పృథ్వీరాజ్ రూపంలో ఒక సవాలు ఎదురవుతుంది. 'ఆత్మలు ఉన్నాయని నిరూపిస్తే..' అంటూ ఆయన విసిరే ఛాలెంజ్‌తో వీరు ఒక చీకటి ప్రపంచంలోకి అడుగుపెడతారు. సైన్స్‌కు, అతీంద్రియ శక్తులకు మధ్య జరిగే క్లాష్ దీన్ని ఆసక్తికరంగా మలిచారు. ట్రైలర్‌లోని విజువల్స్ చాలా వరకు బ్లూ అండ్ డార్క్ థీమ్‌లో సాగాయి. ముఖ్యంగా ఆ పాడుబడిన బంగ్లా, అక్కడ నేల మీద వేసి ఉన్న యంత్రాలు, క్షుద్ర పూజల సెటప్ సినిమాలోని మూడ్‌ని ఎలివేట్ చేశాయి. కెమెరామెన్ సంతోష్ లైటింగ్ వాడిన విధానం, దానికి ఆర్ఆర్ ధృవన్ అందించిన బ్యాక్ గ్రౌండ్ స్కోర్ తోడై కొన్ని చోట్ల ఉలిక్కిపడేలా చేశాయి.



## 'సన్ ఆఫ్' టీజర్ రిలీజ్

సాయి సింహాద్రి సైన్మా పతాకంపై నిర్మాత సాయి సింహాద్రి హీరోగా నటిస్తూ నిర్మించిన చిత్రం సన్ ఆఫ్. బత్తల సతీష్ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ చిత్రంలో సీనియర్ నటుడు వినోద్ కుమార్ కీలక పాత్రలో నటించారు. ఈ చిత్రం టీజర్‌ను విడుదల చేశారు. ఈ సందర్భంగా దర్శకుడు సతీష్ మాట్లాడుతూ.. వినోద్ కుమార్ నటించిన 'మామ గారు' చిత్రం లాగా ఈ సినిమా కూడా ఉండిపోతుంది. నేను చెప్పిన ప్రతి సన్నివేశానికి ఆయన ఒప్పుకుని ఎంతో సపోర్ట్ చేసి నటించారు. మా హీరో సాయి సింహాద్రి కూడా నన్ను నమ్మి అమెరికా నుంచి వచ్చి ఈ సినిమా చేశారు. కొడుకు తండ్రి మీద ఎందుకు కేసు వేశాడు అనేది చాలా స్ట్రాంగ్‌గా చూపించాం అన్నారు హీరో సాయి సింహాద్రి మాట్లాడుతూ... 'ఎప్పటి నుంచో ఇలాంటి కథను తెర మీద చూపించాలి అని వుంది. ఈ కథ రియల్ లైఫ్‌లో నాకూ, మా నాన్నకు కనెక్ట్ అవుతుంది. నటుడు వినోద్ కుమార్ మాట్లాడుతూ.. సన్ ఆఫ్ మూవీ ఒక రెగ్యులర్ ఫార్మాట్ సినిమా కాదు.. ఇది స్క్రీన్ ప్లే బేస్డ్ మూవీ. రెగ్యులర్ లైఫ్‌లో ఓ తండ్రి, కొడుకుల మధ్య సాగే స్టోరీ ఇది. ఇందులో హీరోగా నటించిన సాయి సింహాద్రి ఎక్కడో పర్లాకిమిడిలో చదివి... అమెరికాకు వెళ్ళి అక్కడి నుంచి వచ్చి ఈ సినిమా తీశారు. ఇది గ్రేట్ అచివ్ మెంట్. దర్శకుడు సతీష్ 45 నిమిషాలు స్టోరీ నెరేషన్ చేశారు.

## మోదీ బయోపిక్ 'మా వందే' ప్రారంభం



ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ బయోపిక్‌ను 'మా వందే' టైటిల్‌తో సిల్వర్ కాస్ట్ క్రియేషన్స్ బ్యానర్‌పై నిర్మిస్తున్నారు ప్రొడ్యూసర్ వీర్ రెడ్డి.ఎం. ఈ చిత్రంలో నరేంద్ర మోదీ పాత్రలో మలయాళ స్టార్ హీరో ఉన్ని ముకుందన్ నటిస్తున్నారు. ఎన్నో పోరాటాల కన్నా తల్లి సంకల్పం గొప్పదనే సందేశాన్నిస్తూ ప్రధాని మోదీ జీవితాన్ని యదార్ధ ఘటనల ఆధారంగా అన్ని వర్గాల ప్రేక్షకులకు నచ్చేలా తెరకెక్కిస్తున్నారు దర్శకుడు క్రాంతికుమార్. సీహెచ్. 'మా వందే' సినిమా పూజా కార్యక్రమాలతో లాంఛనంగా శనివారం ప్రారంభమైంది. రెగ్యులర్ షూటింగ్ కూడా మొదలుపెడుతున్నట్లు నిర్మాతలు వెల్లడించారు. ప్రధాని మోదీ వ్యక్తిగత, రాజకీయ జీవితంలోని విశేషాలన్నీ ఎంతో సహజంగా 'మా వందే' సినిమాలో చూపించబోతున్నారు 'మా వందే' చిత్రాన్ని పాన్ ఇండియా భాషలతో పాటు ఇంగ్లీష్‌లోనూ రిలీజ్ చేయనున్నారు. ఎన్నో పోరాటాల కన్న తల్లి సంకల్పం గొప్పదనే సందేశం 'మా వందే' చిత్రంలో ప్రేక్షకుల్ని ఆకట్టుకోనుంది.



## 'బొమ్మ హిట్' షూటింగ్ షురూ

చైల్డ్ ఆర్టిస్టుగా పలు సూపర్ హిట్ చిత్రాల్లో నటించిన అభినవ్ మణికంఠ హీరోగా నటిస్తున్న కొత్త సినిమా 'బొమ్మ హిట్'. ఈ చిత్రాన్ని అంజనీపుత్ర ఫిలింస్ బ్యానర్‌లో ప్రొడక్షన్ నెంబర్ 1గా గుర్రాల సంధ్యారాణి నిర్మిస్తున్నారు. బొమ్మ హిట్ చిత్రంతో రాజేష్ గద్దం దర్శకుడిగా పరిచయమవుతున్నారు. పూజా యడం హీరోయిన్‌గా నటిస్తోంది. కాగా ఈ చిత్రం పూజా కార్యక్రమాలతో హైదరాబాద్‌లో ప్రారంభమైంది. అనంతరం ఏర్పాటు చేసిన ప్రెస్‌మీట్‌లో హీరో అభినవ్ మణికంఠ మాట్లాడుతూ.. ఇది హీరోగా నాకు రెండో సినిమా. ఫస్ట్ ఫిలిం వర్క్స్ జరుగుతున్నాయి. నేను నటించిన ర్యాంబో ఇన్ లవ్ వెబ్ సిరీస్ హాట్ స్టార్‌లో స్ట్రీమింగ్ అవుతోంది. 'బొమ్మ హిట్' సినిమా మంచి ఎంటర్‌టైన్ మెంట్‌తో సిచ్యువేషనల్ కామెడీతో వినోదాన్ని ఇస్తుంది. ఈ చిత్రంలో ఫన్‌తో పాటు మంచి ఎమోషన్ కూడా ఉందన్నారు. డైరెక్టర్ రాజేష్ గద్దం మాట్లాడుతూ.. బొమ్మ హిట్ మూవీతో నేను దర్శకుడిగా టాలీవుడ్‌లోకి వస్తుండటం సంతోషంగా ఉంది అన్నారు.నిర్మాత గుర్రాల సంధ్యారాణి మాట్లాడుతూ.. మా అంజనీపుత్ర ఫిలింస్ బ్యానర్‌పై ప్రొడక్షన్ నెంబర్ 1గా బొమ్మ హిట్ సినిమాను నిర్మిస్తున్నామని తెలిపారు. నటుడు మురళీధర్ గౌడ్, హీరోయిన్ పూజా యడం, నటుడు హైపర్ ఆది, నటుడు జబర్దస్త్ అవినాశ్ మాట్లాడారు.


## 'గుర్రం పాపిరెడ్డి' సక్సెస్ మీట్

నరేష్ అగస్త్య, ఫరియా అబ్దుల్లా జంటగా నటించిన సినిమా 'గుర్రం పాపిరెడ్డి'. ఈ చిత్రాన్ని డా.సంధ్య గోలీ సమర్పణలో ప్రొడ్యూసర్స్ వేణు సద్ది, అమర్ బురా, జయకాంత్ (బాబీ) నిర్మించారు. దర్శకుడు మురళీ మనోహర్ రూపొందించారు. ఇటీవల విడుదలైన ఈ సినిమా సక్సెస్‌మీట్ హైదరాబాద్‌లో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నిర్మాత వేణు సద్ది మాట్లాడుతూ.. గుర్రం పాపిరెడ్డి సినిమాను ఆదరిస్తున్న ప్రేక్షకులకు ధన్యవాదాలు అని చెప్పారు. ప్రొడ్యూసర్ అమర్ బురా మాట్లాడుతూ.. నేను ఈ సినిమా చేయడానికి సపోర్ట్‌గా నిలిచిన వారు వేణు, సంధ్య, జయకాంత్. వారు లేకుంటే 'గుర్రం పాపిరెడ్డి' సినిమా మీ ముందుకు వచ్చేది కాదని అన్నారు. ప్రొడ్యూసర్ జయకాంత్ (బాబీ), మ్యూజిక్ డైరెక్టర్ కృష్ణ సౌరభ్, యాక్టర్ వంశీధర్ కోసిగి, రాజ్ కుమార్ కసిరెడ్డి, జీవన్ కుమార్, డైరెక్టర్ మురళీ మనోహర్, హీరోయిన్ ఫరియా అబ్దుల్లా, హీరో నరేష్ అగస్త్య పాల్గొన్నారు.



## ఇండియన్ యాక్టర్స్ అని పిలవాలి

### షార్ట్ ఫిల్మ్ ఫెస్టివల్‌లో నాజర్



ఐమ్యాక్స్ థియేటర్లలో జరుగుతున్న హైదరాబాద్ షార్ట్ ఫిల్మ్ ఫెస్టివల్‌లో నటుడు నాజర్ సందడి చేశారు. ఫెస్టివల్ రెండోరోజు ఐమ్యాక్స్‌కు వచ్చిన నాజర్ పలు సినిమాలు కూడా చూశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. తమిళ నటులు, తెలుగు నటులు విదేశాలకు వెళ్లినప్పుడు మీరు బాలీవుడ్ నటులా? అని అడుగుతున్నారు. ఇది సరైంది కాదని అన్నారు. ఇండియాన్ సినిమాలో నటిస్తున్న మనల్ని ఇండియన్ యాక్టర్స్‌గా నిలవాలని అన్నారు. అలా పిలిస్తేనే మనకూ గౌరవం అని ఆయన పేర్కొన్నారు. హాలీవుడ్ వచ్చేవి అన్ని మంచి సినిమాలు కావన్నారు. అద్భుతమైన షార్ట్ ఫిలింస్ వచ్చాయన్నారు. కమర్షియల్ సినిమాల కంటే షార్ట్ ఫిలిమ్స్ చాలా బాగున్నాయని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో షార్ట్ ఫిల్మ్ ఫెస్టివల్ నిర్వాహకులు ఉమా మహేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు.

## 'ప్రమాదంలో పర్యావరణం' పుస్తకావిష్కరణ

**ప్రజాపక్షం/హైదరాబాద్:** పర్యావరణ పరిరక్షణపై జన్నారం ఎఫ్‌డిఒ ఎం.రామ్మోహన్ రచించిన 'ప్రమాదంలో పర్యావరణం' పుస్తకాన్ని అటవీ దళాల ముఖ్య సంరక్షిణాధికారిణి (పిసిసిఎఫ్) చి.సువర్ణ శనివారం ఆవిష్కరించారు. ఎన్‌టిఆర్ స్టేడియంలో జరుగుతున్న బుక్ ఫెయిర్‌లో ఈ కార్యక్రమం జరిగింది. పర్యావరణానికి సంబంధించిన అనేక అంశాలపై వ్యాసాలు ఉన్న ఈ పుస్తకాన్ని రైతు నేస్తం ఫౌండేషన్ వ్యవస్థాపకులు పద్మశ్రీ యడ్లపల్లి వెంకటేశ్వరరావు సంకలనంగా ముద్రించారు. ఈ సందర్భంగా సువర్ణ మాట్లాడుతూ.. పర్యావరణాన్ని కాపాడుకోవడం ప్రతిఒక్కరి బాధ్యత అని అన్నారు. అటవీ సంరక్షణ, జీవ వైవిధ్య పరిరక్షణపై ఇలాంటి పుస్తకాలు ప్రజల్లో అవగాహన పెంచుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ పర్యావరణ పరిరక్షణ సలహాదారు పి.మల్లికార్జునరావు, పుస్తక రచయిత ఎం.రామ్మోహన్‌తో పాటు ఇతర ప్రముఖులు పాల్గొన్నారు.

## కాలానికి అనుగుణంగా మారుతున్న ఆర్‌పిఎఫ్




**ప్రజాపక్షం/హైదరాబాద్:** భారతీయరైల్వే ఆస్తులు, ప్రయాణికులు, ప్రయాణికుల ప్రాంతాల భద్రతకు కాపలాగా నిలిచే రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్ (ఆర్‌పిఎఫ్) కాలానికి అనుగుణంగా తన రూపురేఖలను మార్చుకుంటూ ఆధునిక భద్రతా బలగంగా ఎదిగింది. కేంద్ర ప్రభుత్వానికి చెందిన సాయుధ దళంగా ఉన్న ఆర్‌పిఎఫ్, 1957లో అమల్లోకి వచ్చిన రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్ చట్టం కింద ఏర్పాటు అయింది. 1953లో ప్రత్యేక భద్రతా సంస్థ ఏర్పాటు చేయాలన్న ప్రభుత్వ నిర్ణయంతో, ఆస్తుల రక్షణకే పరిమితమైన విభాగంగా మొదలైన ఆర్‌పిఎఫ్, కాలక్రమేణా సమగ్ర రైల్వే భద్రతా బలగంగా రూపాంతరం చెందింది. 2003లో ఆర్‌పిఎఫ్ చట్టం, రైల్వే చట్టాలకు చేసిన సవరణలతో, ఉగ్రవాదం, అతివాదం, సంఘటిత నేరాలు వంటి రైల్వే భద్రతకు ముప్పుగా మారే అంశాలను ఎదుర్కొనే బాధ్యత కూడా ఆర్‌పిఎఫ్ పరిధిలోకి వచ్చింది. ఈ క్రమంలో ప్రభుత్వ రైల్వే పోలీస్ (జిఆర్‌పి), రాష్ట్ర పోలీస్ బలగాలతో సమన్వయంతో పని చేస్తూ దేశవ్యాప్తంగా రైల్వే భద్రతను మరింత పటిష్టం చేస్తోంది. 2025 నాటికి ఆర్‌పిఎఫ్ ఆధునిక సాంకేతికత ఆధారిత, సమగ్ర సమానత్వాన్ని ప్రతిబింబించే సంస్థగా ఎదిగింది. ప్రస్తుతం 74 వేల మందికి పైగా సిబ్బందితో పనిచేస్తున్న ఆర్‌పిఎఫ్ అందులో సుమారు 9శాతం మహిళలు ఉండటం విశేషం. ఇది కేంద్ర పారామిలటరీ బలగాల్లోనే అత్యధిక మహిళా ప్రాతినిధ్యంగా నిలిచింది. 2025లో సోనాలి మిశ్రా ఆర్‌పిఎఫ్ తొలి మహిళా డైరెక్టర్ జనరల్‌గా నియమితులవడం చరిత్రాత్మక ఘట్టం. డిజిటల్ మార్పుల దిశగా ఆర్‌పిఎఫ్ అడుగులు వేస్తూ, ఎఐ ఆధారిత నిఘా వ్యవస్థలు, సైబర్ సెల్స్, ఆర్‌పిఎఫ్ సెక్యూరిటీ మేనేజ్‌మెంట్ సిస్టమ్ (ఆర్‌ఎస్‌ఎంఎస్ ), ఈఆఫీస్ వంటి ఆధునిక వ్యవస్థలను అమలు చేస్తోంది. వీటి ద్వారా పారదర్శకత, పనితీరు మరింత మెరుగుపడుతోంది. ప్రయాణికుల సంక్షేమం, మహిళల భద్రతకు ప్రాధాన్యమిస్తూ 'ఆపరేషన్ నన్హే ఫరిష్తే', 'ఆపరేషన్ నార్కోస్', 'ఆపరేషన్ మాతృ శక్తి', 'మెరి సాహేలీ' వంటి కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహిస్తోంది. ప్రజాసేవ, జాతీయ భద్రతే లక్ష్యంగా ఆర్‌పిఎఫ్ ప్రత్యేక విభాగాలు అయిన కొరస్ ద్వారా సామర్థ్యాలను పెంపొందిస్తోంది. అధునాతన శిక్షణ, సిబ్బంది సంక్షేమ పథకాలతో పాటు విపత్తు నిర్వహణ, సహాయక చర్యలు, రక్షణ ఆపరేషన్లు, సామాజిక అవగాహన కార్యక్రమాల్లోనూ ఆర్‌పిఎఫ్ కీలక పాత్ర పోషిస్తోంది. 'సేవా హీ సంకల్ప్' (సేవే సంకల్పం) అనే నినాదాన్ని ఆచరణలో పెడుతూ, నేడు ఆర్‌పిఎఫ్ నిజాయితీ, ధైర్యం, మానవత్వానికి ప్రతీకగా నిలుస్తోంది. రోజూ కోట్లాది మంది ప్రయాణించే భారతదేశ విస్తారమైన రైల్వే నెట్‌వర్క్‌లో ప్రయాణికుల భద్రత, గౌరవాన్ని కాపాడడంలో ఆర్‌పిఎఫ్ కీలక భూమిక పోషిస్తోంది.

## దేశ పాలనను చొరబాటుదారులు నిర్ణయించొద్దు

### అందుకే ప్రత్యేక ఓటరు సవరణ కార్యక్రమం : కేంద్రమంత్రి జి.కిషన్ రెడ్డి



**ప్రజాపక్షం/హైదరాబాద్ :** దేశ పాలన వ్యవస్థను చొరబాటుదారులు నిర్ణయించకుండా ఉండేందుకే ఎన్నికల కమిషన్ ప్రత్యేక ఓటరు సవరణ కార్యక్రమం చేపట్టిందని కేంద్ర మంత్రి జి.కిషన్ రెడ్డి అన్నారు. బర్కత్‌పురలోని బిజెపి నగర పార్టీ కార్యాలయంలో శనివారం 'సర్' కార్యక్రమంపై వర్క్‌షాప్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కేంద్ర మంత్రి జి. కిషన్‌రెడ్డి, బిజెపి ప్రధాన కార్యదర్శి డాక్టర్ గౌతమ్‌రావు, ఉపాధ్యక్షులు బద్దం మహిపాల్‌రెడ్డి, మాజీ మంత్రి సి.కృష్ణయాదవ్, మాజీ ఎమ్మెల్యే ప్రేమ్‌సింగ్ రాథోడ్, సిటీ సెంట్రల్ పార్టీ అధ్యక్షుడు దీపక్ రెడ్డి, నాయకులు చంద్రశేఖర్, అజయ్ కుమార్, పాల్గొన్నారు. పార్టీ బలోపేతం, రాబోయే ఎన్నికలపై వ్యూహాలు, కార్యకర్తల పాత్రపై ఈ సందర్భంగా చర్చించారు. ప్రజాస్వామ్యంలో ఎన్నికల వ్యవస్థకు ఓటరు పునాది అని కిషన్ రెడ్డి అన్నారు. ఆ పునాది స్వచ్ఛంగా ఉండేలా చూసేది ఓటరు జాబితా, ఆ జాబితాను స్వచ్ఛంగా ఉంచడం ఎన్నికల సంఘం బాధ్యత అన్నారు. ఈ క్రమంలోనే కాలానుగుణంగా ఓటర్ల జాబితా సవరణలు జరుగుతుంటాయని చెప్పారు. భారత ఎన్నికల చరిత్రలో అనేకసార్లు ప్రత్యేక సవరణలు జరిగాయన్నారు.






## కమ్యూనిస్టులు ప్రత్యామ్నాయం

(మొదటి పేజీ తరువాయి)

జరిగిన సభలో పల్లా వెంకట రెడ్డి ప్రసంగిస్తూ భారత స్వాతంత్ర్య, భారతదేశంలో హైదరాబాద్ సంస్థానం విలీనం సందర్భంగా జరిగిన పోరాటాల్లో భారత కమ్యూనిస్టు పార్టీకి గణనీయమైన చరిత్ర ఉన్నదని, కమ్యూనిస్టు పార్టీ లేకపోతే తమకు ఎదురు ఉండదనే ఉద్దేశంతోనే మోదీ ప్రభుత్వం పోరాట, ఉద్యమ చరిత్రను వక్రీకరిస్తోందని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్‌కు చెందిన సర్ధార్ వల్లభాయ్ పటేల్‌ను బిజెపి గొప్పగా చెప్పుకుంటుందని, వల్లభాయ్ వల్లనే హైదరాబాద్ విలీనమైందని చరిత్రను వక్రీకరిస్తోందని విమర్శించారు. ఎటువంటి పోరాటంతో వల్లభాయ పటేల్ హైదరాబాద్‌ను విలీనం చేశారని?, నిజాం బేషరతుగా హైదారాబాద్‌ను విలీనం చేయలేదని, ఆయనకు రాజ్‌ప్రముఖ్ ఇస్తామని కేంద్రం ఒప్పందం చేసుకున్నదని పల్లా వెంకట రెడ్డి వివరించారు. మఖ్దూం మొహియుద్దీన్, బద్దం ఎల్లారెడ్డి, రావి నారాయణ రెడ్డి సాయుధ పోరాటానికి పిలుపునిచ్చారని, అప్పటికే పది లక్షల ఎకరాల భూమిని కమ్యూనిస్టులు ప్రజలకు పంపిణీ చేశారని, దీంతో హైదరాబాద్ కమ్యూనిస్టుల వశమౌతుందనే భయంతోనే హైదరాబాద్‌లో విలీనానికి ఒప్పందం జరిగిందని గుర్తు చేశారు. భారతదేశ స్వాతంత్ర్య పోరాట చరిత్రలో బిజెపి పాత్రనే లేదని, భారత కమ్యూనిస్టు పార్టీపై నిషేధం విధిస్తే, కమ్యూనిస్టు నాయకులు నాటి కాంగ్రెస్ సంస్థలో (అప్పటికి రాజకీయ పార్టీ కాదు) చేరి ఉద్య మించారని, స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత కాంగ్రెస్ సంస్థను రాజకీయ పార్టీగా ఏర్పాటు చేసుకున్నారని వివరించారు. భారత కమ్యూనిస్టు నాయకులు సంపూర్ణ స్వాతంత్ర్యం కోసం పిలుపునిచ్చారని, ఆ తర్వాతే కాంగ్రెస్ నాయకులు సంపూర్ణ స్వాతంత్ర్యం నినాదాన్ని ఎంచుకున్నారన్నారు. భారతదేశ పోరాట చరిత్రను బిజెపి, కాంగ్రెస్ వక్రీకరిస్తోందని మండిపడ్డారు. భారత స్వాతంత్ర్య పోరాటం నుంచి ఆ తర్వాత ప్రజా సమస్యల పరిష్కారం, అభివృద్ధి, విద్య, ఉద్యోగ, ఉపాధి, గృహ సమస్యలపై విరోచిత పోరాటం చేసిందని, ఫలితంగా అనేక చట్టాలను, హక్కులను సాధించిందని, అందుకే కమ్యూనిస్టు పార్టీ అధికారంలో లేకపోయినప్పటికీ వంద సంవత్సరాలుగా ప్రజల పక్షాన నిలబడుతున్నదన్నారు. దామాషా పద్ధతిన ఎన్నికలను నిర్వహించాలని, అలా చేస్తే కమ్యూనిస్టులకు రావాల్సిన ప్రాతినిధ్యం దక్కుతుందన్నారు. కమ్యూనిస్టుల పోరాటాల ఫలితంగా నాటి ప్రధాని జవరహర్‌లాల్‌నెహ్రూ బ్యాంకులను జాతీయకరణ చేశారని, ప్రభుత్వ రంగ సంస్థలను ఏర్పాటు చేశారని, కానీ మోదీ ప్రభుత్వం లాభాల్లో ఉన్న ప్రభుత్వం రంగ సంస్థలను ప్రైవేటు పరం చేస్తోందని, కార్పొరేట్ల రుణాలను మాఫీ చేస్తున్న కేంద్రం, వ్యవసాయ కార్మికుల రుణాలను ఎందుకు మాఫీ చేయడం లేదని నిలదీశారు. జనవరి 18వ తేదీన ఖమ్మంలో జరుగబోయే సిపిఐ శతాబ్ధి ఉత్సవాలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

### బిజెపి, ఎంఐఎంకు పోరాట చరిత్ర లేదు : ఈ.టి.నర్సింహ



సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఈ.టి.నర్సింహ మాట్లాడుతూ... భారతదేశ, హైదరాబాద్ సంస్థాన చరిత్రలో పేదలు, కార్మికులు, రైతుల తరపున పోరాటం చేసిన చరిత్ర బిజెపి, ఎంఐఎంకు లేదని విమర్శించారు. కమ్యూనిస్టుల ఆధ్వర్యంలో జరిగిన సాయుధ పోరాట చరిత్రను కూడా బిజెపి వక్రీకరిస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రధాని మోది అబద్దాలను ప్రచారం చేస్తే, ఎంఐఎం ఎంపి అసదుద్దీన్ ఒవైసి దేశం మొత్తం తిరిగి విద్వేషాలను రెచ్చగొడుతున్నారని విమర్శించారు. సోషల్ మీడియాలో మోదీని 60 లక్షల మంది తిరస్కరించారన్నారు. హైదరాబాద్‌లో కమ్యూనిస్టు పార్టీకి వార్డు మెంబర్లు, కార్పొరేటర్లు లేకపోయినప్పటికీ పేదలకు భూమి పంపిణీ చేపట్టిందని గుర్తు చేశారు. భవిష్యత్తులో సిపిఐ తిరుగులేని శక్తిగా ఎదుగుతుందన్నారు. మతోన్మాద బిజెపి, ఎంఐఎం గుట్టు రట్టయితే ప్రజలే ఆ పార్టీలకు తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. ప్రజా సమస్యల పరిష్కారానికి పోరాటం, ప్రజలకు ఉచిత వైద్యం, నాణ్యమైన విద్య, ఉపాధి అవకాశాలు కల్పించాలనే ఉద్దేశంతో కమ్యూనిస్టు నాయకులు పోరాటం చేశారని ఈ.టి.నర్సింహ తెలిపారు. సభకు సిపిఐ హైదరాబాద్ జిల్లా కార్యదర్శి స్టాలిన్ అధ్యక్షత వహించగా సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వి.ఎస్.బోస్, కార్యవర్గ సభ్యులు ఎస్.చాయాదేవి, ఎ.రవీంద్ర చారి, సిపిఐ సీనియర్ నాయకులు డాక్టర్ బి.వి.విజయలక్ష్మి, ఎఐటియుసి రాష్ట్ర కార్యదర్శి బి.వెంకటేశం, శ్రామిక మహిళా ఫోరం రాష్ట్ర కార్యదర్శి పి.ప్రేమ్ పావని, ఎన్ఎఫ్ఐడబ్ల్యు రాష్ట్ర కార్యదర్శి నేదునూరి జ్యోతి, నాయకురాలు ఆరుట్ల సుశీల, సిపిఐ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కార్యదర్శి ఇ.ఉమామహేశ్, సిపిఐ హైదరాబాద్ సహాయ కార్యదర్శి కమతం యాదగిరి, తెలంగాణ ప్రజా నాట్య మండలి రాష్ట్ర కార్యదర్శి పల్లె నరసింహ, ఎఐవైఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.ధర్మేంద్ర, సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఎం.నరసింహ, జి.చంద్రమోహన్ గౌడ్, ముత్యాల యాదిరెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు నేర్లకంటి శ్రీకాంత్, సిపిఐ నాయకులు పడాల నళిని తదితరులు పాల్గొన్నారు. కాగా సభ అనంతరం మహిళా నాయకులను పల్లా వెంకట రెడ్డి, ఈ.టి.నర్సింహ తదితరులు సన్మానించి, జ్ఞాపికలను అందజేశారు.

### భారీ ప్రదర్శన

సిపిఐ వందేళ్ల ఉత్సవాల సందర్భంగా హిమాయత్‌నగర్‌లోని ఎఐటియుసి రాష్ట్ర కార్యాలయం సత్యనారాయణ రెడ్డి భవన్ నుంచి నారాయణగూడలోని మార్వేల్ ఫంక్షన్ హాల్ వరకు సిపిఐ హైదరాబాద్ కౌన్సిల్ ఆధ్వర్యంలో భారీ ప్రదర్శన నిర్వహించారు. ఎర్ర దుస్తులను ధరించి, ఎర్ర జెండాలను చేతబూని సిపిఐ శ్రేణులు కదం తొక్కారు. తలపై గొడుకు, కోలాటాలతో చిన్న పిల్లలు చేసిన ప్రదర్శన పలువురిని ఆకట్టుకున్నది.

Printed & Published on behalf of M/s Navachethana Vignana Samithi by its president **Palla Venkat Reddy,** Printed at M/s Navachethana Vignana Samithi, 12-1-493/VA, Giriprasad Bhavan, Bandlaguda (Nagole), GSI Post Hyderabad-500068, Telangana State, Published at D.No 1- 6-75, Suravaram Venkataram Reddy Bhavan, Subhashnagar, Mahabubnagar - 509001, Telangana State, RNI TELTEL /2018/76758 **Editor : Makkena Subbarao,** E-mail : editorprajapaksham@gmail.com